ఆంధ్ర సచిత్ర వార పత్రిక

విడిప్రతి వెల నాలుగు రూపాయలు!

సంపుటం 82 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 36

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

(1938-1972 సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్)

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్లు : 75667, 61247, 61248

వీక్లీపోస్ట్

ప్రతి పేజీ

అందాల నటి భానుప్రియ ఈ వారం పత్రికకే మంచి రమ్యత నిచ్చింది. పత్రిక ప్రతి పేజీ ఎంతో రమ్యతం... పత్రిక ప్రతి కథ ఒక చక్కటి కమలం. పత్రిక ప్రతి సీరియల్ అందమైన రాగం... ప్రతివారం పాఠకుల గుండెలో ఒక స్వరాగం... పత్రిక చేస్తుంది పాఠక సామ్రాజ్య పలయతాండవం... వారం వారం దోచుకుంటుంది మాహృదయరాగం... ఇంకో పదిహేడు ఏంటి వంద సం. అయినా మా పత్రిక ఎప్పటికి నూతన వధువుసామ్రాజ్య చిరంజీవియే...?

–ఎస్. ఎమ్. బాషా, మచిలీపట్నం.

కథలు

ఈ వారం పత్రికపై భానుప్రియ ముఖచిత్రం చాలా బావుంది. 'రాబందు, నాకీ శిక్ష చాలదు' కథలు బావున్నాయి. "సోడాబుడ్డి రోయ్" బహుమతి పొందిన కథ ప్రత్యేకమైన శైలితో హుందాగా చదివించింది. ఇకపోతే 'బాధ', 'బహుపరాక్. బహుపరాక్' బహుమతి కవితలు పత్రికకు వన్నె తెచ్చాయి.

గమనిక

సకాలంలో అందని కారణంగా "సినిమా సినిమా" శీర్షిక యీ వారం యివ్వ లేకపోయాము.

ఎడిటర్

'యువతా! కవితా!!' శీర్షికలోని కవితలు ప్రత్యేకంగా ఉంటున్నాయి. యువకులకు మీరిస్తున్న ప్రోత్సాహం, అవకాశం అపూర్వం.

పత్రిక వారం వారం ఒక్కో సరిక్రొత్త అందమైన గెటప్‌తో మా ముందుకు వస్తోంది. "వీక్లీ పోస్ట్" శీర్షికకు ముందు పేజీలలో రెండు పేజీలు కేటాయించండి. పత్రిక అభివృద్ధికి మీరు చేస్తున్న కృషి అనిర్వచనీయమైనది. ధన్యవాదాలు.

–అనపర్తి రాంబాబు (తుని)

సూపర్ హీరో

ఈ వారం మీ (మా) పత్రిక బాగుంది. సూపర్ హీరో రసవత్తరంగా సాగుతోంది. తాజాకాలము పెంటాస్టిక్‌గా ఉంటున్నది. కార్టూన్స్ చాలా తక్కువగా ఉంటున్నాయి.

-శీలం నరసింగరావు, అలమండసంత

○

పదండి లోపలికి!



ముఖచిత్రం:
వర్ధమాన 'గౌతమి'
(ఫొటో: జి.కె. నరసింహం)

వై వారం:

శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి కామగచెట్టు (కథల కాణాచి).

ఈవారం ప్రత్యేకం:

విద్యుత్‌కోత అనే గాఢాంధకారం!(సంపాదకీయం)-5, పాముల భక్షకుడు-నాగభౌరవ చౌదరితో కాకానికమల ఇంటర్వ్యూ-6, పాము-పగ (పెద్ద కథ ప్రారంభం!)-8, క్యాబినెట్ బెర్త్‌లలో ఖాళీలు (తాజాకాలమ్)-12, సూపర్‌హీరో సుమన్‌తో మన్నెం శారద ఇంటర్వ్యూ- 20, ఆరె.కె. అంటే అందరికీ భయమే -24, మీ అరచేతుల్లో చెమటలు పోస్తాయా?-48, క్రొత్త రకం క్రీడ ట్రయోత్లాన్-69.

కథలు:

విలువలు- 15, శిష్య దక్షిణ (టానా కథ) -27, 'అది' అంటే 'ఇది' - 38, అత్తయ్య సన్నిధి (దెయ్యం కథ) -50, పాపం ఆనందరావు- 64.

సీరియల్ నవలలు:

మన్నెం శారద -సూపర్‌హీరో-18, అమరేశ్వరరావు-హిట్‌లిస్ట్-30, చల్లా సుబ్రహ్మణ్యం- లవ్‌గేమ్-42, శాతవాహన- వజ్ర సంకల్పం-56, నవ్వులనదిలో (హాస్య నవలిక).-66.

వ్యాసాలు, శీర్షికలు:

వీక్లీపోస్ట్-4, ప్రశ్నావళి-14, మీ జి.కె. ఎంత?-16, హల్లో డాక్టర్ నేనేం చెయ్యాలి?-26, న్యాయ చట్టం -37, టిట్ ఫర్ టాట్-49, యువతా కవితా-55, హమేషా-తమాషా-63, ఈ వారంలో మీ యోగం-72, వ్రజభూమి అంటే ఏమిటి?-73.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్!

ఎడిటోరియల్ అడ్వయిజర్: శివలెంక రాధాకృష్ణ ఎడిటర్: వీరాజీ ముద్రాపకుడు: ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

విజయవాడ 27-4-1990 శక సం. 1912 వైశాఖమాసం 7వ తేదీ

"విద్యుత్ కోత అనే గాఢాంధకారం!"

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రాష్ట్రం కాదు. వ్యవసాయ ప్రధాన దేశం. అయితే పంపు సెట్‌లు పని చేస్తే తప్ప రైతుకి "రెక్కాడదు"-అదే లేదు యివాళ! ఎండాకాలం అంటే కేవలం యెండలే మండిపోతాయి అనుకుంటే సూర్యభగవానుణ్ని తిట్టుకుంటూ జనాలు భరిస్తారు కాని - విద్యుచ్ఛక్తి కోత అనే "రంపపు కోత" వొకటి పారిశ్రామిక, వ్యవసాయ, వ్యాపార, జనజీవన రంగాలన్నింటిని నమిలేస్తున్నది. ఇల్లు కాలిపోతూ వుంటే మంటలు చల్లార్చడానికి బావులు త్రవ్విన చందాన పథకాలు, ప్లానులు వేస్తుంది మన ప్రజా ప్రభుత్వం - వానలు కురిపించని 'దేవుడు' యిది ఎండాకాలం కనుక తన తప్పు లేదంటూ తప్పుకుపోతాడు - కాని థర్మల్ విద్యుత్‌కు అవసరమైన "బొగ్గు" లేదంటూ తప్పుకుపోయే ప్రజా పరిపాలకుల మాటేమిటి?

జలవిద్యుత్ మీద మూడింట రెండు వొంతులు ఆధారపడే రాష్ట్రం మనది. ఎండలు ముదిరేయో లేదో రిజర్వాయర్‌ల నీటి మట్టం తరిగిపోతుంది. పవర్ కట్ కటకట ప్రారంభమవుతుంది. గాలి నుంచి ధూళి నుంచి "గ్యాస్" నుంచి యిదుగో విద్యుత్ అదుగో ఎలక్ట్రిసిటీ అంటూ ఏటా 'గాలి' కబుర్లు చెప్పడం మాయ చెయ్యడం జరుగుతున్నదే! ఇక బొగ్గు నుంచి "కరెంటు" తీసే ఘనమైన విజయవాడ థర్మల్ కేంద్రం - అసలైన ఇంధనం ఆ "బొగ్గు" సప్లయి లేక బజ్జొన్నది. కొత్తగూడెంలో కూడా బొగ్గు చాలక ఆ విద్యుచ్ఛక్తి చప్పున చల్లారిపోయింది. - చావు కబురు చల్లగా చెప్పినట్లు యీ బొగ్గు కట కట వార్తని తాపీగా ప్రకటించి - మరింత "పవర్ కట్"ని విధించింది రాష్ట్ర ప్రభుత్వం! ఏమైనా అంటేపై యేటికి అంటూ నాలుగు ప్రాజెక్టుల పేర్లు చెప్పి - అవి పూర్తి అయితే మనకి "వొద్దు" అన్నా కరెంటు సప్లయి అంటూ ఎండ మావులు చూపెడతారు!

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ నుంచైనా ఆంధ్రప్రదేశ్‌కి కనీసం దాని ఉత్పత్తిలో మూడోవంతు వచ్చేలాగ ప్రయత్నించిందా మన గవర్నమెంటు? లేదు. అక్కణ్ణించి మనకు అందే అంతంత మాత్రపు ఏటా సప్లయి అలాగే వుంటుంది. ఏటా అదనంగా కనీసం *400* నుంచి *500* మెగా వాట్‌ల అవసరం మన రాష్ట్రానికి వుండగా అసలుకే మోసం అన్నట్లు వేసవి కాలంలో మన థర్మల్ కేంద్రాలు మూలపడతాయి. జలవిద్యుత్ కేంద్రాలు మూతపడతాయి! ప్రకృతి చేసింది కొంత మనుషులు చేసింది మరింతగా వో ఏడాదికి, వో సంవత్సరం - "పవర్ కట్" గొడ్డలి పెట్టు పెద్దదై పోతున్నది - విజయవాడలు విజ్జేశ్వరాలు అంటూ పోయిన జూన్‌లో కొండంత ఆశలు పెంచుకున్నాం - కాని యీ సంవత్సరం - షరా మామూలే - విద్యుత్ కోత అనే సామాజిక పారిశ్రామిక గాఢాంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాం.

ఒప్పుకుంటాం మొత్తం అవసరాలలో *60* శాతం పైగా మనం 'జలాధారంగా' బ్రతుకుతున్నాం అని. కాని మరీ యింత "నిరాధారంగా" పవర్ సప్లయి స్థితి వుండటానికి కారణం ఎవ్వరు!? ఇప్పుడు దారుణమైన చండప్రచండమైన ఎండలు కాయించే ప్రకృతి - యీ ఫలితంగా రేపు జలాశయాలు పొంగిపొర్లే విధంగా వానలు కురిపిస్తుంది కాని యిప్పుడు అరచేతిలో వైకుంఠం మార్కు ప్రాజెక్టులు చూపించే ప్రజా ప్రతినిధులు, ప్రజా పాలకులు రేపు ఒక్క "యూనిట్" కరెంట్ కూడా సృష్టించలేరు. అనుభవం మీద తెలుగు ప్రజలు నేర్చుకున్న గుణపాఠం యిది-

పేదలకు యిండ్లు - దీనులకు బండ్లు అంటూ జనాకర్షక పథకాలకు ఉబలాటం చూపించే రాజకీయవేత్తలు నిత్యావసర వస్తువు పారిశ్రామిక మనుగడకి [ప్రగతి అనకండి అది చాలా పెద్ద మాట] ఆధారమైన అతి ముఖ్యశక్తి అయిన విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని అలక్ష్యం చేసింది అనటానికి వేరే దృష్టాంతాలెందుకు? - ముందు జాగ్రత్తలు - ఎండా కాలం కోసం వానా కాలంలోనే పూర్తి అయ్యే పథకాలు లేని దుస్థితి మనది - వెనుకటి గవర్నమెంటు పథకాలను సకాలంలో అమలు చేయలేక పోయింది కనుక మేము అశక్తులం - నిస్సహాయులం అంటూ యిప్పటి గవర్నమెంటు - ఓడిపోయి గద్దెదిగిపోయిన వారి మీద 'తప్పు' నెట్టివేయవచ్చును. కాని దీనివల్ల ఒక "వోల్టు" కరెంటు సప్లయి జరిగినంత ఫలితం కూడా ఉండబోదు! "ముద్దనూరు", "విజయవాడ"ల విస్తరణ అంటూ మభ్యపెట్టడం మరీ తప్పు - "బొగ్గు"ను ఎలాగో అలాగ తెచ్చుకోవాలి - సాంకేతిక లోపాలు రాకుండా ముందే "ఫూల్ ప్రూఫ్" పద్ధతులు తయారు చేసుకోవాలి! "బయ్, బారో ఆర్ స్టీల్" అన్న పద్ధతిలో మన రాష్ట్ర గవర్నమెంటు విద్యుచ్ఛక్తిని కనీస అవసరాల నిమిత్తమైనా తీసుకురావాలి!

ఏటా అనుకున్న ప్రాజెక్టులు రాక, వచ్చినవి పూర్తికాక పెరిగిపోయే అవసరాలున్నచోట ముందుగా ఊహించి నడుం వంచి మనసు పెట్టి పని చేయలేని "ప్రభుత్వం" - అదే పార్టీ ప్రభుత్వమైనా అభిశంసనీయమే! "పవర్" కోసం పాలిటిక్స్ ఓ. కె. కాని పవర్ సప్లయికి పాలిటిక్స్ అవశ్యంవర్జనీయం - లేదా శిక్షార్హం! ○

పాముల భక్షకుడు

ఇంటర్నేషనల్ స్నేక్ ఈటర్
మిస్టర్ నాగభైరవ చౌదరి
అంటున్నారు శ్రీమతి కాకాని కమల

కళలు ఎన్నోరకాలు (64). అందులో భయంకరమైనవి, భావయుక్తమైనవి, ఆనందకరమైనవి, ఆహ్లాదకరమైనవి, విషాదమైనవి, వికృతమైనవి, విలక్షణమైనవి.... ఇలా ఎన్నో!

"కోటి విద్యలు కూటికొరకే"
కళ కళ కోసం కాదు.
కాసు కోసమే" అన్నది అక్షరసత్యం.

కాని మిస్టర్ చౌదరి కళ కాసు కోసం కాదు. కేవలం కళ కోసమే అంటే అతిశయోక్తి కాదు.

ఎందుకంటే డబ్బు కోసమే అయితే అంత సాహసం చెయ్యాలా? విషసర్పాలతో చెలగాటమాడి, శరీరాన్నంతా విషమయం చేసుకొని, జీవితాన్ని పణంగాపెట్టాలా?

ఏ మగవాడైనా డబ్బు సంపాదించేది పెళ్ళాం బిడ్డల కోసమే. కాని "కళ" కోసం ఆ పెళ్ళాం బిడ్డల్ని త్యాగం చేసిన గొప్ప కళా పిపాసి నాగభైరవ చౌదరి.

నాగభైరవ చౌదరితో
కాకాని కమల
స్పెషల్ ఇంటర్వ్యూ

నల్లగా మెరిసే శరీరంతో, పెద్ద పెద్ద కళ్ళతో ఎత్తుగా, పహిల్వాన్‌లా అనిపిస్తాడు శ్రీ చౌదరి.

(నాగు) పాము తిన్నప్పుడు ఇంకా భయంకరంగా అనిపిస్తాడు. అతని పెద్ద కళ్ళు ఎర్రగా అయి క్రమంగా అవి నలుపు రంగుకి (రెడ్డిష్ బ్లాక్) తిరుగుతాయి. అతని శరీరం కూడా నల్లగా మాడిన ఎరుపు రంగుకి తిరుగుతుంది. డంకర్డ్‌గా మత్తుగా అనిపిస్తాడు. నోట్లోంచి నురగ వస్తుంది.

'బిగ్ షో' ఇచ్చి నాగుపాముని పడగతో సహా తిని తన ఛాంబర్‌లో కూర్చున్నప్పుడు మొదటి సారిగా నేను అతడితో మాట్లాడాను.

చాలా మాట్లాడాలని వెళ్ళాను. కాని ఎర్రటి కళ్ళతో మత్తుగా వున్న అతడ్ని చూస్తూ ఎక్కువ మాట్లాడలేకపోయ్యాను. అంత మత్తులోను అతను మాత్రం చక్కగా మాట్లాడాడు. నాకే అప్పాయింటుమెంటు ఇచ్చాడు. "మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను. లేదా... మీరు వచ్చినా సరే..." అన్నాడు. నేనే వెళ్ళాను. అతని గది ముస్లిం సంప్రదాయంలో అలంకరించి వుంది. కాయర్‌తో అల్లిన పెద్ద కార్పెటు దాని పైన గోడ వారగా పెద్ద పరుపు, అటు ఇటు ఎత్తుగా వున్న బాలీసులు.

నేను వెళ్ళేసరికి శేషశాయిలా అరమోడ్పు కళ్ళతో బాలీసులకి ఆనుకొని పడుకొని వున్నారు.

టేప్‌లో హిందీ పాటలు వినిపిస్తున్నాయి.

"మీకు హిందీ పాటలు ఇష్టమా?" అన్నాను (భయంగా పాములున్నాయేమోనని చుట్టూ చూస్తూ.)

"కాదు. నాకు తెలుగు పాటలు ఇష్టం. అవీ ఓల్డు సాంగ్స్ అయితే ఇంకా బాగా ఇష్టం" అన్నారు.

"ఎవరి పాటలంటే ఎక్కువ ఇష్టం?"

"ఘంటసాల పాటలు. ట్రాజెడీస్ బాగా ఇష్టం."

"ఎందుకని ట్రాజెడీలు ఇష్టం?"

సిగరెట్ తీసి వెలిగించాడు.

"నా జీవితంలోనే ట్రాజెడీ వుంది. నా ఫ్యామిలీ ఫ్యాయిలర్ అయిపోయింది. అందుకని నాకు ట్రాజెడీ పాటలు చాలా ఇష్టం" అన్నాడు పొగ వదులుతూ.



పాము కోరల్ని తనపళ్లతో పీకుతున్న మిస్టర్ చౌదరి. ప్రక్కన వున్నవారు అతని అసిస్టెంటు బరికత్ బై



"ఇప్పటికి ఎన్ని ప్రదర్శనలు ఇచ్చారు?"

"రెండు వేల ఐదువందల పైగా వుండచ్చు సిస్టర్"

"అంటే ఎన్ని పాములు తిన్నారు?"

"2500 పాములు. అన్ని విషంతో వున్న నాగుపాములే"

"మీ ప్రోగ్రామ్సు షెడ్యూల్స్ ఎలా వుంటుంది?"

"ఒకరోజు పది ప్రోగ్రామ్సు (ప్రొద్దుటూరు) కూడా ఇచ్చాను."

"అంటే ఒకరోజు పది పాములు తిన్నారు?"

"అవును" అన్నాడు చక్కగా నవ్వాడు.

"రోజుకి ఎన్ని చుక్కల విషం మీరు

(71 వ పేజీ చూడండి)


అందరిలో
మీకో ప్రత్యేకత
• స్వచ్ఛమైన పట్టుచీరలు • ఫ్యాన్సీచీరలు
• డ్రెస్‌మెటీరియల్స్
• సల్వార్‌సూట్లు
మరియు సూటింగ్ • షర్టింగ్
కంచి పట్టుచీరలకు
ప్రత్యేక నిలయం
బొమ్మన సారీ మందిర్
తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్.
ఫోన్ : 241504
Creative Circle

పాము పగ

కాకాని కమల



విశాలమైన ఆ గదిలో మధ్యగా వేసిన పట్టె మంచం మీద భూషణం కాళ్ళు ముసగ

అయినా అదురు తగ్గని భూషణంకి అపాటికే ఒళ్ళంతా చెమటలు పడుతూంది.

పై తుండుతో మొఖం అద్దుకుంటూ, తడారి పోతున్న పెదాల్ని నాలికతో తడుపుకొంటు "ఒరే! ఈడనే వుండండిరా. ఏడకి పోబాకండిరా..."

అక్కడక్కడ పడివున్న కొండరాళ్ళతో, విపరీతంగా పెరిగిపోయిన ముళ్ళ చెట్లతో – డొంకలతో స్థలం కాలు పెట్టటానికి వీల్లేకుండా వుంది. కూలీలు కొండరాళ్ళని పగల కొట్టి తరలించారు.

ముళ్ళ మొక్కలు నరికి నిప్పు పెట్టారు.

దీసుకుని కూర్చున్నాడు.

దక్షిణంగా వున్న పెద్ద కిటికీని తలుపులు మూసి గట్టిగా బిగించారు....

ఆ గదికి తూర్పు ముఖంగా వున్న ఒకే ఒక్క గుమ్మం తలుపులు మాత్రం బార్లా తెరిచి వుంచారు.

తెరచి వున్న ఆ తలుపులకి గడప వారగా అటు – ఇటు ద్వారపాలకుల్లా ఇద్దరు వస్తాదుల్లాంటి పాలెగాళ్ళు నల్లరాతి శిల్పాల్లా నిల్చుని వున్నారు.

వాళ్ళ చేతుల్లో పెద్ద దుడ్డు కర్రలు వున్నాయి. గడపవారగా వున్న తూములో గుడ్డలు కుక్కి పెద్ద రోకలిబండని అడ్డంగా పెట్టి తూముని మూసేశారు.

భూషణం కూర్చున్న మంచం చుట్టు మంత్రించిన "నల్ల మినుములు" చల్లారు.

మంచానికి కాస్త దూరంగా పాముల నర్సయ్య కొడుకు "నాగులు" చేతిలో నాగస్వరం పట్టుకుని సిద్ధంగా కూర్చున్నాడు.

ఎందుకైనా మంచిదన్న ముందు చూపుతో ఎరుకల వాళ్ళ దగ్గర్నుంచి ఒక ముంగిసని తెచ్చి గది గుమ్మం ముందు స్తంభానికి కట్టేశారు.

భూషణం భార్య అరుంధతి తలారా స్నానం చేసి నాగేంద్రుడి గుడికి వెళ్ళి అభిషేకాలు పూజలు చేయించటంలో నిమగ్నం అయ్యింది

మూడు పొద్దులు నిర్విరామంగా పూజలు చేస్తూ వుపవాస దీక్ష మౌనవ్రతం ప్రారంభించింది.

భూషణంకి ఏ వ్రతం లేదు.

కాని తినబోతే మెతుకు రుచించటం లేదు.

కన్ను మూస్తే నిద్ర రావటం లేదు.

ఘుమఘుమలాడేలా అత్తరు సెంట్లు పులుముకొని నలుగురు వెంట నడుస్తుంటే ఎప్పుడూ పగలబడి నవ్వుతూ తీవిగా రొమ్ము విరుచుకుని తిరుగుతూ హమేషా పూలరంగడిలా వుండే– చిన్న సైజు జమీందార్ లాంటి– భూషణం చిన్నబొయ్యాడు.

ఆయన మొఖంలోని కండరాలన్ని బిగుసుకున్నాయ్ కత్తి వేటుకి నెత్తురు చుక్క రాలనట్లు మొఖం వెలాతెలాబోతూంది గాంధ్రు గాంధ్రు మంటు పులిలా వుండే భూషణందొర పిల్లి అయిపొయ్యాడు.

చీమ చిటుక్కుమన్నా పులిక్కిపడుతూ.... "ఉరేయ్ రంగడూ... ఓరి ఎంకటి. . సూడండ్రా" అని బెంబేలెత్తినట్లు అరుస్తున్నాడు.

"ఈడనే వున్నాం దొరా మీరు ఒల్లకొండి ఏం బయ్యం నేదు" అంటూ గడపవారగా నిల్చున్న రంగడు ఎంకటి మీసాలు మెలేసి గరిడి సాము చేసినట్లు చేతుల్లోని దుడ్డు కర్రల్ని గిరగిరా అటు యిటు తిప్పుతున్నారు.

అంటున్నాడు బేలగా. చేతికున్న తాయెత్తుని సవరించుకుంటు జేబులో వున్న 'వేరు'ని ఒకసారి తీసి చూసుకొని మళ్ళీ జాగ్రత్తగా జేబులో వేసుకుంటున్నాడు.

"ఆ వేరు, తాయెత్తు మీ తాన వున్నంత వరకు మీకేం బయ్యం నేదు అంటున్నా గదా దొరా. ఎందుకంత బెంబేలెయితరు" అంటు నాగులు ఓదారుస్తున్నాడు.

"ఏమోరా నాగులు... ఎందుకో గుండెంతా గుబులయితుందిరా" భూషణం గొంతులో మనోవ్యధ. ఎంత ఆదుపు చేసుకున్నా పల్చగా కళ్ళల్లో నీళ్ళు చిమ్ముతున్నాయి.

నిన్న సాయంత్రం నుంచి భూషణం పరిస్థితి ఇలాగే వుంది. రెండు దోసిళ్ళ మందాన పెద్ద పడగతో, సుమారు మూడు బారల పొడవులో అంత లావున నల్లగా నిగనిగ లాడిపోతూ, అప్పుడే కుబుసం విడిచిన తాచు భూషణాన్ని పగ బట్టింది.

* * * * * * *

ఆ ఊరి కంతటికి మోతుబరి రైతు, ఆ ఊరి ప్రెసిడెంటు. మకుటం లేని మహారాజు భూషణం.

భూషణం తండ్రి మాజీ ఎమ్మెల్యే. పదవిలో వుండగానే కీర్తిశేషుడయ్యాడు తండ్రి స్థానాన్ని భర్తీ చెయ్యాలని తహతహ పడుతున్నాడు భూషణం అంతో ఇంతో రాజకీయ పరిజ్ఞానం పలుకుబడి సంపాయించుకున్నాడు. వచ్చే ఎలక్షన్స్‌లో నిల్చోవటానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేసుకుంటున్నాడు.

సుమారు యాభై ఎకరాల మామిడి తోట, పాతికెకరాల మాగాణికి భూకామందు. ఇందులో సెంటు భూమి కూడా భూషణం పేర్న లేదు. అంతా పెళ్ళాం పేర్న, కొడుకు పేర్న రాసేశాడు.

అందుకని ఆ మధ్యన ప్రభుత్వం పలుకుబడితో ఊరికి కాస్త వెలుపలగా వున్న మెట్టని– (ఇరవై ఎకరాల పోరంబోకు స్థలాన్ని)– చౌకగా కొన్నాడు.

ఆ స్థలంలో కొత్త పద్ధతులతో వ్యవసాయం చెయ్యాలని ఆలోచన. చేతులో చమురు వున్న వాడు కావటంతో ఖర్చుకు వెనుకాడకుండా కూలీలని పెట్టి స్థలం బాగు చేయించే పని మొదలు పెట్టాడు కూడా.

గోప్పులు, గోతులు పూడ్చారు. అంతవరకు పని సజావుగా జరిగిపోయింది. కాని పొలం మధ్యకి వచ్చేసరికి పని కుంటుపడింది. కూలీలు గునపం ఎత్తటానికి వెనుకంజ వేస్తున్నారు.

కారణం–

పొలం మధ్య ఎత్తుగా చెదలు చెదలుగా లోతైన సొరంగాలతో పేరుకు పోయిన పెద్ద "పాముల పుట్ట" ఒకటి వుంది.

దాదాపు మూడు నాలుగు కుంట్ల స్థలంలో మనిషంత ఎత్తులో ఆ పుట్ట చాలా పెద్దగా... కాస్త భయం కలిగించేలా వుంది.

పిల్లలు లేని స్త్రీలు, నాగదోషం వున్న వాళ్ళు పండగ పర్వదినాల్లో ఆ పాముల పుట్టకి పూజలు చెయ్యటం రివాజు.

అందుకు నిదర్శనంగా ఆ పుట్ట మీద అక్కడక్కడా పసుపు కుంకాలు ఎండిపోయిన పూలు అక్షింతలు, అరిటి పండు ముక్కలు చలిమిడి, చిమ్మిలి ఛాయలు కనిపిస్తున్నాయి.

ఆ పదార్థాల చుట్టు చీమలు పుట్టలుగా చేరి బారులుగా పయనిస్తున్నాయి.

నిజానికి అది చీమలు పెట్టిన పుట్టే.

అందులో పాము వుందో లేదో తెలియదు.

కాని కూలీలు అంతా దాన్ని పాము పుట్టే అనుకోవటం జరిగింది. అందుకే గునపం ఎత్తటానికి వెనుకాడుతున్నారు.

అక్కడికి శంక తీరక దూరంగా చద్ది క్యారేజీలు పట్టుకొని కూలి పన్లకి పోతున్న ఆడంగుల్ని పిలిచి "ఏ మమ్మా! ఇందులో పావు గాని వుందా?" అని అడిగారు కూలీలు

"ఏమో నయ్యా! తెల్వదు. కాని మా గూడెపోల్లం అంతా నాగుల సవితి నాడు పాలు పొయ్యాను ఈడకే వస్తాం" అన్నారు నవ్వుతూ.

దాంతో కూలీల పరిస్థితి అటు – ఇటు అయ్యింది. అంతవరకు ముళ్ళ మొక్కలు నరుక్కుంటూ రాళ్ళని దొర్లించుకుంటు చకచకా పన్లు కానిచ్చిన కూలీలు ఆ పాము పుట్ట దగ్గరకి వచ్చే సరికి గొడ్డళ్ళు దించేశారు. దిక్కులు చూడటం మొదలు పెట్టారు ఎటూ తోచనట్లు....

దూరంగా కాల్వ గట్టు మీద కూర్చుని కొబ్బరి

బొండం తాగుతున్న భూషణం అది గమనించి "ఏందిరా? ఆ పుట్ట కాడికి వచ్చే సరికి అట్టా ఆగిపోయినారు. తవ్వండ్రి" అంటూ గట్టిగా కేక పెట్టాడు.

కూలీలు చేతులు నలుపుకుంటు "పావు పుట్ట దొరా...." అన్నారు వినయంగా.

"అయితే ఏందిరా "గట్టిగా కసిరాడు భూషణం.

కూలీలు ముఖాలు చూసుకున్నారు.

"అందులో పావు గిట్ట వుంటే పాపం తగుల్తుంది దొరా"గయ్య మన్నాడు భూషణం.

"ఏందిరా పాపం తగిలేది? అయినా అందులో పావు ఎట్టా వుంటుందిరా.... అది చీమల పుట్ట.... తెలుస్తునే వుందిగదరా... తవ్వండ్రి. ఎరా నారిగా... ఎత్తు గెడ్డపార...." అన్నాడు. పులి గాండ్రు మంటున్నట్టు గభాల్న గట్టు మీంచి లేచి కూలీల మధ్యకి వచ్చాడు భూషణం.

ఆ అదురుకి భయంతో చేతుల్లోని గునపాలు పైకి ఎత్తారు కూలీలు.

"ఒరే ఎంకటి.... ముందుగా నువ్వెయ్యరా గెడ్డపార......" అన్నాడు భూషణం ఆజ్ఞాపిస్తున్నట్టు.

భయంతో ఎంకటేసు గభాల్న రెండు చేతుల్తో గునపం పైకెత్తి బలంగా పుట్టమీద పోటు... వెయ్యబొయ్యాడు.

కాని నుదురంతా చెమట పట్టింది. చేతులు వణికాయి.

నిండు నెల్లతో వున్న భార్య "లచ్చిమి" జ్ఞాపకం వచ్చి గభాల్న ఎత్తిన గెడ్డపార కిందకి దించేశాడు.

జావ కారిపోతున్నట్టు పుట్టకేసి చూసి చప్పున అడుగు వెనక్కి వేశాడు.

దొర పుగ్గుడైపొయ్యాడు. మండిపడుతూ–

"ఒరి నీయ..... ఏ వైందిరా నీ కియ్యాళ. మస్తుగాని ఎక్కిందా ఏం?" భూషణం గుడ్లురిమాడు ఎర్రగా చూస్తూ.

ఎంకటి రెండు చేతులు జోడించాడు.

"చమించండి దొరా! మా ఆడది నెల్లు నిండి పొట్టతో బరువుగా వుంది. ఈ పాపం నా సేత సేయించకండి. మా ఆడదానికి అసలే నాగదోసం వుందని కోయదొర చెప్పిండు. అందుకని ఈ పుట్ట కాడకే వచ్చి అది పూజలు సేసింది" నీళ్ళు నమిలాడు వెంకటి.

"ఏరా జోగులూ.... ఆడికంటి పెండ్లాం నీళ్ళోసుకుంది. నీ కేమయిందిరా....?"

"ఒద్దు దొరా... దయసేసి ఆ మాట అనమాకండ్రి. నాగదేవత మా ఇలవేలుపు.... పుట్ట తవ్వితే కండ్లు పోతాయని మా అమ్మ అస్తమానం సెప్పుద్ది. ఈ పాపం నా సేత సేయించమాకండి దొరా.... మీ కాల్మొక్త....."

భూషణం దెబ్బ తిన్నట్టు చూశాడు.

"అంతేరా. జేబులో డబ్బు తీసుకున్నట్టు అవసరం వచ్చినప్పుడు ఐదొందలియ్యి దొరా వెయ్యి ఇయ్యి దొరా అంటు నా తాన డబ్బు తీసుకు పోవటానికే నేను అక్కరకి వస్తాను గాని తీరా నా పనికాడికి వచ్చే సరికి మొగం సాటేసి అడుగు ఎనక్కి వేస్తార్రా? లం.... కొడుకుల్లారా.... నా మాటంటే మీకు కాతరు లేదురా?" వుగ్రుడయిపోతూ పళ్ళు పటపట కొరికాడు భూషణం.

"నీ బాంచెన్... కాల్మొక్త దొరా! అంత మాటనమాకండ్రి. మా నాయన రోగానికి, మా సెల్లి పెండ్లికి అప్పు తీసుకున్న మాట నిజమే. గాని పుణ్యానికి దానంగా తీసుకు పోలేదు గద దొరా.... మా పొలం తాకట్టు పెడితిమి. మిత్తి గడుతుంటిమి. ఎట్లగయినా ఈ సంకురేత్తిరి లోగా మీ అప్పు సెల్లించెయ్యాలనే మేం తాపత్రయ పడుతుంటిమి. నీకు తెల్వందేముంది దొరా...?"

దొర క్రోధంతో తల ఎగర వేశాడు.

"అంతేరా! మాటలు నేర్చిన కుక్క ఇస్కో అంటే ఇస్కో అంటుంది. ఒడ మీదున్నంత సేపు ఓడ మల్లయ్య. ఒడ దిగినంక బోడి మల్లయ్య. ఇప్పుడు నీకింక నా అవసర మేముందిరా. ఇంగ ఇట్లనే వస్తయ్యి మాటలు" అంటూ భూషణం వెనక్కి తిరిగి తన ప్రక్కనే వున్న పాలెగాడ్ని చూస్తూ "ఒరే నూకరాజు. మీ తమ్ముని సదువుకి డబ్బు అడిగినావు కదరా?"

"అవు దొరా..." వినయంగా చేతులు నలుపు కున్నాడు.

"మిత్తి గిత్తి లేకుండా ఎంత కావాలంటే అంతిస్త. గెడ్డపార ఎత్తి పుట్ట తవ్వరా...." కింద పడ్డ గెడ్డపార తీసి అందించాడు భూషణం.

దొర ఆజ్ఞకి అదిరి పడ్డట్టు గభాల్న చెనకడుగు వేసి బెదిరినట్టు చూశాడు నూకరాజు.

"వామ్మో! ఒద్దు దొరా. నువ్వు నాకు డబ్బు ఇయ్యకున్న నయమే గాని పావు పుట్ట మీద చెయ్యి వెయ్యాలంటే నా ఒంట్లో ఒణుకు వస్తుంది దొరా.... నా వల్ల కాదు" దొర అందించిన గునపం కింద పారేసి తలపాగా విప్పి గట్టిగా ఒక్క దులుపు దులిపి భుజాన వేసుకున్నాడు నూకరాజు.

భూషణం రవరవ లాడాడు. కడుపంతా మండినట్లయ్యింది.

"మీ.... ఏ వయిందిరా మీ కియ్యాల? ఇంత పిరికి సన్నాసెధవలల్లె సస్తా రేందిరా? మొగోళ్ళు కాదురా? చీమలు పెట్టిన పుట్టల్ని సూసి భయపడతార్రా? నాలుగు నెల్లుగా ఈడ తిరుగు తుంటిమి... ఇందులో పావు గిట్ట వుంటె మనకి ఒక్కనాడైనా కనిపించక పోయిందిరా?"

"నిజవే గాని మా వల్ల కాద్దొరా?"

"మరి కూలిపనికి కుదిరింది మీరు. మీ వల్ల కాకుంటే ఇంకెవరి వల్ల అవుద్దిరా?"

"ఏమో దొరా మాకు తెల్వదు."

"అవురా! మీ కేటి తెల్వదు. పైసలు గుంజుకోడం మాత్తరం మీకు దెల్సు. పిరికి ఎదవలు మీరు గాని నేను కాదురా. మా తాతల కాలంలో మోకాలి బంటి లోతు బురదలో దిగి ఎగసాయం సేసిన వంశంరా మాది. ఆ గెడ్డపార ఇటు అందుకోండ్రి" భూషణం తావసంగా మీసం మెలేసి, జారుతున్న గ్లాస్కో పంచె పైకి ఎగ గట్టాడు. పాలెగాడు అందించిన పెద్ద గునపం చేతుల్లోకి తీసుకున్నాడు.

"దొరా! నా మాట ఇనండ్రి. పుట్ట కొట్ట కండ్రి" గంగులు హెచ్చరించాడు.

"కొట్టక ఏం చెయ్య మంటావురా?"

"ఆ జాగా వదిలి మిగతా భూమిలో పండిద్దాం".

"ఏందిరా నీ దిమక్కు గాని కరాబయిందేమిరా ఇయ్యాళ? ఇంత ఇసిత్రంగా మాట్లాడుతున్నావ్? మూడు చెక్కల జాగాలో వున్న ఇంత పెద్ద పుట్టని ఒదిలి ఎగసాయం చెయ్యాలా? ఈ రాళ్ళకీ రప్పలకి ఇన్నేసి వేలు పోసి భూమి కొని ఎక్కడికక్కడ పాములని తేళ్ళని జాగా ఒదిలి పెడితే సేసెడిది ఎవసాయం కాదురా... అస్థులమ్ముకుని అడక్క తినాలి...."

"నువ్వు అట్లంటే ఇంక మేం ఏం సెప్పం దొరా?"

"ఏం సెప్పద్దురా! ఈ కాడికి మీరు సెప్పేటోళ్ళు నేను వినేటోడ్ని అయినాను. అయినా మీ చాదస్తం గాని ఈ పుట్టని తవ్వకుండ ఇట్లనే ఒదిలేశా మనుకో – రేపట్నుంచి ఎవసాయం పన్లకి సిన్నా పెద్దా తేడాల్లేకుండా కూలీలు వస్తా రు. ఇందులో గనక నిజంగా పాముంటే ఆళ్ళని కరవదంటారా?"

"కరవద్దొరా! దాని జోలికి మనం పోకుంటె అది మన జోలికి రాదు దొరా..." ఆశగా చూశాడు ఎంకిటి.

భూషణం పకపక నవ్వాడు.

"అసలు ఇందులో పాముంటే కదరా! అయినా మీతో వాదులాట పెట్టుకుంటే నాక్కాదు గాని లెగండ్రా.... సన్నాసెదవల్లారా లెగండ్రి...." అంటు తామసంగా రెండు చేతుల్తో గునపం ఎత్తి బలంగా పుట్ట మీద దెబ్బ వేశాడు భూషణం.

చెదలు చెదలుగా పేరుకున్న పుట్ట మన్నంతా గోపురాలుగ విరిగి పెళ్ళలు పెళ్ళలుగా జలజలా రాలి



వెండితెర వొగ్గనంటున్న రేఖ

ఢిల్లీలోని పారిశ్రామిక వేత్త ముఖేష్ అగర్వాల్‌ను పెళ్లి చేసుకున్న రేఖ తన పెళ్లి నట జీవితానికి అడ్డుకాబోదని ఘంటా పథంగా చెప్తోంది. నాకు 32 సంవత్సరాలే. మరో ఐదు సంవత్సరాలపాటు అగ్రస్థానంలో వుంటానంటోంది. ఆ తర్వాత రిటైరవుతారా అంటే జీవితాంతం నటిస్తానని అన్నదట. అంతవరకు యీమెనే బుక్ చేసుకుంటారన్న గ్యారంటీ ఏమిటో ఈ రేఖా అగర్వాల్‌కి!

అంతస్థులు కూలిపోతున్నట్టు ఎత్తుగా వున్న పుట్ట విరిగి పడసాగింది.

ఆ పుట్ట కంతల్లోంచి పెద్ద పెద్ద నల్ల చీమలు, ఎర్రటి రెక్కల గండు చీమలు.... బారులు బారులుగా బయటికి రాసాగాయి.

భూషణం గర్వంగా మీసం మెలేశాడు.

"సూడండ్రా! ఇది సీమల పుట్టంటే ఇన్నారు కాదు..."

"కాద్దొరా! ఒకోసారి పావులు కూడా వుంటయ్యి".

"వుంటే ఏందిరా? వున్నా ఇప్పుడు ఇందులో వుంది వుండదురా! ఏ చెట్లల్లోకో గుడ్ల కోసం పోయివుంటుంది. మనం ఈ పుట్ట తవ్వేసినాం అనుకో. వేరే నెలవు ఎతుక్కుంటుంది. ఆ పాటికే పన్లు ఆపుక్కూచుంటే ఎట్లరా?" అంటూ రెట్టించిన వూపుతో తామసంగా మళ్ళీ గునపం ఎత్తి పుట్ట మధ్య "ఖంగు" మంటు బలంగా లోతుగా నాటుకునేలా వేశాడు.

అంతే!

భూషణం ఖంగు మని పుట్ట మీంచి తీసిన గునపంతో పాటే "ఖస్సు" మంటు ఫూత్కారం చేస్తూ దాదాపు రెండు బారల పైగా పొడవున్న నల్లతాచు చివ్వున పుట్టలోంచి బయటికి వచ్చింది.

భూషణం బలంగా వేసిన గునపం దెబ్బ దాని పడగ మీద పడిందేమో..... పడగలోంచి ధారలుగా నెత్తురు సరసరా కారిపోతూంది.

పాము రెండు దోసిళ్ళ మందం వెడల్పుగా పడగ విప్పి భయంకరంగా నోరు తెరిచి నాలికలు బయటికి చాపి "బుస్సు బుస్సు" మంటూ ఫూత్కారం చేసింది.

సర్రున తోక మీద నిలబడి, పడగని ముందుకి విసిరి పుట్టముందు గునపం పట్టుకుని నిల్చున్న భూషణం కేసి మిర్రి మిర్రి చూస్తూ నాలుకలు చాపింది.

ఆ విసురికి భూషణం గభాల్న చేతిలోని గునపం కింద పారేసి కెవ్వు మని కేక పెడుతూ కూలీల మధ్యకి పరిగెత్తాడు.

ఏనుగు తొండమంత లావుతో, రెండు బారల పైగా వున్న పొడవుతో – అప్పుడే కుబుసం విడిచినట్టు – నల్లగా నిగనిగ లాడి పోతోంది తాచు.

నల్లటి దాని పడగ మీద తెల్ల చారలతో నాగముద్ర.

ఆ ముద్ర ప్రక్కనుంచి పడగ మీదుగా మాంసం పెల్లుబికి కండ పైకి వచ్చింది. ఆ కండ లోంచి రక్తం ధారలుగా జారిపోతోంది.

ఆ జారుతున్న రక్తంతో పాము పడగ తడిసి ముద్దయింది. జారిన నెత్తురు బొట్లు జలజలా పుట్ట మీద రాలుతున్నాయి.

విషపు నాలుకలు సాచి రక్తం ఓడుతున్న పడగతో "బుస్సు బుస్సు" మని ఫూత్కారం చేస్తున్న ఆ నల్ల తాచుని చూడగానే భూషణంతో పాటు చుట్టూ చేరిన కూలిజనం కూడా గజగజ వణికి పొయ్యారు.

రెండు చేతులు జోడించి మోకాళ్ళ మీద కూర్చుని "నాగరాజా! సామీ.. మన్నించు తండ్రి... మా తప్పు

పాము-పగ

కాయి తండ్రి..." అంటూ దణ్ణాలు పెట్టసాగారు.

పుట్టముందు జరుగుతున్న హాహాకారాలని, ఎత్తైన పుట్టమీద తోక చివర నిల్చున్న నల్లతాచుని చూసి చుట్టుప్రక్కల పొలాల్లో పన్లు చేసుకుంటున్న రైతులు కూలినాలి జనం కూడా బిలబిలా పరిగెత్తుతూ పుట్ట ముందుకి వచ్చారు.

ఆ సందడికి... కేకలకి భయపడిందా అన్నట్టు నల్లతాచు 'బుస్సు'మని భూషణంకేసి పడగ విసిరి పగతో ఫూత్కారం చేస్తూ 'జర్రు'మని పుట్టలోకి జారిపోయింది.

మెరుపు మెరిసి మాయం అయినట్టు క్షణంలో... రెప్పపాటులో ఈ సంఘటన జరిగిపోయింది.

అప్పటికే భూషణం నోట మాటరాక పూర్తిగా చతికిల పడిపొయ్యాడు.

నీళ్ళలో మునిగి లేచినట్టు భూషణం వళ్ళంతా చెమటతో తడిసిపోయింది.

తుఫానులో తీగలా మనిషి గజగజ వణికి పోతున్నాడు. పాలెగాళ్ళువచ్చి గభాల్న భూషణాన్ని పట్టుకున్నారు.

"మేం సెప్తే మీరు విన్లేదు దొరా! పాముతో సెలగాట మాడితిరి?" అన్నాడు నారిగాడు పెద్దరికంగా మందలిస్తున్నట్టు.

"ఒరే నారిగా! ఆ ... పా... వు... నన్ను పగబట్టిందిరా?"

"పట్టింది గద దొరా?"

"మరి ఇప్పుడెలాగరా?" బేలగా చూశాడు.

"ఎలాగేవుంది దొరా? పగబట్టిన పాముని ఇడిసిపెడితే శానా పెమాదం అది ఎట్లయిన పగదీర్చుకుంటుంది. ఆ పెయత్నంలో అది అడ్డొచ్చిన వాళ్ళని కూడా కాటేస్తుంది.

"మరి... ఏం జేద్దాంరా?"

"చెయ్యటానికే వుందిదొరా! ఇంత జరిగినాక ఇంక దాన్ని అట్టా ఇడిసి పెట్టకూడదు. నల్గురం గునపాలు పట్టుకొని చుట్టుతా పుట్టంతా తవ్వతాం.

తక్కిన ఒల్లంతా కర్రలు పట్టుకుని నిల్చుంటారు. పాము బయటికి వచ్చినంక అంతా తలా నాలుగు దెబ్బలు వేస్తే సచ్చి వూరుకుంటుంది. అంతకంటే వేరే మారగం లేదు." అన్నాడు.

"అది ఇంకా ఈడనే వుంటాదిరా. అడుగునుంచి ఏడకో పారిపోయి వుంటాది" అన్నాడు వీరడు.

"ఏడకి పారిపోతుందిలే ఇంతలో... పుట్ట అడుగున నేలమాళిగ దాకా తవ్వుకుంటూ పోతే ఏడనో చిక్కక పోదు."

"అవు అన్నా! ఇంత జరిగినాక దాన్ని సంపకుండా ఒదిలిపెడితే శానా పెమాదం. పన్లమీద నిత్తెం మన పిల్లగాళ్ళు ఆడోళ్ళు తిరుగుతూ వుంటారు. అది పగతో ఎవుర్ని అయినా కాటేస్తే పెమాదం. ఎంతైనా ఇషప్పురుగాయె..." అన్నాడు వీరడు.

అంతా 'సై' అంటే 'సై' అన్నారు.

ఎలాగూ పుట్ట సగందాకా తవ్వారు.

పాము పగబట్టింది.

అది ఒక్క భూషణాన్నే పట్టిందో లేక అందర్ని పట్టిందో...

ఎవరికి తెలుసు?

పగబట్టిన పాము చాలా పెమాదం.


అందుకే అంతా కల్సి దాన్ని ఎలాగైనా చంపాలన్న నిర్ణయానికి వచ్చారు చివరికి.


నల్గురు పెద్ద పాలెగాళ్ళు తలపాగాలు బిగించి గునపాలు అందుకున్నారు.

తక్కినవాళ్ళంతా చేతుల్లో దుడ్డుకర్రలు పట్టుకున్నారు.

అప్పటికే చుట్టు ప్రక్కల పొలాల్లో పన్లు చేసుకుంటున్న కామందులు, రైతులు, కూలీలు అంతా పుట్ట చుట్టూ పెద్ద గుంపుగా కూడారు.

(70 వ పేజీ చూడండి)





ఢిల్లీకే కాదు దేశానికి కూడా పేరు తెచ్చిన "విజ్ఞాన భవనం" అజ్ఞాన జ్వాలల్లో కాలిపోతున్న హృదయవిదారక దృశ్యం.

క్యాబినెట్ బెర్త్‌లలో ఖాళీలు

తాజాకాలమ్ కిరణ్

కొన్ని సమస్యలని తాడోపేడో తేల్చకుండా తాత్సారం చేయడం రాజకీయంలో ఒక అంశం. ఇదిగో అదిగో అంటూ ఆశపెట్టి కొంతమందిని తన కుర్చీ క్రింద గోతులు త్రవ్వకుండా కాపాడుకోవడమే శ్రీ వి.పి. సింగ్ మంత్రివర్గ విస్తరణ వెనుక కనబడుతున్న రాజకీయ పన్నాగం. ఇప్పుడు నియమించిన పద్దెనిమిది మంత్రి ఉపస్థాయి మంత్రులను కలుపుకొని కూడా కేంద్రమంత్రివర్గం సంఖ్య నలభైకి చేరలేదు. స్థిమితం, స్థిరత్వం లేని ఫ్రంటు గవర్నమెంటు యేమాత్రం అజాగ్రత్తగా వున్నా పేకముక్కల మేడలా కూలిపోతుందన్న భయంతోనే 'శ్రీ విశ్వనాథ ప్రతాప్' మొట్టమొదట తన 'దళ్'లోని వివిధ వర్గాలనుతృప్తిపరచటానికే ప్రయత్నంచేశారు. ఎందరోఆశించినట్టుగా'శ్రీ జైపాల్ రెడ్డి'కి కేంద్రంలో సీటు దొరకలేదు. 'దురదృష్టవశాత్తు ఆయన లోక్‌సభకు ఎన్నిక కాలేదు' అని శ్రీ వి.పి. సింగ్ చేసిన వ్యాఖ్య జాగ్రత్తగా గమనించేవారు కొందరయినా వుంటారు. అయినా క్యాబినెట్ హోదాకి తగిన జైపాల్ రెడ్డికి క్రింది అంతస్తు మంత్రివర్గంలో చోటు లేకపోవడంతో ఉత్తరోత్తర క్యాబినెట్ హోదా లభించగలదన్న ఆశకి అవకాశం కలిగింది. 'బిజూపట్నాయక్'గారి అనుయాయులకి, 'అజిత్‌సింగ్'గారి అభ్యర్థులకి చోటు లభించడం ఆశ్చర్యకరమేమి కాదు. శ్రీ దేవీలాల్‌కి ఇద్దరు సహాయ మంత్రుల నివ్వడం కూడా శ్రీ వి.పి. సింగ్ రాజకీయ సమర్థతకి నిదర్శనం. 'అధికభారంతో నలిగిపోతున్నాడు.' అని కొందరంటున్న పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి 'శ్రీ ఉపేంద్ర'కు శ్రీ సత్యపాల్‌మాలిక్, 'శ్రీ జగదీప్‌ధన్‌ధార్'లు కుడి ఎడమల డాల్ కత్తుల్ మెరయగా అన్నట్లు సహాయపడుతూ వుంటారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల కాలంలో మరియొక మంత్రివర్గ విస్తరణ లేదు అని వి.పి. సింగ్ ప్రకటించినప్పటికీ క్యాబినెట్ మంత్రుల జాబితా ఒకటి వస్తుందని ఆశించేవారి సంఖ్య కనీసం రెండు పుంజీళ్ళు వుంటుంది.

'విచ్చలవిడిగా విద్రోహం'

గజనీ మహ్మద్, ఘోరీ మహ్మద్‌లు కోటలు కొల్లగొట్టి, దేవాలయాలు ధ్వంసం చేసి చరిత్రను కళంకపరిచారని తెలుసుకున్నప్పుడు శతాబ్దాల క్రితం జరిగిన ఘోరాలు కనుక మనకు 'బ్లడ్

ప్రెషర్' పెరగదు కానీ, దేశ రాజధానిలోను, కాశ్మీర్, పంజాబ్‌ల్లోను యివాళ జరుగుతున్న విద్రోహచర్యలు దేశ 'విజ్ఞాన' సంపదని కొల్లగొడుతున్న తీరు హృదయాన్ని కలిచివేస్తున్నది. అంతర్జాతీయ స్థాయిలో వున్నత ప్రమాణాలతో అధిక వ్యయంతో నిర్మింపబడ్డ 'విజ్ఞాన్ భవన్' కేవలంపరుశురామప్రీతిఅయిందనిఎవ్వరూ నమ్మరు. ఈ శతాబ్దాంతానికి కూడా మళ్లీ అటువంటి భవనం నిర్మించలేం. దేశంలో వున్న అన్ని వస్తువుల్లోను కల్తీ జరిగినట్టే దేశభక్తిలో కూడా కల్తీ విపరీతంగా కలిసిపోయిందని 'విజ్ఞాన్ భవన్' విధ్వంసకాండ మనల్ని హెచ్చరిస్తోంది. సరిహద్దుల్లో పాకిస్తాన్ సైనికుల కదలికల మీద, లాహోర్ సైన్యాలు మనమీద దెబ్బ తీయగల ప్రాంతాల గురించి యెప్పటికప్పుడు వివరంగా వి.పి. సింగ్ గారికి నివేదికలందజేసి వారిచేత ఉద్వేగభరితమైన ఉద్రేక పూరితమైన హెచ్చరిక ప్రకటనలు చేయించగల మన గూఢచారి వ్యవస్థలు- చాపక్రింద నీరులాగా వుండి దేశ అమూల్య సంపదను నాశనం చేస్తున్న టెర్రరిస్టుల ఆగడాల వైఖరిని పసిగట్టలేకపోవడం సిగ్గు సిగ్గు.

ఆర్టికల్ 370

కాశ్మీర్‌మీదమొదటినుంచి బి.జె.పి.కి ప్రత్యేక అభిప్రాయాలున్నాయి. దేశంలో అన్ని రాష్ట్రాలకీ వున్న హోదాకి, ప్రతిపత్తికి తేడావుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కాశ్మీర్ గవర్నర్‌కి పరోక్షంగా ప్రత్యేక హక్కుల్ని కల్పించింది. ఇలాజరగడానికిచారిత్రకకారణాలెన్నోవున్నాయి. ఎన్నిమినహాయింపులు, హామీలుయిచ్చినా, కాశ్మీర్ సమస్య మాత్రం నెత్తురు సంక్షోభమే అయిపోయింది. కాశ్మీర్ ప్రజల మనోభావం తెలుసుకోవటానికి అక్కడ ప్లెబిసైట్ జరిపించాలని గత నలభై యేళ్ళుగా కాకిగోల జరుగుతూనే వుంది. ఇప్పుడు బి.జె.పి. బాస్ 'ఎల్.కె. అద్వానీ'గారు ఆర్టికల్ 370 మీద రిఫరెండం జరిపించాలీ అంటున్నారు. ఇది దేశంలోని కొన్ని రాజకీయ వర్గాలకి ఆకర్షణీయమైన ప్రతిపాదనే అయినా, ఆచరణీయమైన ప్రతిపాదన కాదు. ఒకవేళ ఆచరణ యోగ్యమే అయినా నేషనల్ ఫ్రంట్ గవర్నమెంటు అందుకు సిద్ధంగా లేదు. దేశంలోని యితర మతాలకు, యితర వర్గాలకూ, కొన్ని జాతులకు రాజ్యాంగయుతమైన ప్రత్యేక హోదా లభిస్తున్నప్పుడు భౌగోళికమైన, చరిత్ర గతమైన కారణాలెన్నో కాశ్మీర్‌కి ప్రతిపత్తిని తెచ్చిపెట్టాయి. 370 ఆర్టికల్ అద్వానీగారి దృష్టిలోనే కాదు చాలామంది దృష్టిలో ఒక మచ్చ. పార్లమెంటరీ డెమోక్రసీ వున్న మన దేశంలో యిటువంటి సమస్యల పరిష్కారానికి పార్లమెంట్ యెందుకు వేదిక కారాదు? శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్‌ని హోంమంత్రి పదవినుండి కదపలేకపోయిన 'అద్వానీ'గారు 370 ఆర్టికల్ తొలగింపుమీద కన్నా, కాశ్మీర్‌లో యిప్పుడు జరుగుతున్న టెర్రరిస్టు కల్లోలానికి అడ్డుకట్ట కాగల సూచనలేమైనా చేయడం మంచిది కదా!

(24-4-90)

ప్రశ్నావళి

–కె. రామలక్ష్మి

జి. వి. కె. రంగారావు, విజయవాడ.

కొందరు మగవాళ్ళు ఎందుకలా పోటీదార్లుగా ప్రవర్తిస్తారు? అర్థంకాదు....

● చాలా మంది మగాళ్ళు పోటీదారులుగా నైనా వుడతారు. లేదా ఉట్టి సుత్తిగాళ్ళుగనేనా తయారవుతారు.... అదే వారి నైజం అనిపిస్తుంది.

రాయపాటి రాణి, హైదరాబాదు.

ఇప్పుడు మీరు ముసలివారై వుండవచ్చు. గాని ఆరుద్ర అదృష్ట వంతుడే మీ వంటి సర్వాంగ సుందరిని ఆయన చేపట్టినందుకు. మీరు మాతో ఏకీభవిస్తారా?

● మీరు అంత అందకత్తెనని అన్నాక ఏకీభవించకుండా ఎలా వుండనుసార్! 'జీవిత పత్రంపై గూడు కట్టుకొమ్మని' ఆహ్వానించారు పాపం!

డి. శేఖర్, హైదరాబాదు.

వాసిరెడ్డి సీతాదేవిపై మీ అభిప్రాయం చెప్పండి.

● నా చిరకాల మిత్రురాలు. స్నేహశీలి. ఉత్తమ రచయిత్రి. మీకు తెలుసో లేదో – నాకామెతో కంటే – ఆమె కథానికలతో ముందు పరిచయం.

కడార్ల రాజేందర్, జగిత్యాల.

రామలక్ష్మిగారూ మీరు మా ప్రశ్నలకు జవాబు లిస్తారు. ఇది మీ కాలక్షేపమా?

● వృత్తి.

మీరు ప్రేమించే వ్యక్తిని ఆరాధిస్తారా? శ్రమించే మనిషిని ఆరాధిస్తారా?

● ఎలా? ప్రేమించడమూ శ్రమే కద?

యు. యు. సుధారాణి, ఎమ్మిగనూరు.

తల్లి తండ్రులు ఇద్దరిలో పిల్లలపై ఎవరికి ఎక్కువ మమకారం వుంటుంది?

● చెప్పడం కష్టం.

ఈ రోజుల్లో చదువు వల్ల ఎందరికి సంస్కారం అబ్బుతోందంటారు?

● కొందరికైనా అబ్బదా అని ఆశ.

ప్రస్తుత విద్యా విధానంపై మీ అభిప్రాయం?

● బ్రతక నేర్పదు. చావనివ్వదు!

న్యాయపతి రమేష్‌బాబు, హైదరాబాదు.

విశ్వామిత్ర చూస్తున్నారా? మీ అభిప్రాయం?

● కలర్‌ఫుల్‌గా వుంది

వి. రామారావు, వరంగల్.

మేనకా విశ్వామిత్రులు పెళ్ళి చేసుకుని సంసారం చేశారా– పురాణాలలో?

● లేదని చెప్తారు. అప్సరసలకి వివాహం ఏమిటి? అది గాంధర్వం అయితే అయివుండవచ్చు. దానికి పుస్తి పూస అక్కరలేదు... విశ్వామిత్రుడు మనిషిగా మారాడని చెప్తే బాగుంటుందని అలా చేశారేమో– తెలియదు!

పసుపులేటి శ్రీనివాసులు, అనంతపురం.

మీరు కుచేలోపాఖ్యానం టి. వి. సీరియల్‌కి రచన చేస్తున్నట్టు పేపర్లో చదివాను. దాన్ని గురించి కొంచెం వివరిస్తారా?

● వివరించడాని కేముంది? కుచేలుడంటే అటుకులు పట్టుకెళ్ళి ఐశ్వర్యం పొందిన పేద స్నేహితుడే కాదు– అన్న వివరాలన్నీ వుంటాయి.

గతంలో మీరు ఏదైనా చలన చిత్రాలకు రచన చేశారా? చేస్తారా?

● చేశాను. ఇక చెయ్యను.

సినిమాకు పాటలు వ్రాయనని శ్రీ ఆరుద్రగారు అన్నారు. అలా ఎందుకన్నారు?

● ఈ నాటి సినీ గీతాలు వింటూ కూడా మీరీ ప్రశ్నవెయడం ఏం బాగులేదు!!

దగాని సుధ, ఉయ్యూరు.

స్త్రీలను చూసి స్త్రీలే ఎందుకు అసూయ పడతారు?

● అసూయ ఒకరకమైన పొగడ్త!

మేం కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకున్నాం అని కొందరు మగాళ్ళు గొప్పలు చెప్పుకుంటా రెందుకు?

● చాలా త్యాగం చేశారని మనందరికీ ఎలా తెలుస్తుంది?!

వి. కృష్ణకుమారి, విజయవాడ.

మనం సాధించ దల్చుకున్న లక్ష్యాలని ఎలా సాధించ కల్గుతాం?

● ఎంత ఎత్తయిన శిఖరాన్నేనా మెట్టు మెట్టుగా ఎక్కాలి సోదరీ, మన లక్ష్యం అంతే – అంచలు అంచలుగా – దానివైపు సాగాలి.

బి.రవికుమార్. సోమేశ్వరం.

మనదేశంలో నిరుద్యోగ సమస్య ఎప్పటికి తీరుతుంది?

తీరుదు.....కెరటాల్లా జనాభా పెరుగుతూనే వుంటే-ఏ దేశంలోనైనా యీ కష్టాలు తప్పవు-

సినీరంగంలో మీ కిష్టమైన నటుడు, నటి ఎవరో కాస్త చెప్తారా?

* ఏం? ఎందుకు? ఇన్ని సినిమాలొస్తుంటే ఏ ఒక్కరో అభిమానిగా వుండిపోవడం సాధ్యమా?

న్యాయపతి రమేష్‌బాబు, హైదరాబాద్.

నేను మగవాడినే అయినా కట్నానికి ఆశపడే మగరాయిలంటే అసహ్యం వేస్తున్నది నాకు.

* మీలాంటి వారు చాలా మందే వున్నారీ సమాజంలో. కాని ఏం లాభం దుర్గంధం వ్యాపించినంతగాసుగంధం త్వరగా వ్యాపించదు- అందుకే కట్నం అడుక్కునే వాళ్లే ఎక్కువగా విన్పిస్తూంటారు!

తల్లి కడుపు, భార్యజేబులు చూస్తుంది అంటారు-పిల్లలు-?

* వీలునామా. బ్యాంకు బాలెన్సు.

ఈ మధ్య రచయితలు సినిమా దర్శకులు అవుతున్నారు కదా. మిమ్మల్ని కూడా సినిమా దర్శకునిగా చూడాలని వుంది. మా కోరిక నెరవేరుతుందా?

* లాభంలేదు. అందుకుకావలసిన లక్షణాలు నాకు లేవు!

○

విలువలు

ఎమ్.లక్ష్మీరమణి కుమారి

"మీ ఫ్రెండ్ నవల సినిమా తీస్తున్నారట కదా?" కాఫీ కప్పు అందిస్తూ ప్రభాత్‌ని అడిగింది కాంతిమతి.

"తెలియదు. నువ్వెక్కడ సంపాదించావు ఈ సమాచారం" భార్యను అడిగాడు ప్రభాత్.

"ఎక్కడన్నా తిరిగి సంపాదించాలా ఏమిటి ఆయన గురించి సమాచారం. ఆయన మామూలు మనిషా. ప్రఖ్యాత రచయిత. ప్రతి పత్రికలో ఆయన గురించి రాస్తూనే ఉంటారు"అన్నది కాంతిమతి.

"ఆ నవల తెచ్చాను. చదువుతారా?" అడిగింది.

"చదువుతాను."

కాంతిమతి లేచి కొత్తగా ఆ రోజే కొన్న ఆ నవల తీసుకొని వచ్చింది.

ఆఫీసు నుండి వచ్చి రిఫ్రెష్ అయి విశ్రాంతిగా ఉన్నాడు ప్రభాత్. కాబట్టే అంత పెద్ద నవలచూసి భయపడకుండా ఆరోజే పూర్తి చేసెయ్యగలననే ధైర్యంతో తెరచి చదవటం మొదలుపెట్టాడు.

చదువుతున్న కొద్దీ అతనికి మతి పోయింది.

అతనీమధ్య నవలలు, పత్రికలు చదవటం లేదు. సాహిత్యం ఏ స్థాయికి చేరుకున్నదీ అతనికి తెలీదు. కొన్ని పత్రికలు ఏవిధమైన కథలు ఎక్కువగా ప్రచురిస్తున్నదీ తెలీదు.

నవల నిండా సెక్సు. అవసరం లేని చోటా, అనవసరమైన చోటా, ఏదో ఒక సన్నివేశం కల్పించి అంగాంగ వర్ణన. చదువుతున్న కొద్దీ జుగుప్స, రోత కలిగాయి.

తనలాగా పెళ్లయి, పిల్లలున్న వాళ్లు



లేదు. కానీ కొత్తగా యవ్వనంలోకి అడుగు పెట్టి ఏది మంచో ఏది చెడో తెలుసుకోలేని స్థితిలో యిలా మనసుని రెచ్చగొట్టేట్లున్న కథలు చదివితే ఆ పిల్లలు ఏమౌతారు?

అతనికి చాలా చిరాకు కలిగింది.

రాజా చిన్ననాటి స్నేహితుడు. ఇప్పుడు పెద్ద రచయిత అయి డబ్బూ, పేరూ సంపాదించినా అతనితో తన స్నేహం తగ్గ లేదు.

ఇప్పటికీ ఏదన్నా ఫంక్షన్ ఉంటే తనను పిలుస్తాడు. తనింట్లో ఏ విశేషం జరిగినా రాజా కుటుంబాన్ని ఆహ్వానిస్తారు. యిద్దరికీ ఎవరి ఉద్యోగాలు, వ్యాపకాలు వారికి ఉండటం వల్ల తరచు కలుసుకోలేక పోతున్నా స్నేహానికి మాత్రం ఆటంకం లేదు.

రేపు ఎలాగైనా రాజాని కలసి చర్చించి అతన్ని యిలాటి రాతలు రాయకుండా విర మింపజేయాలనుకొన్నాడు ప్రభాత్.

మర్నాడే రాజా యింటికి వెళ్లాడు.

అంతకుముందు తను వచ్చినా శ్రద్ధగా గమనించలేదు. కానీ ఆ యిల్లు ఐశ్వ ర్యంతో మునిగి తేలుతున్నట్లు గమనిం చాడు ప్రభాత్. అధునాతనమైన బంగళా, చుట్టూ గార్డెన్, పోర్టికోలో కారు, కుక్క, నౌకర్లు, యింట్లో ఖరీదైన సామానులు అడుగడుగునా యింటి యజమాని ఐశ్వ ర్యాన్ని చాటి చెప్తున్నాయి.

రాజా తయారై ఎక్కడికో వెళ్తున్న ట్లున్నాడు.

ప్రభాత్‌ని చూసి సాదరంగా ఆహ్వా

విలువలు

నించాడు.

"ఎక్కడికో ప్రయాణమైనట్లున్నావ్?"

"అవును. స్టోరీ డిస్కషన్ ఉందిలే. ఫరవాలేదు. యింకా టైముందిలే. సీతమ్మా రెండు కప్పులు టీ తీసుకురా" అంటూ వంట మనిషికి పురమాయిం చాడు.

"ఏంటి, యిలా హఠాత్తుగా వచ్చావు. ఏంటి విశేషం. కూర్చో" అన్నాడు.

యిద్దరూ కూర్చున్నారు.

ప్రభాత్‌కి ఏం చెయ్యాలో తోచలేదు. తానేదో అతనితో చర్చించాలనీ, బోధించాలనీ వచ్చాడు. కానీ యితను బిజీగా ఉన్నాడు. తన మాటలు వింటాడా అసలు.

"ఏం లేదు. మొన్న నీ నవల చది వాను. అదే మృత్యుక్షణం. దాని గురించి మాట్లాడదామనీ" అన్నాడు ప్రభాత్.

"ఓ. చదివావా. చాలా థాంక్స్. దానిమీద ఏమిటి నీ అభిప్రాయం?" అడి గాడు రాజా.

"నీ నవల నాకేం నచ్చలేదు రాజా" అనేశాడు ప్రభాత్.

"ఎందుకని?" తాపీగా అడిగాడు రాజా.

"సెక్స్, హింస తప్ప నాకేం కనబ డలేదు అందులో" అన్నాడు.

"ఇప్పటి ట్రెండ్ యింతే" అన్నాడు రాజా.

"అంటే ట్రెండ్ బట్టి రాస్తావు అంతే గాని ఏ హృదయం స్పందించ రాయవా!" ఆవేశంగా అన్నాడు ప్రభాత్.

"నేను ప్రొఫెషనల్ రైటర్‌ని. ఎప్పుడూ ఏదో ఒకటి రాసి వెలుగులో ఉండటమే నాక్కావాలి. నూటికి తొంభైశాతం మంది యిలాటి రచనలే కోరుకుంటున్నారు. నేను వాళ్లకు కావల్సింది అందిస్తాను" అన్నాడు రాజా.

ప్రభాత్ ఏమీ మాట్లాడలేకపోయాడు.

"నీలాగ ఆలోచించే వాళ్లు ఎందరుం టారు. సాహితీ విలువలు గల రచ నలు మాత్రమే అచ్చు వేయాలని మొదలు పెట్టిన పత్రికలు ఎంతవరకు నడు స్తున్నాయి? యిదివరకు ప్రేమ కథలు వచ్చాయి. యిప్పుడు హింస, ప్రతీకారం, శృంగారం ఉంటే బాగా నడుస్తున్నాయి. ఇక కొన్నాళ్లకు యింకేమి కావలసి వస్తే అది ప్రధానంగా నవలలు వస్తాయి. నేను ఒక్కడిని మడిబట్ట కట్టుకొని కూర్చున్నంత మాత్రాన సాహిత్యం విలువ పెరిగిపోదు. పైగా నా కన్నా ఎక్కువ శృంగారం రాసే వాడు వచ్చి పేరూ డబ్బూ సంపాదించే స్తాడు. వాళ్లకా ఛాన్స్ నేనెందుకివ్వాలి? రచయితగా నా స్థానాన్ని నేను నిలబెట్టు కోవటానికి అహర్నిశమూ కృషి చేస్తాను" అన్నాడు రాజా.

ప్రభాత్ మౌనం వహించాడు.

అతని మనసులో ఎన్నో ప్రశ్నలు మెదులుతున్నాయి.

కానీ వాటిని రాజాముందు బయట పెట్టలేకపోయాడు.

సాహిత్యానికి- ప్రయోజనం లేదా?

ఏదో ఒకటి రాసి ప్రజలముందు విర జిమ్మి డబ్బు చేసుకోవటమేనా?

అర్థం తప్ప పరమార్థం లేదా?

శక్తివంతమైన ప్రచార సాధనం పత్రికా రంగం. కథలవల్ల ప్రజలను మూఢ నమ్మకాల నుంచీ, మూర్ఖత్వం నుంచి తప్పించి జాగృతి కలిగించారు వీరేశలింగం, గురజాడ వంటివారు.

పాఠకులకు బోర్ కొట్టకుండా ఉండ టానికి వీలైనంత వినోదం జొప్పించినా, సందేశాత్మకంగా ఉంటే వారికి చదివినం దుకు మేలు చేకూరుతుంది కదా?

సామాజిక బాధ్యత, సామాజిక స్పృహ మనిషన్నవాడికి అవసరం. మరి రచయితకు ఆ బాధ్యత లేదా?

యివన్నీ రాజాను అడగదల్చుకోలేదు ప్రభాత్.

రాజాకు యిద్దరు కూతుళ్లు.

మీ జి. కె. ఎంత?

(1) ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రులయిన మొట్ట మొదటి తండ్రీ కొడుకులు ఎవరు?

(2) ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ నుండి డాక్టరేట్ పొందిన ప్రథమ మరియు ఆఖరి భారతీయు లెవరు?

(3) 'గాన్ విత్ ది విండ్' పుస్తక రచయిత ఎవరు?

(4) ప్రపంచంలో కెల్లా అత్యుత్తమ భూగర్భ రైల్వే పేరు పొందిన మెట్రో రైల్వే ఏ దేశంలో వుంది?

(5) ప్రస్తుతం 'అలీన దేశాల' ఛైర్మన్ ఎవరు?

(6) 'రిచర్డ్ అటెన్‌బరో' నిర్మించిన 'గాంధీ' ఆంగ్ల చిత్రానికి సంగీత దర్శకత్వం, ఛాయాగ్రహ దర్శకత్వం వహించిన భారతీయు లెవరు?

(7) ఆశియాలోని మొట్ట మొదటి భూగర్భ 'హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ యూనిట్' ఎక్కడ వుంది?

(8) 'నైటింగేల్ ఆఫ్ ఇండియా' అని సరోజినీ నాయుడుని అంటారు. అయితే సరోజినీ నాయుడుగారు ఎవరిని 'నైటింగేల్ ఆఫ్ ఇండియా' అని పిలిచే వారు?

(9) 'గ్రూప్ ఆఫ్ సెవెన్' (జి-7) అని పిలువబడే ఏడు ధనిక దేశాల పేర్లేమిటి?

(10) జె. కె. ఎల్. ఎఫ్. విస్తరణ ఏమిటి?

-జైకిరణ్

(జవాబులు ఈ సంచికలోనే)

పెద్ద కూతురికి పదిహేనేళ్లు.

"మీ అమ్మాయి నీ నవలలు చదువుతుందా?" అడిగాను.

"నీ అభిప్రాయం అర్థమైంది. అంటే నా కథలు చదివితే పిల్లలు చెడిపోతారు కాబట్టి నా కథలు నా పిల్లలను చదవనివ్వనేమో అనుకొంటున్నావు కదూ. అదేమీ లేదు. నా కథలు ఏవైనా సరే నా పిల్లలు చదువుతుంటే నేనేమీ అనను. అయినా పిల్లలు అన్నీ తెలుసుకొని తమంత తామే అర్థంచేసుకోవాలోయ్. వాళ్లను ఎంతకని కట్టిపారేయగలం. బైట రకరకాల సాధనాలు ఉన్నాయి. సినిమాలు, వీడియోలు ఉన్నాయి. చెడిపోయే వాళ్లకు ప్రత్యేకించి నా నవలలే అఖ్ఖర్లేదు" అన్నాడు రాజా.

"ఏమిటో ఈమధ్య ఏమీ చదవటం లేదు తీరికలేక, యిప్పుడు సడన్‌గా నీ నవల కదా అని కుతూహలంతో చదివాను. ఎంతో ఆశించి చదివిన నాకు అలాటి కథ చదవగానే ఎందుకో చాలా నిస్పృహ కలిగింది. దాంతో ఆపుకోలేక వచ్చాను. నువ్వు స్నేహితుడివి కదా విమర్శ స్వీకరిస్తావనుకున్నాను" అన్నాను.

"నువ్వు సహృదయంతో వచ్చావని తెలుసు నాకు. నీ విమర్శ అర్థం చేసుకున్నాను. కానీ నా పాయింట్స్ కూడా నువ్వు అర్థం చేసుకోవాలి" అన్నాడు రాజా.

అతన్ని తను మారుద్దామనుకొన్నాడు.

కానీ అతనే తనని మార్చేద్దామని చూస్తున్నాడు.

"కాలం మారిపోయింది" అన్నాడు ప్రభాత్.

"కాలం మారలేదు. పూర్వకాలంలో బూతు పురాణాలు, బొమ్మలు లేవా? ఏదో గ్రాంధికంలో ఉంటే ఎవరికీ అర్థంకాక ఊరుకొనేవారు. జయదేవుడి అష్టపదులు చూడు. అర్థం తెలిస్తే అది భక్తిగా వినగలవా నువ్వు. పూర్వకాలంలో రాజుల్ని మెప్పించేందుకు వారి మీదా, వారి రాణుల మీదా, ఉంపుడుగత్తెలమీదా కవిత్వం విశృంఖలంగా రాయలేదా. పురుషులే కాదు. ఎంతోమంది కవయిత్రులు కూడా శృంగారానికి అధిక ప్రాధాన్యత యిచ్చి విజృంభించి రాసిన కవిత్వం ఎంతో ఉంది" అన్నాడు రాజా.

వంట మనిషి టీ తెచ్చి యిచ్చింది.

టీ ప్రభాత్‌కి యిచ్చి తాను లోపలకు వెళ్లి వచ్చాడు రాజా.

అతను రెండు పెగ్గులు వేసుకొచ్చాడని గ్రహించాడు ప్రభాత్.

ఉబ్బిన రాజా కళ్లు కళ్లల్లో జీరలు అతను తరచు తాగుతున్నాడన్న విషయాన్ని తెలియజేస్తున్నాయి.

సామాజిక స్పృహ సంగతి అవతల పెడితే అసలు స్పృహలో ఉండి రాస్తున్నాడా అతను అని ఆశ్చర్యం కలిగింది ప్రభాత్‌కి.

"వచ్చే నెల మా కుటుంబం అంతా అమెరికా వెళ్తున్నాం" ఆనందంగా చెప్పాడు రాజా.

"అలాగా చాలా సంతోషం" అన్నాడు ప్రభాత్.

అతను టీ తాగడం ముగించి లేచాడు.

"రాక రాక వచ్చావు, కాసేపు తీరికగా మాట్లాడటానికి కూడా లేకపోయింది" నిజంగానే నొచ్చుకుంటూ అన్నాడు రాజా.

"ఫరవాలేదు. ఏదో ఆ నవల గురించి మాట్లాడదామని వచ్చాను. అది అయిపోయింది" అన్నాడు ప్రభాత్.

"నేను చెప్పిందానికి కన్విన్స్ అయ్యావా?" అడిగాడు రాజా.

ప్రభాత్ ఏమీ మాట్లాడకుండా చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు.

అతని మనసు ఏమాత్రం రాజీ పడలేదు రాజా మాటలకు. అయినా రాజా వ్యవహారం చూస్తే తన మాటలు ఏమీ వినిపించుకొనేటట్లు లేదు.

డబ్బు సంపాదన అనే నిషా అతన్ని ఆవరించింది. అతను అందులోంచి బయటకు రాడు.

"పద, నిన్ను యింటి దగ్గర డ్రాప్ చేస్తాను" అన్నాడు రాజా.

"ఫరవాలదు. బసలె ఎళ్తాను" ప్రభాత్ ముందుకి నడిచాడు.

"నీ యిష్టం" అన్నాడు రాజా.

ప్రభాత్ బయటకు వచ్చాడు. బస్ స్టాండ్ వేపు నడుస్తున్నాడు.

అతని ముందునుంచి రాజా కారు దూసుకుపోయింది.

ప్రభాత్ ఆలోచిస్తున్నాడు.

రాజా లాంటి రచయితలు మంచి రచనలు చేయగలిగి ఉండి కూడా చేయక పోవటానికి కారణం ఏమిటి?

"డబ్బు", "పేరు"

కీర్తి.....కనకం.

ఈ రెండింటికోసం వారు కలాన్ని అమ్ముకొంటున్నారు. అందుకనేనా పెద్దలు ఋషి కానివాడు కావ్యం రచించ లేడన్నారు.

సంసారం, తాపత్రయం ఉన్న వారికి ఎలాగ జీవితంలో పైకి వద్దాం అనే ఉంటుంది కానీ ఉత్తమ రచనలు చేయాలని ఉండదా?

కానీ మరి కొందరు ఎంత దుస్థితిలో ఉన్నా మంచి రచన అయితే తప్ప చెయ్యకుండా ఉన్నవాళ్లు లేరా?

పెరుగుట విరుగుట కొరకే అన్నారు.

పెచ్చుమీరిన ఈ శృంగారం, హింస మొదలైన రసాలు పోయి సాహిత్యం కొత్త చిగుళ్లు వేసే రోజు తప్పక వస్తుంది.

ఆరోజు దగ్గర్లోనే ఉంది.

అదే ఆశతో అడుగులు ముందుకు వేశాడు ప్రభాత్.

పట్టు వదలని విక్రమార్కుడు వినోద్ ఖన్నా



'మహా సంగ్రామ్' చిత్రంమీద వినోద్‌ఖన్నా ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. కానీ అవన్నీ అడియాశలు అయిపోయాయి. దీంతో అతని 'ప్రైస్' డౌనయిపోయింది. పాత రేటివ్వమంటున్నారు నిర్మాతలు. అమితాబ్, మిథున్‌లా తాను రేటు తగ్గించుకోను అంటున్నాడీ పెద్ద మనిషి! ఇప్పుడెలా? ఫిల్మ్ లైన్ వదిలేసేందుకు రెడీ అవుతున్నాడా ఈ యాంగ్రీ యంగ్ హీరో? అదే జరిగితే, ఇప్పుడే రజనీష్ ఆశ్రమంలో మనశ్శాంతి పొందగలడు.

-సుంకర

సీరియల్

సూపర్ హీరో





మన్నెం శారద

(గత సంచిక తరువాయి)

గాంధీ ఓ అరగంట సేపు హాల్లో దిక్కు తోచనట్లు పచార్లు చేసేడు.

అనఫిషియల్‌గా తన కూతురు ఆచూకీ ఆరాతీయమని రాజన్న కోరడం వలన అతనికి చేతులు కట్టేసినట్లయింది. అప్పటికీ చాల రహస్యంగా ఉండాల్సిందిగా చెబుతూ కొంతమంది సి.ఐ.డి. ఆఫీసర్లని పనిలోకి దించేడు. ఇంతవరకూ ఏ సంగతి తెలియక పోవడంఅతన్ని అస్థిమితుణ్ణి చేస్తోంది.

వెంటనే అతని మస్తిష్కంలో ఓ మెరపు మెరిసింది.

తన కూతుర్ని అడిగితే రజని ఎవరితో చనువుగా ఉండేదీ తెలుస్తుంది.

వెంటనే అతను మరో క్షణం ఆలోచించకుండగా కారెక్కి విజయవాడ రోడ్డులో కొద్ది దూరం సాగి రోడ్డుకి ఎడం వైపున్న బంగళాలోకి వెళ్ళేడు.

అతన్ని చూడగానే మఫ్టీలో వున్న కానిస్టేబుల్స్, అతనికి సాల్యూట్ చేసేరు.

అతను అదేం పట్టించుకోకుండా ముందుకి నడిచేడు.

మరో కానిస్టేబుల్ వచ్చి ముందు హాలుకి వున్న తాళం తీసేడు. గాంధీ లోనికెళ్ళి తలుపు మూసేడు. ఆ శబ్దానికి మాగన్నుగా నిద్రపడుతోన్న సుందరమ్మ ఉలిక్కిపడి లేచింది.

పీయూష మాత్రం నిద్రలోనే వుంది.

"భోంచేసారా?" పొడిగా భార్య వైపు చూడకుండానే అడిగేడు గాంధీ.

సుందరమ్మ జవాబు చెప్పలేదు. బదులుగాఆమె కళ్ళు శ్రావణమేఘాల్లా వర్షించ సాగేయి.

"నిన్నే! భోంచేసారా అని అడుగుతున్నాను" అన్నాడతను రెట్టిస్తూ.

"బేబీ ఎంత బ్రతిమాలినా తిననని మొండికేసింది. ఇక నేను కూడ.... తినలేక..."

"ఉపవాసాలు చేసి బెదరిద్దామని చూస్తున్నారా? కడుపుమాడి చచ్చినా నేను జాలిపడను. అయామ్ గాంధీ!" అన్నాడతను తీవ్రంగా చూస్తూ.

సుందరమ్మ తలదించుకొంది. భర్త మొండితనం ఆమెకి కొత్తగాదు. కాని కూతురంత కన్నా మంకుపిల్ల అనే విషయమే ఆమె కిప్పుడర్థమవుతోంది.

గాంధీ మెల్లగా పీయూష పడుకొన్న మంచం దగ్గరగా వెళ్ళేడు.

మొన్న అతను కొట్టిన హంటర్ తాలూకు వాతలు నల్లబడి స్పష్టంగా కన్పిస్తున్నాయి. అతను పోలీసాఫీసర్. నేరస్థుల్ని దండించడం, చావబాదించడం, ఆ దృశ్యాల్ని చూడాల్సిరావడం అతనికి కొత్తేం కాదు. కాని కుసుమ కోమలమైన తన కూతురి లేత శరీరం. గాలి వీస్తేనే కంది పోయేంత సుకుమారమైన ఆమె వంటి మీద వాతలు అతని కన్న హృదయాన్ని క్షణమాత్రంఆర్ద్రం చేసేయి. పీయూష కడుపులో పడ్డప్పుడు అందమైన పాప పుట్టాలని తను ఎంత బిజీగా వున్నా సుందరమ్మ చేత కుంకుమ పువ్వు వేసిన పాలు త్రాగించడం ఎండు ద్రాక్ష బాదం పిస్తాలు తినిపించడం.... అన్నీ గుర్తొచ్చేయి అతనికో క్షణం.

'అయినా తను కసాయి కాదు. తనకి డిపార్టు మెంటులో కూడ సిన్సియర్ ఆఫీసర్ అని పేరున్నది కాని కర్కోటకుడు, రాక్షసుడని కాదు. ఎందుకో... కారణం చెప్పలేడు కాని సినీరంగం గురించి, అందులోని వ్యక్తుల గురించి అతనికి సదభిప్రాయం లేదు. తన కూతురు ఒక నటుణ్ని వివాహం చేసుకోవడం గురించి అతనెంత మాత్రం రాజీపడలేడు. భర్త కనుసన్నల మధ్య మెలగాల్సిన స్త్రీ భర్తని వదిలేసి తల ఎగరేసి తిరుగుతుంటే.... అలాంటి స్త్రీకి పుట్టిన కొడుకుని అల్లుడిగా... నెవ్వర్! నెవ్వర్!' అతనితో తిరిగి కఠినత్వం ప్రవేశించింది.

"బేబీ!" అన్నాడు రౌద్రంగా.

పీయూష ఉలిక్కిపడి లేచింది.

ఎదురుగా తండ్రి!

ఆమె గబుక్కున లేచి నిలబడింది.

"రజని కనబడటం లేదు."

మనసులో ఉలిక్కిపడినా పీయూష మాట్లాడలేదు.

"నీకు తెలుసా?"

"నాకేం తెలుసు?" అంది పీయూష నిర్లక్ష్యంగా.

"పోనీ, ఆమె కెవరన్నా స్నేహితులున్నారా?"

"తెలీదు."

"అబద్ధం. ఆమె, నువ్వు చిన్నప్పటి నుండి కలిసి చదువు కున్నారు. రజని నీతోనే ఎక్కువగా కలిసి తిరిగేది. రజని రహస్యాలేమైనా వుంటే అది నీకన్నా బాగా ఎవరికీ తెలియవు."

"నా కెన్నడూ రజని ఏమి చెప్పలేదు."

కూతురు నిజం తెలిసినా చెప్పదన్న విషయం గాంధీకి అర్థమయి పోయింది.

అయితే సరే! రజనిని ఎవరో కిడ్నాప్ చేసి పట్టుకు పోయేరు. రాజన్న పరువు పోతుందని వాపోతున్నాడు కాబట్టి కాని లేక పోతే ఈ పాటికి ఆ సంగతి తేల్చేసి వుండేవాణ్ని! 'ఇట్సాల్‌రైట్! నువ్వు ఏ

ఇంతవరకూ సాగినకథ -: 14 కాంట్రాక్టరు గోపాలరావుతో వివాహమై మనస్పర్థలు కారణంగా విడిపోయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిఖిలేశ్వరి అనతి కాలం లోనే బిజీ హీరో అయిన తన కొడుకు విజయేంద్ర విజయావకాశాలను చూసి మురిసిపోతుంటుంది. సుధీర్- దమయంతితో పెండ్లి విషయం మాట్లాడేందుకు లాడ్జికి రమ్మంటాడు. అక్కడ దమయంతిని పోలీసులు వ్యభిచార నేరం క్రింద అరెస్టు చేస్తారు.

మాలో చించెవు!" అన్నాడు/కూతురి వైపు చూస్తూ.

"దేని గురించి!"

"ఆ సినిమా వాణ్ని మరచి పోవడం గురించి!"

పీయూష రెప్ప వేయకుండా తండ్రి వైపు కాస్సేపు చూసి 'విజయ్! అయ్ లౌ యూ!' అన్న అక్షరాలు రాసి వున్న తన అరచేతిని తండ్రికి చూపించి దాన్ని గాఢంగా ముద్దు పెట్టుకొంది.

అంతే!

గాంధీ కళ్లు చింత నిప్పులా ఎర్రబడి పోయేయి.

అతని కుడి చెయ్యి ఫెడేలు మని కూతురి చెంపని తాకింది.

ఆ దెబ్బకి [illegible] స్పృహ కోల్పోయింది.

గాంధీ సర్రున బయటకి రాగానే మళ్లీ హాల్‌కి తాళం వేసేసేడు కానిస్టేబుల్.

23

ఫోను రింగవ్వగానే దాని కోసమే ఎంతో ఆత్రుతగా చూస్తూ కూర్చున్న రాజన్న గబగబా రిసీవర్ అందుకొని "హలో!" అన్నాడు.

"నేనే మామయ్యగారూ! ఏమాలోచించు కున్నారు!"

రాజన్న ఒక్క క్షణం వెంటనే జవాబు చెప్పలేక పోయేడు.

"ఒకసారి రిసీవర్ రజనికి ఇవ్వండి!" అన్నాడు.

తనని మన్నించి మాట్లాడగానే ఎవరెస్టు శిఖరమంత ఎత్తు ఎదిగి పోయేడు కరుణాకర్.

"రజని ఇప్పుడు మీ కూతురు కాదు. నా భార్య. మీరేం. చెప్పదలచుకొన్నా నాకు చెప్పడమే బాగుంటుంది. మీరు కూడ ఒకింటి అల్లుడే కదా!" అన్నాడు.



లాగి ఎవరో తనని కొట్టినట్టు ఫీలయ్యేడు రాజన్న.

అయినా ఈ విషయంలో తన పలుకుబడి డబ్బుతో అహానికి పోయి తెగేవరకు లాగకూడదనే అతను స్థిరంగా నిర్ణయించుకొన్నాడు.

"రజని అంటే నాకెంతో ఇష్టం. ఇందులో నా గొప్పతనం ఉందని కాదు. అది నా కన్నకూతురు దానికి చాల పెద్ద సంబంధం చేయాలని ఆశపడ్డాను. అయినా వరుణ్ని తనే వెదుక్కొంది. పెళ్లి చేసుకొంది. దాని అభీష్టాన్ని మన్నించాలనే

రండి. మళ్లీ భారీ ఎత్తున మీ వివాహం జరిపిస్తాను" అన్నాడు రాజన్న ఎంతో సావధానంగా.

కింగ్ మేకర్ రాజన్న అంత కొద్ది వాడుగా మారి అంత వినయంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది కరుణాకర్‌కి.

హీరో సుమన్‌తో "సూపర్ హీరో" రచయిత్రి మన్నెం

ఆ రోజు....

ఫోనొచ్చిందని వచ్చి చెప్పేడు అటెండర్.

"హలో!"

"నేను సుమన్‌ని మాట్లాడుతున్నాను మేడమ్!"

ఆశ్చర్యం! ఆనందం!

"మీరు....?"

"నేను ఆర్టిస్టు సుమన్‌ని మాట్లాడుతున్నాను. నిన్న నా అభిమానులు కొంతమంది హోటల్ బంజారాకొచ్చి నన్ను కలిసి మీరు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో రాస్తున్న సూపర్ హీరో సీరియల్ సూపర్బ్ అని చెప్పేరు. దురదృష్టవశాత్తు నేను తెలుగు చదవలేను. వీలుంటే మిమ్మల్నొకసారి కలుద్దామని అనుకుంటున్నాను."

వినయం ఉట్టిపడుతోందతని స్వరంలో

"తప్పకుండా టైము చెప్పండి."

"ఈరోజు సాయంత్రం అయిదు గంటలకి. నేను మీకోసం షూటింగ్ కాన్సిల్ చేసుకొని ఎదురుచూస్తుంటాను."

"మీరు బిజీ హీరో. నాకోసం షూటింగ్ కాన్సిల్ చేసుకోవడం దేనికి? నేనే శెలవు పెట్టి వస్తాను." అన్నాను.

"నేను మీ గురించి చెంగల్పట్‌లో వుండగా విన్నాను. జర్నలిజంమీద, సిస్టర్స్‌మీద మీరు మంచి రచనలు చేసేరని కొందరు జర్నలిస్టులు చెప్పగా విన్నాను. వీక్ ఇంగ్లీష్ పత్రికలో మీ గురించి చదివేను. ఇప్పుడు సూపర్ హీరో గురించి. అందుకే మీతో మాట్లాడాలని...."

"షూర్‌గా వస్తాను" అని చెప్పేను.

ఆ సాయంత్రం ఆయన్ని చూశాను.

పసితనం వీడని మొహం, భేషజం ఎరుగని మనస్తత్వం, చదువు, సంస్కారం సభ్యతని కలబోస్తే సుమన్ అవుతారు. గులాబీలు, బంగారం కలిపితే సుమన్ అవుతారు. క్రమశిక్షణ, అమాయకత్వం కలిపితే సుమన్ అవుతారు. తల్లి నీడలో పెరిగిన అతనికి స్త్రీలని గౌరవించడం తెలుసు.



సూపర్ హీరో

పులిలా గాండ్రిస్తాడనుకొన్న రాజన్న పిల్లిలా మ్యావ్ మ్యావ్ అనడాన్ని అతను తక్కువగా అంచనా వేసి వెంటనే నెత్తినెక్కి సవారి చేయడానికి ప్రయత్నించేడు.

అదే అతను చేసిన పొరబాటు.

"మళ్ళీ పెళ్ళి చేస్తారా?" అనడిగేడు రెట్టిస్తూ.

"అవును. నా సర్కిలు నాకుందిగా. దానికి తగినట్టు నా కూతురి పెళ్ళి నేను చేస్తాను" అన్నాడు రాజన్న.

"మరి మీ లెవెల్‌కి తగినట్టు కట్నమెంత ఇస్తారు?"

అతని ప్రశ్నకు రాజన్న నిజంగానే కోపం తెచ్చుకోలేదు.

"ఎంత కావాలి?" అన్నాడు నవ్వుతూ.

"పది లక్షలు. ఇస్తారా?"

రాజన్న పరిహాసంగా నవ్వి "నా కూతురి నగలే అంతకు మించి ఖరీదు చేస్తాయి!" అన్నాడు.

"పోనీ యాభయి లక్షలు!"

"అలా మీరు ప్రత్యేకించి అడగ నవసరం లేదు. నా కూతురికి ఏమేం యివ్వాలో నాకు తెలుసు!" అన్నాడు రాజన్న ఓర్పుగా.

"అలా కుదరదు. నా కివ్వాల్సిన దాని గురించి మాట్లాడండి!"

"ఏం కావాలి?"

"మీ ఆస్తిలో సగం వాటా! అంతా నా ఎయునే వుండాలి! లేక పోతే ఈ క్షణమే మీ కూతుర్ని వదిలేస్తాను. ఆలోచించుకోండి" అంటూ రిసీవర్ పెట్టేసేడు కరుణాకర్.

రాజన్న మొహం కందగడ్డలా మారి పోయింది.

ఆస్తిలో సగం వాటా అడిగేడని అతను బాధపడలేదు. అవతలివాడి అందమేమిటో, అంతస్తేమిటో తెలీకుండానే కూతురు ప్రేమించిందని... కేవలం కూతురు ప్రేమించిందన్న జాలితో, ప్రేమతో వాణ్ణి తను అల్లుడిగా అంగీకరించి ఇంటికి రమ్మంటే... తన కూతుర్ని వదిలేస్తానని బెదిరిస్తాడా! అంటే... వాడు... ఆ రాస్కెల్ కేవలం తన ఆస్తికోసమే తన కూతుర్ని ట్రాప్ చేసి... దాని మెడలో తాళికట్టి......

"డేడీ!"

రాజన్న వెనుతిరిగి చూశాడు.

ఎదురుగా అతని కొడుకు వెంకటేష్ నిలబడి వున్నాడు.

అతను తండ్రి పరిస్థితి తెలియక పోవడంతో ఎదురుగా కూర్చొని తాను వెళ్ళిన వ్యవహారం గురించి మాట్లాడ బోయేడు.

కాని అతని తల్లి అతన్ని లోనికి రమ్మని సైగ చేసింది.

వెంకటేష్ అయోమయంగా తల్లి దగ్గర కెళ్ళి "ఏం జరిగిందమ్మా!" అనడిగేడు ఆదుర్దాగా.

ఆమె దుఃఖాన్ని దిగమ్రింగుతూ కొడుకు రెక్క పుచ్చుకొని గదిలోకి లాక్కెళ్ళి వీడియో క్యాసెట్ రీవైండ్ చేసి ఆన్ చేసింది.

వెంకటేష్ స్క్రీన్ వైపు అయోమయంగా చూశాడు. కాస్సేపటికి అతనికంతా అవగతమవ్వసాగింది.

అతని కళ్ళు ఎర్రబారి పెద్దవయ్యేయి.

"వీడు.... స్కౌండ్రల్! వీణ్ణా మన రజని పెళ్ళి చేసుకొంది!" అన్నాడు ఉద్రేకంగా.

ఆమె కొడుకు వైపు ఆశ్చర్యంగా చూస్తూ "అతను నీకు తెలుసా?" అంది.

"ఏబిడ్స్‌లో వీడికివీడియో లైబ్రరీ వుంది. వీడు రోడ్డు మీద నడుస్తుంటే ఊరకుక్క కూడ విలువ చెయ్యదు. వాడి ఆకారం చూశావుగా, గుణం అంతకన్నా వికారం!" అన్నాడు వెంకటేష్ వి.సి.ఆర్. ఆఫ్ చేస్తూ.

"అయినప్పటికీ మీ నాన్నగారు అల్లుడిగా అంగీకరించడానికి సిద్ధపడ్డారు. కాని ఏం కూశాడో ఫోన్లో... బిగుసుకు పోయి కూర్చున్నారు." అందామె ఏడుస్తూ.

వెంకటేష్ గబగబా తండ్రి దగ్గర కెళ్ళి "ఎందుకు డేడీ, మీరింతగా వర్రీ అవుతారు! మీరు 'ఊ' అంటే వాణ్ణి షెపుల్లేకుండా చేసేస్తాను" అన్నాడు కోపంతో ఊగిపోతూ.

"వాడు మన అమ్మాయి మెళ్లో తాళి కట్టేడు. అది కూడ మనం గుర్తుంచుకోవాలి కదా!" అన్నాడు రాజన్న.

శారద ఆంధ్రసచిత్రవారపత్రిక కోసం



ఇంటర్వ్యూ

మా మధ్య కొద్ది నిమిషాల్లోనే అనేక విషయాలు దొర్లేయి. ఆయన గత జ్ఞాపకాల్లోకి చొచ్చుకుపోతూ నా ప్రశ్నలకి ఎంతో సిన్సియర్‌గా జవాబు చెప్పేరు.



ఆ సంగతి ముందు ముందు చదివితే మీకే అర్థమవుతుంది -

★★★

ప్ర: సినిమా రంగంలో చాలవరకు నటులు పేరు మార్చుకుంటారు కదా, మీ పేరు కూడా అలా మార్చుకున్నదేనా?

జ: బర్త్ నుండి పెట్టిన పేరే సుమన్. సుమన్ అంటే మంచి హృదయం. యతిరాజ కాలేజి ఫవుండర్ శ్రీ యతిరాజుగారు మా అమ్మగారికి ఆ పేరును సూచించడం జరిగింది.

ప్ర: మీరు బాగా చదువుకొన్నారని, మీ అమ్మగారు కూడా బాగా చదువుకొని ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారని విన్నాను. మరి మీరు సినిమారంగంలోకి రావాలన్న కోరిక ఎలా కల్గింది?

ఎయిర్‌ఫోర్స్

జ: నాకు చిన్నప్పటినుండి ఎయిర్ ఫోర్స్‌లో జాయినవ్వాలని చాల కోరికగా ఉండేది. కాని మా అమ్మగారు నేను ఒక్కగానొక్క కొడుకు కావడంతో ఇష్ట పడలేదు. స్కూల్లో కూడ నేను మిలటరికి సంబంధించిన ఫ్యాన్సీ డ్రెస్సులే వేసేవాణ్ణి. నేను బి.ఎ. లిటరేచర్‌తో చేసేను. కాని అనుకోకుండా నాకు సినిమా ఛాన్స్ రావడం, ఒక సినిమాతో ఆగుదాం అనుకునేసరికి మరికొన్ని అవకాశాలు రావడంతో నా ప్రమేయం లేకుండానే ఇందులో పూర్తిగా ఇమిడిపోయేను. దాంతో అమ్మగారు ఈ ప్రొఫెషన్‌ని సీరియస్‌గా తీసుకోమని సలహా ఇవ్వడం జరిగింది. నిజానికి మా ఇంట్లో ఒకప్పుడు సినిమా టాపిక్స్ గాని, సినిమా మాగజైన్స్ కాని ఉండేవి కావు.

"హు! తాళి! దాన్ని కూడ మనం తాళి అని పెళ్ళి అని అంగీకరిస్తే ప్రతి అడ్డగాడిదా దారికాసి పొంచి ఉన్నవాళ్ళ పిల్లల మెడల్లో తాళి కట్టేసి ఫొటోలు పిల్ల తల్లి దండ్రులకి పంపిస్తారు. వాణ్ణి పైకి పంపించి, ఆ తాళి తెంచేసి చెల్లెల్ని క్షణాల మీద తీసుకొచ్చే బాధ్యత నాది!" అన్నాడు వెంకటేష్.

"ఇంతకీ ఆ పెళ్ళికి హాజరయిన వాళ్ళు...?" అంటూ ఆర్థోక్తిగా చూశాడు రాజన్న.

"వాడు విజయేంద్రని సినిమా హీరో! ఈ తంతులో వాడిక్కూడ భాగం వున్నట్టుంది చూడబోతే! వీడు దొరక్కపోతే వాడి పని పడ్తాను" అంటూ సీరియస్‌గా బయటికెళ్ళిపోయేడు వెంకటేష్.

రాజన్న ఆలోచనా రహితంగా సోఫాకి జారబడి కూర్చున్నాడు. అతని మెదడంతా మొద్దుబారిపోయినట్లయింది. తలలోని నరాలన్ని చిట్లిపోయాయా అన్నంత వేడెక్కిపోతున్నాడు.

ఒకపక్క అవమానం!

మరో పక్క కూతురి జీవితం ఏమవుతోందోనని ఆందోళన!

అడుగు ముందుకెయ్యడానికి లేదు, వెనుతియ్యడానికీ లేదు!

ఏం చేయాలో తోచక అతను సతమతమవుతుంటే ఆ అర్థరాత్రి గాంధీ గుమ్మంలో నిలబడి "మే ఐ కమిన్ రాజన్నా!" అన్నాడు.

రాజన్న వెనుతిరిగి చూసి "రండి, రండి" అన్నాడు లేచి నిలబడుతూ.

గాంధీ వచ్చి సోఫాలో కూర్చుంటూ "అమ్మాయి గురించి ఇంతవరకూ ఏ ఆచూకీ తెలియ లేదు. కానయితే... రజని తరచు ఏబిడ్స్‌లోని జె. ఆర్. వీడియో లైబ్రరీకి వెళ్ళేదని, దాని ప్రొప్రయిటర్ కరుణాకర్‌తో ఆమె ఈ మధ్య సన్నిహితంగా ..."

"పెళ్ళి కూడ చేసేసుకొంది" అంటూ అతని మాటని పూర్తి చేసేడు రాజన్న.

"ఈజిట్? ఈ విషయం మీ కెలా తెలిసింది!" అన్నాడు గాంధీ ఆశ్చర్యపోతూ.

"వాడే ఫోను చేసి చెప్పేడు. వాడెలాంటి వాడయినా నా కూతురు మెడలో తాళికట్టేడన్న సెంటిమెంటుకు లోనయి నేను ఇంటికి ఆహ్వానించేను. కట్నం అడిగేడు. ఇస్తానన్నాను. రేటు పెంచేడు. కాదన లేదు. ఆస్తిలో సగం వాటా అడిగేడు. అది కూడ ఒప్పుకుందామనుకునే లోపునే, ఇవ్వకపోతే నా కూతుర్ని వదిలేస్తానని బెదరించేడు. అంటే వాడు నా కూతుర్ని ప్రేమించలేదని అర్థమయిపోతోంది. నా డబ్బు కోసం నా కూతుర్ని ట్రాప్ చేసేడు. వీడియో ఆడియో కేసెట్స్ సిద్ధం చేసుకొని నన్ను బ్లాక్‌మెయిల్ చేయడానికి సిద్ధపడు తున్నాడు" అంటూ వివరంగా విషయాలన్నీ వివరించేడు రాజన్న.

"ఆ క్యాసెట్స్ చూశారా?" అనడిగేడు గాంధీ.

"ఆఁ! సాంపిల్ పంపించేడు" అన్నాడు రాజన్న నిర్లిప్తంగా.

"వాటిని నాకివ్వగలరా?"

బదులుగా రాజన్న లోనికెళ్ళి వాటిని తీసుకొచ్చియిచ్చేడు.

గాంధీ వాటిని అందుకొంటూ "ఇంతవరకూ వచ్చేక మీరుపేక్షించి కూర్చుంటే లాభం లేదు రాజన్నా! మీరు రిపోర్టు రాసివ్వండి. నేను క్రిమినల్‌గా ప్రొసీడయి అరెస్టు చేసి ఏక్షన్ తీసుకుంటాను" అన్నాడు

"నాకు ఇంకొద్దిగా టైమివ్వండి. ఇందులో ఇన్వాల్వయింది నా కన్న కూతురు. ఎటునుండి ఏం జరిగినా నష్టపోయేది నేను వెంకటేష్ అతని ఆచూకీ తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. తెలిస్తే సరేసరి! లేకపోతే మీ అవసరం తప్పదు" అన్నాడు రాజన్న.

గాంధీ తల పంకించి క్యాసెట్స్ తీసుకొని వెళ్ళిపోయేడు.

* * * * * * *

ఫోను అదేపనిగా రింగవుతుంటే మొదట నిఖిలేశ్వరికి మెలకువ వచ్చింది.

ఆమె లేచి వెళ్ళి రిసీవర్ అందుకొంది.

"హలో! నా పేరు శ్యామ్‌సుందర్. విజయేంద్రగారున్నారా?"

"ఎందుకు?" అందామె.

"చాల అర్జంటు వ్యవహారం మాట్లాడాలి. సినీతార దమయంతి వ్యభిచారం నేరంపై అరెస్టు చేయబడింది. హీరోగారు వుంటే వెంటనే లేపండి!"

ఆ మాట విని నిర్ఘాంత పోయింది నిఖిలేశ్వరి.


కాని ఈ రోజున నాకు సంబంధించి మాగజైన్స్ చాల ఉన్నాయి.

ప్ర: మీరు ఆంధ్ర రాష్ట్రంవారు కాక పోయినా ఎక్కువ తెలుగు పిక్చర్స్ చేస్తూ తెలుగు వారే అనిపింపజేస్తున్నారు. మీరసలు ఏ రాష్ట్రం వారు?

జ: నేను మద్రాసులోనే పుట్టి పెరిగాను. కాకపోతే మా కుటుంబం మంగుళూరు నుండి వచ్చి సెటిల య్యింది. మా బంధువులు కొంతమంది ఇక్కడ కూడ వున్నారని తెలిసిందిప్పుడిప్పుడే.

ప్ర: మిమ్మల్ని తీర్చిదిద్దిన వ్యక్తి మీ అమ్మగారని, తల్లిని దైవంగా భావిస్తారని విన్నాను. ఆమె గురించి ఏమైనా చెబుతారా?

జ: ఈరోజు నేనీ పొజిషన్‌లో వుండటానికి కారణం మా అమ్మగారే. నన్నెంతో ప్రత్యేకతతో గ్రూమింగ్ చేసేరు. ఒంటరిగా వుండటానికి, ఇతరుల మీద ఆధారపడకుండా వుండే విధంగా నన్ను తయారు చేసేరు. డిసిప్లిన్, బిహేవియర్, విల్ పవర్ ఇవన్నీ పెంపకంలోనే వస్తాయి. ఆమె నామీద ఫోర్స్‌చేసి డిసిప్లిన్ యివ్వలేదు. ప్రేమతోనే నన్ను తీర్చిదిద్దేరు. అందుకే ఆమంటే నాకు చాల ఇష్టం. నా విషయమే కాక బీద విద్యార్థులకి ఆమె స్కాలర్‌షిప్స్ ఇప్పించడం, మధ్యాహ్నం భోజన సదుపాయాలు ఏర్పాటు చెయ్యడం, బస్ పాస్‌లు తీసివ్వడం చేస్తుంటారు. కొందరు ఆమెలోని దాతృత్వాన్ని బలహీనతగా భావించి మోసగిస్తుంటారు. ఆ విషయం చెబితే ఆవిడ నవ్వేసి "నాకు తెలుసు. అయినా అది వారికే నష్టం. నా పని నేను చేస్తుంటాను. అంతే!" అంటారు. ఆమె నా స్నేహితురాలు కూడా. నా బలహీనతల్ని కూడా నేను ఆమెకు చెప్పగలను.



ప్ర: చేయని నేరానికి మీరు ఉత్తమ దశలోవున్న రోజుల్లో దుర్దశ అనుభవించాల్సి వచ్చింది. కేవలం సర్క్యులేషన్ కోసం కొన్ని పత్రికలు గోరంతలు కొండంతలుగా రాసి ప్రచారం చేసి మిమ్మల్ని బాధించేయి. అందుకు మీకా పత్రికలపట్ల కోపం కల్గిందా?

జ: అది నా దురదృష్టం మాత్రమే. నేను తప్పుగా భావించలేదు. కొందరు జరిగిందేమిటీ అని తెలుసుకొని వ్రాస్తే కొందరు మీరన్నట్లుగా సర్క్యులేషన్ కోసం ఊహించి రాశారు. ఒక వ్యక్తిగా నాకు ఎంతో •హాని చేస్తున్నామన్న

"ఏమిటి మీరంటున్నది?" అంది ఆశ్చర్యంగా.

"అవునమ్మా! ఇది నూటికి నూరుపాళ్ళూ నిజం. ఆమెని ఎవరో కావాలని అన్యాయంగా ఇలా ఇరికించేరు. నేను కళ్ళారా చూశాను. తెల్లవారితే ఈ న్యూస్‌పేపర్లలోనూ వచ్చేస్తుంది. దయచేసి హీరోగారిని లేపండి." అన్నాడు శ్యామ్‌సుందర్ కంగారుగా.

నిఖిల రిసీవర్ పక్కకిపెట్టి కొడుకు గదిలోకి వెళ్ళి అతన్ని తట్టి లేపింది.

విజయేంద్ర బద్ధకంగా పక్కకి కదులుతూ "ఏంటమ్మా!" అన్నాడు సగం నిద్రలోనే.

"విజయ్, త్వరగాలే! దమయంతిని అరెస్టు చేసేరట!" అంది నిఖిల అతన్ని గట్టిగా కుదుపుతూ.

మరుక్షణం విజయేంద్ర గాభరాగా లేచి "ఏంటి నువ్వు చెప్పేది!" అన్నాడు.

"అవును విజయ్! నీ ఫ్రెండ్ జర్నలిస్టు శ్యామసుందర్ ఫోను చేసేడు. వ్యభిచారం నేరంపై..."

ఇక తల్లి మాటలు పూర్తిగా వినలేదు విజయేంద్ర. గబగబా ఫోను దగ్గరికి పరిగెత్తి రిసీవర్ అందుకొన్నాడు.

"ఏం జరిగింది శ్యామ్!" అనడిగేడు కంగారుగా.

"దమయంతిని అరెస్టుచేసి తీసుకెళ్ళేరు. వెంటనే ఆమెకి బెయిలిప్పించాలి. లేకపోతే చాల అల్లరయి పోతుంది!" అంటూ జరిగిన విషయం టూకీగా చెప్పేడు శ్యామసుందర్.

సూపర్ హీరో

వెంటనే క్షణం కూడ ఆలస్యం చేయకుండా అతను పోలీస్‌స్టేషన్‌కి ఫోను చేసేడు.

"ఆమెను రెడ్‌హేండెడ్‌గా పట్టుకొని కస్టడీలోకి తీసుకున్నాం. కేసు నమోదయింది పై ఆఫీసర్స్ నుండి ఆర్డర్స్ లేందే ఆమెని వదలలేం" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

విజయేంద్ర అసహాయుడై ఆలోచించేడు కొద్ది సేపు. వెంటనే కరంచంద్‌గాంధీ అతనికి గుర్తొచ్చేడు. అతనికి ఫోనుచేసి సంప్రదిస్తే...? తన మాట వింటాడా! అసలే అతనికి తనపట్ల సద్భావంలేదు. కాని గాంధీకి సిన్సియర్ ఆఫీసరన్న పేరుకూడ వుంది. తన కూతురు ప్రేమికుడిగా కాక అతను తనని ఒక పౌరుడిగానన్నా గుర్తించి ఒక స్త్రీకి జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టగలడేమో!

సరిగ్గా అంతకు పదినిముషాల క్రితమే గాంధీ వీడియో క్యాసెట్ చూడటం పూర్తయింది. అందులో వధూవరులిరువురికి అటూ ఇటూగా నిలబడివున్న విజయేంద్ర, నిఖిలేశ్వరిలను చూడగానే అతని భ్రుకుటి ముడిపడింది. ఈ వివాహానికి, వీళ్ళకి వున్న సంబంధం ఎలాంటిది? క్యాసెట్ మొత్తంలో పురోహితుడు, వధూవరులు, వీళ్ళిద్దరూ తప్పించి ఎవరూ లేరు! అంటే ఈ పెళ్ళి వీళ్ళ చేతుల మీదుగానే జరిగిందనుకోవాలా?

అతను ఆలోచిస్తుండగానే ఫోను రింగయింది. గాంధీ రిసీవర్ అందుకొన్నాడు.

"హలో! గాంధీ స్పీకింగ్!"

"హలో! నమస్కారం సర్! నా పేరు విజయేంద్ర. ఫిల్మ్ ఆర్టిస్టుని"

ఆ మాట వినగానే నిటారుగా అయ్యేడు గాంధీ.

"చెప్పండి!" అన్నాడు గాంభీర్యంగా.

"దమయంతి అనే నాకో ఆర్టిస్టుని అన్యాయంగా పోలీసులు వ్యభిచారం నేరం బనాయించి అరెస్టు చేసేరు. ఆమెను వెంటనే విడుదల చేయండిసర్! ఆమె చాల మంచి వ్యక్తి. నేను బెయిలిస్తానన్నా ఒప్పుకోవడంలేదు మీ డిపార్టుమెంటువారు." అన్నాడు విజయేంద్ర గబగబా.

"అన్యాయంగా పోలీసులు ఆమెపై కేసు బనాయించడం నిజమైతే అలానే ఆమెను విడుదల చేయడం జరుగుతుంది. దీని గురించి మీరేం వర్రీ కానవసరంలేదు" అన్నాడు గాంధీ.

"ఆలస్యం అయితే ఆమె అల్లరయి పోతుందిసర్! ఈ అవమానానికి ఆమె తట్టుకోలేదు. ప్లీజ్ కైండ్లీ డుదనీడ్‌సర్! ఇటీజ్‌మై పర్సనల్ రిక్వస్టు!" అన్నాడు విజయేంద్ర వేడుకోలుగా.

"అవమానం, దానివలన కలిగే మనస్తాపం ఎవరికైనా ఒక్కలానే వుంటాయి మిస్టర్ విజయేంద్రా! నువ్వంటే నాకు వ్యక్తిగతంగా పరమ అసహ్యం! అయినా ఈ కేసు విషయంలో దాన్ని అసరాగా చేసుకొని ఒక స్త్రీని బలిపెట్టలేను.

ఇంగితం వారికి లేనందుకు నేను బాధపడ్డాను. ఇటీజే ఎడ్వాంటేజ్ ఎండ్ ఎక్స్ప్లాయిటేషన్. భరించక తప్పలేదు. తిరిగి ఆ పత్రికలే నా గురించి మంచిగా వ్రాస్తున్నాయి. అంతా బిజినెస్.

ప్రభావం

ప్ర: పిన్న వయసులోనే కూడని కష్టం అనుభవించేరు. ఇది మీ మీద ఎలాంటి ప్రభావం చూపించిందో చెబుతారా?

జ: నిజమే. కాని చిన్న వయసులోనే అలాంటి అనుభవం కల్గడం నాకు ఒక విధంగా మంచిదే అనుకొంటున్నాను. భవిష్యత్తులో ఇక ఎలాంటి సమస్య వచ్చినా తట్టుకోగల స్థైర్యం నాకు కల్గింది. కొంత నా జీవితంలో కోల్పోయినా మానసికంగా నా కిది ప్లస్ పాయింటే. అంటే ఇలా జరగాలని కాదు. జీవితంలో ఒక్కో మనిషి ఒక్కో రకమైన సమస్యని ఎదుర్కొంటుంటారు. నటుడిగా నేను మాత్రమే ఇంతటి దుస్థితిని ఎదుర్కోవడం జరిగింది.

(ఇంకా వుంది)

నేనిప్పుడే కన్సర్న్డ్ ఇన్స్పెక్టర్తో విషయం మాట్లాడతాను"

"థాంక్యూ సర్!"

"ఇట్సాల్రైట్!" అంటూ రిసీవర్ క్రెడిల్ చేసేడు గాంధీ.

ఆ వెనువెంటనె ఫోను మళ్ళీ రింగయింది.

గాంధీ మళ్ళీ రిసీవర్ అందుకున్నాడు. "పోలీస్ కమీషనర్ గాంధీగారా!" అవతలి వ్యక్తి ప్రశ్నించేడు.

"ఎస్!"

"నేను హోం మినిస్టర్ గారి పి.ఎ.ని మాట్లాడుతున్నాను. మినిస్టర్గారు మీతో మాట్లాడాలట! లైన్లో వుండండి సర్!"

గాంధీ ఎలర్టయ్యేడు.

"హలో! కమీషనరూ!"

"సర్!"

"దమయంతి అనే సినిమా పిల్ల అదేదో హోటల్లో వ్యభిచారం నేరం మీద పట్టుబడిందట."

"అవునట సర్! ఇప్పుడే తెలిసింది!"

"ఏదో డబ్బుకి కక్కుర్తిపడి వుంటుంది. పాపం వదిలేసేయ్!"

గాంధీ ఆశ్చర్యపోతూ "వ్యభిచారం నేరం కదా సర్! సాక్ష్యాలు వుంటే ఎలా వదిలేస్తాం. క్రిమినల్గా ప్రాసీడయి కోర్టులో హాజరు పరచాలి కదా!" అన్నాడు.

"ఆఁ! ఎందుకులే అంత సింగినాదం! ఇప్పటికే సగం చచ్చి వుంటుంది. పాపం ఆ సినిమా వాళ్ళంతా నాకు ఫోన్లు కొట్టి ఏడుస్తున్నారయ్యా! నేను ఆ ఫీల్డు నుండే కదా వచ్చింది. కాస్త కనికరం చూపించకపోతే రాయుడు కర్కోటకపు ముండాకొడుకని తిట్టి పోసుకుంటారు. ఓ పనిచెయ్!"

"చెప్పండి."

"బాగా తెల్లారేక ఆ పిల్లని పోలీస్ వాన్లోనే గౌరవంగా ఇంటిదాకా తీసుకెళ్ళి వీధిలో దింపిరండి!"

గాంధీ మాట్లాడక పోవడంతో రాయుడు రెట్టించేడు.

"వింటున్నావా కమీషనరూ! దాని కోసం ఆ విజయేంద్ర గిలగిలా కొట్టుకుంటూ నాకు మూడు ఫోన్లు కొట్టేడు. అది వాడి కీప్లే!" అంటూ ఫోను పెట్టేసేడు రాయుడు.

గాంధీ మస్తిష్కం మీద రాయుడు సంధించి వదలిన ఆఖరి అస్త్రం బాగా పని చేసింది.

అతని హృదయం మండిపోసాగింది.

ఇన్ని వెధవ సంబంధాలు పెట్టుకొన్నదేగాక అమాయకురాలయిన తన కూతురికి ప్రేమ విషాన్ని నూరి పోసి మతి పోగొట్టేడు. తన కుటుంబ పరువు వీధిన వెయ్యడానికి సిద్ధపడు తున్నాడు. అంతేకాక రాజన్న ఒక్కగానొక్క కూతురి వివాహం ఒక రోడ్ రోమియోతో జరిపించి ఆ పిల్ల జీవితాన్ని బలి తీసుకొన్నాడు. సింహంలాంటి రాజన్నని క్షణాల మీద ప్రాణమున్న శవంగా తయారు చేసేడు.

క్షణ క్షణానికి గాంధీ హృదయంలో విజయేంద్ర పట్ల అసహ్యం, ద్వేషం వరదమట్టంలా పెరిగి అతని ఇంగితజ్ఞానాన్ని ముంచేసింది.

ఫలితం– దాని ప్రభావం దమయంతి మీద పడింది.

(ఇంకా ఉంది)

నన్ను బోనులో నిలబెట్టండి!

-అమితాబ్బచ్చన్



చివరికి అమితాబ్బచ్చన్, ప్రధానమంత్రి విశ్వనాధ ప్రతాప్ సింగ్ని ఛాలెంజ్ చేయటం జరిగింది.

ఈ మాజీ ఎమ్. పి. ఒక ఉత్తరం రాశాడు ప్రధానికి. దానిలో 'నామీద కేసు నడపండి. కనీసం అప్పుడైనా నిజమేమిటో ప్రజలకి తెలుస్తుంది' అని రాసాడు.

దీనికిముందు కొన్ని పత్రికలకి ఈ సూపర్ స్టార్ తన 'రామ కథ' (కష్ట పరంపరల ట్రాజెడీ స్టోరీ) వివరించాడు. తన మూడు చిత్రాలు ఎందుకు ఆడలేదు? తన కెరీర్ ఎందుకు సర్వ నాశనం అయింది? ఇవన్నీ వివరించాడు. రాజకీయాల్లో ఉన్నప్పుడు వి. పి. సింగ్ తనపట్ల ఎలా ప్రవర్తించిందీ వాళ్ళకి చెప్పి, తన గోడు వెళ్ళబోసుకున్నాడు. అంతేకాదు, తను నిర్దోషి అని తెలియజేస్తూ బోఫోర్స్ నుంచి వచ్చిన ఉత్తరాన్ని కూడా పత్రికల్లో ప్రకటించుకున్నాడు.

ఇంతటితో బహుశా అమితాబ్ మనసు శాంతించి ఉండదు. అందుచేత ఉత్తరం రాసి ఈయన, 'తనమీద కేసు నడపండి దయచేసి' అంటూ ప్రధానికి విన్నవించుకున్నాడీ సూపర్ స్టార్.

బహుశా అమితాబ్కి అప్పుడు తెలీదనుకుంటాను. ఇలా చేయటం తేనె తుట్టెని కదిపి కందిరీగల్ని రెచ్చగొట్టట మవుతుందని. బోఫోర్స్వాళ్ళు, అంటే స్విజర్లెండ్ పెద్ద మనుషులు తనకి కావలసినట్లు తల వూపి మాట్లాడటానికి - ఇప్పుడు రాజీవ్ రాజుగా భారతదేశాన్ని ఏలటం లేదన్న సంగతి పాపం అమితాబ్ మరిచిపోయి ఉండాలి. ఆ బోఫోర్స్ పెద్ద మనుషులు అమితాబ్ సోదరుడు అజితాబ్ స్విజ్ బ్యాంక్ ఖాతా గురించి వాళ్ళే స్వయంగా చెప్పుకున్నారు. అమితాబ్ ఉత్తరానికి వి. పి. సింగ్ జవాబు రాయకుండానే ముందే ఇలా జవాబొచ్చేసింది.

బోఫోర్స్ శతఘ్ని మళ్ళీ పేలిందిలా. అమితాబ్ తల పట్టుక్కూర్చున్నాడు. తను చేసిన నేరం ఏమిటి? తప్పు చేయకపోయినా తనకీ శిక్ష ఏమిటి? తన ఇమేజ్ నిలా మట్టి కులుపుతున్నా రేమిటి? బోఫోర్స్తో తనకికానీ, తన సోదరుడికిగాని ఎలాంటి ఇచ్చిపుచ్చుకోవటాలు లేవు. కాని స్విజ్ అధికారులు ఏ ఆరు ఖాతాల్ని సీల్ చేయమని ఆదేశాలిచ్చారో! ఆ ఆరు ఖాతాల్లో ఆరోది అమితాబ్ సోదరుడు అజితాబ్ది. అమితాబ్, ప్రధాని వి. పి. సింగ్కి రాసిన సుదీర్ఘ పత్ర మిక్కడ! ఒక స్విజ్ డైలీలో ఈ ఖాతాల ప్రకటన అక్కడ! ఎన్ని కష్టాలొచ్చాయి సూపర్ స్టార్కి.

-సుంకర

ఆర్.కే. అంటే అందరికీ భయమే

రామన్ మెగసేసే అవార్డు (1974) వచ్చినందువల్లనో, పద్నాలుగేళ్ల క్రిందటే ఏనాడో పద్మభూషణ్ బిరుదు ప్రదానం పొందినందు వల్లనో గొప్పవాడై పోలేదు ఆర్. కె. లక్ష్మణ్.

అతడు గొప్పవాడైనందువల్లే అవి వచ్చాయి. అలాంటి వాడికి విదేశీ పత్రికలనుండి 'మా కార్టూనిస్టుగా రావయ్యా నాయనా!' అని అభ్యర్థనలు రావడంలో ఆశ్చర్యమేముందీ? వెళ్లకుండా ఈ దేశంలోనే ఉండిపోతే ఆశ్చర్యంగానీ....ఆ ఆశ్చర్యాన్ని కలిగించేడందరికీ ఆర్.కె. లక్ష్మణ్.

అంతటి పరిశ్రమా- పటిమా ఆయనలో వున్నాయ్. అది అతని 3వ ఏటనే ప్రారంభమయ్యాయని ఆయన ఆప్తమిత్రుడొకాయన అన్నారు.

ఇప్పటికి 42 సంవత్సరాలుగా, 'టైమ్స్ ఆఫ్ ఇండియా'లో నిర్విరామంగా పనిచేస్తున్నాడాయన. "యు సెడ్ ఇట్" శీర్షికన ఆయన నిత్యం వేసే చిన్నకార్టూన్లలో ప్రఖ్యాతమైన 'కామన్ మాన్' గళ్ల చొక్కా-కళ్లజోడూ- పంచె-గొడుగూ ధరించిన ఆసామీ గత 30 ఏళ్లుగా లక్షలాది పాఠకుల్ని పలకరిస్తూంటాడు.

'ఫ్రీప్రెస్ జర్నల్'లో 1947 లో స్టాఫ్ కార్టునిస్ట్‌గా జాయినైన లక్ష్మణ్, తొలి రోజుల్లో కాలేజీ నుంచి బయటకు రాగానే మూడునెలలు ఓ కార్టూన్ ఫిల్ముకోసం పనిచేశారు. ఫ్రీప్రెస్ జర్నల్‌లో కూడా ఎక్కువకాలం ఉండలేదు ఆయన. పాకెట్ కార్టూన్స్ టైమ్స్ ఆఫ్ ఇండియాలో 'యు సెడ్ ఇట్' శీర్షికన నిరంతర ప్రవంతిగా సాగే రోజులు ప్రారంభమయ్యాయి. ఈ మధ్యనే షష్టిపూర్తి



I assure you, madam, the flight goes to Cochin via Bangalore — not via Lahore!


కూడా చేసుకున్న ఆర్.కె.లక్ష్మణ్ ఎవర్‌గ్రీన్ హీరోలా- యంగ్‌మాన్‌లా కన్పిస్తారిప్పటికీ. నలుపురంగు ఆయనకు ఎక్కువ ఇష్టమట. ఆయనకు నలుపురంగు అంబాసిడర్ కారుంది. కాకి ఆయన అభిమాన పక్షి. కాకుల మీద ఆయన వేసిన డ్రాయింగ్స్



ఎవరీ ఆర్.కె?

ఆయన కార్టూన్లకంటె ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. ఆయనకు పొగత్రాగే అలవాటులేకపోయినా, తనని చూడవచ్చినవార్ని ఆ విషయంలో ఎంతమాత్రమూ అభ్యంతరపెట్టరు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ఆఫీసులో ఆయన డెస్క్ కూడా చాలా నిరాడంబరంగా వుంటుంది. తనకో ప్రత్యేకమైన కాబిన్ కావాలని ఆయనెప్పుడూ అనుకోలేదు. తెల్లారి పేపరు చూసేవాడి పెదాలమీద చిరునవ్వులు మొలకెత్తించడానికి ఏరోజుకారోజు తన 'కామన్‌మేన్'తో స్ట్రగుల్ అవుతూంటారాయన. అన్నట్టు గత నలభైఏళ్లలో ఏ ఒక్క కార్టూన్‌లోనూ కామన్‌మాన్ పెదవి విప్పి మాటాడి ఎరుగడు. నిశ్శబ్దంగా కార్టూన్లో ఏదోఒకచోట దూరి, వాచ్ చేస్తుంటాడు అంతే! ఇన్నేళ్లపాటు ఆ రీతిలో మెయింటెయిన్ చెయ్యడం అనితరసాధ్యమే మరి...


* ఈ అవార్డు జర్నలిజం, లిటరే


సజీవత్వం ఉట్టిపడేలా వున్న ఈ కాకులన్నీ ఆర్.కె.లక్ష్మణ్, కుంచెతో సృష్టించినవే. 1977 ఆగస్ట్‌లో బొంబాయిలో ఆయన నిర్వహించిన ఈ అపూర్వ అపురూప కాకుల ప్రదర్శనని లోకులు వేలాదిగా తిలకించారు.

చర్, క్రియేటివ్ కమ్యూనికేషన్ ఆర్ట్సుకు సంబంధించిన ప్రముఖులకు ఇస్తారు.

ఆర్. కె. లక్ష్మణ్.....

రాజకీయ కార్టూన్లు వేసేవారి పని అసిధారా వ్రతం లాంటిది. ఆయా రాజకీయాల లోతుపాతులన్నీ అవగాహనలో వుండాలి. రాజకీయాల్లో ఆ వ్యక్తుల అలవాట్లు- గుణగణాలు అధ్యయనం చెయ్యాలి. అప్పుడు వీటన్నిటి సారాన్నీ హాస్యం- వ్యంగ్యం ఉట్టిపడేలా కొద్ది రేఖల్లో చూపగలిగే ప్రావీణ్యం వుంటే, అతడో మంచి రాజకీయ వ్యంగ్య చిత్రకారుడవుతాడు- ఆర్కే లక్ష్మణ్ ఆ కోవలోని వ్యక్తి. సాంఘిక, జాతీయ- అంతర్జాతీయ రాజకీయాల్ని జీర్ణించుకున్న మహా మేధావి.




లక్ష్మణ్ గీతల్లో- బద్ధకస్తుడు....

లక్ష్మణ్ పాపులర్ ''కామన్ మేన్



ఓ బిచ్చగాడు వీధివెంట వెళ్తూంటే, రోడ్డుపక్కన బట్టల మిల్లు వాళ్ల ఓ భారీ హోర్డింగ్ మీద ఓ అందమైన అమ్మాయి అబ్బాయి కనుపించడంతో ఆగిపోయాడు. ప్రఖ్యాతి చెందిన మా కంపెనీ బట్టలు 60% రేయాన్, 40% కాటన్ల మేలైన మిశ్రమం అంటుందాబోర్డు మీద స్లోగన్. అది చదివి ఈ చిరుగుడ్డ పీలికల బిచ్చగాడంటాడు.... "ఓస్! ఇంతేనా? నావి 30% కాటన్, 70 % నా శరీరం.... మొత్తం 100%" అని.... నవ్విస్తూనే గుండెల్ని పిండేసే



And mine is 30% cotton and 70% myself!



లక్ష్మణ్ చిత్రించిన చరణ్ సింగ్ క్యారికేచర్



ప్రముఖ కార్టూనిస్ట్ 'ఉన్నీ' చిత్రించిన "కామన్ మేన్ విత్ లక్ష్మణ్"

వ్యంగ్యం కనిపిస్తుంది దీంట్లో. ఏడు సంపుటాలుగా వచ్చిన ఆయన కార్టూన్లు నిజానికి గొప్పగా చెప్పుకోదగ్గ సంగతికాదు. వంద సంపుటాలుగా వెలువరించ దగినన్ని కార్టూన్లున్నాయి ఆర్. కె. లక్ష్మణ్‌వి. అయినా "ఇన్నేళ్లనుండీ కార్టూన్లు వేస్తున్నానుగానీ, వాటి ప్రభావం ప్రజలమీద ఏమీ వున్నట్లు నాకు అన్పించడం లేదు" అని ఆయన అంటున్నారంటే, కార్టూన్ రంగంలో దుస్థితికి కారణం లేదా లోపం ఎక్కడుందో ఆలోచించాల్సిందే!

-బి. హెచ్.ఎస్.

తలలో రైలుకూతలా మోత.... ఏం చేయాలి?

హలో డాక్టర్ నేనేం చెయ్యాలి?



డా. కొత్త రవీంద్రబాబు

శ్రీను, నర్సరావుపేట.

నిద్రలో వీర్య నష్టం - మూత్రంలో వీర్యనష్టం జరుగుతుంది.

అవివాహితులలో అది సహజం. మందు అవసరం లేదు. వివాహం తరువాత అలా జరిగితే డాక్టరుగారికి చూపించుకోండి.

వై. పద్మావతి, గణపవరం.

19 సంవత్సరములు. లావు తగ్గాలి.

ఆహారం తగ్గించండి. ముఖ్యంగా తీపి వస్తువులు, నూనె వస్తువులు మానండి. మజ్జిగ ఎక్కువ తాగి ఉడకబెట్టిన కూరలు తినండి. కమల, బత్తాయి లాంటి పళ్లు తినండి. తగుమాత్రం వ్యాయామం చెయ్యవచ్చు.

మల్లీశ్వరి, హైద్రాబాదు.

మర్మాంగముమీద వెంట్రుకలు బ్లేడుతో షేవ్ చేస్తే బాధగా వుంటుంది. మందు వలన పోయే మార్గం వుందా? మావారికి అదే ప్రాబ్లం?

వెంట్రుకలు పూర్తిగా షేవ్ చేయకుండా కురచగా కత్తిరించుకోవడం వలన వేసవిలో చీము పొక్కుల బాధ తప్పవచ్చు. మందు అనవసరం.

ఎం. ఫ్రాన్సిస్, విజయవాడ.

హస్తప్రయోగం అలవాటు ఉంది. అంగం పెద్దదవాలంటే గొనడోట్రోపిన్ ఇంజక్షన్లు చేయించుకోవాలా టెస్టోస్టిరాన్ యింజక్షన్లు చేయించుకోవాలా?

ఏ ఇంజక్షన్ చేయించుకోనవసరం లేదు. మీలో ఏ లోపం లేదు.

ఎస్. రామకృష్ణ, కాకినాడ.

చిన్న వరిబీజం వుంది. బలం అంతా తినేస్తుందా? పెద్దవారితో మాట్లాడుతుంటే భయం గుండె దడ. ఆపరేషన్ ఆలస్యం అయితే ప్రమాదమా?

వరిబీజం ఆపరేషన్ కొద్ది రోజులు ఆలస్యంగా అయినందువలన ప్రమాదం ఏం లేదు. అందువలన నీరసం రాదు.

భయం ఎక్కువ వుంటే నెలరోజులపాటు డెప్సొనిల్ 25 మిల్లీ గ్రాముల బిళ్ల రాత్రిళ్ల వేసుకోండి.

వి. కమలాశర్మ, బాంబే.

తలలో రైలుకూతలా మోత 20 సంవత్సరములుగా ఉంటున్నది.

లిబోట్రిప్ బిళ్ల రాత్రి పడుకోబోయేటప్పుడు ఒకటి వేసుకోండి. మాజెటాల్ 200 మిల్లీగ్రాముల బిళ్లలు పొద్దునొకటి, సాయంత్రం ఒకటి చొప్పున వాడండి. ఫలితం కనబడితే ఒకటి రెండు నెలలు వాడి చూడండి. ఫలితం లేకపోతే పదిరోజుల తర్వాత ఆపండి.

పి. కుమారస్వామి, రాజమండ్రి.

వయసు 16 సంవత్సరములు. ఆడవాళ్లను చూస్తే అనుభవించాలని అనిపిస్తుంది. ఇంద్రియస్ఖలనం జరుగుతుంది. ముస్లిం అమ్మాయిని ప్రేమించాను. పిరికితనం ఎక్కువ.

నీకు చొరవ ఎక్కువగా వున్నట్లయితే చాలా ప్రమాదాలలో ఇరుక్కుని వుండేవాడివి. శ్రద్ధగా చదువుకో. మూడో పురుషార్థం గురించి ఆలోచించటానికి అనుభవించటానికి ఎంతో భవిష్యత్తు వుంది.

సాగర్ 'కృష్ణ'

టి. వి. 'రామాయణ్'ను సమర్పించిన సాగర్ ఆ సీరియల్ ప్రసారం సందర్భంగా ఎదురైన విమర్శల వంటివి మళ్లీ రాకుండా 'కృష్ణ' సీరియల్‌లో జాగ్రత్త పడుతున్నాడట. ఈ సీరియల్‌లో నటించే నటీనటుల ఎంపికలో తల మునకలై వున్నాడు. కృష్ణ పాత్రధారి దాదాపు ఖరారు అయిపోయింది. గుజరాతీ నటుడు ఈ పాత్రకు ఎంపిక చేయ వచ్చునని భావింప బడుతోంది. నితేష్‌భరద్వాజ్‌కి మాత్రం ఈ అవకాశం రాలేదు. కారణమేమై వుంటుందో?

పి. ఎస్. రావు, హైద్రాబాద్.

మలబద్ధకం. మందులువాడినా పోవడం లేదు.

బాధలేనప్పుడు మలబద్ధకానికి మందుల అవసరం. పళ్లు ఎక్కువ తినటం ఆకుకూరలు వాడడం, పొద్దున్నే నాలుగు గ్లాసుల నీరు తాగటం వలన విరోచనం సాఫీగా అయ్యే అవకాశం వుంది.

రావు, సత్తెనపల్లి.

భార్య నాకంటే పెద్దది. తెలియక మోసపోయాను. రతి సమయంలో తృప్తి లేదు. అంగప్రవేశం జరగటం లేదు.

వివాహం అయ్యాక పెద్దాచిన్నా అని అనుకోవద్దు. భార్యతో ఎక్కువ సమయం గడిపి, ఆమెలోని భయాన్ని పోగొడితే ప్రయోజనం వుండవచ్చు. యోని కండరాలు బిగుసుకొని (భయం లేదా న్యూనత వలన) అంగప్రవేశానికి అడ్డుపడవచ్చు.

జైలోకైన్ ఆయింట్‌మెంట్ వేలితో యోనిలో రాసి ఆ తర్వాత అంగప్రవేశం జరుగటానికి వీలువుతుందేమో చూడండి. మీమనసులోని అనుమానం పోవడం ముఖ్యం.

వై. వి. రావు, విశాఖపట్నం.

18 సంవత్సరములు, లావెక్కాలి.

పాలు, పళ్లు, కోడిగుడ్లు తినండి. స్ట్రాంబా బిళ్ల రోజుకొకటి వాడండి.

పి. సూర్యనారాయణశర్మ, నల్గొండ.

పాదాలపై వెంట్రుకలెక్కువై రోతగా ఉంది.

సాక్స్, ఫుల్‌బూట్ వాడండి. జుట్టు ఇతరులకు కనబడదు. గాలి ఆడక కొన్నాళ్లకు జుట్టు తగ్గిపోవచ్చుకూడా.

నల్లని మచ్చలు పోవడానికి పూత మందు చెప్పండి.

బినోక్విన్ ఆయింట్‌మెంట్ రాసుకోండి - రోజూ స్నానానంతరం - రెండుసార్లు - ఇరవై రోజులపాటు.

ఎస్. సత్యనారాయణ, విశాఖపట్నం.

మూత్రపిండాల వ్యాధివలన నపుంసకత్వం వస్తుందా ? ఎందుచేత?

మూత్రపిండాల వ్యాధులనేకం ఉన్నాయి. ఏ వ్యాధి అయిందీ వ్రాయలేదు. నపుంసకత్వం మానసిక కారణాలు ఆందోళనల వలన ఎక్కువగా వస్తుంది.

o

శిష్యవాత్సల్యం

డా. కేతు బుచ్చిరెడ్డి

కడప బస్స్టాండు కిటకిట లాడుతోంది, అటు ఇటు తిరుగుతున్న ప్రయాణీకుల్తో, వచ్చీ పోయే బస్సుల్తో.

'నమస్కారం' అన్న పలకరింపు విని పక్కకు చూశాను. ఓ యువకుడు ముకుళిత హస్తాలతో మరోసారి "నమస్కారం సార్!" అన్నాడు. ఎగా దిగా చూశాను. మర్యాద కోసం ప్రతి నమస్కారం చేశాను.

గుర్తుకు రావడంలేదు. కానీ ఎప్పుడో, ఎక్కడో చూసినట్లుంది. "మీరెవరో తెలియదు" అన్నట్లు ముఖం పెడితే అతను బాధపడతాడని మామూలుగానే కాస్త నవ్వుతూ ముఖం పెట్టాను.

"ఇంకా అనంతపురం గవర్నమెంటు కాలేజిలోనే పని చేస్తున్నారా సార్?" అన్నాడు.

"ఆఁ- అక్కడే?" అన్నాను.

పట్టేశాను. ఇతను నా స్టూడెంటని.

"నేను మీ స్టూడెంటుని. ఇ. హెచ్. పి. గ్రూప్" అన్నాడా యువకుడు.


"నీ పేరు?"–

"నాగరాజు!"

నిజం చెప్పాలంటే అతను అంతబాగా గుర్తులేదు. మర్యాదకోసం మాట కలపాలని ఏవేవో కాలేజి వివరాలడిగాను. అన్నీ చెప్పటం– ఒక్కొక్క సంఘటనతో, సమాచారంతో అతను నా శిష్యుడు అన్న భావం బలంగా ఏర్పడి బంధంగా మారింది. కాలేజిలో, క్లాసులో లేని చనువు, సాన్నిహిత్యం బస్స్టాండులో కలగడంతో మనసులో నేనవ్వుకున్నాను.

'ఈ బెంచీమీద కూర్చోండి సార్' అంటూ కర్చీఫ్తో బెంచి శుభ్రం చేశాడు నాగరాజు.

నేను కూర్చున్నాక, "ఇపుడే వస్తాను సార్"



టానా-ఆంధ్రసచిత్ర వార పత్రికల

సంయుక్త సాహితీ సంబరంలో

రు.500/- బహుమతి

పొందిన కథ

అంటూ అటు వెళ్లాడు. పది నిమిషాల్లో తిరిగొచ్చాడు నాగరాజు, కాఫీపట్టుకొని.

"ఆఁ– ఎందుకీ మర్యాదలు" అంటూ పైకి మొహమాటంతో అన్నా, కాఫీ అంటే ఇష్టం కాబట్టి, లోపల మనసులోనే సంతోషంతో తీసుకొని త్రాగాను.

ఖాళీ కప్పు అందుకుంటూ, జేబులోంచి సిగరెట్టు, అగ్గిపెట్టె ఇచ్చాడు. ముట్టించి, అగ్గిపెట్టె అతడి చేతిలో పెట్టాను. కాఫీ, సిగరెట్ నాకు ప్రాణమని తెలుసుకొని, ఈ రెండూ అందించినందుకు నాగరాజంటే నాకు ఇంకా దగ్గరయ్యాడు.

గురువుని చూసి ముఖం చాటేసే శిష్యులున్న ఈ రోజుల్లో గురువుని ఇంత మర్యాద చేస్తున్న నాగరాజులాంటి వాళ్ళు ఇంకా అక్కడక్కడా ఒకరో ఇద్దరో ఉన్నందుకు ఆనందమైంది.

కాఫీకప్పు కాంటిన్‌లోపెట్టేసి, కాసేపటికి తిరిగొచ్చి, నా పక్కన నిలుచున్నాడు నాగరాజు. కూచోమన్నాను. "ఫర్వాలేదు సార్. మా లెక్చరరు మీ దగ్గర కూచోవడం బాగుండ"దని నిల్చుండి పోయాడు.

స్టూడెంటుని చూసి భయంతో పక్కకు తప్పుకోవలసిన పరిస్థితుల్లో లెక్చరర్లున్న ఈ రోజుల్లో భయభక్తులున్న నాగరాజు నాకు ఎంతో నచ్చాడు.

వాచీ చూసుకున్నాను. మూడున్నర గంటలైంది. పడమరకు వాలిన సూర్యుడి ఎండ బస్‌స్టాండు ప్లాట్‌ఫారం పాలిష్

శిష్య దక్షిణ

బండల మీదపడి మెరుస్తోంది.

"రాజంపేట– అనంతపురం" బస్ ఇపుడు వస్తుందిలెండి సార్" అన్నాడు నాగరాజు.

"రష్ ఎక్కువ ఉంటుందేమో?! సీటు దొరుకుతుందో లేదో?!" అన్నాను ఆదుర్దాగా.

"నేనున్నాను దూరిపోయి సీటు పెడ్తాను. మీరు వర్రీ కాకండి సార్" అన్నాడు.

బస్ వచ్చేవరకు నిల్చొనే మాట్లాడుతున్నాడు, నన్ను పొగడుతూనే ఉన్నాడు– రాగయుక్తంగా నేను పద్యాలు పాడటం, శ్రీశ్రీ, తిలక్ కవితల్ని భావావేశంతో చదవటం, విశ్లేషించటం తనకెంతో నచ్చినట్లు చెప్పాడు. "మీరు తెలుగు సాహిత్యంపట్ల కల్పించిన ఆసక్తి, ఇచ్చిన స్ఫూర్తితో ఎం. ఏ. తెలుగులో యూనివర్శిటీ ఫస్ట్ వచ్చాను" అన్నాడు నాగరాజు, సంతోషాన్ని, కృతజ్ఞతని తెలుపుతున్న కంఠస్వరంతో.

ఇంతలో రాజంపేట బస్ వచ్చింది నిండుగర్భిణిలా. నా బ్రీఫ్‌కేస్ అందుకొని, రివ్వున బాణంలా దూసుకొని, బస్సు దగ్గరికి పరిగెత్తాడు నాగరాజు. నేను అతన్ని అనుసరించాను. బిలబిలమంటూ జనం బస్సు దగ్గరికి చేరారు. దిగేవాళ్లతో, ఎక్కడానికి తోసుకొని ఎగబడుతున్న ప్రయాణీకుల్తో, ఒకటే రద్దీగా ఉంది. కిటికీలోంచి, దిగుతున్న ప్రయాణీకుడికి చేతిగుడ్డ ఇచ్చి, సీటు పెట్టమని, బ్రీఫ్‌కేసుతో అభిమన్యుడిలా తోసుకొని జనంలోకి బసెక్కడానికి దూరాడు.

చాలామంది సీట్లు లేక నిలుచున్నారు. లోన కూచున్న నాకు శిష్యుడు సీటు సంపాయించి పెట్టినందుకు గర్వంగా, సంతోషంగా వుంది. బస్సులోంచి దిగి, వచ్చి నా సీటు దగ్గర కిటికీవద్ద వచ్చి నిలుచున్నాడు. తలవంచు కున్నాడు. దిగులుగా వున్నాడు. బహుశా అంతసేపు కబుర్లు చెప్పుకొని, ఇపుడు విడిపోతున్నందుకు "మళ్ళీ ఎప్పుడో కలిసేది?" అనుకొని బాధపడుతున్నాడేమో పాపం అనుకున్నాను.

'ఈ రద్దీలో నా పర్సు ఎవరో కొట్టేశారు. ఇపుడు అర్జంటుగా హైదరాబాద్ వెళ్లాలి. మా అమ్మకు బాగా లేదు. ఆస్పత్రిలో ఉంది!" అన్నాడు.

"అయ్యో!" అన్నాను ఆటోమేటిక్‌గా.

"అరవై రూపాయలుంటే సర్దండిసార్. మళ్ళీ మీకు మనియార్డరు చేస్తాను" అన్నాడు.

'కాదు-లేదు" అనలేని స్థితిలో ఉన్నాను నేను.

"ఫర్వాలేదు. తీసుకో" అంటూ డబ్బు ఇచ్చాను.

తీసుకుంటూ, "మీ అడ్రసు వ్రాసి ఇవ్వండిసార్" అన్నాడు. వ్రాసిచ్చాను.

హారన్ కొట్టి బస్ స్టార్టు చేశాడు డ్రైవరు. కండక్టరు తలుపు మూశాడు.

"వెళ్లొస్తాను" అన్నాను నేను.

<u>డా. కేతు బుచ్చిరెడ్డి</u>



డా. కేతు బుచ్చిరెడ్డి (48) 'శిష్యదక్షిణ' కథానిక రచయిత. వీరి హైస్కూలు, కాలేజీ చదువు కడపలో, ఎం.బి.బి.ఎస్. గుంటూరులో జరిగింది.

డా. బుచ్చిరెడ్డి 'ఆర్కెస్ట్రా' కవితా సంకలనంలో ఆర్కెస్ట్రా కవుల్లో ఒకరు. 'పోలీసు వాచకం' ప్రధానం సహ రచయిత. 'ముత్యాలు-రత్నాలు' 'ఇదుగో సూర్యుడు' కథా సంపుటాలు వీరి రచనలే. దాదాపు అన్ని పత్రికలలో రచనలు ప్రచురింపబడ్డాయి. ఆకాశవాణి కడపలో కొన్ని రచనలు ప్రసారమయ్యాయి. 1984లో ఒక ప్రముఖ వార పత్రిక నిర్వహించిన కథల పోటీలో వీరు ద్వితీయ బహుమతి పొందారు. ప్రస్తుతం అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో మెడికల్ ఆఫీసరుగా పని చేస్తూ, అనంతపురం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడిగా, అనంతపురం 'కళాపీఠం' ఉపాధ్యక్షుడిగా వుంటున్నారు. వీరు తనను పరిచయం చేసుకుంటూ-

"వృత్తి-వైద్యం, ప్రవృత్తి-సాహిత్యం రెండిటి మధ్య ఎదుగుతున్న వ్యక్తిత్వం గుడిగోడల రాళ్ల మధ్య పెరుగుతున్న వృక్షం, రెండిటి మధ్య సాగిన వారధి-నేను" అంటున్నారు.

"మంచిది. నమస్కారం సార్" అన్నాడు నాగరాజు రెండు చేతులు జోడిస్తూ.

★ ★ ★ ★ ★ ★

మధ్యాహ్న భోజనానికి ఇంటికి వచ్చిన నాకు జాబు ఒకటి అందించి వంటింట్లోకి వెళ్ళింది నా శ్రీమతి లక్ష్మి. ఇన్‌లాండ్ లెటరది. చేతివ్రాత అపరిచితంగా వుందనుకుంటూ తెరిచి చదవటం మొదలెట్టాను.

"సార్! నమస్తే!"

కడప బస్ స్టాండు - అరవై రూపాయలు నేనెవరో గుర్తుకొచ్చానా సార్!

ఎం. ఏ. పాసయి పదేళ్ళుగా నిరుద్యోగిని. చదువుకు, అర్హతకు సంబంధం ఉన్నా, లేకున్నా, అన్ని ఉద్యోగాలకు అప్లయి చేశాను. అన్ని ఇంటర్వ్యూలకు హాజరయ్యాను. కొన్నేళ్ళు మా వాళ్ళు అప్లికేషన్స్‌కి, ఇంటర్వ్యూలకి డబ్బు యిచ్చారు. ఇపుడు ఆశ వదులుకున్నారు. చెట్టంత కొడుకు చేతి కొచ్చాడని ఆశించిన నా ముసలి తలి తండ్రులు, చెట్టు పుట్టల పాలయ్యాడని కుమిలి పోతున్నారు. అప్లికేషన్‌కు పెట్టే ఖర్చుతో ఒకపూట గడుస్తుందనే స్థితిలో నా ఉద్యోగ ప్రయత్నానికి కూడా సాయపడలేకున్నారు. ఇల్లు గుల్ల చేసుకొని ఇన్నేళ్ళు పెట్టింది చాలని, నాకు తిండి పెట్టలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో అప్పు అని చెప్పి మోసంచేసి అరవై రూపాయలు తీసుకున్నాను. నా తిండికి, ఉద్యోగాన్వేషణకి ఇది తప్పనిసరి సంపాదనా మార్గమైంది. ఈ మార్గం గుట్టు బట్టబయలైతే, మూసి వేయబడితే, ఇంకో మార్గం కనిపెడతా. అవసరాన్నిబట్టి నా మార్గం మారుతుంటుంది. ఇలా సేకరించిన డబ్బు వివరాలు, వ్యక్తుల అడ్రసులు పట్టిక తయారు చేశాను. ఉద్యోగం అంటూ వస్తే ఎవరి డబ్బు వాళ్ళకి పంపించేస్తాను. అంతవరకు మోసం చేసినందుకు క్షమించండి. ఉద్యోగం వస్తే అప్పు తిరిగొస్తుందని సమాధాన పడండి. నమ్మకముంటే ప్రార్థించండి.

ఇట్లు
మీ శిష్యుడు,
నిరుద్యోగి నాగరాజు.

తాజా కలం, నిరుద్యోగి నా ఇంటిపేరు కాదు!నాగరాజు నా అసలు పేరు కాదు!! సందర్భాన్నిబట్టి, మార్గాన్నిబట్టి నా పేరు మారుస్తుంటాను. కానీ ఖచ్చితంగా నేను కాలేజిలో మాత్రం మీ శిష్యుణ్ణే.!!!

జాబు మడతపెట్టి, కణత నొక్కి పట్టి ఆలోచిస్తున్న నాకు - కాలేజీలు, యూనివర్శిటీలు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, విద్యార్థులు - డిగ్రీలు -నిరుద్యోగులు -ప్రభుత్వాలు -కళ్లముందు కదిలాయి. కాలేజీలు నిరుద్యోగ యువకుల్ని ఉత్పత్తి చేసే కార్ఖానాల్లా అనిపించాయి. భయం, అసహ్యం, దిగులు, క్షోభ చోటు చేసుకున్నాయి.

రేపటినుండి కాలేజికి వెళ్లాలంటే సిగ్గుగా, జంకుగా ఉంది.

"ఎవరినుండి ఉత్తరం, సంగతులు ఏమిటి?" అంది వంట యింట్లోంచి వచ్చిన నా శ్రీమతి.

భయంకరమైన, దారుణమైన నిరుద్యోగ యువత పరిస్థితుల్ని గురించి చెప్పనా? లేక నేను సమర్పించిన "శిష్య దక్షిణ"ను గూర్చి చెప్పనా? ఏం చెప్పను?

●



"దేశోద్ధారక" టెలి ఫిలిం

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులను దేశం నుండి తరిమికొట్టి వారి దాస్యశృంఖలాల చెర నుంచి దేశాన్ని కాపాడేందుకు సర్వస్వం త్యాగం చేసిన మహనీయులలో వేరెన్నికగన్న వారు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు గారు.

ఆ మహనీయుని జీవితం ఆధారంగా అమృతాంజన్ లిమిటెడ్ వారు 'దేశోద్ధారక' అనే టెలిఫిలింను నిర్మిస్తున్నారు. ఆనాడు 'ఆంధ్రపత్రిక'ను స్థాపించి స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించి, ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించిన వ్యక్తి నాగేశ్వరరావు పంతులుగారు.

ఇందులో పంతులుగారి పాత్రను జి.ఎ.సి. శేఖర్ పోషిస్తుండగా, వారి అర్ధాంగి రామాయమ్మగారి పాత్రను లక్ష్మీప్రియ పోషిస్తోంది. కుమార్తెగా ఆశీప్రియ, శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గా సి హెచ్. నరసింహమూర్తి, ప్రకాశం పంతులుగా సి హెచ్. కృష్ణమూర్తి నటిస్తున్నారు.

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి మనవళ్లు శ్రీ శివలెంక రాధాకృష్ణ, శ్రీ శివలెంక నాగేశ్వరరావుగార్ల సమక్షంలో యిటీవల ఈ టెలిఫిలిం ప్రారంభమైంది. నల్లంరెడ్డి ప్రసాద్ ఈ ఫిలింకు దర్శకత్వం వహిస్తున్నారు.

సీరియల్

హాట్ లిప్స్



జి.వి.అమరేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

రోవర్ 'బోయ్' మని శబ్దంచేస్తూ వచ్చి పోర్టికోలో సడన్ బ్రేక్‌తో ఆగింది. కాశీ ప్రసాద్ కారు దిగి లోపలికి వెళ్ళాడు.

ఎప్పటిలాగే రోవర్ శబ్దాన్ని విన్న మోహిని దుస్తులు విప్పి అర్ధనగ్నంగా మంచం మీద పడుకుని అతడి కోసం ఎదురు చూడసాగింది.

కాశీప్రసాద్ మూడు లార్జి పెగ్గులు విస్కీ లాగించి మంచం వేపు కదిలాడు.

లిక్కర్ తాలూకు మత్తు అతడి నరనరాల్లో ప్రవహిస్తూ వేడి పుట్టిస్తోంది. అతడిలో మగతనం నిద్రలేవాలంటే తప్పనిసరిగా ఆల్కహాల్ పడాలి.

ఇద్దరూ కొదమసింగాల్లా తలబడ్డారు.

వాళ్ళ యుద్ధం గంట సేపటి వరకూ కొనసాగింది!

అలసటతో పడుకున్న కాశీప్రసాద్‌తో అన్నది మోహిని.

"ఇంతకూ పార్వతి విషయం ఏం చేశారు? చూడబోతే మీరు మాట నిలబెట్టుకునేలా లేరు."

పార్వతి గురించే ఆలోచిస్తున్న కాశీప్రసాద్ మెల్లిగా దగ్గి చెప్పాడు.

ఇప్పటికి రెండుసార్లు నేను చెప్పిన మాట నిజంకాలేదు. అందుకేగా నీకు నేనంటే ఇంత తేలిగ్గా ఉంది. ఈసారి నల్లముత్తుగాడు ఒక ఉపాయం చెప్పాడు. ఆ ఉపాయం ఫలిస్తుందని నాకు నమ్మకం ఉంది."

"మీతో ఒక్కమాట మాట్లాడితే పదిసార్లు బాస్ అంటూఉంటాడు, వాడేగా నల్లముత్తు. వాడికి ఈ మాత్రం తెలివి తేటలు ఏడ్చినయ్!"

"వాడిని తక్కువగా అంచనా వేయకు. రైఫిల్ షూటింగ్‌లో ఈ కంట్రీలోనే వాడిని మించిన ఎక్స్‌పర్ట్ లేడు. వాడు చెప్పింది పాత పద్ధతే అయినా అది మనకు ఉపకరిస్తుంది."

కాశీప్రసాద్ తను పార్వతిని ఎలా చంపదల్చుకున్నాడో గొప్పగా చెప్పాడు. పూర్తిగా విన్న తర్వాత మోహిని తృప్తిగా తల ఆడించింది. అతని మీదకి వ్రాలిపోయింది.

* * * * * *

"గ్లోబ్ సినీ క్రియేషన్స్" అనే సంస్థ అనేక సినిమాలు నిర్మించింది. ఆ సంస్థ తన ఎనభై అయిదవ చిత్రం "అర్ధరాత్రి అప్సరస" ఆంధ్రదేశం అంతటా రిలీజ్ చేసింది.

గ్లోబ్ సినీ క్రియేషన్స్ అధిపతి మృత్యుంజయరావు కాశీప్రసాదుకు మంచి ఫ్రెండు. ఇద్దరూ ఒకే స్కూల్లో చదువుకున్నారు. స్కూల్ ఫైనల్ పరీక్ష వ్రాసిన తర్వాత మృత్యుంజయరావు చదువు మానేసి మద్రాస్ వెళ్ళాడు. అక్కడ లైట్‌బాయ్‌గా జీవితం ప్రారంభించి ప్రొడ్యూసర్ స్థాయికి ఎదిగాడు.

కాశీప్రసాద్, మృత్యుంజయరావుల మధ్య స్నేహం యధావిధిగా కొనసాగుతూనే ఉంది.

"అర్ధరాత్రి అప్సరస" మొదట్నుంచి చివరివరకూ ఓ పెద్ద బంగళాలో జరుగుతుంది. ఆ బంగళాలో ఒక పార్టీ జరుగుతుండగా పార్టీకి వచ్చిన ఒక యువతిని ఎవరో హత్య చేస్తారు. పార్టీలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మీదా ప్రేక్షకులకు అనుమానం కలుగుతుంది. పాత్రల ప్రవర్తన కూడా అనుమానించ దగినట్లుగానే ఉంటుంది. చివరకు ఎవరూ ఊహించని విధంగా ఆ అమ్మాయి తండ్రే ఈ హత్య చేశాడని తెలియడంతో ప్రేక్షకులు దిగ్భ్రాంతులవుతారు. సినిమా ముగుస్తుంది.

దిగ్విజయంగా నడుస్తున్న 'అర్ధరాత్రి అప్సరస' సినిమా పూర్తిగా కాశీప్రసాద్ ఇంట్లో షూటింగ్ జరుపుకుంది. జంట నగరాల్లోని అనేక బిల్డింగ్‌లను, రాజభవనాలను పరిశీలించిన మృత్యుంజయరావు చివరికి కాశీప్రసాద్ ఇంటిని షూటింగ్ స్పాట్‌గా ఎన్నుకున్నాడు. ఎంతో ఆధునికంగా కట్టిన ఆ ఇంటిలోని ప్రతి అంగుళము ఫిల్ములోకి ఎక్కించాడు మృత్యుంజయరావు. సినిమా అతడు ఊహించని రీతిలో హిట్ అయింది.

* * * * *

తెలుపు రంగు క్లాత్ బేనర్‌మీద వ్రాసిన ఎరుపు రంగు అక్షరాలు మెరుస్తున్నాయి.

'దేవదాసి చైతన్య యజ్ఞం'

నిర్వహణ జన జాగృతి క్లబ్, హైదరాబాద్.

జన జాగృతి సంస్థ దేవదాసి విధానానికి వ్యతిరేకంగా ఉద్యమం నడుపుతోంది. దేవదాసీలుగా జీవనం గడుపుతున్న మహిళలకు ధైర్యం చెప్పి జీవనభృతి కల్పించడమేకాక, వాళ్ళకు వివాహాలు కూడా చేయడం జన జాగృతి సంస్థ చేసే పనుల్లో ఒకటి. జన జాగృతి సంస్థ గురించి అంతకు ముందొకసారి శివాజీ పేపర్లో చదివాడు. అతడికి నవ భారతి సమాజ వికాస కేంద్రం నుంచి దొంగ పెళ్ళి చేసుకుని డబ్బులు సంపాదించిన విధంగానే జన జాగృతి సంస్థ నుండి కూడా డబ్బులు సంపాదించవచ్చునే ఆలోచన వచ్చింది. వెంటనే అతడు రజనితో సహా వెళ్ళి తమ మారు పేర్లు రిజిస్టర్ చేయించాడు.

జన జాగృతి క్లబ్ వాళ్ళు నవ భారతి సంస్థకన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తున్నారు. శివాజీని

ఇంతవరకూ సాగినకథ -: 5 మారు పేర్లతో మోసాలకు అలవాటుపడి వచ్చినదాంట్లో సమానంగా పంచుకుంటూ కాలం గడుపుతుంటారు శివాజీ- రజని. అసలు భార్యపార్వతిని స్వర్గానికి పంపి తనను భార్యగా స్వీకరిస్తానని ఉంపుడుకత్తె మోహినికి మాట యిచ్చిన బిజినెస్ మాగ్నెట్ కాశీప్రసాద్ ప్రయత్నాలు విఫలమవుతాయి. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం వజ్రాల నెక్లెస్ పెట్టుకొని ఫ్యాషన్ షోలో పాల్గొన్న రజని శివాజీతో కలిసి పరారీ అవుతుంది. ఆ నెక్లెస్ అమ్మగా వచ్చిన సొమ్మును యిద్దరూ సమంగా పంచుకుంటారు. పార్వతిని చంపేందుకు నల్లముత్తు-కాశీప్రసాద్‌కు మరో ప్లాన్ చెప్తాడు.

ఆకర్షించిన అంశం అదే.

★ ★ ★ ★ ★ ★

శివాజీ, రజని ఆటో దిగి జన జాగృతి సంస్థ కార్యాలయం వైపు నడిచారు. సామూహిక వివాహాలకు రంగం సిద్ధం అయ్యింది. ఓ పదిమంది దేవదాసీలు, మరో పదిమంది వాళ్లను పెళ్లి చేసుకోవడానికి ముందుకు వచ్చిన యువకులతో అక్కడంతా సందడిగా ఉంది.

జన జాగృతి సంస్థ సెక్రటరీ వేలాయుధం ప్రతి విషయాన్నీ దగ్గిరుండి చూసుకుంటున్నాడు. సంస్థ స్థాపించిన తర్వాత జరుగుతున్న మొట్ట మొదటి ఫంక్షన్ ఇదే.

గుమ్మం దగ్గిర అమ్మాయిలు లోపలికి వెడుతున్న రజని, శివాజీలకు గులాబీ పూలు ఇచ్చారు.

ఇద్దరూ లోపలకి నడిచారు. వేలాయుధం వాళ్లను చూడగానే లోపలకు తీసుకు వెళ్లాడు. సామూహిక వివాహాల కార్యక్రమం మొదలయింది. వివాహం తర్వాత రాష్ట్ర గవర్నర్ వధూవరులకు రెండు వేల రూపాయలను అందజేసారు. సభకు అధ్యక్షత వహించిన పోలీస్ కమీషనర్ మాధవరావు వధూవరులకు వంట పాత్రలు పంచి పెట్టారు. చిట్ట చివరి జంట రజని శివాజీలకు వంట పాత్రలున్న పార్సిల్ అందజేయబోతూ పోలీస్ కమీషనర్ మాధవరావు ఆగిపోయాడు.

అంతకుముందు నవ భారతి సమాజ వికాస కేంద్రంవాళ్ళు జరిపిన సభకు కూడా ఆయనే అధ్యక్షత వహించాడు.

ఆయనది పోలీసు బుర్ర.

"త్వరగా ఆ పార్సిల్ ఇస్తే మేం వెళ్లిపోతాం సార్.... అవతల గుళ్లో అర్చన చేయించుకోవాలి" శివాజీ చెప్పాడు.

"అవునుసార్.... మా పెళ్లి నిర్విఘ్నంగా జరుగుతే కుంకుమ పూజ చేయిస్తాం అని మొక్కుకున్నాం సార్.... ఆ పార్సిల్ ఇస్తే వెళ్లిపోతాం" రజని అంది.

శివాజీ ముఖంలోకి డేగకళ్లతో గుచ్చిగుచ్చి చూస్తూ అన్నాడు ఆనందరావు.

"ఆ రోజు నాకు గుర్తుంది... నవభారతి సమాజ వికాస కేంద్రంలో మీరిద్దరూ అనంతపద్మనాభ శాస్త్రి, ఎలిజబెత్ పేర్లతో పెళ్లి చేసుకున్నారు కదూ! ఇపుడు డబ్బుకోసం మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నారన్నమాట...." అంటూ పోలీసుల వంక తిరిగాడు.

ఆయన అనబోయే మాట ఊహించగానే శివాజీ రజని చేయిపట్టుకుని స్టేజి మీది నుంచి క్రిందికి దూకుతూ అరిచాడు.

"పారిపోదాం పద."

అదే సమయంలో కమీషనర్ మాధవరావు నోటి నుంచి "అరెస్ట్‌దెమ్" అన్నమాట వినపడింది.

రన్నింగ్ రేస్ మొదలయింది.

శివాజీ, రజని చేయి పట్టుకుని శరవేగంగా పరుగు తీయసాగాడు. రోడ్డు మలుపు తిరిగే చోట ఒక్కసారిగా ఎదురుగ్గా ఉన్న ఉమన్స్ కాలేజీ నుంచి అమ్మాయిలు గుంపులు గుంపులుగా కబుర్లు చెప్పుకుంటూ లోపలకు వస్తున్నారు.

అది లంచ్ అవర్.

ఉమన్స్ కాలేజీ ప్రక్కనే నాలుగైదు స్కూల్సు కూడాఉన్నాయి. స్కూలు జోన్ అవడం వల్ల లంచ్ అవర్‌లో ఆ వైపు వాహనాలు నడపకూడదు. ఆ విషయం శివాజీకి గుర్తుంది. అతడు రజనిని తీసుకుని ఆడపిల్లల గుంపు వైపు దౌడు తీశాడు.

వాహనాలకు ప్రవేశం లేకపోవడం, రోడ్లనిండా స్కూలు పిల్లలు, ఆడపిల్లలతో నిండిపోవడంతో సైరన్ మోగించుకుంటూ వచ్చిన పోలీస్ జీప్ సడన్ బ్రేక్‌తో ఆగిపోయింది. పోలీసులు క్రిందికిదిగి శివాజీని వెంబడించ సాగారు.

శివాజీ రజని చేయి పట్టుకుని రేసుగుర్రంలా పరుగు తీయ సాగాడు.

"నువ్వే కనక ఒలింపిక్స్‌లో పాల్గొంటే మన కంట్రీకి గోల్డ్ మెడల్ వచ్చి ఉండేది" రజని మెచ్చుకోలుగా అన్నది.



శివాజీ సమాధానం చెప్పలేదు. కనీసం ఆమె వైపు చూసే ప్రయత్నం కూడా చేయలేదు.

"నువ్వే కనక హాలీవుడ్‌లో కనక పుట్టిఉంటే సిల్వెస్టర్ స్టాలన్‌ని బీటౌట్ చేసి ఉండే వాడివి... రియల్లీ యు ఆర్ సెక్సీ.... నీకిష్టం అయితే మనం ఓ నైట్ అంతా గడుపుదాం.... నాకు ఇప్పటి వరకూ ఉన్న బాయ్ ఫ్రెండ్స్ అందర్లోకీ నువ్వే మాన్లీగా ఉన్నావ్."

ఆ మాటతో శివాజీ పక్కకు తిరిగి చూశాడు.

మరుక్షణం ఆశ్చర్యంతో అతడి నోరు తెరుచుకుంది. పరిగెడుతున్న అతడి కాళ్ళు ఠక్కున ఆగిపోయాయి. అప్పటి వరకూ తను పట్టుకుంది రజనిని కాదు ఎవరో కాలేజీ అమ్మాయిని. తను అమ్మాయిల గుంపులోకి జారిపడినప్పుడు ఈ పొరపాటు జరిగి ఉంటుంది. శివాజీ వెనక్కి తిరిగి చూశాడు.

పోలీసుల జాడ లేదు.

"ఫస్ట్ బ్లడ్‌లో సిల్వెస్టర్ వెంట పడినట్టు నిన్ను పోలీసులు ఎందుకు వెంబడిస్తున్నారు?"

ఆ అమ్మాయికి సినిమా పిచ్చి ఎక్కువని అర్థం అయ్యింది.

"నీ చేతి స్పర్శకే ఇంత ఇదిగా ఉంటే ఇక...."

ఆ అమ్మాయి మాట పూర్తి చేయక ముందే నమస్కారం పెడుతూ అన్నాడు శివాజీ.

"చూడు తల్లీ అవతల నాకు బోలెడంత పని ఉంది. మనం రేపు మాట్లాడుకుందాం.... అవతల రజని మనకోసం ఎదురు చూస్తూ ఉంటుంది."

"నీకు రజని అనే మరొక గర్ల్ ఫ్రెండ్ కూడా ఉందన్నమాట.... అయితే మనది ఏ. ఎన్నార్ నటించిన మూగమనసులు సినిమాలో లాగా ట్రయాంగిల్ లవ్వన్నమాట...."

శివాజీకి ఆమె మాటలు వినపడలేదు. అప్పటికే అక్కడికి చేరుకున్న రజని వంక భయంగా చూశాడు.

రజని వస్తూనే అడిగింది.

"ఏంటి ఏదో లవ్వు గివ్వు అనేమాట వినబడింది."

"ఏం లేదు నా బోయ్ ఫ్రెండ్‌తో ట్రయాంగిల్ లవ్ గురించి చెప్తున్నా నన్నమాట. అంటే ఒకడే హీరోని ఇద్దరు హీరోయిన్లు ప్రేమించడం... దొంగ పెళ్ళి సినిమాలో శోభన్‌బాబును విజయశాంతి, సుమలత ప్రేమించినట్టన్న మాట."

రజని శివాజీ వైపు కొరకొర చూసి అడిగింది.

"ఎన్నాళ్ళ నుంచి సాగుతున్నదీ వ్యవహారం."

"ఆర్నెల్ల నుంచి" ఆ అమ్మాయి చెప్పింది.

మరుక్షణం రజని ముఖంలో కోపం మాయమయింది. ఆమె కళ్ళలో నీళ్ళు ఊరికాయి.

"అయితే నాకు అన్యాయం . చేస్తున్నావన్న మాట" అన్నది వెక్కుతూ.

అదే సమయంలో పోలీస్ విజిల్ వినపడింది.

ఆ విజిల్ వింటూనే శివాజీ ఉలిక్కిపడ్డాడు.

ఈ సారి తను పట్టుకున్నది రజని చేతినే నన్న విషయం నిర్ధారించుకున్న తర్వాత పరుగు తీయడం ప్రారంభించాడు.

* * * *

75 ఏళ్ళ కలం స్నేహం!

కలం స్నేహం చేయాలన్న ఉబలాటంతో చాలామంది వివిధ పత్రికలకు తమకున్న అభిరుచులను తెలియజేస్తూ అదే అభిరుచులున్న యితరులతో స్నేహం చేస్తుంటారు. ఈ విధమైన స్నేహాలు కలకాలం నిలుస్తాయనుకోవటానికి ఆస్కారం లేదు. కారణం మధ్యలో వీరి అభిరుచులు మారిపోవచ్చు, లేక ఈ స్నేహాలు తప్పుత్రోవ తొక్కటానికి ఆస్కారం కల్గించవచ్చు.

కాని ఆస్ట్రేలియాకు చెందిన మహిళకు, ఇంగ్లండ్‌కు చెందిన మహిళకు మధ్య ప్రారంభమైన కలం స్నేహం డెబ్భై అయిదు సంవత్సరాలపాటు వుందంటే ఆశ్చర్యంగానే వుంటుంది కదూ! ఆశ్చర్య మేముంది వాస్తవమే! శ్రీమతి మెక్‌డౌగాల్ కుమారి నార్టన్‌కు మధ్య ఈ కలం స్నేహం 1904 లో ప్రారంభమైందట. కాని వీళ్ళ స్నేహాన్ని చూసి కన్నుకుట్టిన దేవుడు డౌగాల్‌ను 1979లో తన వద్దకు తీసుకువెళ్ళటంతో వీరి స్నేహానికి చరమ గీతం ఆలపించ బడిందట. ఇన్నేళ్ళు స్నేహం చేశారంటే వారిని ప్రశంసించాల్సిందే!

"బాస్! మీరు... రాత్రి పదింటికి మీ ఆవిడను పిలిచి ఒక కప్పు కాఫీ తెమ్మని చెప్పండి. ఆ పాటికి వంట మనిషి ఇంటికి వెళ్ళిపోయి ఉంటుంది. అంతకుముందే మీరు గ్యాస్ సిలెండర్‌ను తిప్పి స్టవ్ బర్నర్‌లు ఓపెన్ చేసి ఉంచుతారు బాస్, దాంతో అప్పటికే గ్యాస్ లీక్ అయి ఉంటుంది. మీ భార్య కాఫీ కోసం అగ్గిపుల్ల వెలిగించడం, స్టవ్ ఢామ్మని పేలి అక్కడి కక్కడే ఆమె మాంసపు ముద్దగా మారిపోవడం ఒకేసారి జరిగి పోతాయి బాస్."

నల్లముత్తు తన ప్లాన్ వివరించాడు.

"దాన్ని సఫా చేయడానికి మనం మూడో సారి ప్రయత్నించడం. ఈ ప్లాను పారుతుందంటావా?" కాశీప్రసాద్‌కు అనుమానం వచ్చింది.

"ఆ డౌట్ పెట్టుకోకండి బాస్! ఇంతకు ముందు మనం షాండిలియర్‌ను కూలగొట్టడం, మారుతికారు బ్రేకులు తీయడం వంట ప్లానులు వేసి చూశాం బాస్. అవన్నీ రిస్క్‌తో కూడుకున్నవి బాస్. ఒకోసారి ఇలాంటి చిన్న చిన్న ప్లాన్‌లే మనకు ఉపకరిస్తాయి బాస్. ప్లాన్ సక్సెస్ అయిన తర్వాత నన్ను మీరే మెచ్చుకుంటారు బాస్. నా ప్లాను ఎలాంటిది బాస్."

"అమోఘంగా ఉంది బాస్" అని, కాశీప్రసాద్ వెంటనే నాలిక కరుచుకుని కోపంగా అరిచాడు.

"ఒక్కసారి బాస్ అంటే చాలు, అలా ప్రతి మాటకూ బాస్ బాస్ అంటూ సుత్తి కొట్టక్కర్లేదు తెలిసిందా?"

"సారీ బాస్! ఎక్స్‌ట్రామ్లీ సారీ బాస్ ఇంకెప్పుడూ అనను బాస్" అంటూ నల్లముత్తు బయటికి నడిచాడు.

* * * * * * *

పోలీసుల బారి నుండి తప్పించుకున్న తర్వాత, తనకూ ఆ అమ్మాయికీ ఎలాంటి అక్రమ సంబంధమూ లేదని నిరూపించుకునే సరికి శివాజీకి తల ప్రాణం తోకకు వచ్చింది. అప్పటికి సాయంత్రం ఏడుగంటలయ్యింది.

"ఈ రోజు ఎవరి ముఖం చూశానో ఏమో... ఇంతవరకూ ఒక్క బేరం కూడా తగల్లేదు" అన్నాడు శివాజీ.

"ఇంకెవరి ముఖం చూసుకుని ఉంటావ్.... నీ ముఖమే.... ప్రతిరోజూ లేవగానే అద్దంలో ముఖం చూసుకోవడం నీకు అలవాటేగా" అన్నది రజని.

శివాజీకి ఆ విషయం గుర్తుకు వచ్చింది. వెంటనే అన్నాడు "అయితే ఇక నుంచి నేను పొద్దున్నే లేవగానే నీ ముఖం చూడాలి... అందుకని ఇక నుంచీ మనిద్దరం నీ బెడ్‌రూంలో ఒకేమంచంమీద..."

అతడి మాటలు పూర్తి కాకుండానే అన్నది రజని.

"మన ముఖానికి బెడ్‌రూం కూడా ఒకటి... డైనింగ్ రూమూ, డ్రాయింగ్ రూమూ, కిచెనూ, బెడ్రూమూ అన్నీ మనకు ఒకటే గదా!... బెడ్రూముట బెడ్రూము.... హుఁ!"

"అయితే మనం ఒక పని చేద్దాం.... ఈ రోజు రాత్రికి డన్‌లప్ పరుపు మీద గడిపే ప్లాను ఆలోచించాను.... ఈ రోజు రాత్రంతా మనిద్దరికీ జాగారమే."

"ఛీ పాడు" రజని సిగ్గు పడింది.

"నేను చెప్తోంది నిజం అటు చూడు."

రజని శివాజీ చూపించిన వైపు చూసింది.

ఆమెకు అక్కడ అత్యాధునిక భవనం ఒకటి కనపడింది. కాకపోతే దాని ముఖద్వారానికి అతి పెద్ద తాళం వేలాడుతోంది.

"వాళ్ళెవరో ఊరికి వెళ్ళినట్టున్నారు. మనం ఇవ్వాళ రాత్రి ఆ బిల్డింగ్‌లోకి ప్రవేశించి బెడ్‌రూంలో స్పాంజి పరుపు మీద తెల్లవారే దాకా గడుపుదాం. తిరిగి వచ్చేటప్పుడు ఆ ఇంట్లో ఉన్న టేప్‌రికార్డరో, టీవీనో తీసుకువద్దాం.... రాత్రంతా గడిపినట్టు ఉంటుంది, ఏదన్నా సంపాదించుకున్నట్టు ఉంటుంది."

రజని తల ఊపుతూ అన్నది.

"టేప్ రికార్డర్ నువ్వు తీసుకో... టీ. వీ. నేను తీసుకుంటాను. మా బామ్మ మహాభారతం చూడాలి ఒక టి. వీ. కొనమని మహాగొడవ చేస్తోంది."

శివాజీ ఒకసారి ఆ ఇంటి వెనక్కు వెళ్లి వచ్చి చెప్పాడు.

"వెనకవైపు ఒక కిటికీ ఉంది. పెరట్లో నిచ్చెన పడిఉంది. మనం నిచ్చెన సహాయంతో పైకి ఎక్కి కిటికీ ఊచలు ఊడదీసి బెడ్‌రూం లోకి ప్రవేశించవచ్చు. డన్‌లప్ పరుపు మీద పడుకోవాలనే కోర్కె ఇన్నాళ్లకు తీరబోతోంది."

"మా బామ్మ మహాభారతం చూసే కోర్కె రేపే తీరబోతోంది." రజని చెప్పింది.

"మనం రాత్రి పది గంటలకి ఇక్కడే కలుద్దాం." అని చెప్పి శివాజీ ముందుకు కదిలాడు.

రజని అతడిని అనుసరించింది.

* * *

రాత్రి తొమ్మిది గంటల ముప్పై నిమిషాల సమయం.

భోజనాలు అయ్యాక వంట మనిషి వెళ్లి పోవడానికి సిద్ధం అయ్యింది

"గుత్తి వంకాయ కూర, దోసకాయ పప్పు మిగిలిపోయాయి ఫ్రిజ్‌లో అల్లప్పచ్చడి ఉంది. తీసుకువెళ్లు మీ ఆయన ఎదురు చూస్తుంటాడు." పార్వతి చెప్పింది.

"అలాగే అమ్మగారూ!" అంటూ వంట మనిషి జయలక్ష్మి రెండు స్టీలు గిన్నెల్లో గుత్తి వంకాయకూర, దోసకాయపప్పు, అల్లప్పచ్చడి పెట్టుకుని బయటకు నడిచింది.

ప్రతిరోజూ రాత్రి పూట బ్రష్ చేసుకోవడం పార్వతికి అలవాటు. ఆవిడ బాత్రూంలోకి వెళ్లగానే కాశీప్రసాద్ వంటింట్లోకివెళ్లి గ్యాస్ సిలెండర్‌ను ఆన్‌చేసి, స్టవ్ బర్నర్లు తిప్పి హాల్‌లోకి వచ్చి కూర్చున్నాడు. ప్రతిక్షణమూ అతడికి ఒక యుగంలా అనిపించ సాగింది.

* * * * * *

ఆకాశం మేఘావృత మయ్యింది. సన్నటి జల్లు పడసాగింది. అలాంటి వాతావరణంతో డన్‌లప్ పరుపు మీద వెచ్చగా రజనితో తను గడపబోయే క్షణాలను ఊహించుకుంటూ శివాజీ ఇంటి నుంచి బయట పడ్డాడు. అతడి భుజాన ఫ్లాస్కు వేలాడుతోంది. దాన్నిండా వేడివేడి పాలున్నాయి.

ఫస్ట్ నైట్ నాడు కావలసిన ముఖ్యమయిన వస్తువుల్లో పాలు కూడా ఒకటని శివాజీకి తెలుసు.

దారిలో ఆగి పది మూరల మల్లెపూలు, రెండు కిలోల విరజాజులు, కొన్నిస్వీట్లూ, కొన్నిపకోడీలు అవీ కొన్నాడు. అతడు వెళ్లేసరికి రజని ఎదురుచూస్తూ ఆ ఇంటి వెనక నిలబడి ఉంది.

శివాజీని చూస్తూనే ఆశ్చర్యంతో ఆమెకళ్లు పెద్దవయ్యాయి. "అలా ఆశ్చర్యపడకు.. శోభనం రోజు మొదలయ్యేవి పాలగ్లాసుతోనే... మన శోభనం మాత్రం పాలఫ్లాస్కుతో మొదలవుతుంది. ఈ పూల దండలు మనం మంచానికి అలంకరించడానికీ, విడిపూలు పక్కమీద చల్లడానికి, ఇక ఈ స్వీట్లూ..."

"అన్నీ వెధవ బుద్ధులు... పెళ్లి కాకుండానే శోభనం మాట ఎత్తడానికి సిగ్గు లేదూ?"

"అసలు లెక్క ప్రకారం మనకు ఇపుడు రెండు శోభనాలు జరగాలి తెల్సా?" శివాజీ డిమాండ్ చేస్తున్నట్టు అన్నాడు.

రజని అతడి వంక చూసి ఏదో అనబోయి సిగ్గుపడి ఊరుకుంది.

"రెండుశోభనాలు ఎలాగబ్బా అనిఅడగాలను కుంటున్నావుకదూ!" అంటూ శివాజీ పైట మీద చెయ్యివేసి లాగాడు.

మరుక్షణం అతడి కళ్ళు ఆమె గుండెల వంక చూశాయి. మంగళ సూత్రాలు కనపడక పోవడంతో జాకెట్‌లోకి చెయ్యి పోనిచ్చి వాటిని బయటకు లాగాడు. ఆ ప్రయత్నంలో మెత్తగా నులివెచ్చగా తగిలిన లోపలిస్పర్శకి అతడి ఒళ్ళుఒక్కసారిగా ఝల్లుమంది. రజని పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది!

శివాజీ ఉద్రేకం అణుచుకుంటూ చెప్పాడు.

"చూశావా మొత్తం రెండు పెళ్లి చిహ్నాలు. ఒకటి నవభారతి సమాజ వికాస కేంద్రంలో పెట్టింది ఉంగరం. రెండోది జనజాగృతి సమాజ వికాస కేంద్రంలో కట్టింది మంగళసూత్రం. లెక్కప్రకారం ఇపుడు మనకు రెండు శోభనాలు జరగాలి తెలిసిందా?"

రజని జవాబుగా "అది వెడ్డింగ్ యిది మారేజ్ అవును [illegible] అంది. [illegible] సిగ్గుపడింది.

"ఇక మనం కిటికీ చువ్వలు ఊడపీకే కార్యక్రమం మొదలు పెట్టాలి."

శివాజీ పెరట్లో ఓ మూల పడి ఉన్న నిచ్చెన తీసుకుని కిటికీ క్రిందుగా వేశాడు.

సన్నగా పడుతున్న జల్లు మరికాస్త అధికం అయ్యింది. చుట్టుపక్కల ఇళ్ల వాళ్లు తలుపులు వేసుకున్నారు.

రోడ్డు నిర్మానుష్యంగా ఉంది.

శివాజీ ముందు రంపంతో కిటికీ ఊచలు కోసేద్దాం అనుకున్నాడు... అయితే ఓ పక్కగా పడిఉన్న రోకలి బండ చూడగానే తన అభిప్రాయం మార్చుకున్నాడు.

షర్టు విప్పి నాలుగు మడతలు వేసి, కిటికీ ఊచకు ఆన్చి రోకలి బండతో బలంగా కొట్టసాగాడు. మడతలుపెట్టిన షర్టు అడ్డంగా ఉండడం వల్ల ఎక్కువ శబ్దం రావడం లేదు.

అయిదు నిమిషాల్లో ఒక ఊచ ఊడి పోయింది. శివాజీ నిచ్చెన మీద నుంచి కిందికిదిగి శబ్దం కాకుండా కిటికీ ఊచ నేల మీదకు వదిలాడు. అలా అతడు అరగంట సేపు ఏకాగ్రతతో పనిచేశాడు.

చిట్ట చివరి కిటికీ ఊచ ఊడదీసి నిచ్చెన దిగాడు. శివాజీకి ఎంతో ఆనందంగా ఉంది.


ఇపుడు అతడికి గోడకు వేసిన నిచ్చెన స్వర్గానికి రహదారిలా, ఊచలులేని కిటికీ స్వర్గలోక ముఖద్వారంలా కనబడుతోంది.

వెంటనే అతడు అప్రయత్నంగా "ఈయ్యా"



మళ్లీ ఛాంపియన్ స్టెఫీ

ఫ్లోరిడాలోని అమేలియా ఐలండ్‌లో జరిగిన మహిళల టెన్నిస్ టోర్నమెంట్‌లో టాప్‌సీడ్ స్టెఫీగ్రాఫ్ స్పెయిన్‌కు చెందిన అరంటా సాంఛెజ్‌పై 6–1, 6–0 స్కోరుతో విజయం సాధించి టైటిల్ గెలుచుకున్నది. 1989 ఫ్రెంచి ఓపెన్ పోటీలో సాంఛెజ్ చేతిలో ఓటమి చవి చూసి టైటిల్‌ను కోల్పోయిన స్టెఫీ అదే ప్రత్యర్థిపై విజయం సాధించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నది. ఈ విజయంతో ఆమెకు 70 వేల డాలర్లు బహుమతిగా లభిస్తుంది. '87 తర్వాత ఆమె ఈ టైటిల్ సాధించడం యిదే ప్రథమం.



అంటూ అరిచాడు.

వెంటనే భయంతో తనను ఎవరన్నా గమనిస్తున్నారేమో నని చుట్టుపక్కల చూసి స్థిమిత పడిన తర్వాత అన్నాడు.

"ముందు నేను పైకి వెళ్తా.... నేను లోపల దిగిన తర్వాత నువ్వు పూలదండలు అందించు."

రజని సరే అన్నట్టు తల ఊపింది.

శివాజీ భుజానికి ఫ్లాస్క్ తగిలించుకున్నాడు. నిచ్చెన వైపుకు కదిలాడు. మొదటి మెట్టు పైన కాలు వేసి పైకి ఎక్కాడు.

సరిగ్గా ఆ సమయంలో –

ఊచలు లేని కిటికీ గుండా ఒక బట్టల మూట వచ్చి అతడి నెత్తి మీద పడింది. దాన్ని అనుసరిస్తూ దూసుకు వచ్చిందొక సూట్‌కేస్. అది నిచ్చెనను కదలకుండా పట్టుకున్న రజని నెత్తి మీద పడింది.

ఆ రెంటినీ ఫాలో అవుతూ లావుపాటి బెడ్డింగ్ ఒకటి దూసుకు వచ్చింది. ఈ సారి శివాజీ, రజని జాగ్రత్త పడడంతో అది వాళ్లకు తగలకుండా దూరంగా వెళ్లి పడింది.

* * * * * * *

పార్వతి బ్రష్ చేసుకోవడం పూర్తి చేసుకుని హాల్‌లోకి రాగానే కాశీప్రసాద్ చాలా మామూలుగా ఎలాంటి టెన్షన్ కనబడకుండా అడిగాడు.

"వంట మనిషి ఉన్నదా?....

"లేదండీ.... ఇందాకే వెళ్లిపోయింది.... ఏం....?"

"కాస్త తలనెప్పిగా ఉంది. ఒక కప్పు కాఫీ పడితే గాని తగ్గదు."

"ఒక్క నిమిషం."

పార్వతి బెడ్‌రూం లోకి వెళ్లి నిలువుటద్దం ముందు నిలబడి అద్దంలో చూసుకుంది. రెండు క్షణాలయ్యాక బొట్టు బిళ్లల ప్యాకెట్ కోసం వెతకసాగింది. డ్రస్సింగ్ టేబుల్ ముందు ఉండాల్సిన టికిలీల ప్యాకెట్ ఆమెకు కనిపించలేదు. అయిదు నిమిషాల సేపు వెతికిన తర్వాత ఆమెకు మంచం ప్రక్కగా ఫ్యాన్ గాలికి పడిపోయిన టికిలీల ప్యాకెట్ కనపడింది. వెంటనే ఆమె దాన్లో నుంచి ఒక

హిట్ లిస్ట్

బొట్టుబిళ్ల తీసి నుదిటికి పెట్టుకుంది.

బొట్టు బిళ్ల కాస్త ఎడమ వయిపుకు జరిగినట్టు కనపడడంతో దాన్ని సరిచేసుకున్న తర్వాత వంటింటి వైపు నడిచింది పార్వతి.

వంటింట్లో చీకటిగా ఉంది. ఆమె స్విచ్ వేస్తుందని కాశీప్రసాద్‌కు తెలుసు.

తన గుండె కొట్టుకునే వేగం పెరుగుతూన్న విషయం కాశీప్రసాద్‌కు తెలుస్తూనే ఉంది. అతడు గ్యాస్ సిలెండర్ పేలిన శబ్దం వినడానికి సిద్ధంగా ఉన్నాడు.

* * * * * * *

తేలు కుట్టిన దొంగల్లా గుడ్డలమూట, సూట్‌కేస్ నెత్తి మీద పడిన చోట తడుముకుంటూ పైకి చూశారు రజని, శివాజీ.

ఊచలు లేని కిటికీలో ఓ ఆకారం ప్రత్యక్షమయ్యింది. ఆ ఆకారం నిచ్చెన మీదుగా దిగసాగింది. ఎక్కడ్నించో దూసుకువస్తున్న గుడ్డి వెలుతుర్లో ఆ ఆకారం ఒక అందమయిన అమ్మాయిగా గ్రహించారు రజని, శివాజీ.

ఆ అమ్మాయి వస్తూనే శివాజీ కాళ్ల మీదపడి ప్రార్థించింది.

"అన్నయ్యా... నన్ను దీవించు."

"శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు."

శివాజీ వెటకారంగానే అయినా అనేశాడు.

ఆ అమ్మాయి రజని కాళ్ల మీద కూడా పడబోయింది. కాని రజని రెండడుగులు వెనక్కి వేసింది.

సరిగ్గా అదే సమయంలో –

"కా.... కా... కావ్... కావ్" అంటూ ఓ పిల్లకాకి అరిచింది. వెంటనే ఆ అమ్మాయి చెప్పింది.

"అదుగో నా ప్రేమరాజా వచ్చేశాడు. రాజా నేనూ ప్రేమించుకున్నాంకాని మా అమ్మా నాన్నా మా పెళ్లికి ఒప్పుకోలేదు. రాజా నన్ను కలవకుండా ఇక్కడ బంధించారు. పాపం నా రాజా నిన్నట్నుంచీ ఇక్కడే నా కోసం తిరుగుతున్నాడు. పైగా ఇంటి ముందు పదిమంది రౌడీల్ని కూడా కాపలా పెట్టారు".

ఆ మాటతో శివాజీ నిటారుగా అయ్యాడు.

"పదిమంది రౌడీలా? ఇందాక ఏడు గంటలప్పుడు చూశాం. అలాంటి వాళ్లు ముందు వైపు ఎవరూ లేరే".

"వాళ్ల ద్యూటీ రాత్రి తొమ్మిది నుంచి తెల్లవారు ఝామున ఆరు గంటల్దాకా..."

మళ్లీ ఆ అమ్మాయికి ప్రేమరాజా అరుపు వినపడింది.

"కా- కా- కావ్... కావ్"

ఈసారి కాంపౌండ్ వాల్ మీదుగా ఒక యువకుడి తల ప్రత్యక్షం అయింది.

"అదుగో నా రాజా ఎదురు చూస్తున్నాడు".

ఆ అమ్మాయి కాంపౌండ్ వాల్ వైపు నడిచింది. రజని, శివాజీ ఆ అమ్మాయి తాలూకు సూట్‌కేస్, బట్టల మూట, బెడ్డింగ్ కాంపౌండ్ వాల్ మీదుగా ప్రేమరాజాకి అందించారు.

ఇంటి వెనుక వైపున రోడ్డు మీద ఆపి ఉన్న ఆటోని చూసిన శివాజీ పరిస్థితి అర్థం చేసుకున్నాడు.

ఆ ఇద్దరూ ఆటో వైపు నడిచారు. ఆటో కదిలింది. సరిగ్గా ఆ సమయంలో శివాజీ, రజనిల మీద టార్చి లైట్ కాంతి పడింది. దాదాపు పదిమంది ధృఢకాయులు శివాజీ రజనిలను చూస్తూనే బిగ్గరగా అరిచారు.

"వాళ్లిద్దరూ పారిపోతున్నారు పట్టుకోండి!" అంటూ.

తమను కిరాయి గూండాలు, కొద్ది క్షణాల క్రితం పారిపోయిన ప్రేమ జంటగా భావించారని గ్రహించిన శివాజీ వేగంగా రియాక్టయ్యాడు.

నేలమీద పడివున్న కిటికీ ఊచల్ని అందుకుని వాళ్ళ వైపు బలంగా విసిరాడు. రజని కూడా యధాశక్తిగా శివాజీకి సహాయం చేసింది.

కిరాయి గుండాలు కుయ్యో మొర్రోమంటూ అరవసాగారు.

ఇనుప ఊచలు అయిపోగానే శివాజీ రజని చెయ్యి పట్టుకుని గోడ మీదుగా అవతలకి జంప్ చేశాడు.

వాళ్లతో ముష్టియుద్ధం చేస్తూ కూర్చుంటే ఆ అరుపులకు చుట్టుప్రక్కల జనం కూడా రంగంలోకి దిగే అవకాశం ఉంది. అపుడు తమ పరిస్థితి మరింత క్లిష్టతరం అవుతుంది.

పరిగెడుతున్న శివాజీని వెంబడిస్తూ అరవసాగారు కిరాయి గుండాలు.

'పారిపోతున్నారు.... దొంగలు దొంగలు పట్టుకోండి.... పట్టుకోండి".

వాళ్ళ అరుపులకు చుట్టు ప్రక్కల జనం తలుపులు తెరిచి రోడ్డు మీదికి ఆసక్తిగా చూడసాగారు.

★ ★ ★ ★ ★

వంట గదిలోకి వెళ్ళి స్విచ్ వేయబోయిన పార్వతి ఒక్క క్షణం ఆగింది. ఆమెకు కిరాయి గుండాల అరుపులు స్పష్టంగా వినపడ్డాయి.

"పారిపోతున్నారు... పట్టుకోండి.... పట్టుకోండి" అంటూ ఆ కేకలు వింటూనే స్విచ్ మీద ఉన్న తన చేతిని పార్వతి వెనక్కు తీసుకుంది.

హాలు క్రాస చేస్తూ వీధి గుమ్మం దగ్గిరికి వచ్చి రోడ్డు మీదికి చూసింది. ఆమెకు పరుగు తీస్తున్న రౌడీలు కనపడ్డారు.

కాశీప్రసాద్ టెన్షన్‌తో ఆమెనే చూస్తున్నాడు.

"ఎవరో రౌడీ వెధవలు...." పార్వతిని ఉద్దేశించి అన్నాడు.

పార్వతి అనుకున్నట్టు [illegible] నడిచింది.

సరిగ్గా ఆ సమయంలో కర్ణభేరి పగిలిపోయే శబ్దంతో వినిపించింది గ్యాస్ సిలిండర్ పేలిన చప్పుడు. ఆ శబ్దాన్ని వింటూనే అనుసరిస్తూ వినపడింది పాపం వంటమనిషి జయలక్ష్మి కేక.

జయలక్ష్మి కొంత దూరం వెళ్ళగానే తుప్పరగా పడుతున్న వాన పెద్ద జల్లుగా మారింది. దాంతో ఆమె ఇంటికి వెళ్ళే ప్రయత్నం మానుకుని వెనక్కు వచ్చింది. ప్రతి రోజూ చుట్టూ తిరిగి వంట గది గుండా ఇంట్లోకి ప్రవేశిస్తుంది జయలక్ష్మి. అదే అలవాటుతో కిచెన్‌లోకి ప్రవేశించిన జయలక్ష్మి గ్యాస్ వాసన వస్తూ వున్నా ఆదమరిచి అక్కడ లైటు వెలగకపోవడంతో స్విచ్ వేసింది. మరుక్షణం భయంకరమైన శబ్దాన్ని సృష్టిస్తూ సిలిండర్ పేలిపోయింది.

జయలక్ష్మి ఆర్తనాదం వింటూనే పళ్ళు పటపట కొరికాడు కాశీప్రసాద్. సర్వెంట్స్ క్వార్టర్స్ నుంచి పరిగెత్తుకుంటూ వచ్చిన తోటమాలి వంట గదిలోని మంటలు ఆర్పే ప్రయత్నం చేయసాగాడు.

కాశీప్రసాద్ ముందు ఫైర్‌స్టేషన్‌కూ, తర్వాత అంబులెన్స్‌కీ ఫోన్ చేశాడు.

★ ★ ★ ★ ★

మర్నాడు కలుసుకొన్నారు శివాజీ, రజని.

"ఛ... నిన్న నేను వేసిన ప్లాను ఇంత ఘోరంగా ఫెయిల్ అవుతుందని ఊహించలేదు. చావు తప్పి చూడబోతే మనకు ఈ జన్మలో శోభనం జరిగేట్టులేదు". అన్నాడు శివాజీ.

శోభనం 'జరిగేట్టులేదు' అనే మాట వినగానే కాస్తంత కోపం మేళవించిన స్వరంతో చెప్పింది రజని.

"అబ్బబ్బ... అపశకునపు మాటలు మాట్లాడవద్దని చెప్పానా?"

ఆ మాట అన్న తర్వాత బోలెడు సిగ్గుపడిపోయింది.

ఎర్రగా అయిన ఆమె చెంపల మీద ముద్దుల వర్షం కురిపించాడు శివాజీ.

తను కనక చూస్తూ ఊరుకుంటే శివాజీ పెట్రేగిపోతాడని రజనికి తెల్సు. అందుకే ఆమె అతడిని వారిస్తూ అన్నది.

"పొద్దుట్నించీ చిన్న పర్సు కూడా దొరకలేదు బాసూ, కడుపులో ఆకలి దంచేస్తోంది".

ఆ మాటతో ముద్దుల వాన ఆగిపోయింది. శివాజీ సాలోచనగా అన్నాడు.

"ఇక మనం ఫైవ్‌స్టార్ హోటల్ ట్రిక్కు ప్రయోగించక తప్పదు."

"ఈసారి మనం దక్కన్ ఇంటర్నేషనల్స్‌కి వెడదాం" రజని సలహా యిచ్చింది.

శివాజీ సరేనన్నట్టు తల ఊపాడు! "ఓ. కె" అన్నాడు.

(ఇంకా ఉంది)

"హెన్నా" కన్య "జెబా"

ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ ఆర్.కె. (రాజ్ కపూర్) బ్యానర్ క్రింద వచ్చే చిత్రాలు అవి విడుదల కాకముందే మంచి ప్రచారాన్ని పొందుతాయి. ఆ విధంగా పత్రికల దృష్టిని, ప్రజల దృష్టిని ఆకర్షించిన చిత్రం 'హెన్నా'. ఈ చిత్రానికి వచ్చిన ప్రచారం మరే చిత్రానికి రాలేదంటే అతిశయోక్తి కాదు.

ఈ చిత్రంలో టైటిల్ రోల్ పోషించేందుకు తగిన అందమైన అమ్మాయి కోసం నిర్మాతలు అపూర్వమైన అన్వేషణ సాగించారు. ఆ అన్వేషణ ఎంతవరకు వెళ్లిందంటే...మనదేశ సరిహద్దులు దాటిపోయే వరకు. చివరకు వారి అన్వేషణ ఫలించింది. ఎన్.టి.ఆర్. చిత్రం 'విశ్వామిత్ర'లో మేనక వేషం కోసం ఎంత మంది ముందుకు వచ్చారో 'హెన్నా' చిత్రంలో నటించేందుకు మనదేశం నుంచే కాక, ఆగ్నేయాసియా, గల్ఫ్ దేశాలు, యూరప్ నుంచి అనేక మంది పోటీపడ్డారు. కాని చివరకు కాశ్మీరులోయలోని 'జెబా' అనే 22 సంవత్సరాల అందాల అపరంజికి ఆ అవకాశం లభించింది.

పత్రికా ప్రచారం అంతగాలేని అమ్మాయి కావాలనుకున్న రాజ్ కపూర్ సోదరులకు ఈ అమ్మాయి లభ్యమైంది....వారి అన్వేషణ ఫలించింది.ఇప్పటికీ చాలా మంది అంటుంటారట...మనదేశం గొడ్డు బోయిందా అని. విదేశీ అమ్మాయి అయితేనే బావుంటుందని కపూర్ సోదరులు భావించారట. స్క్రీన్ టెస్ట్‌లు చూసి జెబా బక్తియార్‌ను ఎంపిక చేశారు.

అప్పుడే.....పాకిస్తాన్, భారతీయ చిత్రాల నటీమణులతో ఈ అమ్మాయిని పోల్చి చూడటం ప్రారంభించారు జనం. కాని ఈమెను గురించిన వాస్తవమైన అంచనాకి రావటానికి యింకా కొంత కాలం పట్టవచ్చునని సరి పెట్టుకుంటున్నారు.



పొడుగాటి జడలతో, ఆభరణాలతో తన అందంతో కనువిందు చేసిన 'హెన్నా' (జెబా)ను షూటింగ్‌లో చూసిన చాలా మంది కపూర్ సోదరుల ఎంపికను అభినందించారట. ఈ చిత్రంలో నటించటం నిజంగా తన అదృష్టంగా భావిస్తున్నానంటోంది ఈ ముద్దుగుమ్మ.

రణధీర్ కపూర్ దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రంలో తొలుత నటించేందుకు భయపడ్డాను కాని ప్రతి వారూ నన్ను ప్రోత్సహించటంతో అత్యంత ఉత్సాహంగా చేస్తున్నాను. మిగిలిన ఆర్.కె. ఫిలిమ్స్ చిత్రాల మాదిరి ఈ చిత్రం కూడా గొప్ప విజయాన్ని సాధించాలని, నా మీద వాళ్లు వుంచిన నమ్మకం వమ్ము కాకూడదని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను అని అన్నది హెన్నా.

రాజ్ కపూర్ కన్న కలలను సఫలం చేసేందుకు అందరూ అత్యంత శ్రద్ధతో కృషి సల్పుతున్నారు.

జెబా మంచి నర్తకి కాదని అన్న వారే ఇప్పుడు నోరెళ్లబెడుతున్నారట ఆమె ప్రతిభను చూసి.

ఇంతకీ ఈ అపరంజి బొమ్మ దొరకటం హసీనా మొయిన్ చలవే నట. హెన్నా చిత్రానికి సంభాషణల్లో సహకరిస్తున్న పాకిస్తానీ సినీ రచయిత అయిన హసీనా-జెబా పేరును సూచించాడు. ఆయన సిఫార్సు మేరకు ఆమె బొంబాయి రప్పించబడి స్క్రీన్ టెస్ట్‌లు ప్యాసయి 'హెన్నా'గా రూపుదాల్చింది.

మేము మరువలేని వెండితెర దేవతలైన నసీమ్‌బానో, మధుబాల, మీనాకుమారి, నర్గీస్‌ల కోవలోనిదిగా జెబాను దర్శకుడు రణధీర్ కపూర్ అభివర్ణిస్తున్నాడు.

పాకిస్తాన్‌లోని క్వెట్టాకు చెందిన జెబా తల్లి బ్రిటిష్ యువతి కాగా తండ్రి పాకిస్తాన్ అటార్నీ జనరల్ ట. జెబా అంతకుముందు కొన్ని టెలిఫిలింస్‌లో నటించింది. ఆమె నటనను చూసి మేమిప్పుడు అచ్చెరువొందుతున్నాం. ఆమె ఉర్దూ ఉచ్చారణలో దోషాలేవీలేవు. అదీగాక కెమెరా ముందు నదురుబెదురు లేకుండా నటిస్తోంది అని ఆర్.కె. స్టూడియోస్ వాళ్లు ప్రశంసలందిస్తున్నారు.

ఒకనాడు భారతీయ నటిని ఈ చిత్రానికి ఎంపిక చేయమని ఒత్తిడి తెచ్చిన వాళ్లే నేడు జెబాకు సాటి మరెవ్వరూలేరంటున్నారట. అంటే....అంత బాగా నటిస్తోంది కాబోలు. ఈ చిత్రం విడుదల ఎప్పుడవుతుందా అని రాజ్ కపూర్ అభిమానులు ఎంతో ఆతురతతో ఎదురు చూస్తున్నారు. ఆ ఆతురత మరి జెబాను చూడటం కోసమో లేక రణధీర్ కపూర్ దర్శకత్వాన్ని చూడటం కోసమో అంతు చిక్కనప్పటికీ ఈ చిత్రానికిస్తున్న ప్రచారం మాత్రం చాలా గొప్పగా వుంది!


-లింక్

ప్రతి తల్లికీ తెలుసు:
పాప ఆహారంలో పప్పు
అవసరం

పప్పు సుగుణాలున్న ఒకే ఒక ఆహారం ఫారెక్స్-వెజ్.



పుష్కలమైన ప్రోటీన్లున్న ఫారెక్స్-వెజ్‌లో పెసర పప్పు ఉంది. పుష్కలంగా ప్రోటీన్లు ఉండే పప్పు పిల్లలకు అత్యుత్తమం. ప్రోటీన్లు ఉండే పప్పు, పెసర పప్పుతో బాటు విరుధాన్యాలూ, టొమాటాలూ, కేరట్లూ ఉన్న ఫారెక్స్-వెజ్ రుచిగా ఉండి సులభంగా అరిగి పోయే ఆహారమయ్యింది.



ఫారెక్స్-వెజ్

పెరుగుదలకు రుచికరమైన విధానం

అది అంటే ఇది

పి. రవికుమార్

ప్రేమించిన ఆదిలక్ష్మినే పెద్దల ఆశీర్వాదంతో పెళ్లాడాడు గోపాలం. అందుచేతే అతనిలో కొంచెం ఆనందం, గర్వం చోటుచేసుకున్నాయి.

ఆరోజే అతని శోభనం రాత్రి.

అదీ అతని అసలు ఆనందానికి కారణం. పెళ్లైన దగ్గర్నుంచి ఆమె తనదే. అయితే పూర్తిగా కాలేదు. పాపం కుర్రాడి బాధ చూడలేక ఆ ముచ్చట తీర్చితే తమ బాధ్యతా తీరుతుంది, వాళ్ల ఆరాటం తగ్గుతుందని, ముహూర్తం నిర్ణయించారు పెద్దలు.

పెళ్లికి ముందు ఎన్నో కబుర్లు చెప్పుకొన్నారు. చెట్టాపట్టాలేసుకు తిరిగారు. అదేమి చిత్రమో పెళ్లైన దగ్గర్నించి ఆదిలక్ష్మి తప్పించుకు తిరుగుతోంది. గోపాలానికి ఎన్నో కబుర్లు చెప్పాలని ఉన్నా, వీలుకాక గుటకలు మింగి ఊరుకున్నాడు. అయితే అతని ప్రతి చర్య ఆమె గమనిస్తూనే ఉంది.

ఆరోజు ఉదయం అతనికి టిఫిన్ పెడుతూ 'రాత్రివరకు మీకు కనిపించను, చీటికి మాటికి పిలవకండి' అంది.

"కానీ ఆదీ ! నిన్ను చూడకుండా ఉండలేకపోతున్నాను"

"ఇలాంటివాళ్లనే కక్కుర్తి రకం అంటారు" అంటూ టిఫిన్ ప్లేటు తీసుకుని లోనికి వెళ్లిపోయింది.

ఆమె వెళ్లిన దగ్గరనుంచి ఆ పగలంతా హైదరాబాద్ తెలుగు టి. వి. ప్రసారాలు చూసినట్లు బాధగా గడిపేశాడు.

చీకటి పడింది.

అతనిలో పులకింతలు, గిలిగింతలు పెట్టసాగాయి.

చివరకు ఎలాగయితేనేం పదిన్నరకు పాల గ్లాసుతో గదిలోకి అడుగుపెట్టింది. ఆమె రాక గమనించి చెంగున మంచం దూకి తలుపులకు గడియ పెట్టాడు.

ఆదిలక్ష్మిని సమీపించి తన మొహాన్ని ఆమెకు దగ్గరగా రానిచ్చి తియ్యగా పిల్చాడు 'ఆదీ !' అని.

ఆమె కూడా తన మొహాన్ని ఇంకొంచెం ముందుకు చేర్చి పిల్చింది 'గోపీ' అని.

అంతే ! గోపాలంలో ఎక్కడలేని వేడి రాసాగింది. ఆ రాత్రి విశిష్టతను గూర్చి తన మిత్రులు చెప్పిన నీతి పాఠాలు గుర్తు చేసుకొని అతి లాఘవంగా ఆమె నడుము చుట్టూ తన చేతులు వెనక్కు పోనిచ్చి ఆమెను తన గుండెలకు గట్టిగా హత్తుకున్నాడు. ఆమె ఎత్తైన స్తనద్వయం స్పర్శకి పులకించిపోయాడు.

అయితే అంతవరకు మగ స్పర్శ ఎరుగని ఆమెకు ఆదోలా అనిపించినా తప్పదని ఊరుకుంది.

తర్వాత గోపాలం చొరవగా బ్లౌజ్ హుక్స్ మీదికి చేయి పోనిచ్చాడు.

ఆమె కొంచెం సిగ్గు, కొంచెం ఓవర్ ఆక్షన్ కలిపి వద్దన్నట్లు తలతిప్పింది.

ఆమె మాటలతో తనకు సంబంధం లేదన్నట్లుగా ఉన్నాడతగాడు. ఆమె సిగ్గుతో కళ్లు మూసుకుంది.

ఆ తర్వాత మిత్రుల నీతి పాఠాల ప్రకారం సదరు గోపాలం అతి లాఘవంగా ఆమె చీర కుచ్చెళ్లవేపు దాడి మొదలెట్టాడు.


అంతవరకు అతని కార్యక్రమం నిరభ్యంతరంగా జరిగింది. ఒకసారి గుండెలనిండా గాలి పీల్చుకున్నాడు భయం పోవటానికి. తర్వాత ఆమెను సమీపించాడు.

గదిలో చిన్న దీపం వెలుగుతోంది.

తన రెండు చేతులు ఆమె భుజాల మీద వేసి 'ఆదీ' అంటూ ఆమె మొఖంలోకి చూశాడు.

షాక్ ! షాక్ తగిలిందతనికి.

ఆ షాక్ నుంచి కోలుకోను పాపం గోపాలానికి ఐదు నిమిషాలు పట్టింది.



ఎదురుగా ఆదిలక్ష్మి భయంతో వణికిపోతోంది.

అది ఆ క్షణాన అతనికి తగిలిన షాక్.

"ఏమైంది?" ఆమెను సమీపిస్తూ అన్నాడు.

"ఇంకా కాలేదు. ఇక అవుతుంది. అందుకు"

"అయితే"

"అమ్మో ! ఇంకా ఏమన్నా ఉందా ! మా అమ్మ చంపేస్తుంది"

"ఎందుకు చంపేస్తుందేమిటి?"

"ఎందుకేమిటి? ఇలాంటి పనులు చేస్తే మా అమ్మ ఊరుకోదు."

"ఎలాంటి పన్లు"

"ఇదే ! ఇప్పుడు మీరు చేయబోలా అలాంటివి. ఒకసారి ఏమైందో తెలుసా ! నేను చిన్నపిల్లప్పుడు, మా బావి వుంది చూశారు దాని ప్రక్కనున్న గడ్డివాము చాటున నేను నా బోయ్‌ఫ్రెండ్ కల్సి "అది" చేయబోయాం. ఇంతలో మా అమ్మ చూసింది. అంతే చావబాదింది. ఇంకోసారి అలా చేస్తే చంపేస్తానని వార్నింగ్ ఇచ్చింది."

అంటే మొత్తంమీద చిన్నప్పటినుండి బాయ్‌ఫ్రెండ్‌ను మెయింటైన్ చేసిందన్న మాట అని మనసులో అనుకుని మళ్లీ ప్రశ్నించాడు.

"ఇంతకీ ఆ బోయ్ ఫ్రెండ్ ఎవరో?"

"అబ్బ సిగ్గండీ !"

"ఆ పని చేసినప్పుడు లేదా? సిగ్గట సిగ్గు?"

"లేదండి. అది చేస్తే ఎలావుంటుందో అన్న కుతూహలం కొద్దీ అలా చేశాం కాని తప్పని తెలీదండి"

"మరి నేను రుచి చూపించబోయేది అదేగా"

"అదే నేను వద్దంటున్నాను."

"ఎందుకని ?"

"చెప్పానుగదండి. అమ్మ ఊరుకోదని. మళ్లీ తంతుంది. నేను మీతో 'అది' చేయటానికి ఒప్పుకున్నానని తెలిస్తే" అంది తన మనస్సులో భావాలు బయటపడకుండా జాగ్రత్తపడుతూ.

ఆమె చెప్పేది నిజమో, లేక సరదాకి అలా చెప్పిందో ఆ క్షణాన అర్థం చేసుకోలేకపోయాడు గోపాలం.

ఇలాంటి విషయాల్లో మగవాళ్లే చొరవ తీసుకోవాలని నిశ్చయించుకొని ఇలా అన్నాడు.

"చూడు ఆదీ ! అప్పుడు నువ్వు చిన్నపిల్లవి. 'అది' అంటే ఏమిటో నీకు

తెలియదు. అలా చేయటం తప్పని నీకు తెలియదు. నలుగురికి తెలిస్తే నవ్వుతారు. అందుకే మీ అమ్మ నిన్ను చావబాదింది. పైగా ఆ వయస్సులో నీ శరీరావయాలు అందుకు అనుకూలంగా వుండవు. అందుకే మీ అమ్మ అలా చేసింది. ఇప్పుడు నువ్వు యౌవ్వనంలో ఉన్నావు. ఇద అందుకు తగ్గ సమయమని మనల్ని ఒకటి చేయటానికే ఇలా ఒకే మంచమున్న ఈ గదిలోకి పంపారు."

"అది కాదండి. అప్పుడలా జరిగింది. చిన్నదాన్ని అని సరిపెట్టుకున్నాను. ఆ తర్వాత కూడా మా అమ్మ వార్నింగ్ ఇచ్చింది" అంది బేలగా.

"మళ్ళీ ఏం చేశావు?"

"మళ్ళీ అదే ! అమ్మ కొట్టినప్పటినుండీ ఆ కోరిక మరింత బలపడింది. ఇంతలో నేను పెద్దదాన్నయాను. ఏదో సినిమాలో సన్నివేశం గుర్తుచేసుకుని ఇంటివద్ద కుదరక మా సరుకుతోటలో కెళ్లాం" అని ఆపింది.

"వెళ్లి" అన్నాడు. ఆ క్షణాన అతని మొహం వాడిపోవటం ఆమె గమనించింది అని అతనికి తెలియదు.

"వెళ్లాక ఏంచేస్తాం? అతను మీలాగే వర్తి తొందర మనిషి. ఇలాగే వస్త్రాపహరణం చేశాడు. అయితే చివరి క్షణంలో మళ్లీ అనుకోకుండా పట్టుబడ్డాం" అంది.

"ఎలా ?"

"అదే పనిమీద అక్కడికి మరో జంట వచ్చింది"

"ఎవరు ?"

"మా మావయ్య" అంది చేతుల్తో మొహం కప్పుకుంటూ.

"ఇంతకీ ఆ కుర్రాడెవరు ?"

అతను మా తెలుగు మాస్టారబ్బాయి.

"ఇప్పుడేం చేస్తున్నాడో?"


"వెళ్లి తంతారా ఏమిటి?" అంది అనుమానంగా.

"మొత్తం మీద పెళ్లికి ముందు గ్రంథం నడపావు. అది సర్లేగాని ఆ తర్వాత ఏమైంది" అన్నాడు ఆసక్తిగా.

"ఏమైంది. అమ్మకు తెల్సింది. అట్ల కాడ కాల్చి వాతలు పెట్టింది. ఇంకోసారి కనుక ఇలా కనుక ఆ పని ఇతరులతో చేస్తే నామీద ఒట్టే అంది. అందుకే వద్దంటున్నాను గాని ఇష్టం లేక కాదండి" అంది అమాయకంగా ముఖం పెట్టి.

"అదిసర్లే. చెప్పుకుంటే నాకు అలాంటివి రెండు మూడు సంఘటలున్నాయి గాని, నామాట విను, మీ అమ్మ ఇతరుల్తో అంది గాని నాతో కాదుగా, రా. నామాట విను" అంటూ ఆమెను మీదకు లాక్కున్నాడు.

"అబ్బ వదలండి. మీకు మరీ అంత



అది అంటే ఇది

ఇదిగా వుంటే చెప్పండి వెళ్ళి అమ్మ నడిగి వస్తాను"

"ఏమని?" అన్నాడు ఆమె అమాయకత్వానికి నవ్వుకుంటూ.

"ఇంకేమని ? మీ అల్లుడుగారు 'అది' కావాలంటున్నారు. లేదా నిద్రపోరట. అక్కడికీ చెప్పాను. మీ అమ్మ ఊరుకోదని. అయినా ఆయన వింటల్లేదు. ఏంచెయ్యను ఒప్పుకోనా" అని అంది.

"ఛీ. సిగ్గు లేకపోతే సరి. ఇంత మొద్దు మొహాన్ని ఎక్కడా చూళ్లేదు. అరె. ఎక్కడున్నా మొదటి రాత్రంటే మొగుడు ఎలా చెపితే అలా నడుచుకోమని చెప్పిపంపుతారు గాని ఇలా చెప్పి పంపరు. అయినా అదీ నేను నీకు తాళికట్టిన మొగుణ్ణి. ఎందుకు భయం చెప్పు"

"అంటే రెండు లక్షలు పుచ్చుకుని నాకు తాళికట్టింది ఇందుకేనా?"

"మరి" చిరాగ్గా చూసాడు.

"అలా అనినాకు తెలీదండీ. అయినా 'అది' అంటే మీకెందుకు అంత 'యిది' చెప్పండి" అంది అతని భుజం మీద గడ్డం ఆన్చుతూ.

"ఎందుకేమిటి పిల్లలు వద్దానీకు?"

"భలేచేప్తారండి మీరు. వట్టి అమాయకులండి. పిల్లలు పుట్టాలంటే 'అది' చేయాలా ఏంటి"

"చెయ్యకుండానే పుడతారా మహాతల్లీ! అవునులే రెండుసార్లు అనుభవం ఉన్నదానివిగా" అన్నాడు కసిగా.

"ఎందుకు పుట్టరు. సిన్మాల్లో చూడండి హీరో, హీరోయిన్‌లు గదిలోకెళ్లి ఇద్దరు కర్టెన్ ముందు ఓ పాట పాడుకుంటారు. తర్వాత ఇద్దరుమంచం మీద ఒకరి ప్రక్కన ఒకరు పడుకుంటారు. అంతే! పిల్లలు పుడతారు."

"తెల్సింది బాబూ" బాగా తెల్సింది. ఈ దరిద్రపు తెలుగు సినిమాలు నా మొదటి రాత్రిని ఎలా ముంచాయో తెల్సింది. ఏదో ఎర్రగా బుర్రగా వున్నావని చేసుకున్నందుకు బాగా బుద్దొచ్చింది" అంటూ అటు తిరిగి పడుకున్నాడు.

అతని అలక చూసి ఆమెకు నవ్వొచ్చింది. బిగపట్టి అంది-

"అయితే ఈ స్వీట్లు ఏం చెయ్యమంటారు?"

"నువ్వే తిను. లేకపోతే కుడుతి తొట్లో పొయ్యి"

"సర్లెండి. నాకు ఫాన్ గాలి పడదు."

"కట్టెయ్! అంతకు చాలకపోతే మెయిన్ ఆపేయ్"

"ఎందుకండి అలా కోప్పడతారూ. సర్లెండి నేను క్రింద పడుకుంటున్నాను."

"అలాగే క్రింద కాకపోతే వెళ్లి సరుగుడు తోట్లో పడుకో" అన్నాడు ఉక్రోషంగా.


"అదికాదండి. మీరు పిల్లలు కావాలంటే మీ ప్రక్కన పడుకుంటాను. వద్దంటే క్రిందపడుకుందామని అడిగాను. పోని మీరు లాగేసిన చీరన్నా కట్టుకోమంటారా లేక ఇలానే పడుకోమంటారా"

"ఆర్భాటపు మొగుడికి ఆయాసం ఎక్కువని ఊర్కే అనరు. కట్టుకో మహాతల్లీ. బాగా కట్టుకో. ఒక్క చీరేం ఖర్మ ఆ దుప్పటి, ఈ రగ్గు అన్ని చుట్టచుట్టి కట్టుకో" అని ముసుగు తన్ని పడుకున్నాడు.

"వినుగుమీదున్నారు. ఓపాట పాడమంటారా"

"ఏం.కనీసం నేను నిద్ర పోవటం కూడ నీకు యిష్టంలేదా."

"ఊహూ మీరు పోకూడదు. నేను పోకూడదు అని మా అమ్మ చెప్పిందండి నన్ను గదిలోకి పంపేముందు" అంది.



"ఇంకొకసారి గనుక 'అమ్మ' ఊసు ఎత్తావో చంపేస్తాను. అమ్మట. అమ్మ. ఛీ. ఛీ. ఎంత సిగ్గుచేటు. రేపు ఆఫీసులో డల్‌గా కనపడితే పెళ్లాన్ని లొంగదీసుకోలేని వెధవనంటారు. పెళ్ళయ్యి సుఖం లేదు. కాక సుఖంలేదు. కనీసం ముద్దుపెట్టుకుందామన్నా అమ్మో, చప్పుడు విని అమ్మ గదిలోకి వస్తుందంటావు" అని దుప్పటి పూర్తిగా ముసుగుతన్నాడు.

అంతవరకు ఆపుకున్న నవ్వుని ఇక ఆపుకోలేక నవ్వుకుంటు వెళ్లి ఫేన్ స్పీడ్ పెంచి గోపాలం వద్దకు వెళ్లి గాజులు చప్పుడయ్యేలా చేతులు కదిపింది.

గోపాలం కదల్లేదు.

"ఏమండి" గోముగా పిల్చింది.

"నేను మాట్లాడను" అన్నాడు గోపాలం.

"అబ్బా. లేవండి పెద్ద అలక సాగించారు." అంటు దుప్పటి లాగేసి చటుకున ముద్దుపెట్టుకుంది.

గోపాలానికి ముందు అర్థం కాలేదు. అర్థం అయ్యాక బిత్తరపోయాడు.

"ఏమిటండి అలా అయిపోయారు. నేను ఏదో సరదాకి అలా చెపితే, దానికి ఇలా అయిపోతే ఎలా?" అంది మురిపెంగా.

"కాని"

"నాకు తెల్సండి. మీరు మరీ సెన్సిటివ్. దీన్ని తట్టుకోలేరు. ఆ విషయం నాకు తెల్సు. ఇందులో మీతప్పేమి లేదు. అజ్ఞానం. అంతే. మీరు మీసొంత అభిప్రాయాల కన్నా ఇతరుల చెప్పిందానికి విలువ యిస్తారు. అది ఎలా దెబ్బతీస్తుందో చెప్పాలనే నేను నాటక మాడాను."

"అదీ !"

"అవునండి. మీకు వయసుంది. ఉద్యోగం ఉంది. కాని భార్యతో ఎలా మసులుకోవాలో తెలీదు. ఏదో ఊహించుకొనడం తప్ప. ఈ రాత్రి విశేషం తెలియక మీరు ఇంగ్లీషు సినిమాలు చూసిన అనుభవంతో తొందర పడబోతుంటే ఆపాను. చూడండి మొదటి రాత్రంటే జీవితాంతం గుర్తుండేలా గడపాలి. అంతేకాని ఆదరాబదరా చెయ్యకూడదంటారు. భార్య, భర్తను అభిమానించేది ఆరాధించేది ఈ తృప్తి లభించినపుడే. దాన్ని అందరిలా మీరు చప్పబరుస్తుంటే అలా కథలు చెప్పాను. ఇది తప్పైతే మన్నించండి" అంది అతని ప్రక్కన కూర్చుంటు.

"ఆదీ. ఎంత బాగా ఆలోచించావు. నిజానికి ఈ ఆలోచన నాకు వచ్చి ఉండాల్సింది. నాకు ఏమి తెలియదు అని నా మిత్రుల సహాయం కోరాను. కాని ఆ కో ముందు నా భార్యకు ఏమి తెలీదు అన్న సత్యాన్ని గుర్తించలేకపోయాను. కారణం మగవాణ్ణి అన్న అహంకారం. ఆడవాళ్లకేం తెలుసు అన్న చులకన భావం. కాని నిజం చెపుతున్నాను నువ్వు నాభార్య కావటం నా అదృష్టం" అన్నాడు.

"అమ్మయ్య మొత్తానికి దారికొచ్చారు. ఇక ఈ సంగతి మర్చిపోయి కార్యక్రమం ప్రారంభించుదామా" అంది అతని మెడమీద చేతులు వేస్తూ.

"అడ్డుగోడలు పోయాక ఆలస్యంఎందుకు" అంటూ మీదకు లాక్కున్నాడు.

"అమ్మో ! మరీ అంతగట్టిగానా"

"మూడ్ వచ్చింది. వస్తే తట్టుకోవటం కష్టం"

"చాల్లే బడాయ్" అంటూంటే "మాట్లాడకు. నీనోరు ఎలా మూయించాలో నాకు తెల్సు" అన్నాడు.

"ఎలా" అంది అరమోడ్పు కన్నులతో.

"ఇదిగో ఇలా" అంటూ తన పెదవులతో ఆమె పెదవుల్ని మూసాడు.

(తర్వాత సీన్ సెన్సార్ కట్!)

-ఎడిటర్]

మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం



తొలిసారిగా ఘన పదార్థాలను ఇస్తూ

4 నెలల నుంచీ మీ పాపాయికి, పాలతోబాటు ఘన పదార్థాలు వాలి. సెరిలాక్ లాభాన్ని అందించండి.

పోషకాహార లాభం : సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలూ అన్నీ వున్నాయి. అన్నీ సమ పాళల్లో వున్నాయి.

రుచి లాభం : పాపాయిలకు సెరిలాక్ రుచి ఇష్టం.

సమయం ఆదా లాభం : సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార వున్నాయి. దానిని వెచ్చటి నీటితో కలిపితే చాలు.

ఎంపిక లాభం : ఎంచుకునేందుకు మూడు రకాల సెరిలాక్ వుంది.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకూ తయారుచేయటంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.



6 మాసాలు నించి

4 మాసాలు నించి


6 మాసాలు నించి

ఉచితం
సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి.సెరిలాక్
పోస్ట్ బాక్స్, నెం 3
న్యూ డిల్లీ 110008

Nestlé

FSL/5112/TEL

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం



లవ్ గేమ్



చల్లా సుబ్రహ్మణ్యం

"అంటే-మనిద్దరం కలిసి హైదరాబాద్ చూసేయోగం లేదంటారా?"

"ఎందుకు లేదు-"

"మీదగ్గర సబార్డినేట్ గాచేస్తూ-మీతో కలిసి సైట్ సీయింగ్ అంటే-"

"తప్పేముంది-కలిసి తిరిగినంత మాత్రాన కాపురం చేసినట్టేనా?"

ఆశ్చర్యంగా చూశాడు సూర్యం. ఆమెను-

శ్రీమతి నవ్వుతూ అంది.

"మన మనస్సులో ఏ కల్మషమూ లేనప్పుడు-లోకానికి భయపడడం వెర్రితనమని నా ఉద్దేశ్యం....."

క్షణం తడబడ్డాడు సూర్యం.

ఆ తడబాటును గ్రహించిన శ్రీమతి సాలోచనగా అతన్ని చూస్తూ-

చూయింగ్ గమ్ నోట్లో వేసుకుంది.

"ఏమంటావ్ యంగ్ మ్యాన్?"

నవ్వుతూ చూశాడామెను.

ఆలోచనల వత్తిడి అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది.

ఆమె కళ్ళముందో దృశ్యం.

ఓ లేడి పరుగెత్తుతోంది. ఆ లేడి ముఖం మాత్రం మగాడి ముఖం. ఆమె చేతిలో గన్ తో జీప్ లో కూర్చుని-ప్రాణభయంతో పరుగెడుతున్న లేడిని విలాసంగా చూస్తోంది.

ట్రిగ్గర్ నొక్కింది. లేడి కాలుకు తగిలి కుంటుకుంటూ పరుగెత్తుతోంది.

(గత సంచిక తరువాయి)

ఆమె తృప్తిగా నవ్వుకుంది. జీప్ వేగం తగ్గించమని డ్రైవర్ కు సైగ చేసింది.

జీప్ కూ-లేడికీ దూరం పెరగసాగింది......

"అయితే శ్రీరాముడు సీతాదేవిని నిజంగా అనుమానించాడా? లేక లోకానికి భయపడి అగ్నిపరీక్ష పెట్టాడా?"

ఆమె ఉలిక్కిపడి చూసింది. చిన్నగా నవ్వుతూ తన కళ్ళలోకి చూస్తున్నాడు సూర్యం.

"అంచేత మ్యాడం మనస్సులో కల్మషం ఉన్నా-లేకపోయినా సమాజాన్ని ఓ కంట కనిపెట్టడం మంచిదని నా ఉద్దేశ్యం...."

"అయితే నాతో సిటీ చూడ్డానికి రానంటావ్?" నవ్వుతూ అంది.

"మీకులేని అభ్యంతరం నాకెందుకు మ్యాడం? అదృష్టం వచ్చి తలుపు తడుతుంటే తీయకుండా వుండేంత అమాయకుణ్ణి కాదు నేను"

"అయితే మాయగాడివే నన్నమాట-"

"అమాయకులు కాని వాళ్లంతా మాయగాళ్లే అయితే-మీరెలా అనుకున్నా నాకభ్యంతరం లేదు-"

"ఇంతలో నవ్య వచ్చిందక్కడికి?"

రావే-రా-నీ తమ్ముణ్ణి ఏమో అనుకున్నానుగానీ-మాయగాడే సుమా....అంది శ్రీమతి.

"నీకు మొత్తం మగజాతే మాయదారి జాతిలా అనిపిస్తుంది. వాడలా కనిపించడంలో ఆశ్చర్యం ఏముంది?" అంది నవ్య. పకాలున నవ్వాడు సూర్యం.

సీరియస్ గా చూసి అంది శ్రీమతి.

"మిస్టర్ ఇది ఆఫీస్-నేను నీ ఆఫీసర్ని. అలా నవ్వడం మేనర్స్ కాదని తెలుసుకో-"

"సారీ మ్యాడమ్-" అన్నాడు లేచి నిల్చుని సూర్యం.

"ఇదేవిటి-వీడికి ఉద్యోగం ఇచ్చావా?" ఆశ్చర్యంగా అంది నవ్య.

"అవును. టెన్నిస్ మీద తెలుగులో ఓ బుక్ రాయిద్దామనుకున్నాను-" అంది శ్రీమతి నవ్వుతూ.

నవ్వుకుంటూ వెళ్లిపోయాడు సూర్యం.

"ఏవిటే-మళ్ళీ రాత్రేమైనా గొడవ జరిగిందా?" అంది శ్రీమతి.

"లేదు. కానీ రాత్రి జరిగిన సంఘటనే మర్చిపోలేకపోతున్నాను"

"లీవిట్-అలాంటి వ్యవహారాలు అతనికింకా ఎన్ని ఉన్నాయో కనుక్కోవాలి మనం-"

"ఆ డిటెక్టివ్ వల్ల అవుతుందంటావా?" అంది నవ్య అనుమానంగా-

"తప్పకుండా అవుతుంది. వెళ్దాం పద-" అంది లేస్తూ.

నవ్య తలూపి లేచింది.

ఇద్దరూ ఆఫీస్ బయటికొచ్చి కారెక్కారు.

శాంతినగర్ లో సందులు గొందులు తిరిగి కారు ఓ చోట ఆపి-

"ఇక్కడి నుంచి నడుచుకుంటూ వెళ్లాలి. కారు పట్టదు-" అంది శ్రీమతి.

ఇద్దరూ దిగి నడుస్తున్నారు.

"జాగ్రత్త! ఈ ఏరియాలో మాన్ హోల్స్ మీద మూతలుండవు. తోకాడిస్తూ వచ్చిన కుక్క కసుక్కున కరుస్తుంది. మనల్ని ఆశ్చర్యంగా చూస్తున్న పిల్లలే-చటుక్కున కంకర రాయితో మన తలపగలకొట్టొచ్చు-"

జాగ్రత్తలు చెబుతూ నడుస్తోంది శ్రీమతి.

"ఏవిటే...ఈ వీధిలా తగలడింది?" చిరాగ్గా అంది నవ్య.

"ఇది భారతదేశపు నగర-సగటు వీధి-

ఇంతవరకూ సాగినకథ -: 13 క్రొత్తగా పెళ్లయిన స్వాగత్ కు భార్య నవ్య నుంచి ఊహించని వ్యతిరేకత ఎదురౌతుంది. తన స్నేహితురాలు శ్రీమతి సహాయంతో స్వాగత్ ను ఏడిపించాలనుకుంటుంది నవ్య. శైలజతో స్వాగత్ కు సంబంధం లేదని తెలుసుకున్న నవ్య ఇంటికి పార్టీకి వచ్చిన ఆఫీస్ స్టాఫ్ ముందు భర్తను అవమానించేందుకు నవ్య విఫలయత్నం చేస్తుంది. నవ్యను తన దారికి తెచ్చుకునే విషయంలో మేనమామ భాగ్యరాజ్-స్వాగత్ కు సహకరిస్తాడు. శ్రీమతి, నవ్య డిటెక్టివ్ ను కలుసుకోవాలనుకుంటారు.

కామెంట్ చేయకు. దాదాలు గోడల చాటున నక్కి మనల్ని గమనిస్తుంటారు. పొరపాటున విసుక్కున్నావో-శాల్తీ వుండదు గల్లంతే-"

చూట్టూ చూస్తూ అంది శ్రీమతి.

"ఇంకెంత దూరమే బాబూ-" భయంగా అంది నవ్య.

"ఇదుగో వచ్చేశాం-" అంటూ చిన్న పెంకుటింటి ముందు నిలబడింది శ్రీమతి-

తలుపు మీద "కె.డి.రావ్-డిటెక్టివ్-" అని రాసి వుంది. తలుపు తట్టింది శ్రీమతి.

"యస్ కమిన్-" గంభీరంగా వినిపించింది.

తలుపు నెట్టి లోపలికొచ్చారిద్దరూ.

అక్కడ-

పాత టేబుల్-దానికెదురుగా వున్న కుర్చీ మీద భూతద్దం పట్టుకుని-లావుగా-మిడిగుడ్లతో-గాలెక్కువైన ఫుట్‌బాల్‌లా వున్న పొట్టతో పొట్టిగా-రేగిపోయిన జుట్టు- రాజ్ కపూర్ టైప్ మీసాల్తో-ముప్పై ఐదు-నలభై మధ్యలో వున్న వ్యక్తి వీరిని చూడగానే భూతద్దంతో పరీక్షించి-

"చూశారా-నా అంచనా ఎప్పుడూ తప్పు కాదు. వచ్చినవాళ్లు తప్ప కుండా ఆడవాళ్లే అయ్యుంటారనుకున్నాను-" అన్నాడు సీరియస్‌గా.

"గాజుల గలగలలు-చీరెల రెపరెపలూ విని చంటి పిల్లాడు కూడా చెప్తాడు...." నెమ్మదిగా అంది నవ్య.

శ్రీమతి కళ్లతోటే మందలించిందామెను.

"కూర్చోండి-కొంచెం బిజీగా వున్నాను. అయినా నో ప్రాబ్లం-ఆడపడుచులను గౌరవించడం నా సాంప్రదాయం-" అని నవ్వి-

"రాణీ!" కేకవేశాడు.

ఎవరూ పలకలేదు-రాలేదు.

"ఎవరూ వుండరు. ఊరికే అలా కేకలేస్తుంటాడు మధ్య మధ్యలో..." అంది శ్రీమతి నవ్వుతూ.

"ప్చ్! నా అసిస్టెంట్ రాణీ ఎప్పుడూ సమయానికి వుండదు. ఇంతకు ముందే మర్డర్ కేసొకటి వస్తే-ఇన్వెస్టిగేషన్‌కు వెళ్లింది-"

హఠాత్తుగా కుక్కర్ విజిల్ వినిపించడంతో కంగారుగా దిక్కులు-చూసింది నవ్య.

"కంగారు పడకు-ఆయన నవ్వుతున్నాడు-" చెప్పింది శ్రీమతి.

"చెప్పండి. మర్డరా-రేపా-దోపిడీనా- కిడ్నాపా-కిల్లింగా-కిస్సింగా-" గుక్క తిప్పుకోకుండా అన్నాడు కె.డి.రావ్.

"అదేమీ కాదు. నిన్న మీకు చెప్పాను గదా-స్వాగత్ అనే వ్యక్తికి ఎవరితోనైనా ఇల్లీగల్ కాంటాక్ట్స్ వున్నాయేమో డిటెక్ట్ చేయాలి-" చెప్పింది శ్రీమతి.

"యస్-మర్చిపోయాను ఒక్క కేసేనా? చెప్పండి-పైగా ఈ సిటీలో లీడింగ్ డిటెక్టివ్‌ని నేనే-అదీగాక మీలాంటి ఆడవాళ్లొచ్చి అడిగితే అసలు కాదనలేను- చెప్పాగా ఆడపడుచుల్ని గౌరవించడం నా సాంప్రదాయమని...."

"ప్లీజ్" అనర్గళంగా సాగిపోతున్న అతని వాక్ప్రవాహానికి అడ్డుకట్టవేసింది శ్రీమతి-



"సారీ-అతని ఫొటో తెచ్చారా?" సీరి యస్‌గా అడిగాడు మిడిగుడ్లను ఇంకా పెద్దవి చేసి.

నవ్య ఆ గుడ్ల వేపు భయంగా చూస్తూ స్వాగత్ ఫొటో-విజిటింగ్ కార్డు అందించింది. ఫొటో చూసి అతని మిడిగుడ్లు ఇంకా పెద్దవి చేశాడు.

"ఏమైంది-ఇతను తెలుసా మీకు?" అడిగింది నవ్య.

అతను ఆమెను చూసి జాలిగా నవ్వి-

"తెలీదు. ఆడపడుచులకు అన్యాయం చేసే ఇలాంటి వాళ్లను చూస్తే నా కళ్లలో ఎరుపు జీరలు కనిపిస్తాయి. చూడండి-కనిపించడం లేదూ-"

భయంకరంగా కళ్లు పెద్దవి చేసి చూశాడు.

కామెర్ల రోగం ఉన్నవాడి కళ్లలా పచ్చగా వున్న ఆ కళ్లను చూసి అంది నవ్య.

"అవునవును-చాలా ఎర్రగా వున్నాయి."

మళ్ళీ కుక్కర్ విజిల్ వినిపించింది.

"చెప్పాగా-ఆడపడుచుల్ని గౌరవించడం...'

"మీ సాంప్రదాయం...విషయంచెప్పండి-'

అంది శ్రీమతి.

"మీకితని మీద ఫుల్ రిపోర్ట్ ఎప్పటికి కావాలి?" మిడిగుడ్లు పెద్దవి చేసి అడిగాడు.

"వీలైతే రేపే కావాలి-చాలా అర్జంట్-" అంది నవ్య.

"ఇట్సాల్‌రైట్-రేపే ఫస్ట్ రిపోర్ట్ వస్తుంది మీ దగ్గరకు. మా రాణీ వచ్చి అందిస్తుంది."

"అక్కర్లేదు-ఫోన్ చేయండి చాలు. అలా ఎవర్నీ పంపకండి" కంగారుగా అంది నవ్య.

"అర్థమైంది-అలాగే ఫోన్ చేస్తాను-" గంభీరంగా అన్నాడు.

శ్రీమతి హ్యాండ్ కర్చీఫ్ తీసి విసురు

లవ్ గేమ్

కోసాగింది.

"సారీ-మీకు గాలి కావాలా?" అని పక్కనున్న టేబుల్ ఫ్యాన్ స్విచ్ నొక్కాడు. అంతే- పూనకం వచ్చిన పిశాచిలా-ఆ ఫ్యాన్ నిలువెల్లా ఊగిపోతూ ముందుకు-వాళ్ల వేపే జరగసాగింది.

పిండి మరహోరు-

"ప్లీజ్-ఆ ఫ్యాన్ ఆపేస్తారా?"

తమ వేపు వస్తున్న ఫ్యాన్ని చూసి భయంగా అంది నవ్య. ఫ్యాన్ చేస్తున్న రొదలో కుక్కర్ విజిల్-తుఫాన్‌లో రైలు కూత పెట్టినట్టుంది.

మరుక్షణం నిశబ్దం-ఫ్యాన్ ఆగిపోయింది.

"స్వాగత్ అనే వ్యక్తిని రాత్రి నేను హోటల్ బంజారాలో ఓ అమ్మాయితో చూశాను-" అంది నవ్య.

అతని మిడిగుడ్లు పెద్దవయ్యాయి.

"ఆ అమ్మాయి ఎలా ఉంది?" అడిగాడు.

"సన్నగా-నాజుగ్గా చాలా అందంగా ఉంది. స్లీవ్‌లెస్ బ్లౌజ్ వేసుకుని-బాబ్డ్ హెయిర్‌తో చాలా ఆధునికంగా కూడా వుంది. వాళ్లిద్దరూ కలిసి నా ముందే-ఎర్ర మారుతీ కారులో వెళ్లిపోయారు-" అంది.

"కారు నెంబరెంత?" కొబ్బరి పీచు లాంటి జుట్టును పీక్కుంటూ అడిగాడు.

"సారీ-చీకట్లో నెంబర్ కనిపించలేదు-" చెప్పింది నవ్య.

"అబ్బా....."

ఉలిక్కిపడి చూశారిద్దరూ అతని గుప్పెటి నిండా నల్లటి కొబ్బరి పీచు.

"అక్కడే పొరపాటు చేశాడు. మనుషుల కన్నా ముందు మీరు కారు నెంబరు చూడాలి-" అన్నాడు బాధగా జుట్టును మూలకు విసిరేస్తూ.

శ్రీమతి ఆ మూలను చూసింది.

బార్బర్ షాప్‌లో కత్తిరించిన జుట్టులా గుట్టగా పడివుంది.

ఇట్సాల్‌రైట్-నాకిప్పుడు కేస్ మీద పూర్తి అవగాహనొచ్చింది.

తప్పకుండా విజయం సాధిస్తామని నమ్మకం కలిగింది. నా అంచనా ఎప్పుడూ తప్పదు. మీరు నిశ్చింతగా ఉండండి-" అన్నాడు.

"అయితే మేము వెళ్లొస్తాం. ఏ విషయం ఫోన్ చేయండి-"

అంది శ్రీమతి లేచి నిలబడి.

"వెళ్తున్నారా?" అతని గుడ్లు భయంకరంగా పెద్దవయ్యాయి.

అప్పుడు గుర్తొచ్చింది శ్రీమతికి-చప్పున అంది.

"సారీ మీ ఫీజెంత?"

మళ్ళీ కుక్కర్ విజిల్.

"సారీ-యుగంధర్-పరశురాం-మొదలైన వాళ్లలా నా ఫీజ్ కూడా చాలా హెవీగా వుంటుంది. నాలుగు రోజులకి నా ఖర్చులు పోను కనీసం యాభైరూపాయలు ఇవ్వాల్సి వుంటుంది-ముందు పాతిక అడ్వాన్స్ ఇవ్వండి..."

నవ్య పర్స్ తీసి డబ్బిచ్చింది.

"వెల్-మీరిక నిశ్చింతగా ఉండండి. మీకుతెలుసుగా-ఆడపడుచుల్ని గౌరవించడం..." మరుక్షణం ఇద్దరూ బయటకొచ్చారు.

*** *** *** *** ***

"ఏరా బయల్దేరదామా?"

భాగ్యరాజ్ మాటకు తలెత్తి చూశాడు స్వాగత్.

"ఎక్కడికి?" ఆశ్చర్యంగా అడిగాడు.

"అలా సరదాగా వైకుంఠపురమెళ్లి విష్ణుమూర్తినీ, లక్ష్మీదేవిని చూసొద్దామని..చెప్పాగా-" సీరియస్‌గా అన్నాడు భాగ్యరాజ్.

పక్కన నవ్వింది భార్గవి.


"లేకపోతే చూడు భార్గవీ-వీడికి పొద్దునే చెప్పాను. ఈరోజు అంతా కలిసి సరదాగా సిటీ చూసొద్దామని-ఇప్పుడు చూడు ఏమంటున్నాడో-" నవ్వుతూ అన్నాడు భాగ్యరాజ్.

"సారీ మావయ్యా-చెప్పాగా-నాకొంచెం అర్జంటు పనులున్నాయని. మీరెళ్లండి-" అన్నాడు స్వాగత్ తలదించుకుని.

"అదేం కుదరదబ్బాయ్- అంతా కలిసే వెళ్దాం. అర్జంట్ పనులు రేపు చూసుకోవచ్చు-" అంది భార్గవి.

"ప్లీజ్ - మీరెళ్లండి, నవ్య కూడా వస్తుంది-" అన్నాడు అప్పుడే అక్కడికొచ్చిన నవ్యను చూస్తూ.

"నథింగ్ డూయింగ్ మై బాయ్ - కమాన్ గెటప్ - కొత్తగా పెళ్లయిన పెళ్లాంతో



షికార్లు కొట్టమని ఇలా బలవంతం చేయాలా? ఎవరైనా వింటే నవ్విపోతారు" ఆశ్చర్యంగా అన్నాడు భాగ్యరాజ్.

ఇక లేవక తప్పలేదు స్వాగత్‌కి.

"ఏవిటమ్మా - నువ్వింకా ఇలాగే వున్నావ్ - బయల్దేరు. నిన్ను బ్రతిమాలాలా?" భార్గవి అంది.

పది నిముషాల్లో అంతా కారులో బయల్దేరారు.

"హైదరాబాద్ దేనికి ప్రసిద్ధిరా స్వాగత్?" అడిగాడు భాగ్యరాజ్.

"కొంపలు కూల్చి - కొత్త భవనాలు కట్టడానికి -" అన్నాడు డ్రైవ్ చేస్తున్న స్వాగత్.

విరగబడి నవ్వాడు భాగ్యరాజ్, భార్గవి.

నవ్య మొహమాటంగా నవ్వింది.

"అదేంలేదు. టీకి ప్రసిద్ధి." అన్నాడు భాగ్యరాజ్.

"టీ నా?" ఆశ్చర్యంగా అంది భార్గవి.

"యస్ మ్యాడమ్. హైదరాబాద్‌లో ఇరానీ టీ తాగిన వాడికి - ఇండియాలో ఇంకే టీ నచ్చదని నా ఉద్దేశ్యం...." అన్నాడు.

"ఇరానీ టీని ఏ రాణీ కనిపెట్టిందో గదా?" అన్నాడు స్వాగత్.

"నీ మొగుడికి కవిత్వం కూడా వస్తుందే-" అంది భార్గవి.

"ఇలాంటి అందమైన భార్యుంటే ఏ మొగుడికి రాదు కవిత్వం" అన్నాడు భాగ్యరాజ్.

"మరి మీకెందుకు రాలేదు?" అనుమానంగా అంది భార్గవి.

"చచ్చాం - గొప్ప చిక్కుల్లో పెట్టేసిందిరా అల్లుడూ-" మెల్లగా అన్నాడు భాగ్యరాజ్.

"మాట్లాడరేం?" రెట్టించింది భార్గవి.

"అదేవిటి - నేను మాట్లాడే ప్రతి మాటా కవిత్వమే-" అన్నాడు నవ్వుతూ.

"దాన్ని కవిత్వమనరు-" సీరియస్‌గా అంది భార్గవి.

"మరి?"

"పైత్యమంటారు."

పెద్దగా నవ్వాడు స్వాగత్.

"కారుకీ షికారుకీ తేడా ఏవిటో చెప్పమ్మా నవ్యా-" అన్నాడు భాగ్యరాజ్.

ఏదో ఆలోచిస్తూ కూర్చున్న నవ్య ఉలిక్కిపడి.

"ఏవిటీ" అంది.

ఫకాలున నవ్వి "అమ్మాయి వైకుంఠపురం షికారెళ్లినట్టుంది-" అంది భార్గవి.

"అలాగా - సారీ బేబీ - డిస్టర్బ్ చేసినట్టున్నాను-" నొచ్చుకుంటూ అన్నాడు భాగ్యరాజ్.

మాధురి దినచర్య



తమకు ఏర్పరిచిన సౌకర్యాల పట్ల ముఖ్యంగా కాలకృత్యాలు తీర్చుకునే విషయంలో నటీమణులు చాలా యిబ్బందులకు గురవుతున్నారు. ఒక్కొక్కప్పుడు కాలకృత్యాలు తీర్చుకునేందుకు పొదలను కూడా ఆశ్రయించాల్సి వస్తోందట. ఇదే విషయాన్ని మాధురీ దీక్షిత్ తెలియజేస్తూ ఔట్‌డోర్ షూటింగ్‌లకు వెళ్లినప్పుడు 'పొదలే' మాకు గతి అని వాపోయింది. స్టూడియోల విషయానికి వస్తే ముక్కుపుటాలు ఎగిరిపోతుంటాయని అంటోంది. మరి స్టూడియోల్లో చాలా మంది పని చేస్తున్నప్పుడు ఆ మాత్రం భరించకపోతే ఎట్లా మరి!

"నువ్వే చెప్పరా స్వాగత్-" అన్నాడు భాగ్యరాజ్.

"షి లేకపోతే కారు నడుస్తుందేమో, గానీ షికారు బావుండదు" అన్నాడు నవ్యను వోరగా చూస్తూ.

"వాహ్వా....వాహ్వా...." అంటూ అతని భుజం చరిచి-

"మొత్తానికి నా మేనల్లుడివనిపించుకున్నావురా-" అన్నాడు గర్వంగా.

"మేనల్లుడికీ -మేనకల్లుడికీ తేడా ఏవిటో చెప్పు-" అన్నాడు స్వాగత్.

కొన్ని క్షణాలు ఆలోచించి చప్పరించి అన్నాడు భాగ్యరాజ్.

ప్చ్ - లాభం లేదురా అల్లుడూ చెప్పెయ్" అన్నాడు.

"మీ అమ్మాయి నడుగు చెప్తాతుందేమో-" అన్నాడు నవ్వుతూ స్వాగత్.

నవ్యకు చెడ్డ చిరగ్గా వుంది. ఇంతింత వయసులొచ్చి - స్కూలు పిల్లల్లా రిడిల్స్ చెప్పుకుంటున్నవారిని - ఇంకో సందర్భంలో అయితే ముచ్చటపడేదే కానీ - రాత్రి జరిగిన సంఘటనను ఆమె మర్చిపోలేకపోతోంది. స్వాగత్ ప్రతిమాట - కదలిక - ఆమెకు కంపరమెత్తిస్తోంది.

"హు- నాకే అర్థం కాకపోతే - ఇక మా అమ్మాయికా?" అన్నాడు భాగ్యరాజ్.

"దొందు - దొందేనా?" అంది భార్గవి నవ్వుతూ.

"అబ్జెక్షన్ మ్యాడమ్ దర్డ్ పార్టీ ఇన్‌వాల్వ్‌మెంట్ - అభ్యంతరకరంగా వుంది." అన్నాడు సీరియస్‌గా భాగ్యరాజ్.

"ఆల్‌రైట్ - అదేవిటో చెప్పమనండి మీ మేనల్లుణ్ణి-" అంది నవ్వుతూ.

"చెప్పరా - మేనల్లుడికీ - మేనకల్లుడికీ తేడా ఏమిటి?" అడిగాడు భాగ్యరాజ్.

"పెళ్లాన్ని వదిలేయకపోవడం" ఉలిక్కిపడింది నవ్య.

ఎటెటో తిప్పి - పరోక్షంగా తనకే దెబ్బ కొడుతున్నాడు. ఇతనిలో శాడిజమ్ రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఇంకెంత - ఆ కేడీ రావ్ రేపు రిపోర్ట్ పంపిస్తే - ఎల్లుండి విడాకులు తీసుకుంటుంది.

"అదేవిటి?" ఆశ్చర్యంగా అడిగారు భాగ్యరాజ్ భార్గవిలు.

"అదంటే - మేనల్లుడు అంటే నేను- మేనకల్లుడంటే దుష్యంతుడు. దుష్యంతుడు పెళ్లాన్ని వదిలేశాడు. నేను వదిలేయలేదు-" అన్నాడు నవ్వుతూ.

"అమ్మో- అమ్మో- ఏమో అనుకున్నారా స్వాగత్. లండన్ వెళ్లొచ్చాక నీ బుర్ర షార్ప్ అయింది సుమా-" నవ్వుతూ అన్నాడు భాగ్యరాజ్.

"దానిక్కారణం లండన్ కాదు మావయ్యా."

"మరి?"

"లవ్‌డన్- లవ్ హేజ్ డన్ ఇట్ - నా భార్యమీద ప్రేమ నా బుర్రను అలా తయారుచేసింది."

"వామ్మో - వామ్మో - రేయ్ ఇక ఆపెయ్. నీ బుర్రకు నా గుండె ఆగిపోయేలా వుంది-" అన్నాడు భాగ్యరాజ్ నవ్వుతూ.

"కారాపనా? మాటలాపనా?" సీరియస్‌గా అన్నాడు.

ఓ క్షణం చుట్టూ చూసి -

"రెండూ ఆపెయ్." అన్నాడు భాగ్యరాజ్.

కారాపి అతనివేపు చూశాడు స్వాగత్.

"ఇక్కడేదో ఇరానీ హోటులుందిరా.

వెళ్లి టీ తాగుదామా?" అన్నాడు భాగ్య రాజ్.

"ఇరానీ హోటల్లోని టీని టీ అనరు. చాయ్ అనాలి!"

అంతా దిగి ఫేమిలీ రూం కెళ్లి కూర్చు న్నారు.

స్వాగత్ నాలుగు 'చాయ్' లు ఆర్డరి చ్చాడు.

ఎదురుగా బురఖా వేసుకుని కూర్చున్న ఓ ముస్లిం యువతినిచూస్తూ అన్నాడు భాగ్య రాజ్.

"మీ హైదరాబాద్‌లో అప్పులవాళ్లను తప్పించుకోవడం చాలా ఈజీరా స్వాగత్."

ఫకాల్న నవ్వి అంది భార్గవి.

"ఈయన ఫ్రెండొకతను అప్పుల బాధ తప్పించుకోవడానికి ఇలాగే బురఖా వేసు కుని హైదరాబాదంతా ధైర్యంగా తిరిగేవాడట భార్యతో సహా."

"ఇద్దరూ బురఖాలు వేసుకునేవారా?" అడిగాడు స్వాగత్.

"అవును- కానీ ట్రాజెడీ- ఓసారి బురఖా వేసుకున్నానని మర్చిపోయి సిగరెట్ వెలి గించి పట్టుబడిపోయాడు-" అంది.

తాగుతున్న టీ పొరబోయి ఉక్కిరిబిక్కి రయాడు స్వాగత్.

నవ్య ఫకాల్న నవ్వింది.

"చూశావురా అల్లూడూ - నీ పెళ్లాన్ని నవ్వించడం నీవల్ల కాలేదు. నేను నవ్విం చాను-" అన్నాడు భాగ్యరాజ్ గర్వంగా.

"నవ్వించడం కాదు - లవ్వించడం కూడా నేర్పు మావయ్యా" దిగులుగా అన్నాడు స్వాగత్.

భార్గవి విరగబడి నవ్వింది.

నవ్య కంట్రోల్ చేసుకోలేక పైకే నవ్వే సింది.

"కంగ్రాచులేషన్స్‌రా - మీ ఆవిణ్ణి నవ్విం చావ్-" అన్న భాగ్యరాజ్ మాటలకు.

"ఏదో - అంతా నీ దయ." ఆనందంగా అన్నాడు స్వాగత్.

అక్కడి నుంచి ఇందిరాపార్క్ కెళ్లి ఓ గంటగడిపి - హోటల్ కెళ్లి టిఫిన్ చేసి - అట్నుంచి టాంక్ బండ్ మీదికొచ్చారు.

"పాపం....లుంబినీ వనంలోవున్న బుద్ధుణ్ణి తెచ్చి ఈ మురికి నీళ్లల్లో పెట్టడానికి ప్రయ త్నించేసరికి - ఆయనకి కాస్తా కోపం వచ్చి భూగర్భంలోకి వెళ్లిపోయాడు..." అన్నాడు భాగ్యరాజ్ బుద్ధపూర్ణిమ ప్రాజెక్ట్‌ను చూస్తూ

హోటల్లో తన జోక్‌కి నవ్య నవ్విన దగ్గ ర్నుంచీ స్వాగత్ మరీ విజృంభించి జోకులు పేలుస్తున్నాడు. నవ్య భాగ్యరాజ్ భార్గవిల కంపెనీలో రిలీఫ్ ఫీలవసాగింది.

అంత వయసొచ్చినా ఇంకా కొత్తగా పెళ్ల

పాటల్లో రికార్డు

నాటి చిత్రాల్తో పోలిస్తే నేటి చిత్రాల్లో పాటలు తక్కువనే చెప్పాలి. ఇదివరకటిలా యిప్పుడు భారీ నిడివిగల చిత్రాలు రావటం లేదు సరికదా మూడు నాలుగు పాటలే చోటు చేసుకుంటు న్నాయి. కొన్ని సినిమాల్లో అయితే అసలు పాటలే వుండవు. కాని ఎక్కువ పాటల్లో రికార్డు సృష్టించిన చిత్రం 'ఇంద్ర సభ' ఈ చిత్రాన్ని 1932లో మదన్ థియేటర్స్ వారు నిర్మించారు. ఇందులో మొత్తం 71 పాటలున్నాయి. మన దేశంలో అత్యధిక పాటలు గల చిత్రం నాటికీ నేటికీ ఆ చిత్రమేనట.

లవ్ గేమ్

యిన వాళ్లలా అంత అన్యోన్యంగా - ఆత్మీ యంగా వుంటున్న వాళ్ల దాంపత్యం ఆమెకు ఆశ్చర్యం కలిగిస్తోంది. తనకున్న టెన్షన్స్ - బాధలు అన్నీ తాత్కాలికంగా మర్చిపోయింది.

"ఓహ్ - అలా చూడరా స్వాగత్- ఆ అమ్మాయెంత అందంగా ఉందో?" ఐస్‌క్రీం తింటున్న ఓ చుడీదార్‌ను చూపించి అన్నాడు భాగ్యరాజ్.

అటువేపు చూసి చప్పరించి అన్నాడు స్వాగత్.

"లాభం లేదు మావయ్యా- మా నవ్య కాలిగోటికి సాటిరాదు-" అన్నాడు.

నవ్య ముఖం చిట్లించింది.

"అయినా ఈ వయస్సులో ఆ కూత లేవిటి?" అంది భార్గవి కోపంగా.

"ఆ వయస్సులో ఈ కోతలేవిటో మీ అల్లుణ్ణి అడుగు-" అన్నాడు భాగ్యరాజ్.

"కోతలు కావు. కావాలంటే నవ్యను - ఆ అమ్మాయిని పక్కనపెట్టి చూడు. ఎవ రందంగా ఉన్నారో తెలుస్తుంది-" రోషంగా అన్నాడు స్వాగత్.

"అసలు నన్నడిగితే - మీ అత్తయ్య ముందు ఎవరూ పనికిరారు తెలుసా?" అంత కంటే రోషంగా అన్నాడు భాగ్యరాజ్.

పెద్దగా నవ్వింది నవ్య.

"ఈ మనిషికి వయస్సు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదు."

సిగ్గుతో తలదించుకుని కోపంగా అంది భార్గవి.

"హాయ్ స్వాగత్."

అంతా పక్కకు తిరిగి చూశారు.

ఇరవై రెండేళ్ల వయస్సులో - అందంగా - ఆకర్షణీయంగా ఉన్న ఓ యువతి నవ్వు కుంటూ - చనువుగా వచ్చి స్వాగత్ చేయి పట్టుకుంది.

స్వాగత్ దిమ్మెరపోయాడు.

"వాట్ డియర్ - ఇంట్లో అంతా బయటికెళ్తున్నారు. నేనొక్కత్తెనే వుంటాను. సాయంత్రం సరిగ్గా ఐదుగంటలు కొచ్చేయమని చెప్పావ్. నేనెంతో ఆశతో నీతో గడపాలని వస్తే - నువ్వు లేవు. ఎంత కోపం వచ్చిందో తెలుసా? ఆ కోపం తగ్గించుకోడానికి ఇలా టాంక్ బండ్ మీదికొస్తే ఇక్కడ కనిపించావ్ ఎందుకింత మోసం చేస్తావ్?"

గలగల మాట్లాడుతోందా యువతి.

స్వాగత్ అవాక్కయ్యాడు.

నవ్య చూస్తోంది. ఇదన్నమాట అతని పథకం. తామందర్నీ బయటకు పంపించి - అర్జంటు పనుందని చెప్పి - ఈ వగలాడితో కులకడానికి ప్లాన్ వేశాడు. ఎంత వంచన? ఎంత దారుణం? ఈ రాక్షసుడి మాటలకేనా - ఇప్పటిదాకా తను వెర్రిదానిలా నవ్వింది - ఈ వంచకుడి ప్రెజెన్స్‌లోనే తానింతవరకూ భరించింది.

భాగ్యరాజ్ - భార్గవిలు కొయ్యబారి చూస్తున్నారు.

"ఎ....వ....రు.....మీరు?" గొంతు పెగల్చుకుని అన్నాడు స్వాగత్.

ఫకాలున నవ్విందామె.

"జోకు లేయడానికిక్కూడా కొన్ని లిమిట్స్ వున్నాయి బాస్ - నువ్వు నెంబర్ వన్ జోకిస్టువని - పద్మ - జ్యోతి - రాధిక - వందన - వీళ్లంతా అంటుంటే ఏవిటో అనుకున్నాను. కానీ బాస్ - ప్రాక్టికల్ జోక్స్ వేయకు. చాలా ప్రమాదం -" అంది నవ్వుతూ.

"ప్లీజ్ మీరెవరో నాకు తెలీదు. పొర బడి ఉంటారు." రక్తం ఇంకిపోయినట్టు తెల్లగా పాలిపోయిన ముఖంతో హీనస్వరంతో అన్నాడతను.

ఆ యువతి ఆశ్చర్యంగా చూసిందతన్ని.

ఓసారి చుట్టూ చూసి - ఏదో అర్థ మైనట్టు నవ్వి -

"అదా విషయం. ఇప్పుడు తెలిసింది - ఈమెను చూసి ఎవరో కొత్తపిట్టను పట్టావ నుకున్నానే గానీ - నీ భార్యనుకోలేదు. సారీ గురూ. పెళ్లాం పక్కనుంటే ఏ మగాడైనా ఇలాగే మాట్లాడతాడు. నీ తప్పేంలేదు."

"షటప్" కోపంగా అన్నాడు స్వాగత్.

పెద్దగా నవ్విందా యువతి.

"వద్దు గురూ- యాక్ట్ చేయకు. ఇంకా నేను మాట్లాడితే నా చెంపమీద కొడతావ్. ఇలాంటి సన్నివేశాల్లో అలా ఓవరేక్షన్ చేస్తే గానీ పెళ్లాం నమ్మదాయె....ఉంటాను బాస్ - రోడ్ మీద సీన్ క్రియేట్ చేయడం నాకి ష్టంలేదు. అన్నట్టు రేపు రాత్రి ఎనిమిది

గంటల్లకు ఒబెరాయ్‌లో నేనూ - షాలిని నీకోసం వెయిట్ చేస్తుంటాం. మర్చిపోకు. వస్తా - బై." అతనికి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా వేగంగా వెళ్లి మోపెడ్ స్టార్ట్‌చేసి వెళ్లిపోయింది.

అక్కడున్న నలుగురిలో - ఎవరూ మాట్లాడలేదు.

"నీకేమైనా బుద్ధుందిరా." పిడుగులా వినిపించిన స్వరానికి తలెత్తాడు స్వాగత్. నిప్పులు కురిపిస్తూ చూస్తున్నాడు భాగ్యరాజ్.

మేనమామను అలాంటి స్థితిలో చూడడం అదే ప్రథమం అతనికి.

"మావయ్యా-" గొణిగాడు స్వాగత్.

"ఛీ నిన్ను నా అల్లుడని చెప్పుకోవడానికే సిగ్గేస్తోంది. ఇంట్లో నిక్షేపంలాంటి భార్యను పెట్టుకుని బయట నువ్వు చేస్తున్న రాచకార్యాలు ఇవా? బుద్ధుందిరా నీకు?"

ఆవేశంతో అరుస్తున్న అతన్ని వారించి అంది భార్గవి.

"ప్లీజ్ రోడ్ మీద అలా అరవకండి. అంతా మనల్నే చూస్తున్నారు."

"వెళ్దాం పదండి" మరుక్షణం అంతా కారెక్కారు.

ఇంట్లోంచి బయటికొస్తున్నప్పుడు - నవ్వుల్తో నిండిపోయిన ఆ కారు - ఇప్పుడు భయంకరమైన నిశబ్దంతో వెగంగా వెళ్తోంది.

నవ్య రోడ్‌మీద ట్రాఫిక్‌ను చూస్తోంది.

ఆమెకు సంతోషంగా వుంది, ఆనందంగా వుంది.

భాగ్యరాజ్ - భార్గవిలముందే అతని నిజస్వరూపం తెలిసిపోయింది. కనుక - ఇక తన విడాకుల సమస్యకు సాక్ష్యం దొరికినట్టే - కాకపోతే - వీళ్లు కేవలం ఒక సన్నివేశాన్ని చూసి - తనకు వత్తాసు పలుకుతారన్నది అనుమానమే. రేపు కేడిరావ్ రిపోర్ట్‌ను కూడా జతకలిపి ఇతని లీలా విలాసాలు రచ్చకెక్కిస్తే అప్పుడు తన పని సులువవుతుంది.

ఆ కారులో అంతా దిగులుగా కూర్చున్నారు.

ఒక్క నవ్య తప్ప!!

ఆ రాత్రి స్వాగత్ భోజనం చేయలేదు.

చేయమని ఎవరూ బలవంతం కూడా చేయలేదు. భార్గవి మాత్రం ఓసారి వెళ్లి పిలిచింది. ఆకలి లేదన్నాడు. తర్వాత నెమ్మదిగా నవ్య దగ్గరకొచ్చి పిలుచుకురమ్మంది. నవ్య ఒప్పుకోలేదు.

భాగ్యరాజ్ - భార్గవి - నవ్యలు భోజనం చేశారు.

ఎప్పూడూ నవ్వుతూ నవ్విస్తూ వుండే భాగ్యరాజ్ చాలా ముభావంగా - గంభీరంగా ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు.

[illegible] భాగ్యరాజ్.

"చూడమ్మా- వాడి తరపున నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను. జరిగింది మర్చిపో - జీవితంలో ఇలాంటి సన్నివేశాలు ఎదురయినప్పుడు నిగ్రహం అవసరం తల్లీ. అది కోల్పోయి ఆవేశపడితే - జీవితాలు చిన్నాభిన్నం అవుతాయి. చిన్నపిల్లవు. నీకు తెలీదుగనుక చెప్తున్నాను" అన్నాడు గంభీరంగా.

నవ్య మాట్లాడలేదు. తలదించుకుని వింటోంది.

"ఈ రాత్రి వాడితో ఏ గొడవా పెట్టుకోకు. అసలేమీ జరగనట్టే ప్రవర్తించు. వాడికెలా బుద్ధి చెప్పాలో నాకు తెలుసు." అన్నాడు.

తలూపింది నవ్య.

లైటర్ తీసి సిగార్ వెలిగించుకున్నాడు భాగ్యరాజ్.

మెల్లగా నడుస్తూ గది తలుపు నెట్టి లోపలికొచ్చిన నవ్య ఆశ్చర్యపోయింది.

స్వాగత్ లేడు!!

టేబుల్‌మీద పేపర్‌వెయిట్ కింద ఏ.సి. గాలికి మెల్లగా కదులుతూ వుందో నీలిరంగు కాయితం -

(ఇంకా వుంది)

మీ అరచేతుల్లో చెమటలు పోస్తాయా?

వ్యక్తికి ఆత్మవిశ్వాసం ఉండటం చాలా అవసరం.

అది లేకుండా చూడచక్కగా వుండి, బుద్ధి కుశలత, ప్రతిభ వున్నా చాలదు.

ఆత్మవిశ్వాసం కలవారు ఏ పనైనా చురుకుగా, ధైర్యంగా చేయగలరు.

అరచేతులలో చమటపట్టడం, మాట్లాడుతుండగా గొంతు పూడుకుపోవడం వంటి బలహీనమైన లక్షణాలు వారి దరిదాపులకు కూడా రావు.

ఆత్మవిశ్వాసంతో ప్రపంచాన్నే జయించవచ్చు. కొందరు ఒక్కో సందర్భంలో అధిక ఆత్మవిశ్వాసంతో మెలుగుతారు. వారే మరొక సందర్భంలో అమిత బలహీనులవుతారు. ఉదాహరణకి ఒక శస్త్ర శాస్త్ర నిపుణురాలినే తీసుకుందాం! ఆమె ఆపరేషన్ చేసే సమయంలో తన మనస్సంతా ఆ పనిపై కేంద్రీకరించి ఆపరేషన్ అద్భుతంగా చేస్తారు. అదే పదిమంది చేరి జరుపుకునే పార్టీలకెళ్లవలసి వస్తే పదిమంది వైపు వీపు త్రిప్పి నిల్చుని అతి దారుణమైన ఒంటరితనాన్ని అనుభవిస్తారు. సాధారణంగా జీవితం సాఫీగా ఉజ్వలంగా గడుస్తున్న కాలంలో వ్యక్తులు అమిత ఆత్మవిశ్వాసం కలిగి వుంటారు. అదే ఎదురుదెబ్బలు ఒకదాని వెంబడి ఒకటి విరుచుకుపడినప్పుడు తమకి తెలీకుండానే ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతారు. కొందరిలో తమ గర్ల్‌ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్ నుంచి ఎదురుచూస్తున్న ప్రేమలేఖ అందకపోతే ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది. వీరికి అరచేతులలో చమటపట్టడం, మాట తడబడటం, ఏ పనిమీద మనసును లగ్నం చేయలేకపోవడం వంటి అవలక్షణాలు వుత్పన్నమవుతాయి. ఇలాంటి వాటికి మన శాస్త్రవేత్తలు గట్టిగా శ్వాసతీయమని సలహా యిస్తారు. నిజానికి మూడుసార్లు గట్టిగా శ్వాస తీసుకుంటే చాలు ఈ పరిస్థితిని గట్టెక్కవచ్చు.

సభా పిరికితనం

సాధారణంగా కాలేజీ అమ్మాయిలు వాళ్లేదయినా వేదికలెక్కి వుపన్యాసాలు యివ్వాల్సిన సందర్భం ఆసన్నమైనపుడు ఆ పని అలవాటులేక వేదిక నెక్కగానే కాళ్లు వణకడం ప్రారంభిస్తాయి. అలాంటి సమయాల్లో వేదిక నెక్కి ప్రేక్షకులతో "మీరు నా వుపన్యాసం వినాలని ఎంతగా ఎదురుచూస్తున్నారో, నాకు ఉపన్యసించాలంటే అంత నర్వస్‌గా వుంది" అనమనండి. ప్రేక్షకులు కూడా ఆ అమ్మాయి నిజాయితీకి మెచ్చి ఆ అమ్మాయి ప్రసంగంలో తప్పులు దొర్లినా, తప్పులు చేయడం మానవ లక్షణం అని సర్దుకుపోతారు.

ఎదుటివ్యక్తినిబట్టీమార్పు!

మీ ఎదురుగా వున్న వ్యక్తి మీకన్నా ప్రతిభావంతుడై ఖరీదయిన దుస్తుల్లో టిప్ టాప్‌గా వున్నాడనుకోండి. అప్పుడు కూడా మీలో ఆత్మవిశ్వాసం సడలిపోయే అవకాశం వుంది. నేను సరిగా పనిచేయడం లేదేమో! నా బట్టలు ఇస్త్రీ లేక నలిగిపోయి వున్నామేమో అనే న్యూనతా భావంతో సతమతమవుతారు. దీనికి సరైన మందు. మీరు మీకన్నా తక్కువ స్థాయిలో వున్నవారితో మెలగండి. మీతో వున్న వాడు సాధారణ వికారాలతో కూడుకున్న అతి సామాన్య వ్యక్తి అని మీ ఊహకి తట్టగానే మీ ఆత్మవిశ్వాసం ఓ పది డిగ్రీలు పెరుగుతుంది.

అరుదుగా కొందరు వ్యక్తులు కొన్ని కొన్ని అసాధారణ ప్రతిభలు కలిగివుంటారు. వాళ్ల ఆ గొప్పతనాన్ని ఎవరైనా మెచ్చుకుంటే తమకు కాగా యింత ప్రతిభ వుంది కదా! అని పొంగిపోయి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటారు. ఆ విధంగా మీకు ఏ రంగంలో ప్రతిభ వుందో ఆ రంగంలో విశేషమైన సాధన చేయండి. అదెలా అంటే మీరు మంచి గాయకులనుకోండి. మీరు పాడిన మంచి పాటలను కొన్ని టేపు చేసి మీ చుట్టుప్రక్కల వారికి వినిపించండి. లేదా చిత్రలేఖనంలో మంచి అభిరుచి వుందనుకోండి మీకు తీరికున్నప్పుడు మంచి రంగుల కలయికతో చక్కగా చిత్రించిన పెద్ద పెద్ద చిత్ర పటాలను ముందు గదిలో నలుగురుని ఆకర్షించేలా వ్రేలాడదీయండి, చూసిన వారు వాటిని మెచ్చుకుంటున్న సమయంలో మీరు గర్వంగా అనుభూతి చెందుతారు.

మీకు ఎక్కడికైతే వెళ్లాలంటే చిన్నతనంగా వుంటుందో అక్కడికి వెళ్లడం పూర్తిగా మానేయడమే మంచిది.

లక్ష్యం చేరుకునే ఉపాయం!

అలాగే మీకు కాలేజీ లెక్చరర్‌గా జాబ్ చేయాలనే కోరికతో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్నారనుకోండి. అయితే అంతమంది అల్లరి కాలేజీ పిల్లలకు చదువు చెప్పడం నావల్ల అయేనా అనే సంశయం వచ్చిందనుకోండి. అలాంటి సందర్భాలలో మీరు క్లాసు రూములో వెనుక బెంచీలో కూర్చొని నాలుగు రోజులు వరుసగా పిల్లల చర్యలు గమనిస్తే ఆ జంకు వదిలిపోయి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

మంచి మిత్రుడు అవసరం!

ఎల్లవేళలా మీకు ఏది మంచో ఏది చెడో మీకు తెలీదు కదా! అలాంటప్పుడు మీ తల్లి తండ్రులు, మిత్రులు, బంధువులు మీ సమస్యని విని మీ ఆత్మవిశ్వాసం పెంచుకోవడానికి అనువుగా యిచ్చిన సరైన సలహాలు పాటించండి. గడ్డు రోజుల్లోనేకాదు మామూలు జీవితంలో కూడా ఒక మిత్రుని అండ మీకెంతో అవసరం. అన్నిటికన్నా ముందు మీకు మీరు నచ్చాలి. కాబట్టి మంచి ఆహారం తీసుకొని తగినంత విశ్రాంతి తీసుకుంటూ- తీరికవేళల్లో మీ నైపుణ్యానికి మెరుగులు దిద్దుకుంటూ ఆకర్షణీయంగా ఉండేటట్లు ప్రయత్నించండి.

నేను బాగుండనేమో! నా తొడలు ఎక్కువ లావుగా వున్నాయేమో! నేను యింగ్లీషు ధారాళంగా మాట్లాడలేకపోతున్నానేమో! అనే భావాలు కూడా ఒకోసారి ఆత్మవిశ్వాసంపై దెబ్బతీస్తాయి.

నిమిత్తమాత్రులే!

ఆత్మవిశ్వాసం గల వ్యక్తులకు మిగతా వారికి తేడా ఓటమిని ఎదుర్కొనే తీరులోనే వుంది. ఆత్మవిశ్వాసం అంటే ప్రతి ఒక పని మీరు సక్రమంగా నెరవేర్చగలరని కాదు. ఏదైనా ఒక పని చేయాలంటే కృషి అవసరం. కానీ కృషి చేసినా ఫలితం దక్కలేదు అంటే దానికి మీరేమి అవమానపడాల్సిన పని లేదు.

ఎవ్వరు కూడా పరిపూర్ణులు కారు అన్నీ సమయాల్లో విజయమే చేకూరుతుందనే హామీ లేదు. మనం నిమిత్తమాత్రులమే.

- ప్రమీల

54 పాఠకులకో సవాల్!

టిట్ ఫర్ టాట్

"డబుల్ రేటిస్తాను పాత పుస్తకాలేమైనా వుంటే యిద్దూ-"

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్టుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం.

14-5-'90లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!

టిట్ ఫర్ టాట్ (50) ఫలితాలు

"నీ గుండెల్లో నిద్దురపోతా!!"

* రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"ఆఫీసులో... యింట్లో... నిద్రపోయింది చాలక, నా గుండెల్లో కూడా నిద్రేనా? అంట!"

-బి.ఆర్.మూర్తి (మచిలీపట్నం)

* రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"చచ్చి నీ కడుపున పుడతా! జాగ్రత్త"

- పి. వెంకటలక్ష్మి (విజయవాడ)

మరికొన్ని వాగ్బాణాలు

"నిద్దురపోతే పోయావుగాని, గురకమాత్రం పెట్టకు ప్రియా!" ఎస్. సుధాకర్ (బరంపురం), ఎం. నరసింహారావు (కొత్తగూడెం), నాగలక్ష్మి (తోగుమ్మి), ఎం. శ్రీనివాసరావు (విజయవాడ), కె.సి. బాబు (నెల్లూరు), ఎ. వెంకటాచార్య (విజయవాడ).

"కష్టం నాయనా.... ఆడపిల్లలు అనే కుంపట్లు వున్నాయక్కడ"


- కె.వి. మధుసూదనరావు (కాకినాడ)

"మొన్ననే గుండె ఆపరేషన్ చేయించుకొన్నా బాబూ"

-గాదె వెంకటరామారావు (అమలాపురం)


లక్కీ పేర్లు

శ్రీ పాదసాయిబాబా (రాజమండ్రి), బి.ఎం. మోహన్‌రెడ్డి (శిద్ధవరం), డి.ఎల్. నరసింహారావు (గురజాల), నివాస్ (కొత్తగూడెం), ఎం.బి. కళ్యాణి (బెండమూర్లంక), డి. పద్మజ (వలివేరు), సి.హెచ్. శారద (గుంటూరు), పి. చాముండేశ్వరి (ఒంగోలు), సి. రాధ (హిందూపురం), చిన్నా (వరంగల్).



అత్తయ్య సన్నిధి..

కె.తాయారమ్మ



ఈ వారం దెయ్యం కథ

విదేశాలలో ఆరేళ్ళు చదువు వెలగబెట్టిన తరువాత, ఇండియాలో నా చదువుకి తగిన ఉద్యోగం లభించింది.

బొంబాయిలో ఓ పెద్ద ఆఫీసులో మేనేజింగ్ డైరెక్టర్‌గా స్థిరపడ్డాను. ఎనిమిదివేల రూపాయల జీతం. అదొక వ్యాపారకేంద్రం. దానిమీద చాలా లాభాలు వస్తూవుంటాయి.

"ఇంతవరకూ నేను ఒంటరిగాణ్ణి!" చాలా ఆఫర్స్ వస్తున్నాయి. కాని... కాని... ఎందుకో మనస్సు అంగీకరించడంలేదు! ఒక్కసారి నా అంతరంగంలో జనేలా మెదిలింది. "జనేలా అమెరికన్‌లేడీ!" నన్ను ప్రాణప్రదంగా ప్రేమించిన యువతి." కాని అప్పుడు మాట ఇవ్వలేకపోయాను!" దానికి కారణం...?

"కృష్ణప్రియ!"

"కృష్ణప్రియ మామయ్యకూతురు!"

అసలు నా బ్రతుకే మామయ్యతో ముడిపడివుంది తల్లిదండ్రులులేని నన్ను ఇంతవాణ్ణి చేసింది మామయ్యే మరి!

"మామయ్య ఒక్కగానొక్క కూతురు కృష్ణప్రియ! కృష్ణప్రియని నాకిచ్చిచేసి నన్ను తన ఇంట్లోనే వుంచుకోవాలని మామయ్య అభిప్రాయం.

అందుకే విదేశాలు పంపించి చదివించాడు.

కాని ఈ మధ్య ఓ గమ్మత్తు జరిగింది. మామయ్య ఒక్కగానొక్క కూతురు కృష్ణప్రియ తన మనసుకి నచ్చినవాడితో లేచిపోయింది. మామయ్య దృష్టిలో లేచిపోవడం. కాని కృష్ణప్రియది మాత్రం ప్రేమ! ఇది మామయ్యకి తీరని అవమానం కలిగించివుంటుంది.

కృష్ణప్రియది కులాంతర వివాహం!

"ఒరే చందూ చూశావా ఇదేం చేసిందో?" అంటూ ఉత్తరం రాశాడు మామయ్య.

చదువు పూర్తవుతున్నతరుణంలో అశనిపాతం లాంటి వార్త.

"మామయ్యా కృష్ణ ఏం తప్పుచేసింది? తన మనసుకి నచ్చిన మార్గాన్ని ఎన్నుకుంది!" అంటూ బదులు రాశాను!

"ఒరే ఇది నేను భరించలేకుండా వున్నాను!" "నువ్వు ఇండియావచ్చిన తరువాత నన్ను కలవడానికి ప్రయత్నించకు! నేను దేశాలుపట్టి పోతున్నాను!" మళ్ళీ రాశాడు మామయ్య.

"ఇండియా వచ్చానన్న ఆనందం మిగలలేదు!" చాలామంది ప్రముఖులు తమ పిల్లల్ని ఇస్తామంటూ రాసారు.

ఎందుకో మనస్సు అంగీకరించడంలేదు. మామయ్య కూతురు తప్పిపోయిందనికాదు! ఈ వాతావరణంలోని పిల్లల్ని చేసుకోవాలని లేదు! "అందునా హై సొసైటీలో పిల్లల్ని!" ఒక పల్లెటూరి పిల్లని, కల్లాకపటం తెలియని అమాయకురాల్ని!

నా ఆలోచన వింటే ఎవరైనా నవ్విపోతారు! "ఒక ఫారిన్ రిటరన్డ్‌ఇలాంటి నిర్ణయం తీసుకోవడమా?" "నాన్సెన్స్!"

నా పెదాల మీద చిరుదరహాసం వెలిగింది.

అమెరికాలో ఆరేళ్ళు గడిపాను! అప్పుడే బొంబాయి వచ్చి ఆరు నెలలయ్యింది. ఎక్కడ చూసినా బిజీ... బిజీ...! ఈ బిజీ లైఫ్‌తో విసుగెత్తిపోతోంది. "ఆంధ్రా వెళ్ళాలనిపిస్తోంది!" "అక్కడ ఓ పల్లెటూళ్ళో కొంతకాలం హాయిగా ప్రశాంతంగా

గడిపితే బావుణ్ను!" "ఎక్కడ?".... ఎక్కడ?....

"అప్పుడు గుర్తొచ్చింది చూడమ్మత్తయ్య!" చూడమ్మత్తయ్య నాకు వేలు విడిచిన మేనత్తవుతుంది. ఆమెది అమృత హృదయం!

నెల రోజులు సెలవు తీసుకుని బయలు దేరాను!

చూడమ్మత్తయ్యది ఆంధ్రాలో ఓ చిన్న పల్లెటూరు. పేరు పద్మనాభం! అక్కడ దైవం అనంత పద్మనాభుడు. పెద్ద కొండ. చక్కటి దేవాలయం. మనస్సుకి ఉల్లాసం కలిగించే ఏరు.

ఆ దేవాలయానికి ఎదురుగా వుంది ఏరు. నాపరాళ్ల మీద ప్రవహించే ఆ ఏటిని చూస్తూ రోజులు రోజులే గడిపి వేయవచ్చు!

ఆ దేవాలయానికి ధర్మకర్తలూ పూజారులూ అందరూ కూడా చూడమ్మత్తయ్య తాలూకు వాళ్లే!

చూడమ్మత్తయ్య, మామగారు, బావగారు, భర్తగారు అందరూ కూడా స్వామి వారి కైంకర్యం చేసి తరించేరు. ఇప్పుడెవరూ లేరు.

అసలు చూడమ్మత్తయ్యకి సంతానమే లేదు. దూరపు బంధువులబ్బాయిని పెంచుకుంది. పేరు పాండురంగ. పాండురంగ పట్నాలలో చదువుకుంటున్నాడు. అసలు ఇలాంటి ఉద్యోగాలూ అవీ ఇష్టంలేనివాడు. ఏదో గవర్నమెంటు ఉద్యోగం చేస్తున్నాడు.

ఎన్నో విధాల నచ్చచెప్పింది చూడమ్మత్తయ్య. దేవాలయం తాలూకు వైభవాన్ని నిలబెట్టమని.

కాని పాండురంగ వినలేదు.

చూడమ్మత్తయ్య మాత్రం ఆ పల్లె విడిచి పెట్టలేదు.

"పద్మనాభం దగ్గర బస్సుదిగాను!" ఒకసారి నలువైపులా పరికించి చూసేను! అదేకొండ! "అదే ఏటికట్ట!" అవే సరుగుడు తోటలు! "ఎంత హాయి!"

చూడమ్మత్తయ్య ఇల్లు ఊరి చివరలో వుంది. అటువైపుగా నడిచాను! అవే వీధి అరుగులు, వీధి ముందర కొబ్బరిచెట్టు!

ఊళ్లో ఎవళ్లూ నన్ను పోల్చినట్లు లేదు. "ఇదీ ఒకందుకు మంచిదే!" "ఇప్పుడు నేను చాలా ఒడ్డూ పొడవుగా వున్నాను!"

మెల్లిగా తలుపు తోశాను.

తలుపులు తెరుచుకున్నాయి.

లోపలికి అడుగు పెట్టాను.

చేటలో వేరుసెనగకాయలు పోసుకు తింటున్న చూడమ్మత్తయ్య "ఎవరూ?" అంది.

"నేను అత్తయ్యా చందూని!" అన్నాను.

ఒక్క ఉదుటున లేచి నిలుచుంది చూడమ్మత్తయ్య. ఆనందోద్వేగంతో. "అబ్బీ బాగున్నావా?" "అమెరికానించి ఎప్పుడొచ్చావు?" కన్నులలో సంతోషం తొణికిసలాడు తుండగా ప్రశ్నల వర్షం కురిపించింది అత్తయ్య.

అత్తయ్య నన్ను పిలిచే పిలుపు అబ్బి!

"అబ్బీ దూరాలు పోయేవు!" "పెద్ద పెద్ద చదువులు చదివేవు!" ఇంకా ఈ బడుగు అత్తయ్య గుర్తుందా?" అత్తయ్య కన్నులలో సన్నని నీటి పొర కదలాడింది.

పెరట్లోకి నడిచాను కాళ్లు కడుక్కుందికి.

ఆ రాచ ఉసిరి చెట్టు, నారింజ చెట్టు, బాదం అన్నీ అలాగే వున్నాయి. చల్లని నీటితో ముఖం కడుక్కుని తేలికగా ఊపిరి తీసుకున్నాను.

రాచ ఉసిరిపప్పు, చిక్కుడుకాయ వేపుడు, కొరివి కారం, కమ్మటి నెయ్యి, గడ్డ పెరుగుతో ఒక గంటలో భోజనం వడ్డించింది చూడమ్మత్తయ్య.

"చూడమ్మత్తయ్య చేతి భోజనం నాకేం కొత్తకాదు." "చిన్నప్పుడు తరుచు పద్మనాభం వస్తూవుండే వాణ్ని!" మామయ్య అడ్డు చెప్పేవాడు కాదు.

"చూడమ్మత్తయ్యది అమృతహస్తం. మామిడి పింజలు ఆవలో ఊరబెట్టడం, నారింజ రసంలో పచ్చిమిరప కాయలు, మామిడల్లం ముక్కలు ఊరబెట్టడం. ఆమె హాబీ!" కుండలో చద్దెన్నం పోసి, "ఇవన్నీ పిల్లలకి పెట్టడం ఆమె హాబీ!" తనలాంటి బంధువుల పిల్లలు చూడమ్మత్తయ్య దగ్గర వుంటూవుండేవారు ఇదివరలో.

"అత్తయ్యా పాండురంగ ఎక్కడ వున్నాడు?" అన్నాను రాత్రి పక్కమీద నడుంవాలుస్తూ.

ఆరుబైట ఇద్దరం మంచాలు వాల్చుకు పడుకున్నాము.

అత్తయ్య విషాదంగా నవ్వింది. "ఒరే అబ్బీ కన్న బిడ్డలకే ఈ రోజులలో తల్లిదండ్రు లక్కరలేదు!" "ఇక పెంచుకున్న బిడ్డల సంగతి వేరే చెప్పాలా?" ఆస్తిపాస్తులన్నీ అమ్మేసి హైదరాబాద్ వెళ్ళిపోయాడు.

"ఇల్లు మాత్రం నాకు మిగిల్చాడు!" "దేవాలయ భూముల మీద పండిన గింజలు మాత్రం వస్తాయి!" "మిగిలినవన్నీ ప్రకృతి వరప్రసాదాలు!" అంది ఆకాశంలోకి చూస్తూ.

గాఢమైన నిట్టూర్పు వెలువడింది నానుండి.

"పాండురంగకి పిల్లలెందరు?" అన్నాను మళ్లీ.

"ఇద్దరు!" అనీ ఇంకేదైనా మాట్లాడు అబ్బీ! అంది అత్తయ్య ప్రసంగం మార్చే ఉద్దేశ్యంతో.

కొంతసేపు అమెరికా విశేషాలూ అవీ చెప్పి, నిద్రలోకి జారిపోయాను!



డింపుల్ సన్నీ వియోగం

డింపుల్ - సన్నీ డియోల్‌లు వియోగం అనుభవిస్తున్నారు. ఒకళ్లనొకళ్లు చూసుకోవటానికియిప్పుడు అవకాశం వుండటం లేదట! కారణం సన్నీ డియోల్ భార్య పూజా ఈ మధ్య గట్టి వార్నింగ్ యిచ్చింది - డింపుల్ కావాలో నేను కావాలో తేల్చుకోమని. పాపం సన్నీకి నోట్లో వెలక్కాయ పడ్డట్లయింది. డింపుల్‌ను చూడను గాక చూడనని భార్యకు ఒట్టేసాడట. నమ్మవచ్చా?

కర్షకుడు కాని కర్షకుడు

వాడు కాడిని
మేడిని చూడని కర్షకుడు!
నాగలి కర్రు చూడని
నవీన హాలికుడు!
దున్నేభూమివాడిదే
వాడు దున్నడు
పండించిన పంట వాడిదే
వాడు పండించడు!
వాడి భూమి సరిహద్దులు



వాడికి తెలియవు
వేలవేల ఎకరాలు
విస్తరించిన వాడి భూమి
పొలేర్లు చూపాలి
పొలం హద్దులు చెప్పాలి!
రెండు చేతులే నీకు
సాయంత్రానికి అవి
వంద చేతులై శ్రమిస్తాయి!
పైతరగతి ప్రభువులు
పని చేయని చేతులు
శ్రమశక్తిని దోస్తాయి!
వాడికి అన్నం వుంది
ఆకలిలేదు
నీకు ఆకలి వుంది
అన్నంలేదు
మేల్కొన్నవాడు
నిన్ను మేల్కొనివ్వడు!
పోరాట దీపానికి
ప్రజలే చమురు
అందుకే ఆ దీపం
ఆరదులే ఎపుడూ!

—అడిగోపుల వెంకటరత్నమ్

మరునాడు ఉదయం సూర్యోదయం కాకముందే వేప పుల్ల నోట్లో పెట్టుకుని ఏటి వైపుగా నడిచాను! అప్పుడే చీకటి పొరలు కరిగి వెలుగు రేకలు పరచుకుంటున్నాయి.

ఎప్పుడూ టూత్ పేస్టు, బ్రష్‌లతో పళ్ళు తోముకోవడం బోర్. వేప పుల్లతో దంతధావనం ఓ థ్రిల్లింగ్.

ఏటి నీటిలో కాళ్ళు పెట్టుకుని ప్రకృతి దృశ్యాలు తిలకిస్తున్నాను.

ఇంతలో సన్నని గజ్జెల చప్పుడు. వెనుదిరిగి చూసేను! పద్దెనిమిది ఇరవై మధ్యగల వయస్సున్న అమ్మాయి. ఉషస్సు మధ్య విచ్చుకుంటున్న సంధ్యా రాగిణిలా వుంది.

"లేచి నిలుచున్నాను!"

బెదురు చూపులతో బిందె చంకన పెట్టుకుని నిలుచుంది. అదొక మనోజ్ఞదృశ్యం.

పలకరించా లనిపించింది. చాలా రోజులుగా ఆడా మగా తేడా తెలియకుండా మసిలే వాతావరణంలో వుంటున్నాను! ఇప్పుడీ దృశ్యం మనస్సుకి గిలిగింతలు పెట్టింది.

"మీరు.....?" అన్నాను మెల్లిగా...

నేను.... నే...ను... తడబడిందా అమ్మాయి.

చెప్పమన్నట్టు కనులతో నేసంజ్ఞ చేశాను.

"నేను... నేను... మ...నో...ర...మ!"

"అంటే కరణంగారి అమ్మాయి...?"

"అవును!" అన్నట్టు తల ఊపింది.

ఆడబోయిన తీర్థం ఎదురయ్యింది. నేను వెతుకుతున్న తీగె నా కాళ్ళకే తగిలింది.

"ఇదివరలో నేను చూసిన మనోరమ వేరు!" సన్నగా పొట్టిగా లంగా జాకెట్లతో వుండేది. కాని... ఇప్పుడు ఒక మనోజ్ఞతను సంతరించుకుని నా ఎదుట నిలుచుంది

"ఆలోచనల నుండి తేరుకునే సరికి ఎదుట మనోరమ లేదు!..

"చిన్నగా నవ్వుకుంటూ ఇంటికి నడిచాను!" అత్తయ్య కొబ్బరి మట్టలు పెట్టి నీళ్ళు కాస్తోంది.

"ఎందుకత్తయ్యా నీకీశ్రమ?" "ఏటి నీటిలో స్నానం చేసేవాణ్ణిగా!" అన్నాను.

"ఒరే ఈ నాలుగు రోజులూ నేను చెప్పినట్టు విను!" "తరువాత నీ ఇష్టం!" అంది కుంకుడు కాయలు పిసుకుతూ.

"నాకు తలంటి స్నానం చేయిస్తుందన్నమాట అత్తయ్య!" మరోసారి నా పెదాల మీద నవ్వు వెలిగింది.

అత్తయ్య చేయించిన తలస్నానం, పెరుగు గారెలతో భోజనం, కంటినిండుగా కునుకు పట్టింది. నారింజ చెట్టు నీడలో మంచం వాల్చుకు పడుకున్నాను. సాయంత్రం ఆరుగంటలకి తెలివి వచ్చింది.

ఒరే అబ్బీ ఇదిగో "టీ" అంటూ తెచ్చింది చూడమ్మత్తయ్య.

చూడమ్మత్తయ్య కాఫీ టీలు తాగక పోయినా తయారు చెయ్యడం మాత్రం బాగా చేస్తుంది.

ఎందుకో మళ్ళీ ఏటికట్టు దగ్గిర కెళ్ళాలనిపించింది. "డ్రస్ చేసుకుని బయలుదేరాను!"

"ఒరే అబ్బీ నువ్వు ఇక్కడికి వచ్చిన లాభం ఏమిటి?" అంటూ కసిరింది చూడమ్మత్తయ్య. అది నేను ఆమె సాన్నిధ్యంలో ఎక్కువ సేపు వుండలేదన్న బాధ.

"ఇప్పుడే వచ్చేస్తాను!" అంటూ బయలుదేరాను!

సాయంసంధ్యా కాంతులు కరిగి చీకట్లు ముసురుకుంటున్నాయి.

సరుగుడు తోటల మధ్యనించి ఏటి వైపుగా వస్తోంది ఆమె. ఆమె.... ఆమె... ఆమె... ఎవరు? అదే మనోరమ! కాలిగజ్జెల చప్పుడే అందుకు సాక్ష్యం!

పలకరింపుగా నవ్విందామె.

"రెండుపూటలా వస్తారా?" అన్నాను.

తల ఊపింది వస్తానన్నట్టు!

"నేను నాలుగైదు రోజులే వుంటాననుకుంటోంది అత్తయ్య. కాని.... కాని... సెలవులన్నీ ఇక్కడే గడపడానికి నిశ్చయించుకున్నానని తెలిస్తే ఎంత పొంగి పోతుందో!"

"మీరు ఏం చదివారు?" మనోరమని సమీపిస్తూ ప్రశ్నించాను.

హైస్కూల్ మట్టుకే అంటూ నవ్వింది.

"చాలు! 'అనుకున్నాను!" అంతర్గతంగా.

రోజూ ఒక దినచర్య అయిపోయింది నాకు ఏటు ఒడ్డుకి వెళ్ళడం. మనోరమతో గంటలు గంటలు గడపడం మనస్సుకి ఏదో ఆహ్లాదాన్ని కలిగిస్తోంది.

మనోరమ నా ఎదుటే ఏటిలో స్నానం చేస్తూ వుండేది. ఇంత పసుపు ముద్ద పూసుకుంటూ వుండేది. పల్లెటూరి స్త్రీలు బాత్ రూమ్‌ల గురించి ఆలోచించరు! వారికిది అలవాటే!

తడి బట్టతోటే నీళ్ళబిందె ఎత్తుకెళ్తూ వుండేది. ఆ శరీరంలోని ఒంపుసొంపులు ఏ శిల్పి చెక్కిన శిల్పంలాగో అనిపించేది నాకు.

రోజూ అనుకుంటున్నాను. మనోరమ విషయం అత్తయ్యతో చర్చించాలని. కాని అవకాశం చిక్కలేదు.

ఆ రాత్రి వీధి వసారాలో నవారు మంచం వాల్చుకు పడుకున్నాడు.

అమావాస్య రాత్రి.

చుక్కలు ఆకాశంలోనికి పొడుచుకుంటున్నాయి. వాటిని లెక్కిస్తున్నాను. పనులు ముగించుకుని వచ్చింది అత్తయ్య.

"ఒరే అబ్బీ పొద్దున్న సాయంత్రం ఏటికి పోతావు?" "నువ్వుఎందుకొచ్చినట్టురా?" అంటూ నవ్వింది.

"అత్తయ్య బాధ నాకు తెలుసు!" "నేను అనుక్షణం ఆమె కళ్ళ ముందుండాలి!"

"అత్తయ్యా!" నెమ్మదిగా పిలిచాను.

"ఏరా అబ్బాయి?" అంది ఆవలించి చిటిక లేస్తూ.

ఆమెకు అప్పుడే నిద్ర వస్తున్నట్టుంది. అయినా అడగాలనుకున్నాను. "అత్తయ్యా... మనోరమ... చాలా మంచిపిల్ల!" అందమైనది కూడా...!

"ఎంత మంచిపిల్లయితే ఏం లాభం?" ఎంత అందగత్తె అయితే ఏం ప్రయోజనం?.....

"అంటే?"

"అంటే ఏమిట్రా అబ్బీ?" "వరకట్నం! వరకట్నం!" నిద్రాదేవి ఒడిలోకి జారిపోయింది అత్తయ్య.

ఒకటి రెండు సార్లు పిలిచి ఊరుకున్నాను. "అయితే మనోరమకి కట్నం మూలంగా పెళ్ళవలేదన్న మాట!" నిశ్చింతగా ఊపిరి తీసుకున్నాను.

మరునాడు ఉదయం ఎనిమిది గంటలకి తెలివి వచ్చింది. "అయ్యో!" "ఇవాళ ఏటికి వెళ్ళలేకపోయేను!" అనుకుంటూ లెచి కాలకృత్యాలు ముగించుకున్నాను.

ఏమీ తోచలేదు.

అలా కరణం మామయ్య గారింటి వైపు బయలుదేరాను! ఆయన వీధిలోనే దర్శనమిచ్చాడు. మధ్య పాపిట తీసి దువ్విన గిరజాల జుట్టు, నుదుట ఎర్రని పొడవాటి బొట్టు, నోట్లో పెద్దలంక పొగాకు చుట్ట, జరీకండువా, పంచె, రాజ్యాలు పోయినా లక్షణాలు పోలేదు కరణం మామయ్యకి. అల్లంత దూరం నించే పలకరించాడు. "ఏరా అబ్బాయ్ కులాసాయేనా?" "అమెరికా నుండి ఎప్పుడొచ్చావు?" "ఇంకా ఈ ఊరు, ఈ మనుష్యులు గుర్తున్నారా?" అని.

నేను నవ్వాను ప్రతిగా.

వీధి అరుగు మీద వున్న మరో కుర్చీ చూపించాడు మామయ్య.

ఎక్కడా మనోరమ జాడలేదు. "తండ్రి దగ్గర భయం కాబోలు!" నా చూపులు లోపలికి చొచ్చుకుపోతున్నాయి.

ఇంతలో ఎవరో పిలిస్తే అటు వైపుగా సాగిపోయాడు కరణం మామయ్య... "ఉండ్రా అబ్బాయ్ నేనొస్తాను!" అంటూ.

ఇదివరలో అయితే కాఫీ ఫలహారాలు పెట్టి పంపించేవాడు మామయ్య.

"బహుశా కాలమాన పరిస్థితులు కావచ్చు!"

నేను లేవడానికి, ఉద్యుక్తుడినయ్యాను!

ఇంతలో సన్నని గజ్జెల సవ్వడి. మనోరమ వస్తున్నట్టుంది. కాఫీ గ్లాసుతో ప్రత్యక్షమయి "వెళ్ళిపోతున్నారా?" అంది చిన్నగా.

"ఇంతసేపూ కనుపించలేదేం?" అన్నాను నవ్వుతూ.

నాన్న.... నా.... న్న... నసిగింది.

"ఓ! అదా సంగతి!" అని ముందుగా మా అత్తయ్యతో సంప్రదించి తరువాత మీ నాన్నగారితో మాట్లాడుతాను!

అత్తయ్య సన్నిధి

"దేన్ని గురించి?"

"మన పెళ్ళి గురించి!"

"పెళ్ళా?" మనోరమ ముఖంలో నీలినీడలు కదిలాడాయి.

"భయపడకు! నేను కట్నం అడగనులే!"

"మీకు కట్నం వద్దా?" పగలబడి నవ్వుతూ లోపలికి పారిపోయింది మనోరమ.

చిత్రంగా నవ్వుతూ చూశాను నేను.

కొంతసేపటికి ఇంటి దారి పట్టాను.

"ఎలాగైనా ఈ రోజు అత్తయ్యతో మనోరమ విషయం చర్చించాలి!" అనుకున్నాను.

"వీలైతే పెళ్ళి చేసుకుని మనోరమని వెంట పెట్టుకుని వెళ్ళొచ్చు!"

"అత్తయ్యా!" మెల్లిగా పిలిచాను.

అరిసెల పిండి దంపుతున్న అత్తయ్య "ఒచ్చేవా అబ్బీ! వుండు వచ్చేస్తాను!" అంది.



"అత్తయ్యా కరణం మామయ్య బాగా చిక్కిపోయాడు సుమా!" అన్నాను అత్తయ్యకి ఎదురుగా రాతినేల మీద కూచుంటూ.

"చిక్కిపోడురా అబ్బీ!" వాడి బెంగంతా ఒక్కగా నొక్క కూతురు మనోరమ మీదే!"

"ఇంక ఆ బెంగ అక్కరలేదు అత్తయ్యా! మనోరమని నేను చేసుకుంటాను!" "ఆ మాటలు నా గుండెలోనే ఆగిపోయాయి!" పెదవులు దాటి బైటికి రాలేదు.

"ఇది నా బలహీనతా?" "మరి అత్తయ్యతో ఎలా ప్రసంగించాలి?"

అత్తయ్య పెట్టిన కమ్మటి భోజనం తిని నారింజ చెట్టు నీడలో మంచం వాల్చుకు పడుకున్నాను.

"ఈ పల్లె జీవితం ఎంత హాయి!" రెండు పసుపు గోరలు నారింజ చెట్టు గుబురులో కూచుని ఊసులాడుకుంటున్నాయి. వడ్రంగిపిట్ట ఒకటి కొబ్బరిచెట్టుని ముక్కుతో పొడుస్తూ ఎంత శబ్దం చేస్తూంది.

ఎప్పటికో మాగన్నుగా నిద్ర పట్టింది.

నాలుగైదు రోజులు గడిచాయి. రెండు పూటలా ఏటికెళ్ళడం, మనోరమతో సరదాగా గడపడం, రాత్రిపూట వీధి వాకిట్లో పడుకుని అత్తయ్య చెప్పేదెయ్యాల కథలు, కాశీ మజిలీ కథలు వింటూ వుండడం, ఇంతకు మించిన ఆనందం ఎవరికి లభిస్తుంది?"

అత్తయ్య జ్ఞాని!" ఆమెకు తెలియని విషయాలు లేవు!" "అత్తయ్యా నువ్వెప్పుడైతే ఏలాయర్‌వో, ఇంజనీర్‌వో అయి వుండేదానివి!" అంటూ వుంటాను నేను.

"చూడమ్మత్తయ్య అసలు పేరు చూడికుదుత్త నాంచియార్!" ఓసారి టీకాలు వేసేవాళ్ళు వచ్చి ఆ పేరు పలకడం రాక "సూరమ్మ" అని రాసేరు.

దాంతో అత్తయ్య నానా గొడవ చేసింది. వాళ్ళు నవ్వి ఊరుకున్నారు.

మరో రెండు మూడు రోజులు దొర్లాయి. అత్తయ్య నాకు కావలసినవన్నీ చేసి పెడ్తూనే వుంది. నేను హాయిగా వున్నాను. ఎన్నిసార్లు నేను మనోరమ గురించి అడిగినా ఒకటి రెండు మాటలు చెప్పి దాటవేస్తూంది.

ఆ రోజు మధ్యాహ్నం నేను ఏదో పుస్తకం చదువుతూ నవారు మంచం మీద పడుకున్నాను. ఎవరో అంటున్నారు. "చూడమ్మ గారూ ఇది విన్నారా?" "మనోరమ భర్త మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడట!" అని. నేను ఉలిక్కిపడి లేచి కూచున్నాను.

"మనోరమ వివాహితా?" "ఈ సంగతి అత్తయ్య చెప్పనేలేదు!"

"మగమహారాజు అతనికేమమ్మా!" "ఈ పిల్ల అతగాడు తెమ్మన్న కట్నం తేలేకపోయింది" అంటోంది అత్తయ్య.

మనస్సు చెదుగా అయిపోయింది.

నా ఆశలు అడియాశలైపోయాయి.

ఈ విషయం మనోరమకూడా నాతో చెప్పలేదు.ఒక కన్య పిల్లలాగే ప్రవర్తించింది నా సమక్షంలో.

నా మనసు వికలమయ్యింది. ఇంక ఒకటి రెండు రోజులలో నేను బొంబాయి వెళ్ళడానికి నిశ్చయించుకున్నాను.

మరునాడు ఉదయం నేను నిద్ర లేచేసరికి అత్తయ్య ఎక్కడికో వెళ్ళడానికి సిద్ధపడుతోంది.

"అత్తయ్యా!" అని పిలిచాను నెమ్మదిగా.

"లేరా అబ్బీ!" ఫ్లాస్కులో కాఫీ వుంది తాగు.

"ఏటికి వెళ్తావేమో వెళ్ళిరా!" అంది.

"ఇవాళనించీ ఇంక నాకు ఏటితో సంబంధం ఏమిటి?" ఆ సంగతి అత్తయ్యకి తెలియదు.

"ఇంత ఉదయాన్నే ఎక్కడికి బయలుదేరావు అత్తయ్యా?" ప్రశ్నించాను!

"కరణం మామయ్యగారింటికి!"

"ఎందుకు?"

"పనులు సాయం చెయ్యడానికి!"

"పనులా? ఏం పనులు?"

"మనోరమ సంవత్సరీకాలుగా!" అంది.

"ఏమిటి?" కెవ్వున అరవబోయి; "అత్తయ్యా మనోరమ చనిపోయిందా?"

"నీకు తీలీదా అబ్బీ?" మనోరమని ఓ దుర్మార్గుడికిచ్చి చేశాడు కరణంమామయ్య. వాడు ఆ పిల్లని కట్నంతెమ్మని నానా హింసలు పెట్టాడు. చివరికి పుట్టింటికి దిగబెట్టాడు. మామయ్య ఆస్తి అంతా అమ్మి యిచ్చినా వాడికి చాలలేదు! భర్త పెట్టే బాధల్ని, అవమానాల్ని భరించలేక ఆ పిల్ల ఈ ఊరి ఏట్లో పడి ప్రాణాలు తీసుకుంది.

"మిగిలిన మాటలేవీ నాకు వినిపించలేదు!"

అత్తయ్యతో చెప్పకుండానే కాలికి బుద్ధి చెప్పాను.

అత్తయ్య సన్నిధి

అంత ప్రేమను పంచి యిచ్చిన అత్తయ్య ఏమనుకుందో?

బొంబాయి వచ్చి ఆఫీసు వ్యవహారాలు చూస్తున్నా మనోరమ జ్ఞాపకాలు నన్ను విడిచిపెట్టలేదు. అవి నన్ను ఆశ్చర్యంలో ముంచి వేస్తూనే వున్నాయి. భయాన్ని కలిగిస్తూనే వున్నాయి.

ఆరునెలలు దొర్లిపోయాయి.

స్నేహితుడి పెళ్ళికి హైదరాబాద్ వెళ్లాను. అక్కడ కనుపించాడు పాండురంగ. చూడమ్మత్తయ్య గురించి వాణ్ణి దులిపెయ్యాలనుకున్నాను.

"ఏరా చందూ, అమెరికా నుండి ఎప్పుడొచ్చావు?" అంటూ పలకరించాడు పాండురంగ.

వాడికి సమాధానం చెప్పి, "నీతో కొంతసేపు మాట్లాడాలి!" అన్నాను.

'అలాగే' అన్నాడు వాడు.

పెళ్ళి హడావిడి అయింతరువాత డాబా మీద ఒంటరిగా కనుపించాడు పాండురంగ.

ప్రేమమూర్తి అయిన అత్తయ్య నా అంతరంగంలో మెదిలింది. అలాంటి ఆమెని ఒంటిగా విడిచిపెట్టి ఆమె ఆస్తిపాస్తుల్ని అనుభవిస్తున్న పాండురంగని చూస్తూ వుంటే అసహ్యం కలిగింది నాలో.

"ఒరే అత్తయ్య ఆస్తి ఎంతుంటుంది?" అన్నాను సంభాషణలో నికి దిగుతూ.

సుమారు మూడు లక్షలుంటుంది.

"పిల్లలు లేని చూడమ్మత్తయ్య నిన్ను ఎందుకు పెంచుకుందనుకున్నావు?"

"ఒరే చందూ! నేనుగాని నన్ను కన్న తల్లిదండ్రులు కాని ఏనాడూ అమ్మ ఇష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించలేదు. చిన్నప్పుడు అమ్మ నీలాంటి దూరపు బంధువుల పిల్లల్ని ఎందరినో ఇంట్లో వుంచుకుని వాళ్ళని సంరక్షిస్తూ వుండేది! అయినా నా వాళ్ళు అడ్డు చెప్పలేదు. ఆస్తి కరిగిపోతోందని బాధపడలేదు!"

"అప్పటి సంగతి కాదోయ్! ఇప్పటి సంగతి. ఆమె ఆస్తిపాస్తులన్నీ అమ్మేసి, ఆమెని ఒంటరిగా అ పల్లెలో విడిచి నువ్విలా పట్నాలు పట్టిపోతే ఆమె ఎంత బాధపడుతుంది?"

"చందూ!" గట్టిగా అరిచాడు పాండురంగ.

తక్కున ఆపాను నా వాగ్ధాటి.

తనను తాను సంభాళించుకుని అన్నాడు పాండురంగ, "చందూ ఇవన్నీ అమ్మ నీతో చెప్పుకు బాధపడిందా?"

"అవును!"

"ఎప్పుడు?"

"ఆరు నెలల క్రితం నేను పద్మనాభం వెళ్లినప్పుడు!"

పాండురంగ కళ్ళు పత్తికాయలయినాయి.

ఇద్దరి మధ్యా మౌనం రాజ్యం చేస్తోంది.

నేను అత్తయ్య గురించి ఇలా ప్రశ్నిస్తానని ఊహించి వుండడు! "ఈ దెబ్బతో అత్తయ్య పాదాల మీద వాలిపోతాడు పాండురంగ."

మౌనాన్ని భంగపరుస్తూ "చందూ!" అని పిలిచాడు పాండురంగ.

కళ్లతోనే ఏమిటన్నట్టు చూశాను.

"నీకు ఈ నిజం తెలుసా?"

"ఏ నిజం?"

"అమ్మ పోయి అయిదేళ్లయింది!"

"ఆఁ!"

○

శత్రుఘ్నసిన్హా ముఖ్యమంత్రి అవుతాడా?



బీహార్‌లో శత్రుకి మంచి పలుకుబడి ఉంది. పట్టుంది. కాదనం. కాని బీహార్‌లో ఎమ్. జి. ఆర్. లేదా ఎన్. టి. ఆర్. అవ్వగలడా ఈ పెద్ద మనిషి? ఈనెల ఎన్నికల్లో ముఖ్యమంత్రి పదవి ఈయన్ని వెదుక్కుంటూ వస్తుందేమో నన్నంత హడావుడి ఉందీ పెద్ద మనిషిలో ఇప్పుడు. ఈయన చెమ్చాలు ఏమన్నా, "నో... నో... ఐడోంట్ వాంట్ టు బి ఛీఫ్ మినిస్టర్"... అని అరుస్తున్నాడట. అందని ద్రాక్ష పుల్లన అన్న సామెత గుర్తొస్తోంది. అతిరథులూ మహారథులూ ముఖ్యమంత్రి కుర్చీ వైపు గద్దల్లా చూస్తూ కాపేసి ఉన్నారు. మధ్య ఈ కొత్త రెక్కల పక్షికెంత స్థానం ఉంది? చూడాల్సిందే!

-సుంకర

చింత

జీవితమే ఒక వింత
అందులో మానవుడు ఎంత
వివరించి చెప్తే రవ్వంత
అదంతా ఆలోచిస్తే
మనసుకు చింత!

-బి.ఎన్.రాజేశ్వరి

చెలి

చెలి-
చెంతనున్న క్షణాన
యుగమొక క్షణం!
చెలి
చెంత లేని క్షణాన
క్షణమొక యుగం!!

-'విరజ'శ్రీ'ధరాచార్య'

నైజం

ఈరోజు నీ అత్తమామలు
నిన్ను కట్నకానుకల కోసం
అనునిత్యం వేధిస్తున్నారని
ఆక్రోశించే ఓ నారీమణీ-
రేపు ఇదంతా మర్చిపోయి
నువ్వు నీ కోడల్ని
కట్నకానుకల కోసం
వేధించవన్న గ్యారంటీ ఏమిటి?
ఇదే మానవ నైజం!

-శర్మ..సి హెచ్.,

విశ్వసూత్రధారి వినురసూరి!

సానరగదీయ చందనమదివచ్చు
స్వానుభవము వచ్చు సానికైన
సానిసానలు రెండు స్వామిపూజలనుండు
విశ్వసూత్రధారి వినురసూరి!

అప్పు పొందినప్పుడగుపించు దేవుడై
తీర్చవచ్చినపుడు దెయ్య మగును
అప్పు తప్పదెంత గొప్పవారికైన
విశ్వసూత్రధారి వినురసూరి!

అస్తిపాస్తి చూచి అధికుడం బెంచిన
నాస్తియౌను సుగుణమతనిలోన
బస్తి వేషమందు బండారమేయింత
విశ్వసూత్రధారి వినురసూరి!

తెల్లవారి మధ్య నల్లవారుండిన
నలుపు హెచ్చు ఉన్న నలుపుకన్న
ప్రక్క చంద్రుడున్న చుక్కలు మెఱయునా?
విశ్వసూత్రధారి వినురసూరి!

-కొలచిన సూర్యం

యువతా కవితా

స్త్రీ

మగవాని జీవితం
ఓ 'లోగిలి' అనుకుంటే,
అందులోకి
వివాహమనే 'వాకిలి' ద్వారా
లోనికి వచ్చే
వెలుతురు కిరణం-స్త్రీ!!

-జి. బాలాజీ



చక్రవర్తులు

శాంతి శాంతి అని అంటే
సవ్వడి లేకుండా షూట్ చేస్తున్నారు!
న్యాయం న్యాయమని అరిస్తే
నరాలు చిట్లించేస్తున్నారు!
ధర్మం ధర్మమని అర్థిస్తే
దవడ పేలగొడుతున్నారు!
నీతి నీతి యని మొత్తుకుంటే
నిలువునా నరికి పారేస్తున్నారు!
ఎవరా?
ఇంకెవరు-
అవినీతికి అన్నలూ,
అధర్మానికి రారాజులూ,
అన్యాయానికి చక్రవర్తులూనూ!!!

-వంకదార మణిమాల

ఎండా కాలం-కరెంట్ కోత
వర్షా కాలం-కూలికోత
శీతాకాలం-చలికోత
ఎవడురాసాడు ఈ రాత?!

-బి. చినమల్లేశ్వరరావు

నేటి [నిత్య] వరుడు

ఇంటి దూలానికో
సీలింగ్ ఫ్యాన్‌కో
ఎన్ని మంగళ సూత్రాలు
ఉరులై వ్రేళ్ళాడితే వాడికేం?...

ఇంటి కప్పు కెగసిన
మంటల్లో
ఎన్ని తాళిబొట్లుతగలబడితే వాడికేం?...

మరో నెల తిరక్కుండానే
మరో తాడు [తాళి] పట్టుకుంటాడు
మరో మూడు ఉరులెయ్యటానికి

కట్నం మంటల్లో
కట్టుకున్నదాన్నే
కాల్చేసి......!

-దాకరపు బాబూరావు

ఏదిమిన్న!

భూమిపై ఉప్పొంగే
ఉప్పు సముద్రాల కన్నా
అవని అడుగున దాగున్న
చారెడు తీయని నీరుమిన్న!
పొంగులు వారుతూ ప్రవహించే
పైపై ప్రేమకన్నా
మనసు లోతులలో దాగున్న
ఆవంత ఆర్ద్రత మిన్న!!

-వల్లమూడి దుర్గాంబ

ఉత్ప్రేరకం

రసాయనికచర్యలోపాల్గొనకుండా
రసాయనిక చర్య యొక్క వేగాన్ని
వృద్ధి పొందించేది
ఉత్ప్రేరకం!

తగాదాలో తలదూర్చకుండా
తన చేతికి మట్టి అంటకుండా
జనాన్ని మట్టుబెట్టడం
నేటి రాజకీయం!

-పాటిబండ్ల శ్రీమన్నారాయణ

సీరియల్

వజ్రసంకల్పం సాతవాహన

(గత సంచిక తరువాయి)

వజ్రపాణి గుర్రం దిగుతూనే ఒక మెరికలాంటి వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చి ఆ గుర్రాన్ని అక్కడ్నించి తీసుకెళ్ళిపోయాడు. వజ్రపాణి పింకీ ఎక్కివున్న గుర్రం దగ్గరికి నడిచి అభివాదం చేస్తున్నవాడిలా ముందుకు వంగాడు.

"ప్లీజ్ గెట్ డౌన్. గుర్రం దిగండి యువరాణీ", అన్నాడు చెయ్యందిస్తూ. పింకీ అతని చెయ్యందుకుని చలాకీగా గుర్రం మీద నుంచి కిందికి దూకింది. ఆమెతోపాటే తన గుర్రంమీద నుంచి దిగిన ప్రభు పింకీ చెయ్యి పట్టుకున్న వజ్రపాణికేసి వెనకనుంచి వురిమి చూసి అంతలోకే సర్దుకున్నాడు. వజ్రపాణి పింకీ చెయ్యి విడిచిపెట్టకుండా ముందుకు నడిచాడు. పింకీ ఎవరూ చూడకుండా ప్రభుకేసి ఓరగా చూసి కొంటెగా నవ్వింది. ప్రభు లోలోపలే వుడుక్కున్నాడు. ఇంతలో బైరాగి అక్కడికి కుంటుకుంటూ వచ్చాడు.

"గుడ్‌మార్నింగ్ బాస్!" అన్నాడు గారపళ్ళు బయటపెట్టి నవ్వుతూ. వజ్రపాణి పింకీ వైపు చూశాడు.

"క్షమించండి యువరాణీ! ఒక్క క్షణం..." అంటూ ఆమె చెయ్యి విడిచిపెట్టి బైరాగితో ఓ పక్కకెళ్ళాడు.

"బైరాగీ! ఆ మేనీటర్ని ఎవరు చంపారో తెలుసుకున్నావా?" నెమ్మదిగా అడిగాడు.

"లేదు బాస్! వాడెవడో ఎక్కడ్నించి ఎలా వూడిపడ్డాడో ఆచూకి ఇంతవరకూ తెలియదు. కానీ, అన్ని గూడేల ప్రజలూ వాడ్ని పులిరాజు అనే పేరుతో దాదాపు పూజించే స్థితిలో వున్నారు."

"అన్ని గూడేల ప్రజలా? అంటే శత్రువులూ మిత్రులూ అనే భేదం లేకుండా అన్ని గూడేల ప్రజలూ ఆ పులిరాజును పూజిస్తున్నారా?"

బైరాగి తలూపేడు. వజ్రపాణి సాలోచనగా చూశాడు. అతని కనుబొమలు ముడిపడ్డాయి.

"బైరాగీ! ఇది మనకు చాలా దుర్వార్త. అన్ని గూడేల ప్రజలూ ఒక దేవతనుగానీ ఒకే వ్యక్తినిగానీ పూజించడం మనకు ఎంతమాత్రం మంచిదికాదు. ఒక గూడేనికి మరో గూడేనికి మధ్య శతృత్వం ఎలాగైనా కొనసాగాల్సిందే. ఆ పులిరాజనేవాడు దేవుడు కాడనీ, వాడు భయంకరమైన పిశాచమనీ అన్ని గూడేల్లోనూ ప్రచారం చేయించు. పులిని చంపినట్టే వాడు మనుషుల్నీ చంపుతున్నాడనీ మల్లిని చంపింది వాడేనని అందరూ నమ్మేలా చెయ్యి. మేనీటర్ కంటే ఈ పులిరాజు భయంకరమైనవాడనీ మనుష్యుల్ని విరుచుకు తింటాడనీ అన్ని గూడేలవాళ్ళూ నమ్మాలి. మనకిప్పుడు మేనీటర్ లేదు కాబట్టి మనం చేసే హత్యలన్నింటికీ

ఇంతవరకూ సాగినకథ -: 32 విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగిలిన బీడు భూమిలో దొరికిన అపురూప వజ్రాన్ని అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. మణిపురం కొండల్లో వున్న వజ్రపాణి హవేలీలోకి యువరాణి జ్యోతిర్మయీదేవిగా ప్రభుతో కలిసి ప్రవేశించిన పింకీ సూర్యనేత్రం కోసం వెతుకుతుంటుంది. ప్రేమపాశంలో చిక్కుకోవద్దని శక్తిధర్‌ని హెచ్చరిస్తాడు విశ్వధరవర్మ. హవేలీలో ఆతిథ్యం పొందుతున్న యువరాణిని వజ్రపాణి మైలమ్మ వద్దకు తీసుకువెళ్తాడు. కాని ఆమె దర్శనం లభించదు.

వాస్తవం కాదు

సెక్సు కథలను అధికంగా ఆదరిస్తున్నారేగానీ, ఇంకేమీ చదవరు అనడం మాత్రం వాస్తవం కాదు. స్త్రీ పురుష కలయికలలో వున్న మధురానుభూతికి ఆకర్షితులై విరివిగా సెక్సు కథలు చదువుతున్నారు. ఒకనాడు సెక్సు సాహిత్యాన్ని అంటరానిదిగా చూచి దానికి పూర్తి వెలుగు నివ్వక తొక్కిపట్టినందునే నేడు అది వానాకాలంలో యిసుళ్ళు లాగ సుళ్ళు తిరుగుతూ సమాజం పుట్ట నుండి బైటకొచ్చింది. స్త్రీ పురుష మానసిక, శారీరక బంధాలలో వుద్భవించే వుద్రిక్తతలే సెక్సు, సెక్సుకు వయస్సుతో నిమిత్తం లేదు, మరి దానిని చదివి తెలుసుకోవడం ఆనందించడంలో దోషం లేదు. ఏది ఏమైనా సెక్సేతర సాహిత్యాన్ని నేటి తరం అనుకున్నంత ఆదరించడం లేదే తప్ప ద్వేషించడం మాత్రం లేదు.

—పొనుగంటి శ్రీరాములు చెన్నూరు

ఉత్తమ సాహిత్యం పట్ల మక్కువ

ప్రతి విషయంలోనూ "వేగం" రూపుదిద్దుకున్న ఈ కాలంలో, పత్రికలు కూడా మార్పు కోరుతూ "సెక్సు" కథలని ఆశ్రయించక తప్పటం లేదనిపిస్తోంది. మార్కెట్‌లో పోటీని తట్టుకోటానికి పత్రికలు సెక్స్ కథలను ప్రచురిస్తున్నా, ఉత్తమ సాహిత్యం అందించే పత్రికలు పాఠకులకు ఎప్పుడూ ఆదరణీయమే!

—వేదుల పార్వతి
హైదరాబాద్

పాఠకులు సెక్స్

సర్క్యులేషన్ కోసం ఆరాటం

ప్రస్తుతం ఈ అభిప్రాయాన్ని కొన్ని వార పత్రికలు కల్గి యుండటం అవివేకం, బాధాకరమయిన విషయం. సెన్సేషన్ పేరుతోను, శృంగార కథల పేరుతోను కథలు ప్రచురించి, పాఠకుల బలహీనతలపై సర్క్యులేషన్ పెంచుకోవాలనుకోవడం, పాఠకుల విజ్ఞతను తప్పుడు అంచనా వేయటం అవుతుంది.

సకుటుంబముగా చదువుకొనే ఉత్తమ

ఇక నుంచి ఈ పులిరాజే బాధ్యుడు. ఏమం టావ్?"

"భలే అయిడియా బాస్! ఇంత మంచి అయిడియా నా బుర్రకు తట్టనే లేదు."

"ఊ.. ఆ పులిరాజు మేనీటర్ని ఎలా చంపాడన్నావ్?" అడిగాడు వజ్రపాణి.

"పులితోక పట్టుకుని గాల్లో గిరగిరా తిప్పి చెట్టుబోదెకేసి చావబాదాడని అన్ని గూడేల ప్రజలూ కథలు కథలుగా చెప్పుకుంటున్నారు బాస్!"

వజ్రపాణి నమ్మలేనట్టు చూశాడు.

"అంత పెద్ద పులిని తోక పట్టి గాల్లో గిరగిరా తిప్పడానికి వాడు మనిషా బ్రహ్మరాక్షసుడా! నిజమే చెబుతున్నావా బైరాగీ?"

"అది నిజమో అబద్ధమో నాకైతే తెలీదు బాస్! కానీ, ప్రజలందరూ అదే మాట చెప్పుకుంటున్నారు."

"సరే, అదీ ఒకందుకు మంచిదే. ఇలాంటి కట్టు కథలు మనకే లాభిస్తాయి."

"అది కట్టు కథేనంటారా బాస్?"

"అది కట్టు కథ కాకపోతే నిజమని నమ్మమంటావా?"

బైరాగి విచిత్రంగా చూశాడు.


"ఆ .పులి కళేబరాన్ని చూస్తే నాకు మాత్రం అలా అనిపించలేదు. గూడేల ప్రజలు చెప్పుకుంటున్నది నిజమేననిపించింది."

"ఇప్పుడా పులి కళేబరం ఎక్కడుంది?"

"మీరు చూస్తారని మన మనుషులచేత తె్ప్పించాను."

వజ్రపాణి సాలోచనగా పింకీ వైపు తిరిగాడు.

"మీ వినోదం కోసం ఒక చిన్న ఏర్పాటు చేశాను యువరాణీ! అభ్యంతరం లేకపోతే, నాతో వస్తారా?" అడిగాడు.



"ఏమిటా ఏర్పాటు?" అడిగింది పింకీ.

"ఒక పెద్ద పులి- మామూలు పెద్ద పులికాదు, మేనీటర్!"

పింకీ ఆసక్తిగా చూసి "మేనీటర్ని పట్టుకున్నారా?" అనడిగింది.

వజ్రపాణి నవ్వాడు."లేదు యువరాణీ! బతికుండగా ఆ మేనీటర్ని ఎవరూ పట్టుకోలేక పోయారు. మేనీటర్ కళేబరాన్ని" అన్నాడు.

కథలు తప్ప యింకేమీ చదవరా?

వారపత్రికల పై పాఠకులు ఎల్లప్పుడూ ఎదురు చూస్తారు. వాటికే పట్టం కడతారు.

–పూడి గంగాధర్
కాకినాడ

జీవితంలో అంతర్భాగం మాత్రమే.

–యస్. శేషారెడ్డి
ఉరవకొండ

ఆస్వాదించలేని మూర్ఖులు కొందరు చౌకబారు సెక్సు సాహిత్యం వైపు పరుగులు తీసినా దాని మీద వారి అభిమానం నీటి మీద గాలి బుడగలా తాత్కాలికం మాత్రమే.

–కె. శివకుమార్

సమంజసం కాదు

అలాగని మీరు ఎందుకనుకుంటున్నారు? సెక్సు కథలే కావాలని కోరుకునే పాఠకులకు ప్రత్యేకంగా సెక్సు పత్రికలే వున్నాయి కదా? ఏవో 'కొన్ని' పత్రికలు పాఠకుల వీక్‌నెస్ మీద సొమ్ము చేసుకోవాలని చూచినంత మాత్రాన మీకు ఈ అనుమానం ఉదయించడం ఏమాత్రం బాగలేదు. సెక్సు

తులసివనంలో గంజాయి

"పాఠకులు సెక్సు కథలు" తప్ప ఇంకేమీ చదవరు అనడం సత్యహరిశ్చంద్రుడు పచ్చి త్రాగుబోతు అనడం లాంటిది. మనకి మంచి సాహిత్యం ఉంది. ఆ సాహిత్యాన్ని అభిమానించి ఆరాధించే పాఠకులు కూడా ఉన్నారు. అయితే తులసి వ గంజాయి మొక్కలాగా ఉత్తమ సాహిత్యంలో .. మాధుర్యాన్ని

పతనానికి బాట

రోజు రోజుకు సెక్సు పట్ల ఈ నాడు ఆరేళ్ల వయస్సు నుండి అరవై ఏళ్ళ వయస్సు వరకు కథలు చదువుచున్నారు అంటే అతిశయోక్తి కాదు. ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామములో ప్రతి పట్టణములో, వాడవాడలో, పేట పేటలో సెక్సు పుస్తకములు అధికముగా ఉండుటయే దీనికి కారణం. కాని, ప్రతి జీవికి, ప్రతి మనిషికి సెక్సు అవసరమైనా అది మోతాదు ఎక్కువైతే కష్టము. సెక్సు కథలు చదవటము వలన అనేక ఉద్రేకాలకు లోనై పతనము అగుటకు అవకాశము ఉన్నది.

–బలుసా లక్ష్మయ్య గిద్దలూరు

తప్పకుండా చూడాల్సిందే!”

వజ్రపాణి బైరాగికేసి తిరిగాడు. బైరాగి వాళ్ళందర్నీ ఆ పెద్దపులి కళేబరం వున్న చోటికి తీసుకెళ్ళాడు. అక్కడికి కొద్ది దూరంలో ఒక మంచె లాంటిది ఏర్పాటు చేసి పెద్దపులి కళేబరాన్ని దాని మీదుంచారు.

“మై గుడ్‌నెస్! ఏ రోడ్ రోలర్ కిందో పడి చితికిపోయినట్టుంది,” గుండె మీద చెయ్యివేసుకుంటూ అంది పింకీ.

వజ్రపాణి కూడా తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. పింకీ చెప్పినట్టుగానే ఆ పెద్దపులి శరీరం చితికిపోయి వుంది. వంట్లోని ఎముకలన్నీ పూర్తిగా నజ్జు నజ్జైపోయినట్టున్నాయి. దాని తల బీటలువారి కళ్ళు రెండూ భయంకరంగా వెళ్ళుకొచ్చాయి. దాని నోట్లోంచి కారిన రక్తం మూతికంతా ఎర్రగా అలుక్కుపోయి గడ్డకట్టింది. వజ్రపాణి బైరాగితో సహా ఇవతలికొచ్చేశాడు. బైరాగి ఇప్పుడే మంటావన్నట్టుగా చూశాడు. వజ్రపాణి కొద్ది క్షణాలు మాట్లాడలేకపోయాడు.

“బైరాగీ! ఆ పులిరాజెవరో మనం తెలుసుకొని తీరాల్సిందే. వాడెవరో, ఈ అడవిలోకి ఎప్పుడు ఎలా ఎందుకు ప్రవేశించాడో కనుక్కోవాలి. ఈలోగా నువ్వు ఈ పులిరాజనేవాడు దేవుడు కాదు, పిశాచమూ కాదు... పెద్ద బ్రహ్మరాక్షసుడని ప్రచారం చేయించు.”

“కానీ, ఆ మాట ప్రజలు నమ్ముతారా బాస్?”

“నమ్మకపోతే నమ్మించాలి. పోలేరమ్మా, మాంకాళమ్మా ఒకే శక్తి కాదని మనం నమ్మించగలిగినప్పుడు ఈ పులిరాజు అనేవాడు బ్రహ్మరాక్షసుడని ఆ మూర్ఖుల్ని నమ్మించగలగడం పెద్ద కష్టం కాదు. అలా

వజ్రసంకల్పం

నమ్మించ గలగడంలోనే మన భవిష్యత్ కార్యక్రమాలన్నీ ఆధారపడి వుంటాయి. మనం చేసే హత్యలన్నింటినీ అంటగట్టడానికి మేనీటర్ కాకపోతే అంతకు మించిన బ్రహ్మరాక్షసుడెవరో కావాలి. ఈ మేనీటర్ని ఇంత భయంకరంగా చంపగలిగిన వాడు మనిషేనంటే నాకే నమ్మకం కుదరడంలేదు.”

“యస్ బాస్! అలాగే ప్రచారం చేయిస్తాను.”

“వజ్రపాణి తలూపి పింకీ దగ్గరికొచ్చాడు. అప్పటికామె మేనీటర్ కళేబరం దగ్గర్నుంచి కొంచెం దూరంలో వెళ్లి నిలబడింది.

“ఆ మేనీటర్ అంత భయంకరంగా ఎలా చచ్చిపోయింది?” వజ్రపాణి వస్తూనే అడిగిందామె.

“నిజం ఏమిటో నాకూ తెలియదు,” అంటూ గూడేల్లో ప్రజలు చెప్పుకుంటున్నదంతా ఆమెకు వివరంగా చెప్పాడు వజ్రపాణి.

పింకీ ఆశ్చర్యంగా చూసింది.

“మైగాడ్! అది సాధ్యమా...!” అంటూ ఏదో ఆలోచనలో మునిగిపోయింది. ఆమె మస్తిష్కంలో తళుక్కున ఏదో మెరిసినట్టయ్యింది. శక్తిధర్ తన కారుని ఎడం చేత్తో బొమ్మలా సునాయాసంగా పైకెత్తడం ఆమె కళ్లముందు మెదిలింది. ఆమె అలా ఆలోచిస్తుండగానే వజ్రపాణి చొరవగా ఆమె చెయ్యందుకున్నాడు.

“ఏమిటి ఆలోచిస్తున్నారు యువరాణీ?”

పింకీ ఉలిక్కిపడి అతని వైపు చూసి తల అడ్డంగా వూపింది.

“ఏమీలేదు!”

ఆ మాట అన్నప్పటికీ ఆమె ఇంకా ఆలోచిస్తూనే వుంది. ఒకవేళ... ఒకవేళ.... కానీ..., కానీ... అదెలా సాధ్యం? ఒకవేళ శక్తిధర్...! ఆమె తల విదిలించింది.

“పదండి యువరాణీ!” అన్నాడు వజ్రపాణి.

పింకీ తన ఆలోచనల్లోంచి తేరుకుంటూ అతని వైపు చూసింది.

“పదండి,” అంది ముందుకు అడుగు వేస్తూ.

* * * * * *

“ఇదే నా సామ్రాజ్యం!” ఆకాశమే సరిహద్దుగా తన చుట్టూ కనుచూపు మేరలో కనిపిస్తున్న నేలంతా చూపిస్తూ సగర్వంగా నవ్వాడు వజ్రపాణి.

“యూ మీన్, ఇవన్నీ మీ వజ్రాల గనులా?” నమ్మశక్యం కానట్టుగా అడిగింది పింకీ. వజ్రపాణి అవునన్నట్టు హుందాగా ఆమెకు అభివాదం చేశాడు. పింకీ తన ఆశ్చర్యాన్ని లోలోపలే దాచుకుంది.

“ఈ వజ్రాల గనులన్నీ సుమారు ఎన్ని ఎకరాలు విస్తరించి వుండవచ్చు?” అడిగింది.

“ఎన్ని వేల ఎకరాలుంటుందో నాకే తెలియదు. అయినా వజ్రపాణి సామ్రాజ్యానికి అవధులంటూ లేవు యువరాణీ! వజ్రపాణి సామ్రాజ్యానికి సరిహద్దులే లేవు- వుండకూడదు!”

“ఈ వజ్రాల గనుల గురించి ప్రభుత్వానికే మాత్రమూ తెలియదంటారు.”

“తెలియదు. కొందరు అధికారులకు తెలిసినా వాళ్లు నా ఉప్పు తింటూ నా చెప్పు చేతల్లో వుంటారు.”

“ప్రభుత్వానికి ఈ గనుల గురించి తెలిస్తే? ఐ మీన్, ఏ ఇంటలిజెన్స్ ఏజెంటో ఈ గనుల గురించి తెలుసుకుంటే?”

“అసాధ్యం!”

విషయ పరిశీలన

కావాలి


విజ్ఞానం కావాలంటే కనబడిన ప్రతి అక్షరాన్నీ ఆస్వాదించాలి! అయితే సెక్సు కథలను చదివేటప్పుడు అన్నికోణాల ద్వారా విషయాన్ని పరిశీలించాలి. చదివే విషయం ఎంతవరకు ఉపకరిస్తుందో ఆలోచించుకోవాలి. సెక్సు కథలు లైంగిక పరిజ్ఞానం కోసం కాని వినోదం కోసం కాదని పాఠకులు గమనించాలి. సమాజానికి ఉపయోగపడే రీతిలో వాటిని అర్థం చేసుకోవాలి.

పాఠకులు సెక్సు కథలే కాకుండా సాంఘిక, సాంస్కృతిక, సమస్యాత్మక, వాస్తవికాత్మక కథలను కూడా పఠిస్తారు. సెక్సు కథలే చదువుతారనే ఆరోపణకు నేనంగీకరించను. ఏది ఏమైనా కథను వ్రాసేటప్పుడు రచయితలు ముఖ్యంగా ద్వంద్వార్థ పద ప్రయోగాన్ని మానుకోవాలి.

-ఎం. ఉపేంద్రశర్మ
రాజమండ్రి

పూర్తి అపనింద

ప్రతి పాఠకుడు సెక్సు కథలను ఇష్టపడి చదువుతారని పూర్తి అపనింద వెయ్యరాదు.



ఎక్కువ మంది పాఠకులు సెక్సు కథలు చదవడానికి ఇష్టపడతారు. లోపమేమిటంటే ఆ కథా రచయిత తన సెక్స్ కథా రచన ద్వారా ఏమి చెప్పదలిచారో అనేది పూర్తిగా చదవరు. కథలోని సెక్సు వర్ణన మాత్రం చదివేస్తారు. కథలోని వర్ణనకు మోసపోకుండా కథలోని నీతి తెలుసుకోవాలి. ప్రతి కథలలోనూ నీతి అనేది ఉంటుంది. అది అర్థం చేసుకున్నప్పుడే ఆ కథకు సార్థకముంటుంది. బ్లాక్‌మార్కెట్ ద్వారా విడుదలయ్యే సెక్సు పుస్తకాలు చదివి క్షణికావేశానికి గురై తప్పుడు మార్గాలను త్రొక్కేలా చేసే కథలను విడనాడాలి.

-యల్లపు శ్రీనివాస్ అనకాపల్లి

నిరాధారం

పాఠకులు 'సెక్సు కథలు తప్ప ఇంకేమీ చదవరు” అన్న ఆరోపణ పూర్తిగా నిరాధారమైంది.

గింది పింకీ.

"ఏం జరుగుతుందో తెలుసుకోవాలనుందా?"

పింకీ తలూపింది.

"అయితే నా వెంట రండి," అంటూ ముందుకు నడిచాడతను.

పింకీ అతన్ననుసరించింది. ఆమెని ప్రభు అనుసరించాడు. ప్రభుని జూడా, డేవిడ్, బైరాగీ అనుసరించారు. వజ్రపాణి పింకీని ఒక పాడుబడిన దిగుడుబావి దగ్గరికి పిల్చుకెళ్ళాడు.

"ఇదేమిటో తెలుసా యువరాణీ?"

"తెలీకపోవడమేమిటి- దిగుడు బావి!" అంది పింకీ.

"ఒక్కసారి లోపలికి చూడండి."

పింకీ దిగుడుబావిలోకి తొంగి చూసింది.

అంతే! బావిలోపల కనిపించిన దృశ్యం చూసి అదిరిపడింది. గుండె జలదరించింది. వళ్ళంతా ముచ్చెమటలు పోశాయి. బావిలోకి చూడలేక అప్రయత్నంగా ఓ అడుగు వెనక్కి వేస్తూ మొహం తిప్పేసుకుంది. వజ్రపాణి బిగ్గరగా నవ్వాడు.

"ముచ్చట తీరిందా యువరాణీ? వజ్రపాణికి ఎదురు తిరిగినవాడు ఎవరైనాసరే, ఏమైపోతాడో తెలిసిందిగా!" అన్నాడలా నవ్వుతూనే.

పింకీ మాట్లాడలేదు. ఆమెకా దిగుడు బావిలోపలి దృశ్యం ఇంకా కళ్లముందు తిరుగుతున్నట్టుగానే వుంది. ఆ బావిలోపల ఒకటి కాదు, రెండు కాదు- అసలెన్ని వుంటాయో లెక్కలేదు- ఒకదాని మీదొకటి గుట్టలు గుట్టలుగా పడిపోయి వున్న మానవ కంకాళాలు. ఆ కంకాళాల మీద స్వేచ్ఛగా విహరిస్తున్న వందలకొద్దీ పాములు. ఆ దృశ్యం చూసిన చాలాసేపు పట్టింది. ఆ తర్వాత నెమ్మదిగా తలతిప్పి వజ్రపాణి వైపు చూసింది. ఆమె కళ్లలో ఆ గగుర్పాటు తాలూకు నీడలు ఇంకా తొలగిపోలేదు.

"ఓ మైగాడ్!" అప్రయత్నంగా గొణిగింది.

వజ్రపాణి మరోసారి నవ్వేడు.

"ఈ దిగుడుబావికి ఒక అద్భుతమైన చరిత్ర వుంది. చెప్పమంటారా యువరాణీ? చాలా సంవత్సరాల క్రితం ఇక్కడ మొట్టమొదటి వజ్రం ఈ దిగుడు బావిలోనే దొరికింది. ఈ వూళ్లో విశ్వధరవర్మ అనే మూర్ఖుడొకడుండే వాడు. ఈ రాతి నేలలో వ్యవసాయం చేసి పంటలు పండించాలని కలలు గనేవాడు. మూర్ఖుడు చేసే పనులు ఒక్కోసారి చాలా లాభిస్తుంటాయి. ఈ రాతినేలలో మామూలు



కొసం ఆ మూర్ఖుడు తవ్విన ఈ దిగుడు బావిలో ఒక బ్రహ్మాండమైన వజ్రం దొరికింది. అఫ్‌కోర్స్, అది ప్రస్తుతం నా స్వాధీనంలో వుంది. విశ్వధరవర్మ మూర్ఖుడని మీకు ముందే చెప్పాను. ఈ వజ్రపాణితో శతృత్వం పెట్టుకోవడమే అతడి మూర్ఖత్వం. దాని ఫలితంగా అతడి కుటుంబ సభ్యులందరూ ఈ దిగుడు బావిలోనే సమాధి అయిపోయారు. ఆ అస్థిపంజరాల అట్టడుగున ఎక్కడో వాళ్ళ అస్థిపంజరాలు కూడా వుండే వుంటాయి. ఈ దిగుడు బావిలో మొట్టమొదటిసారిగా పడిన మానవ కంకాళాలు వాళ్లవే. ఆ తర్వాత నాకు ఎదురుతిరగడానికి సాహసించిన మూర్ఖులందరూ శవాలుగా మారిపోయి ఈ దిగుడు బావిలో పడున్న అస్థిపంజరాల మధ్య విశ్రాంతి తీసుకుంటూ వస్తున్నారు."

పింకీ అతి ప్రయత్నం మీద గుండెలోంచి పొంగుకొస్తున్న క్రోధాన్ని అణుచుకుంది. మనుషుల ప్రాణాలంటే ఏమనుకున్నాడీ వజ్రపాణి?

"చాలా ఆసక్తికరమైన కథ!" నవ్వడానికి ప్రయత్నిస్తూ అంది.

వజ్రపాణి ఆమెను మరో చోటికి తీసుకెళ్లాడు.

అక్కడో గిరిజనుడ్ని వజ్రపాణి మనుషులు ఓ గుంజకు కట్టేసి కొరడాల్తో కొడుతున్నారు. ఆ దెబ్బలు భరించలేక ఆ గిరిజనుడు భయంకరంగా అరుస్తున్నాడు.

"ఆపండి. ఏమిటీ అన్యాయం? ఒక్క మనిషిని పట్టుకుని గొడ్డును బాదినట్టు బాదితే మీకే మొస్తుంది?" ఆ దృశ్యం చూస్తూనే ఆవేశం పట్టలేక అరిచింది పింకీ. అంతకు ముందే వజ్రపాణి రావడం చూసి వాళ్లా గిరిజనుడ్ని కొరడాల్తో కొట్టడం ఆపేశారు.

పాఠకులను తక్కువగా అంచనా వేయడం న్యాయం కాదు. మంచి సాహిత్య విలువలున్న రచనలను పాఠకులు ఎంతగా స్పందిస్తున్నారో, వాటిని ఆదరిస్తున్నారో తెలియనిది కాదు. ఏ కొద్ది శాతం మంది (అతి తక్కువ) పాఠకులు సెక్సు కథలను మాత్రం చదివినా వారి కోసం మొత్తం పాఠక లోకాన్ని, వారి భావాలను కించపరిచే యిటువంటి ఆరోపణలు ఆరోగ్యకరమైనది కాదని నా అభిప్రాయం.

—వారి లక్ష్మీ సుబ్రహ్మణ్యం
మద్రాసు

భ్రమ

పాఠకులు 'సెక్సు' కథలు తప్ప ఇంకేమీ చదవరు అనుకోవడం ఉత్త భ్రమ మాత్రమే అవుతోంది. వాటి కోసం తహతహలాడే పాఠక వర్గం ఎప్పుడూ ఉంటుంది. ఎక్కువగా ఈ తరహా కథలపై ఆధారపడి వ్యాపారం పెంచుకోవాలనుకునే పత్రికాధిపతులకి ఎపుడూ సమస్యే. శృంగారం నవరసాల్లో ఒకటి మాత్రమే. వర్తమాన జీవితంలో మానవుడు ఎదుర్కొనే పరిస్థితులనీ, భావాల్నీ ప్రతిబింబిస్తూ రచయిత (త్రు)లు అందించే కథల్నే ఎక్కువ పాఠకులు ఆదరిస్తారు.

ఉన్నత భావాలూ, ఉత్తమ విలువలూ కల్గిన కథలు ఎప్పుడూ పాఠకులు ఆదరిస్తారు, ప్రోత్సహిస్తారు. దశాబ్దాలుగా పాఠకులు ఆదరిస్తున్న పత్రికల చరిత్రే ఈ విషయాన్ని నిరూపిస్తోంది.

—వై. జగన్నాథం
విజయవాడ

ఆది శుద్ధ అబద్ధం

కొత్తగా యుక్త వయసు వస్తున్న టీనేజి పిల్లలు, కేవలం కామ వాంఛ మీదే తప్ప వేరే వ్యాపకం, ఆలోచనలేని పెద్దలు తప్ప ఈ సెక్స్ కథలు- మానసికంగా ఎదగాలని, శాంతిని పొందాలని తద్వారా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలనీ కోరుకునే వారెవరూ చదవడానికి ఇష్టపడరు.

అసభ్యకర శృంగారాన్ని రాయడం, ప్రచురించడం కూడా మానసికంగా ఎదగని యుక్త వయస్కుల్ని తప్పు దారులు పట్టించడానికి దోహదం చేస్తోందనడం నిర్వివాదాంశం.

పత్రికలు సమాజాన్ని బాగు చెయ్యడానికి ఉపయుక్తమయ్యే రచనలని ప్రోత్సహించాలి, డబ్బు కోసం సమాజాన్ని పాడు చెయ్యడం అన్యాయం.

—ఆర్. ఎస్. హైమవతి
మద్రాసు

గాడు.

"అలా ఆవేశపడడం మంచిదికాదు యువరాణీ!"

అతనా మాట మృదువుగానే అన్నా అతని కళ్లలో కర్కశత్వం చూసి పింకీ అప్రయత్నంగా ఆగిపోయింది. అంతలోకే వజ్రపాణి తన ఉగ్రరూపం ఉపసంహరించుకుని మామూలుగా మారిపోయాడు.

"అతడు చేసిన నేరం అలాంటిది యువరాణీ!" అన్నాడు మెల్లగా.

"ఏం చేశాడు?"

వజ్రపాణి తన మనుషుల వైపు తిరిగి, "ఏం చేశాడో చెప్పండి," అన్నాడు.

వాళ్లలో ఒకడు అతనికి ఒక చిన్న వజ్రం చూపించాడు.

"వీడీ వజ్రాన్ని పంటి సందులో దాచుకుని తీసుకెళ్లిపోవడానికి ప్రయత్నించాడు బాస్," అన్నాడు.

వజ్రపాణి మళ్లీ పింకీకేసి తిరిగాడు.

"చూశారా యువరాణీ! వీడు ఇక్కడ్నుంచి ఓ వజ్రాన్ని దొంగిలించి తీసుకెళ్లిపోవడానికి ప్రయత్నించాడు. అలా చేయడం ఇక్కడ ఘోరాతిఘోరమైన నేరం. అదే నేరం మరొకడు చేయకుండా వుండాలంటే ఆ నేరం చేసినవాడిని కఠినాతి కఠినంగా శిక్షించాలి," అంటూ ఆ గిరిజనుడ్ని కొరడాల్తో కొడుతున్న వాళ్ల వైపు చూసి, "వాడి కట్లు విప్పేయండి," అంటూ ఆజ్ఞాపించాడు.

పింకీ రిలీఫ్ ఫీలయ్యింది. అయితే ఆమె సంతోషం ఎక్కువసేపు నిలవలేదు.

"వీడ్ని లాక్కెళ్లి ఆ దిగుడు బావిలో పడెయ్యండి" అన్నాడు వజ్రపాణి.

పింకీ మొహం వెంటనే పాలిపోయింది.

"ఓహ్... నో... నో...!"

ఆ గిరిజనుడు గజగజా వణికిపోతూ, వజ్రపాణి కాళ్లమీద పడిపోయాడు.

"దొరా! ఈ తప్పు కాయి దొరా! మళ్లీ ఎప్పుడూ తప్పు సెయ్యను. నా పేణాలు కాపాడు దొరా!"

వజ్రపాణి కర్కశంగా అతన్ని బూటుకాలితో అవతలికి తోశాడు.

"ఊ, తీసుకెళ్లండి" ఆజ్ఞాపించాడు.

అతని మనుషులు ప్రాణభయంతో అరుస్తున్న ఆ గిరిజనుడ్ని నిర్దయగా దిగుడు బావికేసి లాక్కుపోసాగారు.

పింకీ చప్పున వజ్రపాణి చెయ్యి పట్టుకుంది.

"ప్లీజ్, అతన్ని చంపొద్దు."

వజ్రపాణి చిరునవ్వు నవ్వుతూ ఆమెకు అభివాదం చేశాడు.

"మీలాంటి సుకుమార హృదయుల్ని ఈ ప్రదేశంలోకి తీసుకురావడం నాదే తప్పు యువరాణీ! కానీ, నాకు ఎదురుతిరిగిన వాళ్లని ఏం చేస్తారో తెలుసుకోగోరింది మీరే. మీ కోరిక ప్రకారం అలా చేసిన వాళ్లను ఏం చేస్తానో చూపించాను. ఇక మిమ్మల్ని ఇక్కడ ఎక్కువ సేపు వుంచడం భావ్యంకాదు. ఈ నేరాలూ ఈ శిక్షలూ చూసి విచారపడుతున్న మీ హృదయం తేలికపడాలంటే ఒక్కటే మార్గం. మీకో అద్భుతం చూపిస్తాను. ఆ 'అద్భుతం జరిగే చోటుకు ఇంతవరకూ నేను తప్ప మరొక వ్యక్తి వెళ్లేందుకు అనుమతిలేదు. ఈ వజ్రాల గనుల చరిత్రలో ఆ అద్భుతాన్ని చూడగలుగుతున్న రెండో వ్యక్తి మీరే! నాతో రండి యువరాణీ!" అంటూ అతను బైరాగి వైపు చూశాడు.

"బైరాగీ! మా వెనుక మరెవ్వర్నీ రానివ్వద్దు."

"అలాగే బాస్," అన్నాడు బైరాగి.

వజ్రపాణి పింకీ చెయ్యి పట్టుకుని ముందుకు తీసుకెళ్లాడు. పింకీ మారుమాట్లాడకుండా అతన్ననుసరించింది. అతనామెని ఓ జీప్ దగ్గరికి తీసుకెళ్లి జీపెక్కమన్నాడు. పింకీ నిర్భయంగా జీపెక్కి కూచుంది. వజ్రపాణి తను కూడా జీపెక్కి స్టార్ట్ చేశాడు. ఆ మరుక్షణం ఆ జీప్ దుమ్ము లేపుకుంటూ ముందుకు దూసుకుపోయింది.

"ఎక్కడికి వెళ్తున్నాం?" అడిగింది పింకీ.

"మీరే చూస్తారుగా యువరాణీ! కొద్ది నిమిషాలు ఓపికపట్టండి", చిరునవ్వుతో అన్నాడు వజ్రపాణి. ఆ ఆహ్లాదకరమైన చిరునవ్వు వెనక ఎంతటి భయంకరమైన వ్యక్తి దాగివున్నాడో పింకీ అప్పటికే అవగాహన చేసుకుంది. ఆ చిరునవ్వుచూసి ఆమెకు లోలోపల కంపరం కలిగింది. అయినా మారు మాట్లాడకుండా నిబ్బరంగా కూచుంది.

వజ్రపాణి ఎనభై మైళ్ల స్పీడులో జీపుని పోనిస్తున్నాడు. జీపు కుదుపులకు పడిపోకుండా పింకీ ఎదురుగా వున్న బార్ గట్టిగా పట్టుకుంది. కొద్ది నిమిషాల్లోనే వాళ్లజీపు రాతితో కట్టిన ఒక చిన్న గుండులాంటి కట్టడం ముందుకెళ్లి ఆగిపోయింది. ఆ రాతికట్టడం ముందు చేతుల్లో మారణాయుధాలు పట్టుకుని ఫుల్ యూనిఫాంలో వున్న నలుగురు వ్యక్తులు కాపలా వున్నారు. వజ్రపాణిని చూస్తూనే వాళ్లు నలుగురూ ఎటెన్షన్లో నిలబడి సెల్యూట్ చేశారు. వజ్రపాణి మౌనంగా వాళ్ల సెల్యూట్ స్వీకరించి. జేబులోంచి తాళంచెవులు తీసి వాళ్ల

ప్రధానాంశం కాదు


పైన ఉదహరించిన ఆరోపణ ఎంత మాత్రం సరిఅయినది, సమంజసమయినది కాదు. పైగా ఎంతో నిరాధారమయినది.

'సెక్సు" మానవ జీవితంలో ఆవశ్యక అంశాలలో ఒకటి మాత్రమే, ప్రధానాంశం మాత్రం కాదు. సంకుచిత స్వభావుడు, కేవలం పశుప్రవృత్తి కలవాడు కాని మానవుడు 'సెక్సు' కథలతో పాటు నవరసాలతో నిండిన ఇతర కథలను చదువుటకు తన ఆసక్తి కనపరుస్తాడు. ఇది సామాన్య మానవుని సహజ లక్షణం.

–ఎం. మదనగోపాలరావు
జబల్పూరు

అన్నిటికీ ఆదరణ

ప్రస్తుత రోజుల్లో యువతరం సెక్సు కథల వైపు కొంచెం అధికంగా అకర్షింపబడటం కొంతవరకు నిజమేనని చెప్పాలి. అది సహజం కూడా. అంతమాత్రాన మిగతా కథలు చదవరు అనేది ఎంత మాత్రం సమంజసం కాదు. పాఠకులను వినోదపరుస్తూ హృదయానికి హత్తుకునేలా ఉండే ఎలాంటి కథలనైనా అత్యధిక పాఠకులు చదివి ఆనందిస్తారు.



–జి. రమేష్‌బాబు
ప్రత్తిపాడు

నేల విడిచి సాము

లోకమంతా శృంగారమయం కాదు. మొత్తంలో అదిక భాగం మాత్రమే. పాఠకులు యావన్మందీ యువకులూ, భోగలాలసులూ, శృంగార ప్రియులూ ఎప్పుడూ కారు. అయినా, అలాంటి వాళ్ళు సైతం సెక్సు కథలంటే ఉబలాట పడతారే గాని "అవే తప్ప ఇహ ఇతర కథలు చదవరు" అనడం నేల విడిచి సాము చెయ్యడమే అవుతుంది. 'లోకోభిన్న రుచిః'

కేసి విసిరేశాడు. వాళ్లలో ఒక గార్డ్ గాల్లోనే వాటినందుకుని గబగబా ఆ రాతి కట్టడానికి ఏర్పాటు చేసివున్న ఇనప తలుపులకు వేలాడుతున్న బ్రహ్మాండమైన తాళంకప్ప తెరిచాడు. వజ్రపాణి పింకీ చెయ్యి పట్టుకున్నాడు.

"పదండి యువరాణీ"

పింకీ అతన్ననుసరించింది. వజ్రపాణి ఆమెను ఆ రాతి కట్టడంలోకి తీసుకెళ్ళాడు. వాళ్ళు లోపలికి వెళ్తూనే వెనకనుంచి ఆ ఇనప తలుపులు మూసుకున్నాయి. లోపల ట్యూబ్ లైట్లు ప్రకాశవంతంగా వెలుగుతున్నాయి. ఆ కట్టడంలోపల భూమిలోకి వెళ్తున్న మెట్లున్నాయి. అదేదో సొరంగమార్గం అయ్యుండాలని పింకీ చూడగానే గ్రహించింది. వజ్రపాణి ఆమె చెయ్యి పట్టుకుని ఆ మెట్లవెంబడి లోపలికి తీసుకెళ్ళాడు. ఇద్దరూ ఓ పొడవాటి సొరంగమార్గంలో ప్రవేశించారు.

ఎక్కడికి తీసుకెళ్తున్నావని పింకీ అతన్నడగలేదు. అతను చెప్పనూలేదు. ఇద్దరూ మౌనంగా ఆ సొరంగ మార్గం గుండా ముందుకు నడవసాగారు. వజ్రపాణి బూట్లచప్పుడు ఆ సొరంగ మార్గంలో ప్రతిధ్వనిస్తోంది. ఆ సొరంగ మార్గం చాలా పొడుగ్గావుంది. ఈ చివరనుంచి ఆ చివరికి చేరుకోవడానికి వాళ్లకు చాలాసేపు పట్టింది. ఆ సొరంగ మార్గం తవ్వించడానికి వజ్రపాణికి కొన్నేళ్లు పట్టివుంటుందని గ్రహించింది పింకీ. సొరంగమార్గం అవతలి చివర చేరుకోగానే తన దగ్గరున్న తాళంచెవితో అక్కడున్న ఇనపతలుపులు తెరిచాడు వజ్రపాణి.

పింకీ ఆసక్తిగా ఆ ద్వారంగుండా అవతలికి చూడ్డానికి ప్రయత్నించింది. కానీ అవతల చీకటి తప్ప మరేమీ కనిపించలేదు. వజ్రపాణి ఆమెను ఆ ద్వారం గుండా అవతలికి



ఎం. పి.గా దిలీప్?

కొంతమంది కొన్ని పనులు చక్కబెట్టుకునేందుకు వేరే వ్యక్తుల తరపున స్వార్థంతో పనిచేస్తుంటారు. మరి కొందరు నిస్వార్థంగా పని చేస్తారు. కాని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మద్దతు తెలియజేసిన దిలీప్‌కుమార్‌ను రాజకీయ పదవి వరించబోతున్నదట!

శరద్ పవార్- దిలీప్‌కుమార్‌ను రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయవచ్చునని అంటున్నారు. ఎలాగూ సినిమాలు పెద్దగా లేవు కాబట్టి యిది కూడా ఒకందుకు మంచిదే నేమో!

తీసుకెళ్లాడు.

సొరంగ మార్గం నుంచి బయటికొస్తూనే పింకీ మహాశ్చర్యంతో తన చుట్టూ చూస్తూ వుండిపోయింది. వాళ్ళిద్దరూ నిలబడి వున్న ప్రదేశంలో పట్టపగలే చీకటిగా వుంది. అలా చీకటిగా ఎందుకుందో మొట్టమొదట ఆమెకు అర్థం కాలేదు. పరిశీలనగా చూసిన మీదట అర్థమైంది.

వాళ్లిద్దరూ ఒక లోయలో నిలబడివున్నారు. దాన్ని లోయ అనేకంటే బిలం అనడం సబబుగా వుంటుంది. చాలా ఇరుకైన ప్రదేశం. నాలుగువైపులా ఏటవాలుగా వున్న కొండ కోటగోడలా పైకి- చాలాపైకి వెళ్తోంది. ఆ పైన ఎక్కడో పగటివెలుతురు కనిపిస్తోంది. ఆ వెలుతురు నేరుగా ఆ బిలంలో పడకపోవడంతో లోపలంతా చీకటిగా వుంది. సూర్యుడు సూటిగా ఆ బిలంపైకి వస్తేగానీ లోపలికి కాంతికిరణాలు ప్రసరించే అవకాశంలేదు. ఆలోయ చుట్టుకొలత ఎన్ని అడుగులుంటుందో పింకీ అంచనా వేయడానికి ప్రయత్నించింది. చీకటిమూలాన అర్థంకాలేదు. ఆ ఇరుకైన లోయలోపల తామిద్దరూ కొండ ఎలుకల్లా నిలబడి వున్నట్టు అనిపించిందామెకు. తలెత్తి పైన ఎక్కడో కనిపిస్తున్న వెలుతురు వైపు చూస్తున్న ఆమెకు పైనుంచి ఏదో ధూళిలాగా లోయలోపలికి పడుతూవుండడం కనిపించింది. ఆ ధూళి మామూలుగాలేదు. తళతళా మెరుస్తోంది. ఆమె ఆశ్చర్యంగా వజ్రపాణికేసి చూసింది. ఆ

చీకట్లో అతనిమొహం ఆమెకు లీలగా కనిపిస్తోంది. వజ్రపాణి సగర్వంగా నవ్వాడు.

"అదేమిటో తెలుసా యువరాణీ?..... నక్షత్రధూళి!"

పింకీ వులిక్కిపడింది.

వజ్రపాణి ఆమె వులికిపాటు గమనించకుండా వుత్సాహంగా చెప్పుకుంటూ వెళ్లాడు.

"ఆకాశంలో ఒక్కసారిగా రాలిపడే నక్షత్రాల్ని మీరు చూసేవుంటారు. అలా రాలిపడే నక్షత్రాల ధూళి అంతరిక్షంలోనే కాలిపోతుంది. ఒక్కోసారి ఆ ధూళి భూమ్మీద పడుతుంది. అలా ఒక నక్షత్రం నుంచి ధూళి రాలి భూమ్మీద పడడానికి కొన్ని కోట్ల సంవత్సరాలు పడుతుంది. గత ముప్పై ఏళ్లుగా ఈ ధూళి ఇలా అంతరిక్షంలోంచి

అనే లోక ప్రసిద్ధమైన ఆర్యోక్తి పాఠకులలోని పఠనాసక్తికి 'ఫ్రేమ్‌లో పెట్టి బిగించిన ఫోటో' లాంటిది. ఇది నిజం కనుకనే ఇంకా 'బ వన్స్ జర్నల్', 'భారతి' లాంటి పత్రికలు లక్షలాది పాఠకుల్ని ప్రభావితం చేస్తున్నాయ్.

—దంతుర్తి చినరామచంద్రరావు
రామచంద్రపురం


తప్పు

పాఠకులు 'సెక్సు'' కథలు తప్ప ఇంకేమీ చదవరు. అనే ఆరోపణ తప్పు. పాఠకులలో అనేక వర్గాల మంది వుంటారు. ఒక్కో వర్గం పాఠకులు ఒక్కోరకం కథలకు ఇష్టపడతారు. సెక్సు కథలు 'సెక్సు విజ్ఞానం''తో కూడుకుని ఉండాలి. కాని, రచయితలు డబ్బు చేసుకొనేందుకై ''చెత్త సెక్సు సాహిత్యం'' రాస్తున్నారు. చాలామంది ఈ సెక్సు సాహిత్యాన్ని అలవాటు పడతారు. ఈ సెక్సు కథల ప్రభావం యువతరం మీద చాలా వుంది. అందువలన చాలా మంది సెక్సు కథల మీద మొగ్గు చూపుతున్నారు.

—ఓలేటి తిరుమలరావు
చినఓగిరాల

సామాజిక కథల పట్ల మొగ్గు

మానవుని జీవితములో 'సెక్సు' ఒక భాగము మాత్రమే. మాంసం తింటున్నాము ఎముకలు



మెడలో వేసుకోము గదా? తెలుగువారి నిరంతర సేవలో ఆంధ్రపత్రిక 82 సంవత్సరాలుగా విరాజిల్లుచున్నది. అయితే పత్రికలో సెక్సు లేదు. లేనంత మాత్రాన పత్రిక పలుకుబడి తగ్గలేదే? మానవతా విలువలు విస్మరించి, బలహీనతలను సొమ్ముగా చేసుకొనుటకు ఇటీవల కాలంలోని కొన్ని పత్రికలు వెర్రి కేకలేయుచుండుట విచారకరమైనట్టిది.

అయినా క్రైమ్ కథలు, సెక్సు కథలు చదివి చదివి పాఠకులు విసుగెత్తి, చివరకు సామాజిక కథలు చదవకమానరు.

—కదిరి రామకృష్ణారెడ్డి
పులివెందుల

రాలిపడుతూనే వుంది. మొట్టమొదట ఇది మీరిందాక చూసిన దిగుడుబావికి సమీపంలో పడేది. ఆ తర్వాత దిశమార్చుకుని సరిగ్గా ఈ లోయలోపడుతోంది. ప్రకృతికి తన అమూల్య సంపద నిక్షిప్తంగా ఎక్కడ దాచుకోవాలో బాగా తెలుసు. ఈ నక్షత్రధూళికి ఒక అద్భుతమైన ప్రత్యేకత వుంది. అదేమిటో తెలుసా యువరాణీ?"

పింకీ మాట్లాడలేదు. అప్పటికే ఆమె కళ్లను ఆ నక్షత్రధూళి అయస్కాంతంలా ఆకర్షించింది. అంతరిక్షంలోంచి సరిగ్గా ఆ లోయలోకి రాలుతున్న ఆ నక్షత్రధూళి ఆమెను సమ్మోహితం చేసింది.

"ఆ నక్షత్రధూళితోపాటు అంతరిక్షం నుంచి వజ్రాలు కూడా రాలిపడతాయి. ఒకటికాదు రెండుకాదు- వేల సంఖ్యలో రాలిపడతాయి. ఇది ఇటీవలే ఖగోళశాస్త్రజ్ఞులు కనుక్కున్నారు. అయితే ముప్పై ఏళ్లక్రితమే నాకీ ప్రకృతి రహస్యం తెలుసు. ఏళ్ల తరబడి నేనీ నక్షత్రధూళినుంచి ప్రకృతి కానుకగా ఇస్తున్న వజ్రాలు పోగు చేసుకుంటున్నాను. ఈ నక్షత్రధూళి రాలిపడే ప్రదేశంలోకి చేరుకోవడానికి నాకు ఆరేళ్లు పట్టింది. రాతినేలలో ఈ స్థలానికి సొరంగం తవ్వడానికి ఎన్ని పలుగులు విరిగాయో ఎందరు కూలీల ప్రాణాలు పోయాయో లెక్కలేదు. అయితేనేం సాధించాను. ప్రకృతినాకు అందకుండా చేయదల్చుకున్న నక్షత్రధూళిని అందుకోగలిగాను."

పింకీ హృదయం బాధగా మూలిగింది. ఈ వజ్రపాణి ధనపిశాచి. ఈ వజ్రపు తునకల కోసం ఎంతమంది ప్రాణాలు తీసివుంటాడో, ఇంకెంతమంది ప్రాణాలు తీస్తాడో తల్చుకుంటేనే ఆమెకు భయం వేస్తోంది. ఈ ధనపిశాచాన్ని ఎలాగైనా ఆపాలి, ఇతని చేతుల్లో మరిన్ని అమాయక ప్రాణాలు బలికాకుండా

వజ్రసంకల్పం

చూడాలి.

పింకీకి నక్షత్రధూళి గురించి దాంతోపాటు రాలిపడే వజ్రాలగురించీ బాగా తెలుసు. అయినా తన జీవితంలో అలాంటి నక్షత్రధూళి రాలిపడడం కళ్లజూస్తుందని ఆమె కలలోకూడా అనుకోలేదు. ఆమె ఎంతసేపు పైనుంచి కొద్దికొద్దిగా రాలిపడుతున్న నక్షత్రధూళికేసి చూస్తూ వుండిపోయిందో ఆమెకే తెలీదు.

అలా కళ్లప్పగించి పైకి చూస్తూ వుండిపోయిన పింకీ తన నడుముచుట్టూ వజ్రపాణి చేతులు సర్పాల్లా చుట్టుకోవడం మొదట గమనించలేదు. గమనిస్తూనే వులిక్కిపడింది. అప్పటికే వజ్రపాణి ఆమెను రెండు చేతుల్లోనూ బంధించేశాడు. వెచ్చగా వస్తున్న అతని వూపిరి ఆమె మెడమీది చర్మాన్ని కాలుస్తోంది.

పింకీకి వంటినిండా తేళ్లూ జెర్రులూ పాకినట్టనిపించింది. పళ్లు బిగబట్టి అతని చేతులు విడిపించుకోవడానికి ప్రయత్నించింది. సాధ్యపడలేదు.

"ప్లీజ్! ఈ ఏకాంతాన్ని మనం వృథా చేసుకోవద్దు," ఆమె చెవిలో గొణిగాడు వజ్రపాణి.

పింకీకి పరిస్థితి చెయ్యిదాటి పోతోందనిపించింది.

"మిస్టర్ వజ్రపాణీ! వదలండి," ధైర్యం కోల్పోకుండా నిబ్బరంగా అంది.

"ఊహూ! వదలడానిక్కాదు నిన్నిక్కడికి తీసుకొచ్చింది. ఇంతవరకూ ఈ వజ్రపాణికి తప్ప ఈ నక్షత్రధూళి రహస్యం మూడోకంటివాడిక్కూడా తెలీదు. కనీసం నా మనుషులకైనా ఈ సొరంగమార్గం ఇక్కడెందుకుందో తెలీదు. అలాంటిది నిన్నిక్కడికి తీసుకొచ్చానంటే ఎందుకు తీసుకొచ్చి వుంటానో నువ్వేగ్రహించు. నువ్వు వూ అంటే ఆ అంతరిక్షంనుంచి కురుస్తున్న వజ్రాల వానలో నిన్ను తడిపేస్తాను. ఈ వజ్రాలధార పక్కనే నీలాంటి అందగత్తె పొందు ఎంత అద్భుతంగా వుంటుందో తల్చుకుంటేనే నా వళ్లు పులకరిస్తోంది. కాదనవద్దు యువరాణీ!" అన్నాడు వజ్రపాణి.

"మిస్టర్ వజ్రపాణీ! ఏమిటిది? ఇలా మతిపోగొట్టుకోవడం మంచిదికాదు."

వజ్రపాణి వినిపించుకోలేదు.

పింకీ ఇక అతన్నుంచి తప్పించుకోవడానికి తన దగ్గరున్న ఆఖరి అస్త్రం ప్రయోగించింది.

"వదలండి. ఇది చోటుకాదు."

"ఏం, ఎందుక్కాదు?"

"ఇక్కడ నాకు చాలా భయంగా వుంది. వెంటనే నన్నిక్కడ్నించి తీసుకెళ్లిపొండి. దేనికైనా సమయమూ సందర్భమూ వుంటుంది."

వజ్రపాణి ఆమెను వదిలేసి పెగలబడి నవ్వాడు.

"గొప్ప ధైర్యస్తురాలి వనుకున్నాను. సరే, నువ్వు చెప్పినట్టేకానీ! ఈ స్థలంలో వద్దు. నీకోసం నా హవేలీలోని ప్రత్యేకమందిరం ఎదురుచూస్తోంది. అక్కడికే వెళ్దాం."

ప్రస్తుతానికి గండం తప్పినందుకు పింకీ తేలిగ్గా వూపిరి పీల్చుకుంది.

"ముందు ఈ పాతాళలోకం నుంచి బయటపడాలి," అంది భయంనటిస్తూ.

వజ్రపాణి తలవూపి వెనక్కి తిరిగాడు.

"పద."

ఆ సొరంగ మార్గంనుంచి మళ్లీ బయటపడేంత వరకూ ఆమె గుండె గుండెలో లేదు.

(ఇంకా వుంది)

ఇది కూడా సాహిత్యమే!


పాఠకులు 'సెక్స్ కథలు మాత్రమే చదువుతారు' అన్న అభిప్రాయంలో నిజం లేకపోలేదు. నేడు చాలామంది పాఠకులు ముఖ్యంగా యువతరం వారు ఈ సెక్స్ కథల్ని చదవటానికి ఇష్టపడుతున్నారు. కొందరి దృష్టిలో కేవలం ఇది మాత్రమే సాహిత్యం అన్న భావన వుంది.

ఈ సెక్స్ కథల్ని చదివే అలవాటు పాఠకులలో తెచ్చింది పత్రికలే.

పాఠకులకు ఇటువంటి సాహిత్యం అందించిన పత్రికలే 'మంచి సాహిత్యం' పునర్జీవానికి పూనుకోవాలి.

—'గురదత్'
కాకినాడ


పాఠకులు "సెక్సు" కథలు తప్ప యింకేమి చదవరు" అనే ఆరోపణని నేను ఏకీభవించను.



ఆచారాలకు కట్టుబాటు

ఎందుకంటే వేలాది సంవత్సరాలుగా రామాయణ, భారత, భాగవతాలకు, సంప్రదాయాలకు, ఆచారాలకు నియమనిబంధనలకు కట్టుబడి ఉన్న ప్రజల మనస్తత్వాలు తొందరగా "సెక్సు" కథలు చదవడానికి అంగీకరించవు. అయితే యుక్తవయస్సులో ఉన్న కొంతమంది చదివినా ఎక్కువగా ప్రాధాన్యతను ఇవ్వరని, సినిమా కథలకు, పురాణాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందని నా అభిప్రాయం.

—యస్. షేక్‌షావలి
కర్నూలు



చౌకధర

కవిత్వాన్ని అమ్ముతున్న
కొనండయ్యా చౌకధర
కోరినట్టు వ్రాసిస్తా
కొనండయ్యా నా దగ్గర.

భావాలకు సరిపోయే
భాషలందు రచయిస్తా
పల్లె ప్రజలు పాడుకునే
పాటలను వ్రాసిస్తా.

అంత్య ప్రాస కొరకు మీ
చిత చేయవలదండి.
ప్రాస క్రీడలందు నాకు
ప్రావీణ్యము కలదండి.

ఇమిటేషన్ గీతాలను
నిమిషాలలో వ్రాసిస్తా
కాలిగజ్జె సవ్వడితో
పదములను జోడిస్తా.

దృశ్యానికి సరిపోయే
దృష్టిలోనె వ్రాసిస్తా
'చెత్తలాగ' ఉందంటే
కొత్తదొకటి వ్రాసిస్తా.

కాంట్రాక్టులు, అడ్వాన్సులు
కాఫీలు అడగనేను
నా ఖర్చులతో వచ్చి
మీకు వ్రాసియిస్తాను.

పేపరులో మిమ్ములను
పేరు వేయమన నేను
మీరు దిగే ఫోటోలకు
మీ ప్రక్కగ నిలవరాను.

కవిత్వాన్ని వినిపించి
ఖరీదేమి అడగనండి
కాగితాల బరువు తూచి
వలసినంత తీసుకోండి.

కడుపు నింపు కొనుట కొరకు
కవిత్వాన్ని అమ్ముతున్న
ఇంటిముందు నిలుచున్న
కొంటారని నమ్ముతున్న.

వీధిలోన మీ పిలుపుకు
వేచియుందు నెల్లప్పుడు
'అరేయ్ కవీ' అనండి మీరు
మరేం నేను అనుకోను.

— 'పాళీ'
(హైదరాబాదు)

★ ★ ★ ★ ★ ★ ★

పొరపాటు

భర్త : ఏమేవ్! నేనా బజార్లో మాట్లాడుతూ వుంటే రమ్మని సైగచేస్తూ తల వూపుతావెందుకు?

భార్య : (తెల్లబోయి) మీరని అనుకోలేదండి!

—గిరిజకుమార్

★ ★ ★

చిత్రమాయ

పుస్తకంబుజూడ పుట్టుకొచ్చును నిదుర
పిక్చరన్న చాలు పారిపోవు
పాడు పిక్చర్లొచ్చి చదువరుల జెఱచెరా
విశ్వదాభిరామ— వినురవేమా

—పోతరాజు భాస్కరరావు
(పెదపూడి)

★ ★ ★

పొదుపు ఉద్యమం

అక్కరకురాని 'చుట్టను'
గ్రక్కున విడువంగవలదు అది
యెట్లన్నన్
తెప్పలుగ 'అగ్గిపెట్టెలుండ'
చుట్టలు కాల్చంగ నగును వినరాకుమతీ!

—పి. నంద (హైదరాబాదు)

(ఫిబ్రవరి '62 ఆంధ్ర సచిత్ర వారపత్రిక నుంచి)

నిర్వచనాలు

సంతానం: ఆడవాళ్ళ శ్రమ
మగవాళ్ల పరిశ్రమ
ఆఫీసర్: ఇంట్లో మ్యా.... మ్యా...
ఆఫీసులో ఆమ్యామ్యా
డాక్టరు: రోగాలకు దేముడు
రోగులకు యముడు
న్యాయవాది: అన్యాయానికి బంధు
న్యాయానికి రాబందు
వ్యాపారి. లాభమొస్తే 'ల'కారి
నష్టమొస్తే బికారి

—యు. యు. యు, (ఎమ్మిగనూరు)

"శరణం గచ్ఛామి"

ఇల్లాలు

చీరలు శరణం గచ్ఛామి
నగలు శరణం గచ్ఛామి
చాడీలు శరణం గచ్ఛామి

పిల్లాడు

పలక శరణం గచ్ఛామి
అలక శరణం గచ్ఛామి
పిలక శరణం గచ్ఛామి

కన్య

వలపు శరణం గచ్ఛామి
తలపు శరణం గచ్ఛామి
మై మరపు శరణం గచ్ఛామి

నాయకుడు

పెదవులు శరణం గచ్ఛామి
పదవులు శరణం గచ్ఛామి
బిరుదులు శరణం గచ్ఛామి

—కోలపల్లి ప్రియ **(నెల్లూరు)**

పాపం ఆనందరావు

ఎ. నాగలక్ష్మి నరసింహామూర్తి

షికారు ముగించుకుని తిరిగి వస్తున్న ఆనందరావు, రాజారావులకు "ధైర్యలక్ష్మి లాటరీ టిక్కెట్లు" కొనండి, డబ్బు గెలుచుకుని ధైర్యంగా వుండండి! అన్న ధైర్యలక్ష్మి లాటరీ ఏజెంటు మాటలు మైకులోంచి వినిపిస్తున్నాయి.

ఆనందరావు, రాజారావులు ఉపాధ్యాయులు, స్నేహితులు. ఒకరి మాటంటే ఒకరికి గురి, నమ్మకం. వాళ్లిద్దరి మధ్యన దాపరికాలుండవు. ఒకే వీధిలో వుంటున్నారు. నడుస్తున్న ఆనందరావు "ఠక్కున" ఆగిపోయాడు. "ఏంటోయ్! అలా ఆగిపోయావు. పార్కులో ఏమైనా మఱచిపోయావా?" నవ్వుతూ అన్నాడు రాజారావు. "మరచి పోవడం కాదోయ్! మైకులోంచి వస్తున్న ఆ మాటలు విన్నావా?" అన్నాడు ఆనందరావు. "ఆ! విన్నాను లేవోయ్! లాటరీ టిక్కెట్లు కొనమంటున్నారు. మనలాటి వాళ్లకు ఆ లాటరీలు రావోయ్! ఎందుకొచ్చిన గొడవ. అయినా ఒకసారి ఆ అపోహలో పడితే మన జీతమంతా లాటరీ టిక్కెట్లకే తగలేస్తాము పద, పద" అన్నాడు రాజారావు. "అదికాదోయ్! రాజారావు మన అదృష్టం ఎలావుందో ఎవరు చెప్పగలరు. టిక్కెట్టు రెండు రూపాయలే కదా! చెరో రూపాయి ఇచ్చి కొందాం" అని బలవంతాన రాజారావుతో ఒప్పించి ఒక లాటరీ టిక్కెట్టు కొన్నాడు ఆనందరావు. "రాజారావు ఈ టిక్కెట్టు నీ దగ్గరే వుంచు, ఫలితాలు వారం పోయిన తరువాత తెలుస్తాయి" అన్నాడు టిక్కెట్టు అందిస్తూ ఆనందరావు. 'ఈ లాటరీ లంటే



నాకు నమ్మకం లేదని నీకు తెలుసుకదా ఆనందరావు. అయినా నాచేత ఒప్పించి బల వంతాన టిక్కెట్టు కొనిపించావు. ఫలితాలు కూడా నాకు చూడటం రాదు. నాకెందుకు ఆ టిక్కెట్టు నీ దగ్గరే వుంచు,' అన్నాడు రాజారావు ఆనందరావుతో.

వారం రోజులు పోయిన తరువాత పేపర్లో 'ధైర్యలక్ష్మి లాటరీ' 'ఫలితాలు' చూసిన ఆనందరావుకు ఆనందంతో నోట మాట రాలేదు. రాజారావు, తను కలసి కొన్న టిక్కెట్టుకు మొదటి బహుమతిగా 'లక్ష రూపా యిలు' రావటం ఆ ఆనందానికి కారణం. ఆ సంతోషం ఎంతోసేపు నిలవలేదు ఆనందరా వుకు. ఈ విషయంలో రాజారావుకు తాను సగం డబ్బు యివ్వాలి. డబ్బును చూస్తే ఎవరికైనా 'దుర్బుద్ధి' పుడుతుంది అన్న నానుడి ఆనం దరావు విషయంలో నిజమైంది. అతనిలో వున్న 'ఆశ' అనే దుర్బుద్ధి అతని తలకెక్కి మెదడు నుంచి కదలలేదు. వెంటనే ఓ దుష్ట ఆలోచన అతని మెదడులోనికి వచ్చింది. ఆ ప్రకారం చెయ్యాలనుకుని వెంటనే రాజా రావు ఇంటికి బయల్దేరాడు ఆనందరావు. "ఏ వోయ్! ఆనందరావు, రా! రా! ఇంత ఉదయాన్నే వచ్చావ్, ఏమిటి? విశేషం" అంటూ గుమ్మంలోనే స్వాగతం పలికాడు రాజారావు. "ఏం లేదోయ్! ముందర ఆ గదిలోనికి పద నీకో శుభవార్త చెప్పాలి." అంటూ ఓ గదిలోనికి దారి తీసాడు ఆనంద రావు. అతనిని అనుసరించాడు రాజారావు. "రాజారావ్! మనిద్దరం కలసి కొన్న లాటరీ టిక్కెట్టుకు వెయ్యి రూపాయలు బహుమతి వచ్చిందోయ్! ఆ టిక్కెట్టు మార్చాలి. అదో రెండు, మూణ్నెల్లు పట్టవచ్చు. నీకు డబ్బు అవసరం అని మొన్న చెప్పావు కదా, అందు కని నేనెలాగో తంటాలు పడి ఆ టిక్కెట్టు మార్చుకుంటానులే. ఇదిగో నీకు రావల సిన వాటా అయిదు వందలు" అని డబ్బు రాజారావు చేతిలో పెట్టాడు ఆనందరావు. "చాలా సంతోషం ఆనందరావు, సమయా నికి డబ్బు సర్దుబాటు చేసావ్, నీ మేలు మరచిపోను" అన్నాడు రాజారావు. "నాదేం వుందోయ్! రాజారావ్, అంతా 'ధైర్యలక్ష్మి' దయ. మరో విషయం రాజారావు! మనకి లాటరీలో డబ్బు వచ్చిందన్న విషయం ఎవ్వ రికీ తెలియనివ్వకు. టిక్కెట్టు నాదగ్గర వున్నది కదా! నాకేమైనా ప్రమాదము జరుగవచ్చు" అన్నాడు ఆనందరావు. "నాకు తెలీదుటోయ్ ఆనందరావు, నువ్వు ధైర్యంగా వుండు" అన్నాడు రాజారావు. "మరి నేవస్తాను" అని ఇంటికి చేరుకున్నాడు ఆనందరావు.

ఆనందరావుకు ఇప్పుడు ఆనందంగా వుంది. రాజారావుకి అసలు లాటరీ అంటే నమ్మకం లేదు. అలాంటిది లాటరీ రాలే దన్నా నమ్ముతాడు. కానీ తను తెలివిగా వెయ్యి రూపాయలొచ్చాయని అయిదొందలు యిచ్చాడు రాజారావుకు. దానికి రాజారావు చాలా సంతోషించాడు. మిగిలిన సొమ్మంతా తనకే మిగిలిపోయింది అనుకున్నాడు ఉత్సా హంగా ఆనందరావు.

ఆ మర్నాడు కాఫీ తాగుతూ పేపరు చూస్తున్నాడు ఆనందరావు. అప్రయత్నంగా అతని దృష్టి 'సవరణ' అనే చిన్న 'కాలమ్' మీద పడింది. అందులో ఇలా వుంది! "నిన్న జరిగిన ధైర్యలక్ష్మి లాటరీ డ్రాలో మొదటి బహుమతి పొందిన టిక్కెట్టు జె.కె. సిరీస్‌కి బదులు జె.ఎఫ్. అని (గుర్తించవలెను) చదువుకోవలెను" అని వుంది. అది చదివిన ఆనందరావుకు తనను ఓ పెద్ద కొండమీ దనుంచి ఎవరో క్రిందకు త్రోసినట్లు అనిపిం చింది. తన టిక్కెట్టు తెచ్చి పలుసార్లు చూసాడు. తన టిక్కెట్టు నెంబరంతా కరక్టే. కానీ తన టిక్కెట్టు జె.కె. సిరీస్, బహుమతి వచ్చిన టిక్కెట్టు జె.ఎఫ్. సిరీస్‌కు. ఆనం దరావు మెదడు కెక్కిన 'దుర్బుద్ధి' పూర్తిగా క్రిందకు దిగిపోయింది. అప్పుడనుకున్నాడు ఆనందరావు. డబ్బు ఎంత పాపిష్టిది. తనను నమ్మిన తన స్నేహితుడ్ని మోసం చేసి డబ్బంతా కాజేయాలనుకున్నాడు, తిరిగి తానే మోసపోయాననుకున్నాడు 'పాపం ఆనంద రావు'. *

నవ్వుల నదిలో...

డా॥ శాంతికుమార్

(గత సంచిక తరువాయి)

తేరుకుని అంది సరస్వతి "సంసారంలో ఓ సరదా, సంతోషం లేదు. ఈవీణ ఆ పెద్దబాలశిక్ష నా కాలక్షేపం. ఇంత పెద్ద లైబ్రరీ వున్నా, మీలాగా ఇరవై నాలుగు గంటలూ కాకపోయినా, అప్పుడప్పుడన్నా నవలలు చదువుకునేందుకు తీరదుకదా!" అంటూ మోకాళ్ల మధ్య తల పెట్టుకుని నిండా దుఃఖంలో మునిగిపోయింది సరస్వతీదేవి.

అదే అదనుగా తీసుకుని, దేవలోక మహిళా మండలి ఆవశ్యకతని గురించి సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చి, సాంత్వన వచనాలు పలికి ఉపశమింప చేశాను.

"ఇక మేము సెలవు తీసుకుంటామండీ!" అన్నాను నేను.

"అయ్యో! నా గొడవ ఏకరువు పెడుతూ మీకో కప్పు అమృతమైనా ఇవ్వలేకపోయాను" విచారిస్తూ, అంది సరస్వతి.

"ఫరవాలేదు లెండి. మేము రోజూ తీరిక వేళల్లో చేసేపని అమృతంలాంటి కాఫీ తాగుతుండటమేగా! సరస్వతీమాతా! పుష్కలంగా అయిడియాలొచ్చి బోల్డు నవల్లు ఎడా పెడా వ్రాసేలాగా వరం ప్రసాదించు తల్లీ!" ఆశగా అర్థించాను.

"వెర్రిదానా! అయిడియాలు నా దగ్గర పెట్టెలో దాచి పెట్టాననుకున్నావా? గొప్ప అయిడియాలు రావాలంటే సముద్రాల్లో అన్వేషించాలి"

"సముద్రంలో నా?" ఆశ్చర్యపోతూ అన్నాను.

"అవునమ్మా! నువ్వుంటున్న సమాజమనే సముద్రంలో నీ చుట్టూ వ్యాపించివున్న, జన సముద్రంలో అన్వేషించు. మానవ సమాజాన్ని మించిన "అయిడియాల గని" వేరే ఏదీ లేదు. ఎంత పాత్రతో వెళితే అంతే నీరు తెచ్చుకోగలిగినట్టు, నీ సామాజిక స్పృహనిబట్టీ నీ హృదయం స్పందించే స్థాయినిబట్టీ నీ అవగాహనా పటిమనిబట్టి విరివిగా అయిడియాలు దొరుకుతాయి".

సరస్వతి మాటలు నా అజ్ఞానాన్ని పారద్రోలి, మనోనేత్రాన్ని తెరిపించాయి.

"ధన్యవాదాలు సరస్వతిగారూ! ఇకనుంచీ అన్ని రచనలూ మీరు మెచ్చుకునేలా వ్రాస్తాను. నేను వ్రాయబోయే నవలలన్నిటికీ మీచేతే ముందు మాట వ్రాయించుకుంటాను" అన్నాను నూతన ఉత్సాహంతో తలమునకలవుతూ.

* * * * * *

వైకుంఠం వైపు వెళ్లాలని బయలుదేరాం.

ఈ ఇంటర్వ్యూ కూడా అయితే మా నివేదిక తయారు చెయ్యటంతో మా కమిటీ బాధ్యత పూర్తవుతుంది.

ఇప్పటికి ఇంటర్వ్యూ చేసిన ఇద్దరిపట్ల సానుభూతితో హృదయాల సాంద్రత పెరిగింది. మనసుల విశిష్ట గురుత్వం రెట్టింపయింది. అవి రెండూ తేలిక పడేందుకు మంచి సినిమా పాటలు వినిపించమని మిసెస్ రావ్‌ని కోరాను.

టేప్ రికార్డర్ కొత్త తెలుగు సినిమాల్లోని బ్రేక్ డాన్స్ పాటలు వినిపిస్తోంది. చేగోడీలు తింటూ అగమ్యగోచరంగా గాలిలో తేలిపోతున్నాం.

ఎక్కడినించో 'నారాయణ' స్తోత్రం వినిపిస్తోంది. హఠాత్తుగా మేమూ "నారాయణా! నారాయణ" అన్నాం. వెంటనే 'మహతి' ధరించిన నారద మహర్షి ప్రత్యక్షమయ్యాడు.

"భూలోక నారీమణులారా! సశరీరంగా వైకుంఠానికి తరలి వెళ్ళ గలుగుతున్నారంటే... మీరు వరలక్ష్మి కటాక్షం పొందిన పరమ భక్తులై వుంటారు"అంటూ ప్రశంసతో పలకరించాడు.

"వందనాలు మహర్షీ!" అన్నాను వినమ్రంగా. అసలే కలహ భోజనుడు, మాలో మాకు ఏం తగవులు పెడతాడోనని భయపడుతూ, మా కమిటీ సభ్యుల్ని కళ్లతోనే 'జాగ్రత్త' అన్నట్టు హెచ్చరించాను.

'సౌభాగ్యమస్తు! వైకుంఠంలో కార్యమేమిటమ్మా?" కూపీ లాగుతున్న 'రా' ఏజెంట్‌లా అడిగాడు నారద మహర్షి.

చెప్పాను.

కొంచెంసేపు ఆలోచించి, "మీకు లక్ష్మీదేవితో అపాయింట్‌మెంట్ ఏర్పాటు చేసే పూచీ నాది. మరి బదులుగా నాకేమిస్తారు?" అన్నాడు.

"దేవలోకాల్లో కూడా లంచమా?" ఆశ్చర్యపోతూ అంది మిసెస్ శ్రీధర్.

"లంచం కాదు. ప్రతిఫలం" అన్నాడు నారదుడు.

"ఆమె దగ్గర జంతికలు చేగోడీలు వున్నాయి. తీసుకుంటారా?" అంది మిసెస్ రావ్.

"మాకు ఆకలిదప్పు లుండవని తెలియదా తల్లీ! చిరుతిండ్లు మా కెందుకు?"

"మరేం కావాలి స్వామీ?" నాన్చక తేల్చమన్నట్టు అడిగాను.

మిసెస్ రావ్ చేతిలో వున్న టేప్ రికార్డర్ వైపు ఓరగా చూస్తూ" ఆ సంగీతయంత్రం కావాలి!" అన్నాడు.

మిసెస్ రావ్ గుండెల్లో ఊరగాయ జాడీ పేలినట్టు తత్తర పడింది. మూడు వేలు పోసి కొనుక్కున్న స్టీరియో టేప్ రికార్డర్ నారదు డెక్కడ కొట్టేస్తాడోనని గట్టిగా పొదివి పట్టుకుని పమిట కొంగు కప్పేసింది.

"ఇది మీ కెందుకు స్వామీ! ఇక్కడ మీకు స్పేర్స్ సర్వీసింగ్ కూడా అందుబాటులో ఉండవుకదా!" అందామె.

"అమాయకురాలా! నేను త్రిలోక సంచారినని మరిచినట్టున్నావు. అమ్మలూ! ఆ గొడవేదో నేను పడతాను గానీ ఈ నారాయణ నామ జపంతో ఎంతో అవస్థ పడుతున్నాను. ప్లీజ్!" అన్నాడు నారదుడు బొంగురుపోయిన గొంతుని సవరించుకుంటూ.

ఎంత నచ్చచెప్పినా నారదు డంగీకరించలేదు. చివరకు ఒక హారం మిసెస్ రావ్ కిచ్చే ఒప్పందం జరిగింది.

లక్ష్మిదేవితో ఇంటర్వ్యూ పూర్తి కాగానే వస్తువులు మార్చుకునేందుకు అంగీకారం కుదిరింది. నేను మా టేప్ రికార్డర్ తీసుకు రానందు కెంతగానో విచారించాను. అందరం నారదుడి వెంట వెళ్లాం.

వైకుంఠంలో ప్రవేశించగానే "నారాయణ నారాయణ" అన్నాడు నారదుడు.

"ఆయనింట్లో లేరు గానీ ఆపవయ్యా నీ సుత్తి" అంది లక్ష్మీదేవి చిరాగ్గా.

"అపచారం! యిది సుత్తి కాదు తల్లీ! స్తుతి... స్తోత్రం! ఇంతకీ దేవరవారు ఎక్కడికి వేంచేసినట్లో?"

"ఎవరో భక్తుడి ఆర్తనాదం వినిపించి కాపాడటానికి పరుగున వెళ్లారు."

"నారాయణుడు లేనిచోట నేనూ ఉండలేను తల్లీ! నేనూ అక్కడికే వెళుతున్నా" మమ్మల్ని

అక్కడ ఒదిలి మహతి మీటుకుంటూ వెళ్లాడు నారదుడు, ముఖ్యమంత్రి లేనిచోట ఉండలేని ఛీఫ్ సెక్రెటరీలాగా.

"నమస్తే మిసెస్ నారాయణగారూ!" అన్నానే గానీ ఈవిడేం కోప్పడుతుందోనని భయపడుతూనే వున్నాను.

"మీకూ ఇంత చులకనై పోయానన్న మాట?" అంది నిష్ఠూరంగా లక్ష్మీదేవి.

"అంత మాటనకండి. మీరంటే మా కెంత భక్తో! ప్రతి సంవత్సరం మీ వ్రతం క్రమం తప్పక చేస్తుంటాం"

"లేకపోతే ఏమిటమ్మా? నా పేరు పెట్టి పిలిస్తే మీ సొమ్మేం పోతుంది? కొన్నాళ్లకి నా పేరే నేను మర్చిపోయేట్టున్నాను."

"సెయిలింగ్ ఇన్‌ది సేమ్ బోట్!" అరిచింది మిసెస్ రావ్.

"అంటే?" అర్థంకాక అడిగింది.

"మేము మా అసలు పేర్లు ఎప్పుడో మర్చిపోయాం అంటోందిలెండి. మేము మా మహిళా మండలి తరపున మీ కష్టాలు తెలుసుకోటాని కొచ్చాం" అని ప్రశ్నావళి అందించాను.

రెండు మూడు ప్రశ్నలన్నా చదివిందో లేదో! ఆమె కళ్లలో కారుమేఘాలు కమ్ముకున్నాయి మరుక్షణంలో అశ్రుధారలు ప్రశ్నావళి మీదుగా జారి పాలసముద్రంలో కలిశాయి.

"పాలు విరిగిపోతాయేమో?" సందేహంగా అన్నాను.

అంత దుఃఖంలోనూ ఆమె పగలబడి నవ్వింది హిస్టరిక్‌గా. చెప్పొద్దూ! మేం భయాందోళ నాశ్చర్యాల్లో మునిగిపోయాం.

"కంగారు పడకండి. మీ అజ్ఞానానికి నవ్వొస్తోంది. పిచ్చి తల్లులూ! మీ భూలోకంలో ఏ మహాసముద్రంలోనైనా పాలుకాదు, కనీసం మంచినీళ్లున్నాయా?" అంది లక్ష్మి.

అడ్డంగా తలలూపాం.

మరి ఇక్కడ మాత్రం పాలెలా వుంటాయి? ఇవీ ఉప్పునీళ్లే. కాకుంటే కన్నీళ్లు! నావీ, లేదా భర్తల నిరాదరణకు గురౌతున్న దేవతా స్త్రీలవీ!" అందామె విచారవదనంతో.

నిజమేనేమో! భూమిమీద మాత్రం... పురుషులు స్త్రీలనీ, ఉన్నవాళ్లు పేదవాళ్లనీ పెడుతున్న బాధలవలన పొంగిన కన్నీరూ, రోజంతా పని చేస్తున్నా పట్టెడు మెతుకులకి నోచుకోని శ్రామికుల స్వేదమూ... ధరాధిపతులైన నరహంతకులు తమ అధికార సుస్థిరత, వ్యాప్తి కోసం చేస్తున్న మానవ మారణహోమంలో సమిధలైన జనుల రక్తంతో కలిసి సముద్రాలేర్పడ్డాయేమో! అందుకే కాబోలు! కన్నీటిలా, స్వేదంలా, రక్తంలా సముద్రాలూ ఉప్పగా వుంటాయి.

ఆలోచనల్నించీ తేరుకుని ప్రశ్నావళి గుర్తు చేశాను.

"భక్తుల్ని రక్షించటంలో వున్నశ్రద్ధ, ఏకాగ్రత సహధర్మచారిణి కష్టాలు తీర్చటంలో లేదమ్మా మీ నారాయణుడికి! ఓ అచ్చటా, ముచ్చటా లేవు. మీ ఇళ్లలో పటాల్లో చూస్తుంటారు కదా! అలా... ఇరవై నాలుగ్గంటలూ కాళ్లు పట్టటమే నా పని. చేతులెలా కాయలు కాశాయో చూడండి!" అంది లక్ష్మి.

"మరి ఇల్లాలన్నాక ఆ మాత్రం పతిసేవ చేసుకోక తప్పుతుందా?" అంది మిసెస్ రావ్, వాళ్ల అమ్మమ్మా, నాయనమ్మా చెప్పిన పతివ్రతల కథలు గుర్తొచ్చాయేమో!

లక్ష్మీదేవికి ఒళ్లు మండినట్టుంది "నువ్వు నాలాగే వేరే పనిలేకుండా ఒక్క నెలకాళ్లు పట్టిచూడు! అందులో కష్టం ఏమిటో తెలుస్తుంది" అంది.

"నేనెంత ముచ్చటపడినా మావారు నన్నలాంటి పనులు చెయ్యనివ్వరు" తనవారి ప్రత్యేకతని గర్వంగా చెప్పింది మిసెస్ రావ్.

"మరి, మీరు చెయ్యనిపని ఇతర్లు చేస్తుంటే పతిసేవలాగా, పుణ్యకార్యంలాగా వుంటుందా? క్షణం విశ్రాంతి లేకుండా, ఓ ముద్దూ ముచ్చట లేకుండా భర్త ఇంట్లో ఉన్నంత సేపూ కాళ్లు పడుతూ వుండాలంటే ఎవరికైనా చిరాకేస్తుంది. ఆయనింట్లో లేనప్పుడే విశ్రాంతి. ఆ కాసేపూ అలా అటూ ఇటూ పచార్లు చేద్దామన్నా కుదరదు. కదిలితే బుసలుకొడుతూ ఆదిశేషుడి అజమాయిషీ... ఆయన్ని చూడబోతే రకరకాల ఫ్యాన్సీ డ్రెస్‌లతో లోకాలన్నీ తిరిగి, ఇంటికి రాగానే ఒళ్లో కాళ్లు పెట్టి పట్టమనటం! ఈ దాస్యంనించీ విముక్తి లేదు. పోనీ, ఈ సముద్రంలో నన్నా దూకేద్దామంటే... అమృతం సేవించిన వాళ్లం కదా! ఆ అదృష్టం కూడాలేదు" అంది లక్ష్మీదేవి.

"ఆత్మహత్య మహాపాపమైతే అదృష్ట మంటారేమిటీ?"

"ఆత్మహత్య పాపమైతే... బానిసత్వం పుణ్యమా!"

"మా లోకంలో ఇంతగా బానిసత్వం లేదండీ! మా లోక మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. సినిమాలు చూస్తున్నారు, మాకు మహిళా మండలులున్నాయి" అన్నాను మా ప్రత్యేకతని నొక్కి వక్కాణిస్తూ.



"ఓహో! మీరు ఉద్యోగాలు చేస్తున్నారంటేరెట్టింపు జానిసత్వంలో ఉన్నారన్నమాట. మీ మహిళా మండలి చేస్తున్నదేమిటో అప్పుడప్పుడూ మా నారధుడు చెప్తుంటాడులెండి! ఆడ, మగల్లో ఒకరు చాకిరీ చేసేవారుగా, మరొకరు సేవలు చేయించుకునే వారు గా వుండే చోట స్వేచ్ఛ ఎలా వుంటుందో నాకు బాగా తెలుసు. మనుషులంతా ఒకటిగా . స్త్రీ పురుషులు సమాన గౌరవంతో బ్రతికేందుకు ఏం చెయ్యాలో అది చెయ్యండి!సాధించండి" చీవాట్లు వేసింది లక్ష్మీదేవి.

"మా వారుగానీ... ఇంతకు ముందు ఇక్కడికి వచ్చారా?" చిన్న అనుమానం వేసి, నిర్మొహమాటంగా అడిగాను.

"ఒకరొచ్చి చెప్పాలా? అణచివేతలు ఎంత పెరిగితే ఆలోచన అంత పెరుగుతుంది. ఆలోచన పెరుగుతున్నకొద్దీ పరిష్కారం మీద పట్టుదల పెరుగుతుంది. ఆ పట్టుదల పెరిగిననాడు.. పోరాడటమూ తేలికే! గెలుపు సాధించటమూ తేలికే!

"మీరు మీ భర్తలకున్న పరిమిత అభ్యుదయ భావాల వల్ల లభించిన స్వేచ్ఛను ఉబుసుపోక కబుర్లతో, కాలక్షేపాలతో దుర్వినియోగం చేస్తూ... మిగతా స్త్రీలంతా మీలాగానే సౌఖ్యంగా ఉన్నారని భ్రమపడు తున్నారు. ఒక్కసారి అలా... పట్టణాల్లోని మురికి వాడల్లోకి తొంగి చూడండి! కుగ్రామాల్లోకి చూడండి! రోజంతా ఇంటిల్లిపాదీ కష్టపడినా

నవ్వుల నదిలో

కడుపు నిండని ప్రజలున్నారు. వాళ్లలో సగం మంది మీ వంటి స్త్రీలే!"

ఆమెని ఇంటర్వ్యూ చెయ్యటానికి మేమొస్తే, ఆవిడ మాకే సీరియస్‌గా క్లాస్ తీసుకుంటోంది. అయితే, మధ్యలో కల్పించుకునేందుకు ధైర్యం చాలలేదు నాకు.

దీర్ఘంగా నిశ్వసించి మళ్ళీ చెప్పటం ప్రారంభించింది లక్ష్మీదేవి. "నాగరికతకు అనంత దూరంలో, క్రూర మృగాల మధ్య... రెండు కాళ్లపై నడుస్తున్న మృగాల్లా కనీస అవసరాలు తీరని.... ప్రకృతి ఒడిలో బ్రతుకుతూ అక్కడే దిక్కులేని చావు చస్తున్న... "గిరి జను"లనే నిర్లక్ష్యం చెయ్యబడ్డ మనుషు లున్నారు.... వాళ్లల్లోనూ మీ వంటి స్త్రీలు సగం మంది వున్నారు.

"గుప్పెడు మెతుకుల కోసం ఒళ్లమ్ముకుంటున్న స్త్రీ లెందరో ఉన్నారు మీ లోకంలో! వరకట్నపు రక్కసిని సంతృప్తి పరచలేక సీలింగ్ ఫ్యాన్లకు ఉరి పోసుకునీ, చార్మినార్ల మీద నించీ దూకి ఆత్మహత్యలు చేసుకుంటున్న అతివలున్నారు మీ సమాజంలో! కడుపు కింత తిండి పెట్టలేక బిడ్డలకు విషమిచ్చి చంపుతున్న తల్లు లున్నారు మీ సంఘంలో!

"వాళ్లందర్ని గురించి ఆలోచించండి! నిజమైన "స్త్రీ విముక్తి" ముగ్గులతో, గొబ్బెమ్మలతో, పేకాటలతో సాధించడం సాధ్యం కాదని తెలుసుకోండి. ముందు మీ లోకాన్ని బాగు చేసుకుని, తరువాత మా లోకాన్ని సంస్కరించేందుకు రండి! అప్పుడు దేవతా స్త్రీల కష్టాల గురించి కమిషన్‌లు వేసి, నివేదికలు తయారు చెయ్యవచ్చు. యికనైనా ఇంట గెలవకుండానే రచ్చ గెలవాలనుకునే మీ ఆత్మవంచనని విడనాడండి."

లక్ష్మీదేవి వాక్ప్రవాహానికి బొమ్మల్లా బిగుసుకు పోయాం.

"మా లోకం గురించి... మాకు తెలిసిందానికంటే మీకు చాలా ఎక్కువగా తెలుసే!" ఉండబట్టలేక అడిగాను.

"మీ కళ్లకు వేసుకున్న రంగుటద్దాలు తీసేసి లోకాన్ని చూడండి. వాస్తవిక దృష్టికి అన్నీ స్పష్టంగా తెలుస్తాయి"... సౌమ్యంగా హితవు చెప్పింది లక్ష్మీదేవి.

హఠాత్తుగా ఆదిశేషుని పడగల చాటునుండీ నారాయణుడు యివతలి కొచ్చి....

"భేష్! చాలా గొప్ప ఉపన్యాస మిచ్చావు. అవునూ ఇదంతా నీ కెవరు చెప్పారు? నారదుడేనా?" వ్యంగ్యంగా అన్నాడు నారదుడి కోసం చుట్టూ చూస్తూ.

అప్పటికే నారదుడు టేప్ రికార్డర్ సంగతి కూడా మర్చిపోయి, అదృశ్యమైనాడు.

అంతసేపూ 'వీరనారి'లా మాట్లాడిన లక్ష్మీదేవి,



క్రొత్త రకం క్రీడ 'ట్రయాత్లాన్'

బొంబాయిలో యిటీవల ఆసక్తికరమైన క్రీడా పోటీ జరిపారు. ఇది మన దేశంలో గుర్తింపు పొందిన మొట్ట మొదటి పోటీ. ఐరోపా దేశాలలో యిటీవల కాలంలో ఎంతో మంది యువతీ యువకులు పాల్గొంటున్న యీ ఆట పేరు 'ట్రయాత్లాన్'.

ట్రయాత్లాన్ ఎంతో ఆసక్తి కలిగి బల వంతులు, యువతకు ఎక్కువ అవకాశము కలిగించిన 'అడ్వంచరర్' ఆట. మారథాన్ పరుగును మించినది ట్రయాత్లాన్. మూడు రకాల మారథాన్‌ల కలయిక అగుట వలన 'ట్రయాత్లాన్' అని నామకరణం పొందినది. బార్సిలోనా ఒలింపిక్ క్రీడలలో అతి కొద్ది కాలములోనే ప్రదర్శన క్రీడగా ఈ ఆట ప్రాముఖ్యం పొందినది. ఈ పోటీలో మొదటి రెండు మైళ్ళు నీటిలో ఈదాలి. అది సముద్రం కావచ్చు. లేక నది, పెద్ద సరస్సు అయి వుండాలి. రెండవ ప్రయత్నం 75 మైళ్ళు కొండలు, గుట్టలు, రోడ్డులపై సైకిలు త్రొక్కాలి. అంతిమది రన్నింగు మారథాన్. ఇది అంతా ఒక రోజు పోటీ. నీటినుండి బయటకి రాగానే స్విమ్మింగ్ దుస్తులు తమ సైకిళ్ళవైపు పరుగెత్తుచూ విడిచి సైకిలింగ్ దుస్తులు, మాస్ ధరిస్తారు. అలాగే 75 మైళ్ళు సైకిలు త్రొక్కిన తర్వాత విశ్రాంతి వుండదు. వెంటనే పరుగు దుస్తులలో మారి మారథాన్ పరుగులో పాల్గొనాలి. ఎంతో కష్టమైన యీ క్రీడ యిటీవల న్యూజిలాండ్‌లో జరిగిన కామన్వెల్త్ క్రీడోత్సవాలలో అందరి ప్రశంసలు పొందింది.

ఈ క్రీడ విచిత్ర పరిస్థితులలో కనుగొనబడింది. సుమారు పదుకొండు సంవత్సరాల క్రితం 15 మంది యువకుల మధ్య 'బీరు' పోటీ జరిగింది. ఆ పోటీ 'వైకిల్' సముద్ర పాయను ఈది, 'ఒహహ' చుట్టూ సైకిలు త్రొక్కి 'హవలూలూ'లో కొంతదూరం పరుగెత్తాలి. ఇది అంతా ఒకే రోజు ఎటువంటి విరామము లేకుండా ఒకటి తర్వాత మరొకటి జరగాలి. పోటీలో పాల్గొన్న 15 మంది యువకులలో 12 మంది పోటీ చివర వరకు పాల్గొన్నారు. ఈ పోటీ యువతను ఎంతో ఆకర్షించింది. దీనితో వందల నుండి వేల సంఖ్యలో యువత యీ నూతన క్రీడలో పాల్గొంటున్నారు. ఇది ట్రయాత్లాన్ జన్మ కథ. ఎంతో సాహసోపేతమైన యీ క్రీడ నేడు 46 దేశాలలో ఎంతో ఆదరణ పొందినది.

ఇతర క్రీడలవలే యీ క్రీడా పోటీ సమయంలో అభిమానులు పందాలు కట్టుట జరుగును. నేడు అంతర్జాతీయ క్రీడగా 12 సంవత్సరముల కాలములో గుర్తింపు పొందినది. ట్రయాత్లాన్ ఫెడరేషన్ ఇంటర్నేషనల్ అనే ఈ క్రీడ అంతర్జాతీయ సంస్థ ఒలింపిక్ సమాఖ్య సభ్యత్వం కూడా పొందింది. 1989లో చాలా మంది ఈ క్రీడలో పాల్గొన్నారు. లక్ష అమెరికన్ డాలర్లు అగ్రగామి కొక్కరి ఆదాయం అనుట అతిశయోక్తి కాదు.

బొంబాయిలో అందమైన బీచ్ కేంద్ర 'జూహ' వద్ద ఉదయం 8 గంటలగు యీ పోటీ ప్రారంభ మయినది. మనదేశంలో ఈ క్రీడా పోటీ మొట్ట మొదటిసారిగా జరిపిన ఘనత అనీతాసూద్ అనే మహిళకు లభించినది. యువతీ యువకులు ఎంతో ఆసక్తిగా, అనుభవము లేకపోయినా ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. విజేతకు రు. 51,000 బహుమతి ప్రకటించబడినది.

-ముకరం

నారాయణుడి ముందు తప్పు అంగీకరిస్తున్న భంగిమలో తలవంచుకుని నిలబడింది, 'సగటు భూలోక గృహిణి'లా!

నారాయణుడి కోపం.... నేరుగా మాపై పడింది. తీక్షణంగా మా వైపు చూస్తూ.... చక్రాయుధం సంధించబోయాడు. 'చక్రాయుధం' ఎంతగా వెంటాడుతుందో అనేక సినిమాల్లో దృశ్యాలు మనోఫలకం పై మెదిలాయి. దిక్కుతోచక... ఈత రాకపోయినా సముద్రంలో దూకేశాం!

"హెల్ప్! హెల్ప్!" కేకలు వేస్తూ మునిగిపోతున్నాం.

* * * * * * * *

కెవ్వున అరుస్తూ ఉలికి పడి లేచాను.

ఏదో ఆఫీసు పని చూసుకుంటున్న మా వారు కంగారు పడుతూ లేచివచ్చారు.

శ్రీవారందించిన నీళ్ళు తాగి, కల భయం నుండి తెప్పరిల్లాను. కలలో జరిగిన దంతా మా వారికి చెప్పి, "ఛ! పాపిష్టి దాన్ని! దేవతల మీద ఎంత అపచారమైన కలగన్నాను" చెంపలు వేసుకున్నాను.

"ఇంత గొప్ప కలనించీ నువు నేర్చుకుంది... కేవలం చెంపలు వేసుకోవటమేనా?" నవ్వుతూ అన్నారాయన.

"ఇక నుండీ నేనా మహిళా మండలికి వెళ్ళను. ఏముందక్కడ? నిజంగా మహిళల చైతన్యం కోసం ఉపయోగించే కార్యక్రమం మచ్చు కొక్కటైనా జరగదు" అన్నాను ఇన్నాళ్ళూ అజ్ఞానంలో ఉన్నందు కెంతో అవమాన భారంతో తలవంచుకుని.

"చైతన్య వంతమైన కార్యక్రమాలు జరగటం లేదని మానేస్తే... నువ్వొక్క దానివే లాభ పడతావు. మిగతా వాళ్ళంతా ఆ వూబిలోనే కొట్టుకు పోతారు. నీలో వచ్చిన పరిణామం అందరికీ ఉపయోగ పడాలి. అలాగని... దేశంలో ఉన్న మహిళా మండలులన్నీ అలాగే వున్నాయను కోవటం పొరపాటు. ఎన్నెన్నో ఘన విజయాలు సాధించిన మహిళా సంఘాలు అనేకం వున్నాయి. వాటిని గురించి తెలుసుకుని ప్రేరణ పొందు!

"మీ మహిళా మండలిలో వున్న అవలక్షణాలను తొలగించి ఉన్నతా దర్శాల వైపు నడిపించే బాధ్యత తీసుకో. ఒక క్రమంలో మంచి మార్పులు ప్రవేశపెట్టి ప్రస్తుత స్వరూపాన్ని మార్చెయ్!" అన్నారు శ్రీవారు.

"మీరు చెప్పింది నిజమే నండీ" అంగీకరించాను.

"చూశావా! ఎన్ని సంవత్సరాల నుంచో నేను చెప్తున్నా రాని మార్పు.... ఒక్క రాత్రిలో దేవతలు తీసుకొచ్చేశారు" అన్నారు మా వారు.

దేవతల గురించి అలాంటి కల గన్నందుకు మరో సారి చెంపలు వేసుకుని, "మీరు చెప్తున్న విషయాలే నా మనసులో కొంచెం కొంచెంగా చోటు చేసుకున్నందు వల్లే అలాంటి కల వచ్చింది. నాలో మార్పుకు నా ప్రియమైన శ్రీవారే కారణం" అన్నాను మురిసి పోతూ.

మా వారు 'నవ్వుల నదిలో 'లవ్వు'ల పడవాకదిలే' అని నా వైపు కొంటిగా చూస్తూ కూనిరాగం తీస్తున్నారు.

"ఆల్‌రైట్! ఇంకొంచెం వ్రాయాలి. రేపు ఉదయాన్నే డీబ్రోటీ కరోటీ రుచి చూపించవూ! ఇక పడుకో మిసెస్ కుమార్" అన్నారు వ్రాత పని కుపక్రమిస్తూ.

"నా పేరు మిసెస్ కుమార్ కాదు, లక్షణంగా 'రాధ' అని పిలవండి" నవ్వు నణచుకుంటూ సీరియస్‌గా ముఖం పెట్టాను.

"వెరీగుడ్! మార్పు.... ఇంట్లోనే.... ఇప్పుడే మొదలైంది" అంటూ, "దేవతలారా! ఈ మార్పు ఆరంభ శూరత్వం కాకుండా దీవించండి నా శ్రీమతిని!" అని ప్రార్థించుతున్న భంగిమలో స్టైల్ ఇచ్చారు, నవ్వుతూ!

ఆ నవ్వుతో నేనూ శ్రుతి కలిపాను.

అప్పుడే తొలికోడి కూస్తోంది!

(అయిపోయింది)

పాము-పగ

అందరూ ఆయుధాలు పట్టుకున్నారు.

అంతమందిని చూశాక కాస్త ధైర్యం వచ్చింది.

ఇంతమంది గూడి ఆ పాముని చంపలేమా?

భూషణంకి కాస్త వూపిరి వచ్చినట్లయ్యింది.

"సరే! కానియ్యండిరా" అన్నాడు వేరే గత్యంతరం లేక... ధైర్యాన్ని కూడగట్టుకుంటూ.

నాగన్నకి అపచారం చేశానన్న దిగులు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.

పాము అదీ తాచు పగబడితే ఏడేడు సముద్రాలు దాటైనా- ఏడేడు జన్మలెత్తైనా పగ తీర్చుకుంటుంది అంటారు.

ఈ తాచు తనని ఒదుల్తుందా?

భూషణం పాలెగాడి సాయంతో లేచి వచ్చి దూరంగా కాస్త ఎత్తుగ వున్న గట్టు మీద కూర్చున్నాడు.

చుట్టూ దాదాపు రెండు వందల మంది దాకా జనం కూడారు. ఓ పదిమంది పాలెగాళ్ళు గునపాలు పట్టుకుని పుట్టని తవ్వటం మొదలుపెట్టారు.

ఖంగు ఖంగుమన్న శబ్దంతో పుట్ట పెళ్ళలు పెళ్ళలుగ కూలిపోతూంది. ఎత్తుగా హిమశిఖరంలా వున్న పుట్ట చూస్తూ వుండగానే నేల బారుగా సొరంగంలా మారిపోతూంది.

వూపిర్లు బిగపట్టుకుని ఒళ్ళంతా కళ్ళు చేసుకొని అందరూ పాముకోసం చూస్తున్నారు.

ఏ క్షణంలో పాము కనిపించినా దెబ్బ వెయ్యటానికి సిద్ధంగా కర్రలు ఎత్తి పట్టుకున్నారు.

అందరి మొఖాల్లోనూ ఆతృత, భయం, వుత్సుకత తొంగి చూస్తున్నాయి.

పది నిమిషాలు

పావుగంట

అరగంట

గంట...

చూస్తూ వుండగానే గంటలు దొర్లిపోతున్నాయి.

పుట్టంతా నేలమాళిగలోకి సుమారు వంద అడుగులదాకా లోతుగా సొరంగంలా తవ్విపోశారు.

కాని పాము జాడ లేదు.

లోపల పుట్టంతా ఖాళీగా వుంది.

'అరె! ఇంతలో నే పాము ఎక్కడికి పోయినట్టు?'

అది పారిపోవటానికి కూడా ఎటూ దారి లేదే?

అదేమన్నా దేవతా సర్పమేమో!

ఇట్టే మాయం అయిపోయింది.

అసలు పాములే దేవలోకానికి చెందినవని, అవి నరుడి కంట పడటానికి ఇష్టపడవని అంటారుకదా? చుట్టూ మూగిన జనం అంతా తలో రకంగా వ్యాఖ్యానిస్తున్నారు.

అంతా మాయలా వుంది.

జెర్రిగొడ్డులా రెండు బారలపైగా పొడవుతో, లావుగా, దోసెడు పడగతో నల్లగా నిగనిగలాడిపోతున్న ఆ తాచు ఇంతలో నే ఎటుపోయింది?

చిత్రంగా వుందే?

పాము కనిపించటం, దాని పడగమీద నెత్తుటి చారికలు... కోపంతో అది భూషణాన్ని చూసి వూత్కారం చెయ్యటం భ్రమేమో? అనిపించసాగింది.

కాని భ్రమ కాదు. నిజమే. అన్నట్టు పుట్టలో నెత్తుటి చారికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

కాని పాము మాత్రం కనిపించటం లేదు.

గంటలు, గంటలు పుట్ట తవ్వి కూలీలు అలిసిపొయ్యారు. ఇంక తవ్వటం కూడా వృధా.

పుట్టంతా తవ్వి పోశారు.

నేలమాళిగలోని కలుగుల్ని కూడా లోతుగా పెళ్ళగించారు.

అది ఏకంతలోంచి ఎటు పోయిందో.

పాము జాడ మాత్రం లేదు.

కాని పాము వునికి మాత్రం నిజమని స్పష్టం చేస్తూ నెత్తుటితో తడిసిన పుట్ట మన్ను మాత్రం ప్రబల సాక్ష్యంగా నిలిచింది.

పుట్ట తవ్వుతున్నంతసేపు వూపిర్లు బిగపట్టి "ఏదో జరుగుతుంది" అన్నట్టు వుత్సుకతతో చూస్తున్న జనం కళ్ళల్లో నిరాశ చోటు చేసుకుంది.

పాముని చంపుదామన్న ఆవేశంపోయి, పగబట్టిన తాచు తప్పించుకుందన్న ఆవేదన, భయం అందరి గుండెల్ని గుబులు పుట్టించాయి.

చూస్తూ వుండగానే పొద్దు వాటారి పోయింది

సాయంత్రం అయ్యింది.

క్రమంగాసంజె వెలుగు అంతరించి కను చీకట్లు ముసురుకో సాగాయ్.

ఇంతకుముందు ఎత్తుగా శిఖరంలావున్న పుట్టంతా అప్పుడు గొయ్యిలా చిన్న సైజు బావిలా లోతుగా తయారయ్యింది. ఇంకో పది బారలు లోతుకి తవ్వితే నీళ్ళు పడినా పడతాయి.

అయితే అంత కష్టపడ్డా ఫలితం దక్కలేదు.

ఇంక చేసేదిలేక కూలీలు గునపాలు, కర్రలు పక్కన పారేసి పంట కాల్వలో దిగి కాళ్ళు చేతులు శుభ్రంగా కడుక్కుని చల్లని నీళ్ళు తాగి సేద తీరుతూ కాల్వ గట్టున చతికల పడ్డారు.

భూషణం పరిస్థితి సరేసరి.

పది లంఖణాలు చేసిన వాడిలా ఖాయిలా పడిపొయ్యాడు.

నింగిలోని చంద్రవంక కాల్వనీళ్ళలో ప్రతిఫలిస్తూంది. చూస్తూ వుండగానే చిక్కగా చీకట్లు అల్లుకోసాగాయి.

పైర్లు మీదుగా చల్లగాలి తిరిగింది.

ఈశాన్య దిశగా వున్న మొగలి పుంతల్లోంచి మత్తుగా మొగలిపొత్తుల సువాసన ఆ పరిసరాలంతా ఘుమాయించసాగింది.

"దొరా! ఇంగ మీరు లెగుండ్రి. సీకట్ల ఈడ వుండటం మంచిదికాదు మొగలి పొదల్లోంచి వాసన మత్తుగ ఎట్ల వీస్తోంది సూస్తుంటిరిగా... ఆ సువాసనకి కలుగుల్లోంచి నాగజాతి అంతా భూమ్మీదకొస్తుంది. ముందు ఈడ్నుంచి బయలుదేరుండ్రి..." అంటు హెచ్చరించి భుజం మీది తుండు దులిపి తలపాగా చుట్టి భూషణంకి చెయ్యి అందించాడు.

నడకరాని పసివాడు తల్లిని దొరకపుచ్చుకున్నట్టు భూషణం పాలెగాడి చేతిని అందుకున్నాడు.

అంతా గుంపుగా దారి చూసుకుంటూ, మధ్య మధ్య "టక్‌టక్" మని కర్రతో బాటకి అటు ఇటు అదిలిస్తూ గృహోన్ముఖులయ్యారు.

అప్పటికైతే ప్రాణగండం తప్పింది.

కాని పగపట్టిన ఆ పామునుంచి తప్పించుకొనేదెలా?

ఏ మూలో నక్కి ఏ చీకటి వేళో అది తనని కాటు వెయ్యకుండా వుంటుందా?

భూషణం వెన్నులో భయం జరజరా పాకింది.

(ఇంకా వుంది)

మీ జి. కె. జవాబులు

(1) పండిట్ రవిశంకర్ శుక్లా మరియు శ్యామచరణ్ శుక్లా (మధ్యప్రదేశ్‌కి)
(2) ఈ గౌరవం మొదటిసారి రవీంద్రనాధ ఠాగోర్‌కు ఆఖరుసారి 1989 లో 'నిరాద్ సి. చౌదరి'కి లభించింది.
(3) మార్గరెట్ మిట్‌చెల్
(4) భారత దేశంలోని ఏకైక మెట్రో కలకత్తా మెట్రో విభాగం.
(5) యుగోస్లావియాకి చెందిన డా. జానెజ్ డ్రోన్వెసెక్.
(6) పండిట్ రవిశంకర్, గోవింద నిహలానీ.
(7) భారతదేశంలోని హిమాచల్ ప్రదేశ్‌లో.
(8) ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి.
(9) అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, జపాన్, కెనడా.
(10) జమ్మూ-కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్.

అరాయించుకోగలరు?"

"25 చుక్కలు."

"విషం రుచి ఎలా వుంటుంది?"

"చాలా చేదుగా... భరించలేనంత కటిక చేదుగా వగటుగా వుంటుంది".

"పాము రుచి ఎలా వుంటుంది?"

"అసహ్యంగా.... యాసిడ్ రుచి కలిగి వుంటుంది"

"విషం తిన్నప్పుడు, వగర నములుతున్నప్పుడు మా శరీరంలో పెద్ద జర్క్ కనిపిస్తుంది. తల గట్టిగా విదిలిస్తారు. "హుష్" అని గట్టిగా కేక పెడతారు కదా? ఎందుకు?"

మళ్ళీ నిర్మలంగా చాలా చక్కగా అహ్లాదంగా నవ్వాడు.

"ఏం లేదు. పూరికే ఆ కటిక చేదుని భరించటం కోసం పాము చర్మం చాలా దళసరిగా స్ట్రాంగ్‌గా వుంటుంది. ఒక పట్టాన నా పళ్ళకి తెగదు. అందుకని శక్తి, వుత్సాహం పుంజుకోవటం కోసం అలా "హుష్" అంటాను అన్నాడు" మళ్ళీ నవ్వుతూ.

విషం చుక్క నాలిక మీద పడినప్పుడు కరెంటు షాక్ ఇచ్చినట్టు అనిపిస్తుందిట.

"మీ జీవితాశయం ఏమిటి?"

"గిన్నిస్ బుక్‌లోకి ఎక్కి వరల్డ్ రికార్డు స్థాపించటం. ఇంటర్ నేషనల్‌గా గుర్తింపు పొందటం"

"ఇంతకుముందు గిన్నిస్ రికార్డ్ ఎంత? ఎవరు చేశారు?"

"పార్థసారథి (తమిళనాడు) 500 విషసర్పాల మధ్య 45 రోజులు వున్నాడు."

కాని ఆ రికార్డుని మిస్టర్ చౌదరి ఎప్పుడో బ్రేక్ చేశాడు. (తెనాలిలో 500 పాముల మధ్య 50 రోజులు వున్నాడు.)

"ఇకపై మీ ప్రోగ్రాం ఏమిటి?"

"స్నేక్ పార్క్ పెట్టటం. రెండు వేల విష పాముల మధ్య 500 రోజులు కాబిన్‌లో వుండటం."

మిస్టర్ చౌదరి చేసే సాహసవంతమైన ఈ వరల్డ్ రికార్డుని ఎవ్వరూ ఇకపై బ్రేక్ చెయ్యకుండా... తను రికార్డు స్థాపించి గిన్నిస్ ఎక్కాలని మిస్టర్ చౌదరి కోరిక!

ఈ రెండు విషయాల గురించి గవర్నమెంటుకి అప్లికేషన్ పెట్టుకున్నాడు. కాని ఇంత వరకు ఎటువంటి రిప్లై (గవర్నమెంటు నుంచి) రాలేదు. (అవును మరి మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు కదా? రాదు) మిస్టర్ చౌదరిది పాములు తినటం, షోలు ఇవ్వటం వృత్తి కాదు హాబీ.

అతడు మంచి స్టోన్సు, వజ్రాల వ్యాపారి. బీరువాతీసి... చిన్న గుడ్డ సంచిలోంచి వజ్రాలు చూపించాడు. లైటు వెలుతుర్లో చూడమన్నాడు... అంతేకాదు వెహికల్స్ కూడా మారుబేరం చేస్తూ వుంటాడు. పది ఎకరాల భూస్వామి. పత్తి, మిర్చి, పుగాకు అతడి పొలంలో పండుతుంది. బాగా ధనవంతుడు అనే చెప్పవచ్చు.

"బ్లడ్ టెస్ట్ చేయించారా?" అన్నాను.

"చేయించాను. కాని బ్లడ్ పర్సంటేజి తక్కువ. పాయిజన్ పర్సంటేజి ఎక్కువగా వుంది. మళ్ళీ మొన్న (నెలనెలా టెస్టుకి) వెళ్ళాను. డాక్టర్ అలీమ్ (అతని బెస్ట్ ఫ్రెండ్. నేను నాగభైరవతో మాట్లాడుతున్న సమయంలో నే అక్కడికి వచ్చి మిత్రుడికి షేక్‌హ్యాండ్ ఇచ్చి ప్రేమగా భుజం మీద చెయ్యివేసి కూర్చున్నారు) టెస్టుకి బ్లడ్ దొరకడం కష్టం అని. అయినా ట్రై చేస్తానని చెప్పారు.

నాగభైరవ మామూలుగా మనం అందరం తినే శాఖాహార, మాంసాహార భోజనమే తింటాడు. (నాతో మాట్లాడుతున్నంత సేపూ సిగరెట్ వెంట సిగరెట్ వెలిగిస్తూనే వున్నాడు. చైన్ స్మోకర్)

అతడి శరీరం అంతా విషం నిండిపోయినా నాగభైరవ డైజెస్టిక్ సిస్టమ్ చక్కగా పని చేస్తుంది. ఇది ఎలా సాధ్యం?

అంటే శరీరంలో బ్లడ్‌కి బదులు పాయిజన్ నిండి వున్న మనిషి బ్రతగ్గలడా? కొంచెం కారం ఎక్కువతింటే మన బాడీ చిల్లులు పడిపోయి అల్సరు వస్తుంది కదా? మరి నాగభైరవ సంగతి ఏమిటి? అని నేను డా. అలీమ్‌ని అడిగినప్పుడు-

"బికాజ్ ది హెర్బల్స్ ఆర్ వెరీ పవర్‌ఫుల్ ద్యాన్ దిస్ స్నేక్స్ పాయిజన్ దట్స్ వై హి ఈజ్ వెరీ హెల్తీ అండ్ వెల్తీ ఆల్సో వెరీ యాక్టివ్..." అంటూ నాగభైరవ 2 సంవత్సరాలు అడవుల్లో వుండి తిన్న ఔషధాల గురించి, వాటి ప్రభావం వల్లే విషంతిన్నా మనందరికంటే చాలా చురుగ్గా, ఆరోగ్యంగా వున్నారని, ఇప్పట్లో అతడు మృత్యువు భయపడాల్సింది ఏది లేదని (శరీరం అంతా విషం నిండినా) డా. అలీమ్ వివరించారు.

అంతేకాక అతడి బ్లడ్ టెస్ట్ చేసినప్పుడు "ఈ బ్లడ్ ఒక మనిషి శరీరంలోంచి స్వయంగా నేను తీశాను గనుక ఇది ఒక మనిషి రక్తం అని



స్నేక్ ఈట్ పై ఎనర్జీ అంటున్న చౌదరి.

నమ్ముతున్నాను. వేరే ఎవరైనా ఈ బ్లడ్‌ని టెస్టింగ్‌కి నా దగ్గరకి తీసుకువస్తే, ఇది జంతువు రక్తం అని వాదించి వుండే వాడిని (రిపోర్టు వ్రాసివుండే వాడిని) అని కూడా అభిప్రాయం చెప్పారు డా. అలీమ్.

(ఇంకా వుంది)

నాగుపాము బొమ్మ వున్న టీషర్టు ధరించి వున్నవారు శ్రీ నాగభైరవ చౌదరి. మరొక ఎర్ర చొక్కా ధరించిన వ్యక్తి డా. ఎమ్. ఎ. అలీమ్.



ఈవారం లో మీ యోగం

4-5-1990 శుక్రవారం మొదలు 10-5-1990 గురువారం వరకు

మేషం: ముద్రాపకులకు, పత్రికారంగాన శ్రమించు వారికి నూతన మార్పురావచ్చు. అది శుభదాయకమేగాని బాధాకరంగాదు. కళారంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. మిత్ర సహాయమున్నది. స్త్రీలకు: వస్తు సేకరణ, యత్నకార్యసిద్ధి.

వృషభం: వ్యవహారానుకూలత, సుఖశాంతులు, రాజకీయరంగానుకూలత, శుభవర్తమానం, సాధుసజ్జన సాంగత్యం. వస్తు సేకరణ, యిత్యాది శుభములు చేకూరును. ధనలోపంరాదు, అంటే రావలసిన డబ్బు అయినా వారాంతానికి అందుట నిశ్చయం. స్త్రీలకు: సర్వవిధాలా మేలే.

మిధునం: రాజకీయరంగాన మీ ప్రతిభ రాణింపనున్నది. అతి త్వరగా కానున్నవనుకొన్న కార్యాలకు జాప్యం కనిపిస్తుంది. రాజకీయంగా జరుగవలసిన పనులు ఏదో విధంగా నెరవేరనున్నవి. చలనచిత్రాన శ్రమించు సామాన్యులకు మంచి కాలము. స్త్రీలకు: ఆదాయ పెంపు, ఆరోగ్యవృద్ధి.

కర్కాటకం: వారమంతా శుభం వ్యయం చెప్పక తప్పదు. బలవంతంగా ఒకానొక వ్యవహారం, కుటుంబ సంబంధంగా బాధాకరం కావచ్చు, శాంతంగా సర్దుబాటు చేసుకోండి. 'రాశి' స్థితుడైన కేతు గ్రహం అనవసర పేచీలలో దించుతాడు, గమనించి మెలగండి. స్త్రీలకు: బంధు సమాగమం. శుభ కార్యాలోచనలు, వృత్తియందు పెంపు, చలన చిత్ర రంగాన అవకాశాలు కొందరకు.

సింహం: ఏ వారానికి ఆ వారం ఇలాగే ఉన్నదనుకోవద్దు. ఆరింట శని, రాహువులున్నారు. స్వస్థానాన స్థితి శని గ్రహానికి. లాభసాటి బేరాలుంటాయి. ఆదాయం వృద్ధి చెందుతుంది. కళారంగానుకూలత యున్నది. మిత్రానుకూలత. స్త్రీలకు: సుఖశాంతులు, వృత్తి వికాసం.

కన్య: వృత్తి వికాసానికిగాని, ఉద్యోగరీత్యా అభివృద్ధికిగాని వారిని వీరిని చూచి ప్రయోజనం లేదు. అనవసర ప్రాకులాట అంతకన్నా తగదు. గ్రహానుకూల్యతకై ప్రాకులాడాలిగాని, మానవుల వెంటతిరిగి లాభం లేదు. స్త్రీలకు: ప్రభుత్వ రంగాన తిరుగాడు వారికి మేలు, గాయకులకు పంపిణీదారులకు అనుకూల సమయం.

తుల: 'చతుర్ధ' శనిస్థితి మీ ఆరోగ్యాన్ని పట్టిచూడవచ్చు. ఆనందానికి, సుఖశాంతులకు అడ్డురావచ్చు. రావలసిన పైకం సమయానికి అందకపోవచ్చు.. ఎంత జాగ్రత్తగా ఉంటే అంతమేలు. శుభదాయకం వార ఉత్తరార్ధం. స్త్రీలకు: వృత్తి పెంపు, ఆరోగ్యవృద్ధి.

వృశ్చికం: తృతీయ 'శని' స్థితి, రాహు యుతి, లాభప్రదం. పూజ్యుల పరిచయం, యత్నకార్యసిద్ధి, కళాసాహితీరంగాన ప్రసిద్ధుల పరిచయం, చలనచిత్రరంగాన అనుకూలత చెప్పదగిన అంశం. ప్రజారంగాన అభివృద్ధి. స్త్రీలకు: కళారంగాభివృద్ధి, వస్తు సేకరణ, చిత్రరంగాన సదవకాశాలు, గ్రహించాలి.

ధనుస్సు: 'శని' గ్రహం యిబ్బందిలో దించక పైదొలగినాడు. ఇతరుల నడిగి డబ్బు సేకరించుటకు బదులు, మీకు రావలసిన పైకానికై ప్రాకులాడండి. చేతికి అందుతుంది. ఆరోగ్యరీత్యా శ్రద్ధ వహించక తప్పదు. వృత్తిలో అయోమయమయిన పరిస్థితిరాకుండా చూచుకోండి. స్త్రీలకు: నూతన మిత్రసహాయం, గృహానందం.

మకరం: వారమంతా పాత్రికేయులకు, పంపిణీదారులకు, చలనచిత్రరంగాన, 'దూరదర్శని' లందు శ్రమించువారికి అనుకూలం. వారారంభం సర్వవిధాలా శుభదాయకం. పరులచేజిక్కిన పైకం అందవచ్చు. వృత్తియందు పెంపునకు ఎలాంటి లోపం లేదు. స్త్రీలకు: వారమంతా యోగాభివృద్ధి.

కుంభం: 'వ్యయశని' రాహు గ్రహం కూడా వ్యయరాశియందే. చిరకాలంగా వేధించే ఒకానొక కుటుంబ వ్యవహారం బాధాకరమవుతుంది. రాజకీయంగా ఏదో ప్రసిద్ధి చేకూరనున్నది. శుభదాయక వారంగానే గ్రహించాలి. స్త్రీలకు: నూతన గృహ నిర్మాణానికో, గృహం వదలి వేరే చోట చేరుటకో ఆస్కారం.

మీనం: 'శని, రాహు, గురు' గ్రహాలు మేలు చేయనున్నారు. చలనచిత్రరంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. రాజకీయ రంగాన ప్రసిద్ధి. సభాగౌరవం, యత్నకార్యసిద్ధి, సుఖశాంతులు, గృహనిర్మాణ యత్నం, యిత్యాది సుఖదాయకమైన, శుభదాయకమైన వ్యవహారాలకు అనుకూల సమయంగా గ్రహించండి. స్త్రీలకు: ధనలోపం లేదు, వృత్తి లోపం రాదు, ఆరోగ్యవృద్ధికి అనుకూలమే, గ్రహించాలి.

-విద్వాన్ కోటసత్యరంగయ్య శాస్త్రి

వ్రజభూమి అంటే ఏమిటి?



అనేక ఆలయాలు, ఆరాధనా స్థలాలతో హిందూ యాత్రికులకు మనోల్లాసం కలుగిస్తుంది 'వ్రజభూమి'.

గోపికాలోలుడు, నల్లనయ్య, వెన్నదొంగ, నీలమేఘశ్యాముడు అయిన శ్రీకృష్ణుని లీలలు ఈ వ్రజ భూమిలో మనకు ప్రస్ఫష్టమవుతాయి. అనేక సంవత్సరాలుగా ఈ వ్రజభూమి హిందువులకు ముఖ్యంగా వైష్ణవులకు యాత్రాస్థలంగా కొనసాగుతోంది. వ్రజభూమిలో చూడదగిన స్థలాల్లో మధుర, బృందావన్, గోకుల్, మహావన్, బలదేవ్, గోవర్ధన్, నందవన్, బర్సానాలు వున్నాయి.

కృష్ణుడి పుణ్య స్థలమైన మధుర హిందువుల మధ్య పవిత్రతను చాటుతూ ప్రాచీన పట్టణంగా ప్రసిద్ధిపొందింది. శతాబ్దాల నుంచి హిందువులు, బౌద్ధమతస్థులు, జైన మతస్థులను ఈ పట్టణం ఆకర్షించటమే కాకుండా యితర దేశాల యాత్రికులు కూడా యిక్కడకు వచ్చేట్లు చేస్తోంది.

బ్రాజ్ (క్రీ.పూ. 600 శతాబ్దం)కు రాజధానిగా తొలుత వుండిన ఈ మధుర ఆగ్రాకు 56 కిలో మీటర్ల దూరంలో వున్న యమునా నది పశ్చిమ గట్టున వుంది.

సంవత్సరమంతా యిక్కడ అనేక పండుగలు జరుపబడుతుంటాయి. ఎంతో ఉత్సాహభరితంగా 'రాసలీల' జానపద నృత్యం ప్రదర్శింపబడుతుంది.

శ్రీ కృష్ణ జన్మభూమి, జమామసీద్, విశ్రామ్‌ఘాట్, ద్వారకాధీష్ ఆలయం, గీతా మందిర్ పురావస్తు ప్రదర్శనశాల మధురలో చూడదగిన స్థలాలు.

ఫిబ్రవరిలో హోలీ, జులైలో హరియాలీ తీజ్, ఆగస్టులో జన్మాష్టమి, సెప్టెంబర్/అక్టోబర్‌లో అవునకుట్ పండుగలు చేస్తారు.

మధురకు 15 కిలో మీటర్ల దూరంలో వున్న బృందావన్‌లో నాలుగువేల దేవాలయాలు, లెక్కలేనన్ని ఘాట్లు వున్నాయి.

బంగాజి ఆలయం

బృందావన్‌లోని ఈ ఆలయాన్ని సేఠ్ గోవింద్‌దాస్ రాధాకృష్ణ 1851లో రు. 4.5 మిలియన్‌ల వ్యయంతో నిర్మించాడు. దక్షిణ భారత కళానైపుణ్యంతో ఈ ఆలయం నిర్మింపబడిందట. ఈ ఆలయపు గోడలు 773 అడుగుల ఎత్తు వుంటాయి. చుట్టూ చెరువు, తోట వున్నాయి. కాగా బంగారు రేకుతో తయారు చేయబడిన 50 అడుగుల ఎత్తైన ధ్వజస్తంభం ఆలయముందు భాగంలో ప్రతిష్ఠింపబడింది.

కృష్ణా, రాధికలు ఆటలాడుకున్న స్థలమే నిధివన్.

గోకుల్

క్రూరుడైన కంసుడు దగ్గరి నుంచి నందుడు కృష్ణుడ్ని తీసుకువచ్చిన ప్రాంతమే గోకుల్. జన్మాష్టమి రోజున యాత్రికులు యిక్కడకు తండోపతండాలుగా విచ్చేస్తారట.

సన్యాసి అయిన వల్లభాచార్య చాలా సంవత్సరాలు ఈ గోకుల్‌లోనే నివసించారని అక్కడి వారు చెప్తుంటారు. ఇక్కడి ఆలయాల్లో గోకుల్ నాథ్‌జీ ఆలయం కూడా ముఖ్యమైనదే.

గోకుల్ గావ్ లో యాత్రికులు వుండేందుకు వీలుగా 10 గదుల బంగళా వుంది. చాలా స్వల్పరేట్లకే సౌకర్యంగా యాత్రికులు ఈ బంగళాలో బస చేయవచ్చు.

మహావన్

యమున ఎడమ గట్టుకు ఆనుకొని మధురకు 18 కిలో మీటర్ల దూరంలో ఈ మహావన్ వున్నది. కృష్ణుడి బాల్యం యిక్కడ గడిపినట్లు చెప్పబడుతోంది. మధురనాథ్‌జీ, అస్సిఖంభ ఆలయాలు యిక్కడి ఆలయాల్లో ముఖ్యమైనవి. సమకాలీన బౌద్ధ కళా సంపదను ప్రతిబింబించే విధంగా 80 స్తంభాలతో ఈ అస్సిఖంభ ఆలయం నిర్మితమైంది.

బలదేవ్

కృష్ణుడు సోదరుడు బలరాముడి పేరుతో తులతూగుతున్న ఈ గ్రామం మధురకు 20 కిలో మీటర్ల దూరంలో వుంది. బలదేవుడి పేరుతో ఈ పట్టణ నడిబొడ్డున ఒక ఆలయం విలసిల్లుతోంది. సంవత్సరానికి యిక్కడ జరిగే రెండు మేళాలకు వేలాది మంది భక్తులు హాజరవుతుటారు.

గోవర్ధన్

ఈ ప్రాంతం మధురకు 26 కిలో మీటర్ల దూరంలో వుంది. వరుణదేవుడి ఆగ్రహానికి తట్టుకోలేక తల్లడిల్లుతున్న బ్రాజ్ ప్రజలను కాపాడేందుకు తన చిటికెన వ్రేలుపై 7 రోజులపాటు గోవర్ధన పర్వతాన్ని వుంచాడు. ఈ ప్రాంతంలోనే 1520 శతాబ్దంలో వల్లభాచార్య ఒక ఆలయాన్ని నిర్మించాడు. మన్సీగంగగా పిలువబడే ఒక పెద్ద చెరువును అక్బర్ పాదుషా కాలంలో రాజామాన్‌సింగ్ అనే ఆయన పునర్నిర్మించినట్లు పేర్కొనబడుతోంది.

బర్సానా

బర్సానా కృష్ణుడ్ని ఆరాధించే రాధ జన్మస్థలమట. దీన్ని తొలుత బహ్మసరిన్‌గా పిలిచేవారు. ఈ ప్రాంతం గోవర్ధన్‌కు 21 కిలో మీటర్ల దూరంలో వుంది. ఇక్కడ కూడా అనేక ఆలయాలు యాత్రికులకు దర్శనమిస్తాయి.

ఇంత ప్రాముఖ్యత గాంచిన, కృష్ణలీలలను ఒక్కసారి స్ఫురణకు తెచ్చే ఈ 'వ్రజభూమి'ని ఎల్లరూ చూసితరించవలసిందే!

Editorial Adviser: ***S. RADHAKRISHNA*****, Editor:** ***VEERAJI*****,**
Printed and Published by ***S. NAGESWARARAO*** **for Nageswara Rao Estates Ltd.,**
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003.
Phones: Editorial: 75667, Business: 61247, 61248.



64187

సినిమా

షూటింగ్ గ...

చాలాకాలం క్రితం ఒక హిందీ చిత్రం షూటింగ్ జరుగుతోంది. జనం తండోపతండాలుగా వచ్చి చాలా గడబిడ చేస్తున్నారు. ఆర్టిస్టుల మీద కూడా పడిపోయి కల్పిస్తున్నారు. వారిని కంట్రోల్ చేయడం కష్టమైంది. హాస్యనటుడు డేవిడ్ గురించి యువతరానికి అంతగా తెలియక పోవచ్చు. క్యారెక్టర్ యాక్టర్‌గా బహుమతు లందుకు అద్దంలా మెరిసే అతని బట్టబుర్రపై ... చెయ్యి దబేల్ మని పడింది. అసలే చిరాకు సమయంలో ఈ సంఘటన బాధ కల్గించింది.

"వచ్చి నా నెత్తి మీద కూర్చుం... మాతండయ్యా" అన్నారు డేవిడ్ కోపంగా.

"అయ్యా! మీ నెత్తి మీద కూర్చుంటే క్రిం పడిపోమా" అన్నాడు జనంలో ఓ ప్రబు... డేవిడ్ అవాక్కయి పోయాడు.

సినిమా వాళ్ళు, ప్రజలు గొల్లు మని నవ్వా...

—సేకరణ ...

మూడుముచ్చట్లు - సోనం

1. వివాహానికి పూర్వం సెక్స్ సంబంధాల గురించి మీ అభిప్రాయం ఏమిటి? మతానికి సెక్స్‌తో సంబంధం ఉందని అభిప్రాయపడుతున్నారా?

* మతంతో సెక్స్‌కి సంబంధం లేదు. వివాహం కూడా సెక్స్‌తో ముడిపడవలసిన అవసరం లేదు. సెక్స్ అనేది స్త్రీ పురుషుల మధ్య ఉండే వ్యక్తిగత విషయం. నావి స్వేచ్ఛా భావాలు. అయినా, అలా సెక్స్ సంబంధాలు పెట్టుకోవటం వల్ల నేను నిరసన చూపించకుండా ఉండలేను. ఈ విషయంలో మాత్రం నావి సనాతన భావాలనే చెప్పాలి.

2. స్త్రీ మొదటి ప్రియుడితో తెగతెంపులు చేసుకున్న తరుణంలో, రెండో ప్రియుడితో మొదటి ప్రియుడి గురించి అన్ని సంగతులూ పూర్తిగా చెప్పాలా?

* అవును. తప్పక చెప్పాలి. నమ్మకం అన్నిటి కంటె గొప్పది. గత జలక్రీడలు నెమ్మది నెమ్మదిగా కొత్త ప్రియుడితో చెప్పటం ద్వారా, స్త్రీ కొత్త ప్రియుడి నమ్మకం చూరగొం టుంది. ఆమెకే ఎక్కువ లాభం.

3. తమ పనుల్ని చేసుకోవటానికి అప్పుడప్పుడు స్త్రీ సెక్స్‌ని ఆశ్రయించవలసివస్తుంది. మీరేమంటారు?

* అలా పనుల్ని చేసుకోవటానికి అన్నీ వదులుకునే ఆడ పిల్లలంటే నాకు గౌరవ భావం లేదు. అన్నిటికీ మించినది శీలం. అదే పోగొట్టుకుంటే ఆడది, తరువాత ఇంకేం చేయగలదు? కాబట్టి పరువు ప్రతిష్టకి ఆడది ... ఇవ్వటం అవసరం.

—స...

(ముద్దుగా ఆరా...

